6-1Pg1exHMNWJQEB.qxd:6-1Pg1exHMNWJQEB.qxd 1/1/02 7:17 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
6-1-2026 మంగళవారం సంపుటి: 31 సంచిక: 336 పేజీలు: 16 వెల: 6.50

న్యూయార్కు కోర్టురూమ్‌లో వెనిజులా అధ్యక్షుడు మదురో 2లో

పిఒకెను భారత్‌లో కలిపేయాల్సిందే: బ్రిటన్ ఎంపి బాబ్ బ్లాక్‌మన్ 5లో

## సహకరించకపోతే టారిఫ్‌ల మోత

భారత్‌కు మరోసారి ట్రంప్ హెచ్చరిక

రష్యా చమురు కొనుగోలు నిలిపివేయాల్సిందే

వాణిజ్య చర్చలతో ముడిపెట్టిన యుఎస్ అధ్యక్షుడు



5లో

## డిమాండ్లు నెరవేర్చాల్సిందే

లేదంటే మళ్లీ దాడులకు సిద్ధం, వెనిజులాను హెచ్చరించిన ట్రంప్

అమెరికా సహకారం మాకు కావాలి:వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ

పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ దాడి చేయలేదు: ట్రంప్ స్పష్టీకరణ



## కోనసీమలో బ్లోఅవుట్

గ్యాస్ లీక్.. ఎగసిపడుతోన్న మంటలు

ఇరుసుమండ ఓఎన్జీసీ వెల్‌లో డ్రిల్లింగ్ జరుగుతుండగా ప్రమాదం

గ్రామస్తులను ఖాళీ చేయించిన అధికారులు

పరిసర గ్రామాల ప్రజలకూ హెచ్చరికలు

ఘటనపై సిఎం ఆరా

సహాయ చర్యలు ముమ్మరం చేయండి

మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్‌కు ఆదేశం

**రాజోలు, జనవరి 5 ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ గ్యాస్ లీకేజ్‌తో మంటలు ఎగసి పడుతున్నాయి. ఇరుసుమండలోని మోరి5 బావిలో సోమవారం కంపెనీకి చెందిన రిగ్గుతో రీడ్రిల్లింగ్ నిర్వహిస్తుండగా ఫ్లాంజ్ నుంచి లీకేజ్ ఏర్పడి బ్లో అవుట్‌గా మారడంతో భారీగా మంటలు ఎగసి పడుతున్నాయి. దీంతో స్థానిక ప్రజలు,సిబ్బంది భయాందోళనలతో పరుగులు తీశారు. ఈ సంఘటనకి సంబంధించి ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. తొలుత రిగ్గు నుండి లీకేజీ ఏర్పాడి భారీగా ముడిచమురు, గ్యాస్ ఆవిరి రూపంలో రిగ్గు పరిసర ప్రాంతాలు అలుముకున్నాయి. కాసేపటికి రాపిడికి మంటలు వ్యాపించి లీకేజీ బ్లో అవుట్‌గా మారిందని ఓఎన్జీసీ అధికారులు చెబుతున్నారు. ఈ బావి నుంచి గతంలో నిక్షేపాలను మోరి గ్యాస్ కలెక్టింగ్ స్టేషన్‌కు తరలించేవారు. నిలిచిన ఉత్పత్తి పునరుద్ధరణకు రీడ్రిల్లింగ్ చేస్తుండగాప్రమాదం జరిగిందని చెబుతున్నారు. ఓఎన్‌జిసిబోరుబావినుండి మధ్యాహ్నం 12:20 >>2

తెలుగు రాష్ట్రాల ఐక్యతతోనే జాతి పురోగతి

జల వివాదాల శాశ్వత పరిష్కారమే నా లక్ష్యం

సాగునీటి వ్యవస్థకు దారి చూపించింది ఎన్టీఆర్

కాళేశ్వరం నిర్మాణానికి నేనెప్పుడూ అడ్డు చెప్పలేదు

3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు

తెలుగుభాష పరిరక్షణ ఉద్యమానికి పిలుపు

మాతృభాష అమ్మతో సమానమంటూ వ్యాఖ్య



సోమవారం గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభలు పురస్కరించుకుని తపాలాశాఖ రూపొందించిన ప్రత్యేక కవర్‌ను ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు తదితరులు

# విద్వేషాలు వద్దు

## సమైక్యంగా ముందుకు..

**విజయవాడ, జనవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు రాష్ట్రాలు సమైక్యంగా ఉంటేనే తెలుగు జాతి పురోగతి సాధ్యమవుతుందని, ఎన్నో సమస్యలు పరిష్కరించుకోవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రాల మధ్య జలవివాదాలు శాశ్వతంగా పరిష్కారం కావాలన్నదే తన లక్ష్యమని తెలుగువారంతా ఐక్యంగా ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. గుంటూరు లో సోమవారం శ్రీసత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో ఆంధ్ర సారస్వత పరిషత్ నిర్వహిస్తున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు ముఖ్యఅతిథిగా సిఎం చంద్రబాబు హాజరయ్యారు. గోవా గవర్నర్ పి.అశోక్ గజపతిరాజుతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ప్రపంచ తెలుగు మహాసభలను పురస్కరించుకుని తపాలశాఖ రూపొందించిన ప్రత్యేక కవర్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం సిఎం చంద్రబాబు ప్రసంగిస్తూ 'మనం రెండు రాష్ట్రాలుగా ఉన్నా, తెలుగే మనకు మాతృభాష. తెలుగు వారంతా ఐకమత్యంగా ఉంటేనే అగ్రస్థానంలో నిలుస్తాం. సాగునీటి వ్యవస్థకు దారి చూపింది ఎన్టీఆర్. ఎన్టీఆర్ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. సాగర్ జలాలను ఉపయోగించుకునేలా ఎస్‌ఎల్‌బిసి, ఎస్‌ఆర్ బిసి కాలువలు తెచ్చారు. ఆ తర్వాత తాను ముఖ్యమంత్రిగా కల్వకుర్తి లిఫ్ట్, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేశాను. కృష్ణా డెల్టా ఆధునీకరణతో నీటిని పొదుపు చేసి 20 టిఎంసిల నీటిని తెలంగాణకు కేటాయించి బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశాం. గోదావరి నదిపై అలీసాగర్, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టాం. ఆంధ్రా ప్రాంతంలో చాగల్నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తెచ్చాం. పట్టి సీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరు అందించాం. ప్రతి ఏడాది గోదావరినుంచి 3వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలోకి పోతోంది.గతేడాది కృష్ణా, గోదావరి నదుల నుంచి సుమారు 6,282 >>2





సోమవారం జరిగిన వైస్ చాన్సలర్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నారా లోకేష్. చిత్రంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

## విజ్ఞాన సమాజ నిర్మాణంలో వర్సిటీలదే కీలకపాత్ర

వైస్ చాన్సలర్లు సంస్కరణల అంబాసిడర్లు

ప్రపంచ స్థాయి వర్సిటీలుగా ఖ్యాతి రావాలి

లక్ష్యాలకు అనుగుణంగా మార్పులు తేవాలి

వర్సిటీల బలోపేతానికి ఐదు అంశాలపై దృష్టి పెట్టండి

విసిలకు మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం

గవర్నర్ అబ్దుల్ నజీర్ అధ్యక్షతన విసిల సమావేశం

**విజయవాడ, జనవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి:** నాలెడ్జి బేస్డ్ సొసైటీని తయారుచేయడంలో యూనివర్సిటీలదే కీలకపాత్ర అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని పబ్లిక్ యూనివర్సిటీల వైస్ చాన్సలర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరు కాగా, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. విద్యారంగాన్ని నడిపించే నాయకులు, సంస్కరణల అంబాసిడర్లుగా వైస్ ఛాన్సలర్లు పనిచేయాలని కోరారు. పాదయాత్ర మార్గదర్శనమన్నారు. 'నా సుదీర్ఘపాదయాత్రలో ఆంధ్రప్రదేశ్ యువతను నేను ప్రత్యక్షంగా కలిసి వారి ఆశలు, ఆకాంక్షలను తెలుసుకున్నాను. వారిలో చాలా మందికి సర్టిఫికెట్లు ఉన్నా, ఉన్నతవిద్య పూర్తిచేసి బయటకొచ్చినపుడు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారు.విద్యార్థులు, యువత ప్రశ్నలకు జవాబు >>2

## విశాఖ రిఫైనరీలో ముందడుగు

రెసిడ్యూ అప్‌గ్రేడేషన్ ఫెసిలిటీ ప్రారంభం

ఆత్మనిర్భర్ భారత్‌లో ఇదో మైలురాయి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంలోని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్) రిఫైనరీలో కొత్తగా ఏర్పాటు చేసిన రెసిడ్యూ అప్‌గ్రేడేషన్ ఫెసిలిటీ (ఆర్‌యుఎఫ్) విజయవంతంగా ప్రారంభమైంది. ఇది ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ సాధించిన మరో కీలక మైలురాయి అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ఈ ప్రాజెక్టుపై చేసిన ట్వీట్‌కు చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. 'విశాఖ రిఫైనరీ ఆధునికీకరణ ప్రాజెక్టులో భాగంగా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. ప్రపంచంలోనే అత్యంత బరువైన మూడు రియాక్టర్లు ఇక్కడ ఉండటం విశేషం' అని ఆయన తన పోస్టులో తెలిపారు.ఈ అప్‌గ్రేడ్ వల్ల ప్రాంతీయ ఇంధన అవసరాలు తీరడంతో పాటు సామాజిక ఆర్థికవృద్ధికి కూడా ఊతం లభిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. దేశ >>2



కొటికలపూడి కృష్ణ కిశోర్, ఆశ(ఫైల్)

## అమెరికాలో రోడ్డు ప్రమాదం పాలకొల్లు సాఫ్ట్‌వేర్ దంపతుల మృతి

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాష్ట్రానికి చెందిన దంపతులు మృతి చెందారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన భార్యాభర్తలు కొటికలపూడి కృష్ణ కిశోర్ (టిన్ను) (45), ఆశ(40) వాషింగ్టన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో వారి కుమారుడు, కుమార్తె తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు వారి కుటుంబసభ్యులకు సమాచారం అందింది. కృష్ణకిశోర్ దశాబ్ద కాలానికి పైగా అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ఆ దంపతులు 10రోజుల క్రితం పాలకొల్లు వచ్చి తిరిగి వెళ్లారు. మార్గం మధ్యలో దుబాయ్‌లో న్యూఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు. వీరి మృతితో పాలకొల్లులో విషాదఛాయలు అలముకున్నాయి.

## జెడివాన్స్ ఇంటిపై దాడి

కిటికీల అద్దాలు ధ్వంసం

అనుమానితుడు అరెస్ట్

ఇంట్లోలేని అమెరికా ఉపాధ్యక్షుడు

ఓహియోలోని సిన్సినాటిలో ఘటన



**ఓహియో,జనవరి 5:** అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ సిన్సినాటి నివాసంపై ఆగంతకులు దాడిచేసారు. రాత్రివేళలో జరిగిన ఈ దాడిలో అనేక కిటికీల అద్దాలు ధ్వంసం అయ్యాయి. వెంటనేసీక్రెట్ షర్వీస్, స్థానిక పోలీసులు రంగంలోకి ప్రవేశించారు. జెడివాన్స్ ఈస్ట్ వాల్‌నట్ హిల్స్ నివాసానికి వెంటనే చేరుకుని దర్యాప్తు షురూచేసారు. ఇందుకు సంబంధించి ఒక అనుమానితుడిని కూడా అదుపులోకి తీసుకున్నారు. >>2

## భగ్గుమన్న పాతకక్షలు

ఇద్దరు దారుణ హత్య

ముగ్గురికి గాయాలు, పసికందుపైనా దాడి

కర్నూలు జిల్లా కందనాతి గ్రామంలో ఘటన

**కర్నూలు, జనవరి5 ప్రభాతవార్త ప్రతినిధి :** పచ్చని పల్లెలో ప్రశాంతతకు భంగం కలిగేంచే విదంగా చిన్న చిన్న సమస్యలకు ఒకరిపై ఒకరు దాడి చేసుకొని ప్రాణాలు తీసుకుంటున్న ఆటవిక చర్యలు నేడు కొన్ని గ్రామాలలో వెలుగు చూస్తున్నాయి. ఫ్యాక్షన్‌కి నిలయమైన కర్నూలు జిల్లాలో గతకొన్నిదశాబ్దాలుగా ప్రశాంతత నెలకొన్నా,అప్పుడప్పుడు ఎక్కడోఒకచోట పల్లెల్లో దాడి,ప్రతిదాడులకు పాల్పడుతూ >>2

## నల్లమలసాగర్ వివాదం

# మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకోండి!

జలవివాదంపై కమిటీ వేశారంటున్నారు

అన్ని విషయాలపై నివేదిక ఇవ్వనీయండి

తెలంగాణ వాదనలపై సుప్రీం సిజె సూచన

విచారణ 12కి వాయిదా

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం, నల్లమల సాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఉల్లంఘనలకు పాల్పడటానికి సిద్ధమైందనేది ఆరోపణ అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. తెలంగాణ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సుప్రీంకోర్టు సూచనలు ఇచ్చింది. కమిటీ ఏర్పాటు చేశారని మీరే చెబుతున్నారని, అన్ని విషయాలపై నివేదిక ఇవ్వనీయండని కోరింది. ఈ క్రమంలోనే సివిల్ సూట్‌లో జోక్యం చేసుకుని నిలుపుదల చేసే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా? అని సీజేఐ ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమకు మధ్యంతర ఉపశమనం కల్పించాలని సింఘ్వీ కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వరద జలాలే వాడుకుంటామని చెబుతోందని సింఘ్వీ అన్నారు. కేటాయింపులకు విరుద్ధంగా నీటి వినియోగం సాధ్యపడదని, ఇందుకు సంబంధించి అనేక విషయాలు ముడిపడి ఉంటాయని పేర్కొన్నారు. విభజన తర్వాత కొత్తగా ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ అని, అక్కడ ప్రాజెక్టులు అన్నీ ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. పిటిషన్ దాఖలు తర్వాత కేంద్రం కమిటీని నియమించిందని సింఘ్వీ వాదనలు వినిపించారు. ఏపీ కేవలం ప్రాజెక్టు నివేదిక కోసమే టెండర్లు పిలవాలని చూస్తోందని సీజేఐ అన్నారు. జాతీయ ప్రాజెక్టుల విషయంలో కేంద్రానికి న్యాయ పరిధి ఉంటుందన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా ఎందుకు పరిష్కరించుకోకూడదని సీజేఐ సూచించారు. పోలవరంబనకచర్ల ప్రాజెక్టు స్థానంలో పోలవరంనల్లమలసాగర్ అనుసంధానం చేపట్టేందుకు రంగం సిద్ధమవుతోన్న సంగతి తెలిసిందే. ఇలాంటి కొత్త ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం తుది రూపు ఇస్తోందని ఇంతకుముందే వెల్లడించింది. ఇందులో భాగంగా తొలుత బొల్లాపల్లి జలాశయానికి నీళ్లు తీసుకెళ్లి అక్కడి నుంచి వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న నల్లమలసాగర్ జలాశయానికి గోదావరి నీళ్లు తరలించాలనే ప్రణాళికను చేసిన సంగతి తెలిసిందే. >>2

## పరకామణి కేసులో మరో ఎఫ్ఐఆర్

'సుప్రీం' తీర్పు పరిశీలించండి

సిఐడి, ఎసిబిలకు హైకోర్టు సూచన

విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,జనవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణి చోరీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సోమవారం ఏపీ హైకోర్టులో ఈ కేసు విచారణ సందర్భంగా టీటీడీ అధికారులు కీలక నివేదిక సమర్పించారు. పరకామణి భద్రతకు సంబంధించి ఏఐ టెక్నాలజీని అమలు చేయడం సాధ్యమేనా, దాని ప్రయోజనాలు, సాంకేతిక పరీక్షలు, సమాచార విశ్లేషణ పైలట్ మోడల్స్ వంటి వివరాలతో సమగ్ర రిపోర్టును హైకోర్టుకు అందజేశారు. ఈ నివేదికను పరిశీలించిన కోర్టు, మరిన్ని వివరాలు, మరింత పర్యవేక్షణ అవసరమని చెప్పి, విచారణను రేపటికి వాయిదా వేసింది. ఈ కేసును వేగవంతం చేయాలని >>2

6-1pg2exHMNWJQE.qxd:6-1pg2exHMNWJQE.qxd 1/1/02 6:47 AM Page 1



# విద్వేషాలు వద్దు

>> టీఎంసిల నీళ్లు సముద్రంలోకి వెళ్లాయి. గోదావరిలో పుష్కలంగా ఉన్న నీళ్లను తెలంగాణ వాడుకున్నా, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా అభ్యంతరం చెప్పలేదు. ఎపిలో నదులను అనుసంధానించాలి. కృష్ణా- గోదావరి నదులు అనుసంధానం జరుగుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**మాతృ భాష పరిరక్షణ మన బాధ్యత:** "మన చరిత్ర కలిగిన మన మాతృ భాషను ప్రతి ఒక్కరూ పరిరక్షి ంచుకోవాలి. సంక్రాంతికి ముందే మనకు అమ్మ భాష పండుగ వచ్చింది. మాతృభాషకు మనం ఇచ్చే గౌరవ వందనమే ఈ ప్రపంచ తెలుగు మహా సభలు. ఈమహత్తర కార్యక్రమాన్ని తలపెట్టినందుకు ఆంధ్ర సారస్వత పరిషత్‌కు ప్రత్యేక అభినందనలు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన ఎన్టీఆర్ పేరును ఈ వేదికకు పెట్టినందుకు కృతజ్ఞతలు. తెలుగు భాషకు ఎంతో ఘన చరిత్ర ఉంది. వందలాది భాషలున్న మన దేశంలో కేవలం 6 భాషలకే ప్రాచీన హోదా లభించాయి. అందులో తెలుగు ఉండటం మనందరికీ గర్వకారణం. హిందీ, బెంగాలీ, మరాఠీ తర్వాత దేశంలో తెలుగు మాట్లాడేవారే ఎక్కువ మంది ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు మాట్లాడే వారి సంఖ్య 10 కోట్లకు పైగానే ఉంది. ఈ సభలకు 40 దేశాల నుంచి ప్రతినిధులు రావడం సంతోషదాయకం. ఇలాంటి సభలు తెలుగు భాష పరిరక్షణకు, భాష గొప్పదనాన్ని చాటేందుకు ఉపయోగపడతాయి. తమిళనాడు, కర్నాటక, ఒడిశా, బెంగాల్‌లో కూడా తెలుగు చదివే విద్యార్థులు ఉన్నారు. దేశంలో జాతీయ భావన పెరగాలి. ఒకరి భాషను మరొకరు గౌరవించుకోవాలి. ఇది దేశ ప్రజల మధ్య ఐక్యత పెంచుతుంది. ఏ భాష తక్కువా కాదు... ఎక్కువా కాదు. మాతృభాష అమ్మతో సమానం. భాష అనేది మన సంస్కృతిని ముందుకు తీసుకు వెళుతుంది. మన అస్తిత్వాన్ని కాపాడుతుంది. అమ్మ భాషే లేకపోతే మన జీవితాలకు, మన జాతికి అర్థమే ఉండదు" అని ముఖ్యమంత్రి అన్నారు.

**తెలుగు భాషకు వన్నె తెచ్చిన మహనీయులు..**"తెలుగు సాహిత్యంలో భాషకు ముందుగా గుర్తు వచ్చేది ఆదికవి నన్నయ్య రాసిన మహాభారతం. కవిత్రయం నుంచి అష్ట దిగ్గజాల వరకు... గురజాడ నుంచి శ్రీశ్రీ, దాశరథి వరకు... ఎందరో మహానుభావులు తెలుగు భాషకు సేవ చేశారు. తెలుగు వైభవాన్ని చాటారు. పోతన భాగవతం, శ్రీనాథుడి భీమ ఖండం, వేమన, సుమతి, భాస్కర పద్యాలను మర్చిపోలేం. అన్నమయ్య, రామదాసు, వెంగమాంబ, మొల్ల ఇలా భక్తి మార్గంలోనూ తెలుగుకు వన్నె తెచ్చారు. తెలుగు సాహిత్యాన్ని విశ్వవ్యాప్తం చేశారు. తెలుగు సాహిత్యంలో విశ్వనాథ సత్యనారాయణ, సి. నారాయణ రెడ్డి, రావూరి భరద్వాజ... జ్ఞానపీఠ్ అవార్డులు సొంతం చేసుకుని మన ఖ్యాతిని మరింత పెంచారు. గ్రాంథిక భాషకే పరిమితమైన తెలుగు వచనాన్ని ప్రజల వ్యవహార భాషగా మార్చిన మహనీయులు గిడుగు వెంకట రామమూర్తిని తెలుగు జాతి మర్చిపోదు. మద్రాసులో పిలిచిన వారందరికీ తెలుగు వారి ఆత్మగౌరవం ఏమిటో చూపించిన వ్యక్తి ఎన్టీఆర్. నేను తెలుగువాడిని నాది తెలుగుదేశం పార్టీ అని ఎన్టీఆర్ చాటి చెప్పారు. దేశంలో మొదటిసారి భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు. ఆనాడు తెలుగు జాతి ఐక్యత కోసం బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రి పదవిని రాజీనామా చేశారు. సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిన పీవీ నరసింహారావు తెలుగు వారు కావడం మనకు గర్వకారణం. ఇటాలియన్ యాత్రికుడు నికోలో డి కాంటే తెలుగును ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అన్నారు. తమిళ కవి సుబ్రమణ్య భారతి సుందర తెలుంగ్ అని కీర్తించారు. మన ప్రాస యాస, మన సంధులు సమాసాలు, మన సామెతలు - పొడుపు కథలు అన్నీ మనకే ప్రత్యేకం. అందుకే దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణ దేవరాయలు కీర్తించారు" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**ఆంధ్ర సారస్వత పరిషత్ సేవలు అభినందనీయం:** "తెలుగు భాషా సంస్కృతి పరిరక్షణ, అభివృద్ధి కోసం ఆంధ్ర సారస్వత పరిషత్ సేవలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ సభల ద్వారా విదేశాల నుంచి తెలుగు ప్రతినిధుల్ని ఒకే వేదిక పైకి తీసుకొచ్చారు. కవి సమ్మేళనాలు, సదస్సులు, పుస్తక ప్రదర్శనలతో తెలుగు సంస్కృతిని సదస్సులో చాటారు. తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న వారికి, ప్రతిభ చూపిన వారికి పూర్ణ కుంభ పురస్కారాలు, ఆంధ్ర శ్రీ, ఆంధ్ర సారస్వత రత్న వంటి అవార్డులు ఇవ్వడం శుభ పరిణామం. నాడు 1911లో చెన్నైలో నాటిన చిన్న విత్తనం 1949లో హైదరాబాద్‌లో ఆంధ్ర సారస్వత పరిషత్‌గా ఎదిగింది. ఇప్పుడు మరింతగా విస్తరిస్తోంది. గజల్ శ్రీనివాస్, కడిమిళ్ల వరప్రసాద్, మేడికొండ శ్రీనివాస్, చక్రావధానుల రెడ్డప్ప వంటి వారు 2017లో ఆంధ్ర సారస్వత్ పరిషత్‌ను మళ్లీ ఊపిరి పోశారు. 2022లో భీమవరంలో, 2024లో రాజమండ్రిలో, ఇవాళ గుంటూరులో ఈ సంబరాలు చేస్తున్నారు. 2027లో మారిషస్‌లో నిర్వహించ తలపెట్టారు. తెలుగు మహాసభలకు ఎపి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుంది. విలువలు నేర్పేది సంస్కృతి. ఆ సంస్కృతికి మూలం భాష.. భాషాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం. అలాగే వివిధ దేవాలయాల్లో ఆస్థాన విద్వాంసులను, ఆస్థాన కవులను నియమించే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. ప్రపంచ మహాసభలకు హాజరైన ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీగా పరిగణిస్తాం" అని ముఖ్యమంత్రి తెలిపారు.



సోమవారం ప్రపంచతెలుగుమహాసభలలో నిర్వాహకుడు గజల్ శ్రీనివాస్‌ను అభినందిస్తున్న సిఎం చంద్రబాబు

**టెక్నాలజీతో భాషను కాపాడుకోవడం సులభం**

"హిందీ తర్వాత ఎక్కువ రాష్ట్రాల్లో ప్రజలు మాట్లాడే ఏకైక భాష తెలుగు. మాతృభాష మన మూలాలకు సంకేతం. ముందు మాతృభాషలో రాణిస్తేనే ఏ రంగంలోనైనా రాణిస్తాం. టెక్నాలజీ వల్ల భాషను కాపాడుకోవడం సులభతరం అవుతుంది. ఉద్యోగానికి, ఉపాధికి ఇంగ్లీష్ అవసరం. జీవితానికి మాతృభాష అవసరం. భాష కేవలం కమ్యూనికేషన్ మాత్రమే కాదు. అది మన ఆచారాలు, సంస్కృతి, సంప్రదాయాలకు ఆధారం. మాతృభాషను కాపాడితేనే సంస్కృతి నిలబడుతుంది. ఎన్టీఆర్ 1985లో హైదరాబాద్‌లో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీని స్థాపించారు. రాజమహేంద్రవరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రం ఏర్పాటు చేస్తున్నాం. ఆనాడు తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ఎన్టీఆర్ చాటి చెప్పగా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చాను. నాలెడ్జ్ ఎకానమీలో తెలుగు జాతి ముందుండాలని నాడు సైబరాబాద్ నిర్మించి ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాం. ఆనాడు తానిచ్చిన ఐటీ పిలుపుతో ప్రపంచవ్యాప్తంగా మన తెలుగు వారు అద్భుతంగా రాణిస్తున్నారు. చాలా దేశాల్లో జనాభా తగ్గుతోంది. వయోవృద్ధులు పెరుగుతున్నారు. మన దేశానికి యువత గొప్ప వరం. ప్రధాని మోదీ పిలుపునిచ్చిన వికసిత్ భారత్ లక్ష ్య సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములవుదాం. ప్రపంచంలో తెలుగు జాతి గొప్ప స్థానంలో నిలవాలన్నదే నా సంకల్పం. మన కవులు, కళాకారులు, వారసత్వ సంపదను కాపాడుకుందాం. భారతీయ కుటుంబ వ్యవస్థ ఎంతో గొప్పది. మన సంస్కృతిని చాటి చెప్పే పండుగలను ఆనందంగా జరుపుకుందాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి గోవా గవర్నర్ పి. అశోక్ గజపతి రాజు, ఏపీ శాసనసభ స్పీకర్ సీహెచ్ అయ్యన్న పాత్రుడు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్థానిక ప్రజాప్రతినిధులు ప్రముఖులు హాజరయ్యారు.

## విజ్ఞాన సమాజ నిర్మాణంలో వర్సిటీలదే కీలకపాత్ర

>> చెప్పేందుకే సవాళ్లతో కూడిన విద్యాశాఖను తీసుకున్నాను. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారిని కలిసినప్పుడు ఆయన ఒక కీలక రాజకీయ ప్రముఖుడు హెచ్ ఆర్ డి శాఖను చేపట్టటం ఇదే మొదటిసారి చూశాను అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యారంగ అభివృద్ధిపై మాకు గల నిబద్ధతకు ఇదే నిదర్శనం" అని లోకేష్ పేర్కొన్నారు. **5అంశాలపై విసిలు దృష్టి సారించాలి:** పబ్లిక్ యూనివర్సిటీల బలోపేతానికి ఉన్నత విద్యలో ఐదు అంశాలపై దృష్టి సారించాలని భావిస్తున్నానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. **మొదటిది:** బోధన, అవసరాల మధ్య వ్యత్యాసం. ఈరోజు మనం ఎదుర్కొంటున్న ప్రధాన సవాలు నాణ్యతా ప్రమాణాలు లేని విద్య. మన డిగ్రీలకు అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ తక్కువగా ఉంది. ఇటీవల నేను స్టాన్‌ఫర్డ్ పూర్వ విద్యార్థుల సమావేశానికి వెళ్లగా, స్టాన్‌ఫర్డ్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (లీతీతి ప్రోగ్రామ్ నిర్వహించే సంస్థ) తమ మొత్తం కరికులం మార్పులు చేసింది. నేను ఎంబిఎ చేస్తున్న సమయంలో ఒకసారి మార్చారు, ఇప్పుడు మళ్లీ పూర్తిగా కొత్త పాఠ్యాంశాల రూపకల్పన చేస్తున్నారు. అందుకే కాలానుగుణంగా పాఠ్యాంశాలు పూర్తిస్థాయిలో మార్పులు చేపట్టడంపై దృష్టి పెట్టాలని వీసీలను కోరుతున్నాను. **రెండో సవాలు:** ఉద్యోగావకాశాలు లేని డిగ్రీలు. తగిన ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్ వ్యవస్థలు లేకపోవడంతో మనం ఇచ్చే డిగ్రీలకు విశ్వసనీయత తగ్గిపోతోంది. పరిశ్రమలతో విద్యా సంస్థల అనుసంధానం అంతంత మాత్రమే ఉండడంతో ఇది మరింత కష్టతరం అవుతోంది. **మూడో సవాలు:** ప్రయోజనం లేని పరిశోధనలు. పరిశోధన, ఆవిష్కరణ, జ్ఞాన ప్రభావం మధ్య వ్యత్యాసం పెరుగుతోంది. మన సంస్థల్లో ఆవిష్కరణలు, స్టార్టప్ ఎకోసిస్టమ్‌లు బలహీనంగా పనిచేస్తున్నాయి. **నాలుగవ సవాలు:** విద్యపై కన్నా అధిక సమయం పరిపాలనా అంశాలపై వెచ్చిస్తున్నారు. మన విద్యాసంస్థల్లో పాలన, నాయకత్వం, అధ్యాపక లోటు వంటి సమస్యలు ఉన్నాయని నాకు తెలుసు. ఈ సమస్యలు మనం తీసుకున్న నిర్ణయాల వల్ల కాకుండా, పాత వారసత్వ నిర్ణయాల కారణంగా వచ్చాయి. అయినప్పటికీ, మనం అకడమిక్ స్టాండర్డ్స్ పై మరింత సమయం కేటాయించాలి. అధ్యాపకుల సామర్థ్యాన్ని పెంచి, మన నిర్ణయాలు పాత పద్ధతులపై కాకుండా డేటా ఆధారంగా ఉండేలా చూసుకోవాలి. **ఐదవ సవాలు:** విద్యార్థుల అనుభవంలో సమానత్వం, నిలకడ లోపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు మార్గదర్శకత, సంక్షేమం, మానసిక మద్దతు లేమి పెద్ద సవాలుగా ఉంది. భవిష్యత్ అవకాశాలపై దృష్టిపెట్టాలి"ఆర్థిక ఒత్తిడిని అధిగమించేందుకు ఆర్థిక స్వావలంబన వైపు యూనివర్సిటీలు అడుగులు వేయడం కూడా అవసరం. మన విద్యాసంస్థలు ఇప్పటికే ప్రపంచ స్థాయి ప్రతిభను తయారు చేశాయి. ఫార్చ్యూన్ 500 కంపెనీల సిఇఓలలో మన పూర్వవిద్యార్థులు ఉన్నారు. ముఖ్యంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం దీనికి ఉదాహరణ. ఈ నెట్‌వర్క్‌ను వినియోగించి ఆర్థిక స్వావలంబనను పెంచడం మన బాధ్యత. అదనంగా ప్రాంతీయ, సామాజిక, లింగ అసమానతలు అనే అంశంపై కూడా దృష్టి పెట్టాలి. ఉన్నత విద్యా వ్యవస్థలో ఈ ఐదు లోపాలు ఉన్నాయి. ఈరోజు జరుగుతున్న వీసీల సమావేశం ఈ ప్రాథమిక అంశాల పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని నేను ఆకాంక్షి స్తున్నాను. ముఖ్యంగా యువతకు ఏది అవసరం, మనం ఏం నేర్పుతున్నాం అన్న దానిపై ఎక్కువ దృష్టి పెట్టాలి. పరిశ్రమలతో అనుసంధానం ప్రస్తుత పరిస్థితుల్లో అవసరం. నేను వెళ్లిన ప్రతి విశ్వవిద్యాలయంలో దీన్నే ప్రాధాన్యంగా చెప్పాను. రాబోయే దశాబ్దానికి సరిపోయేలా మన లబస్‌లో మార్పులు చేయాలి. ఎందుకంటే నాలెడ్జి చాలా వేగంగా మారుతోంది, రాబోయే 10 సంవత్సరాల్లో వచ్చే ఉద్యోగాలలో 80 ఇప్పటికీ తెలియని రంగాల్లో ఉండబోతున్నాయి. ఇవే మనం ఎదుర్కొనే ఆర్థిక సవాళ్లు" అని పేర్కొన్నారు.

**పాతపద్ధతులను విడనాడాలి:** "ఇందుకోసం మనం యావత్ విద్యా విధానాన్ని ప్రక్షాళన చేయాలి. నాణ్యత కొలమానంగా విద్యార్థి ఏమి అర్థం చేసుకుంటాడు, దాన్ని ఎలా ఆచరణలో పెడతాడు అనే అంశంపై దృష్టిపెట్టాలి. పాతకాలపు పాఠాలను బోధించడం కొనసాగిస్తే, మనం సమయాన్ని వృథా చేయడం మాత్రమే కాదు... మన పిల్లలకు ద్రోహం చేసినట్లవుతుంది. అందుకే విశ్వవిద్యాలయాలు తమ పాఠ్యప్రణాళికలను నిరంతరం సమీక్షి ంచి నవీకరించాలి. మల్టీ డిసిప్లినరీ విద్యను స్వీకరించాలి. బోధనను వాస్తవ జీవిత అవసరాలతో అనుసంధానం చేయాలి. ఇది మనందరి సామూహిక బాధ్యత. రెండవ అంశం ఉపాధి అవకాశాలు, నైపుణ్యాలు, పరిశ్రమలతో అనుసంధానం. డిగ్రీలు పనికి గౌరవాన్ని, ఆత్మగౌరవాన్ని తీసుకురావాలి. నేను నా "పాదయాత్రలో" చూసినట్లు, మన సంస్థల నుంచి పట్టభద్రులైన విద్యార్థులు వెంటనే ఉద్యోగాలు పొందలేకపోయినా, అమీర్ పేటలో నాలుగు నెలల శిక్షణ పొందిన తర్వాత ఉద్యోగం పొందగలిగారు. అమీర్ పేట ఎక్కడుందో మీ అందరికీ తెలుసు. ఇది మనం పరిష్కరించాల్సిన ప్రధాన అంశం. ఇది విద్యార్థుల వైఫల్యం కాదు... ఇది మన సంస్థల వైఫల్యం. విశ్వవిద్యాలయాలు విద్య, ఉపాధి మధ్య వారధిగా మారాలి. ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లు, పరిశ్రమ ఆధారిత కోర్సులు, పూర్వ విద్యార్థుల మార్గదర్శకత్వం ప్రధాన పాత్ర పోషించాలి. మూడవ అంశం పరిశోధన, ఆవిష్కరణ, జ్ఞాన ప్రభావం. ఇది కేవలం పత్రికలలో ప్రచురణల నుండి ప్రయోజనాత్మక పరిశోధనల వైపు మారాలి. పరిశోధన అనేది విశ్వవిద్యాలయ ఆత్మ. విశ్వవిద్యాలయాలు నీటికొరత, వాతావరణ మార్పులు, వ్యవసాయ ఉత్పాదకత, ప్రజారోగ్యం, పోషకాహార సవాళ్లు వంటి సమస్యలకు పరిష్కారం అందించే సంస్థలుగా మారాలి. ఆవిష్కరణలు, స్టార్టప్స్, పేటెంట్లు, టెక్నాలజీ బదిలీలు విద్యా వ్యవస్థ విస్తరణకు దోహదపడాలి. నాల్గవ అంశం పాలన, నాయకత్వం, బోధకుల ప్రతిభ ప్రభావంతంగా పనిచేస్తుంది. విద్యార్థులతో మాట్లాడండి

"విశ్వవిద్యాలయాలు ఆర్థికంగా సుస్థిరంగా ఉండాలి, వనరులను విభిన్నంగా అభివృద్ధి చేసుకోవాలి, అల్యూమ్నీతో అనుసంధానం ఏర్పరచుకోవాలి. ప్రాంతీయ అభివృద్ధిలో భాగం కావాలి. విద్యార్థుల అనుభవాలను పట్టించుకోని విశ్వవిద్యాలయం అది ఎంత పాతదైనా, ఎంత ప్రతిష్టాత్మకమైనదైనా సమయానుకూలత కోల్పోతే ప్రమాదకరం. అందుకే నేను వైస్ చాన్సలర్‌లను ప్రతి వారం కొద్ది గంటలైనా విద్యార్థులతో నేరుగా మాట్లాడే "ఓపెన్ హౌస్" కార్యక్రమం నిర్వహించాలని కోరుతున్నాను. విద్యార్థులతో ఎక్కువ పరస్పర చర్చలు జరగడం అవసరం" అని లోకేష్ అభిప్రాయపడానదరు.

**ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలుగా మారాలి:** "ప్రపంచ స్థాయి పబ్లిక్ విశ్వవిద్యాలయాలు మన లక్ష ్యం. ఇది మన గౌరవ చాన్సలర్ గారు నాకు స్పష్టంగా ఇచ్చిన మార్గదర్శకం. "నాకు ప్రపంచ స్థాయి రాష్ట్ర విశ్వవిద్యాలయాలు కావాలి." మనం అందరం కలిసే దానిని సాధించగలం. మీ స్వతంత్రతను పరిరక్షి స్తాం, ప్రతిభను గుర్తిస్తాం, నేను మా గౌరవ చాన్సలర్ గారికి హామీ ఇస్తున్నాను. ఆయన నాయకత్వంలో మనందరం కలసి రాష్ట్ర పబ్లిక్ విశ్వవిద్యాలయాలను గర్వపడేలా తయారు చేస్తాం. మన సరికొత్త ప్రయాణం ఈరోజు నుంచే ప్రారంభం కావాలి. ఇక్కడ చర్చించిన ప్రతి అంశంలో మీరు విజేతలై తదుపరి సమావేశంలో ఫలితాలు చూపాలి " అని మంత్రి నారా లోకేష్ ఆకాంక్షి ంచారు. ఈ సమావేశంలో రాష్ట్ర మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.మధుమూర్తి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ పాల్గొన్నారు.



# కోనసీమలో బ్లోఅవుట్

>> గంటలకు డ్రిల్లింగ్ జరుగుతున్న సందర్భంలో ఆకస్మికంగా బోరుబావి నుండి గ్యాస్ వ్యాపించి ఆ ప్రాంతమంతా కమ్మి వేసిందని తదుపరి 12:40 గంటలకు మంటలు వ్యాపించినట్లు ఓఎన్‌జిసి సిబ్బంది తెలిపారని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. ఈ బోరు బావి ఇన్సులేటెడ్ బోరు బావి, 30 నుంచి 40 మిలియన్ టన్నుల నిక్షేపాలు నిల్వలు ఉన్నట్లుగా అధికారులు విశ్లేషించారన్నారు. ఓఎన్‌జిసి అధికారులు సూచనతో గ్యాస్ బావి వద్ద పరిస్థితులను విశ్లేషించి చుట్టుపక్కల ఒక కిలోమీటర్ పరిధిలో ఎవరు నివాసాలు లేకుండా ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను ఖాళీ చేయించారు. ఈ బోరుబావి నుండి మంటలు సుమారు 20 మీటర్లు ఎత్తున 25 మీటర్లు వెడల్పుతో ఎగిసిపడుతున్నాయి. ఈ డ్రిల్లింగ్ ప్రదేశాన్ని గతంలో ఓఎన్‌జిసి అన్వేషించి, ఆ తర్వాత వదిలివేసింది. అనంతరం ఈ డ్రిల్లింగ్ ప్రదేశాన్ని ఓఎన్‌జిసి సెప్టెంబర్ 2024లో డీప్ ఇండస్ట్రీస్‌కు సబ్ లీజుకు ఇచ్చింది. వనరుల ఉనికిని అన్వేషించడానికి మరియు గ్యాస్ నిల్వలను పరీక్షి ంచడానికి, గతంలోనే డ్రిల్లింగ్ పూర్తయినందున, ప్రత్యేకంగా కొంచెం లోతుకు (2.7 కి.మీ.) వెళ్లి పెర్ఫొరేషన్ కార్యాచరణను నిర్వహించారు. దీనిని "వర్క్ ఓవర్ రిగ్" అని పిలుస్తారు. ఈ సందర్భంలోనే ఈ సంఘటన జరిగింది. భూగర్భ పొరలో సుమారు 3040 మిలియన్ టన్నుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని అంచనా వేసినట్లు సమాచారం. ప్రస్తుతం, డ్రిల్లింగ్ ప్రదేశాన్ని వేరుచేయడంతో సంఘటన జరిగిన ప్రాంతం నుండి మంటలు వ్యాపించడానికి ఎటువంటి అవకాశాలు లేవని చెబుతున్నారు. ప్రస్తుతం, పేలుడు పరిస్థితి కొనసాగుతోంది. పైప్‌లైన్ వ్యవస్థ కూలి పోవాలి లేదా మొత్తం గ్యాస్ రిజర్వాయర్ పీడనం తగ్గితే పరిస్థితిని అదుపులోకి తీసుకు రావచ్చు. 200 మీటర్ల దూరంలో ఉన్న ప్రధాన పంట కాలువ నుండి మంటలను అదుపు చేసేందుకు నీటి సదుపాయం కల్పించారు. ఓఎన్‌జిసి అధికారులు ఈ ప్రాంత బ్లోఅవుట్ స్థితిగతులను విశ్లేషించడం జరిగిందని, వారు మంటల వ్యాప్తిని అరికడుతూ అదుపు చేసేందుకు కావలసిన ఎక్విప్మెంట్‌ను సిద్ధం చేసుకుంటున్నారని ప్రభుత్వ పరంగా కూడా సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలిపారు. మరో 24 గంటల్లో ఈ బోరు బావి నుండి బ్లో అ వుట్ గ్యాస్ మంటల పరిస్థితి నియంత్రణపై స్పష్టత రానున్నదని అధికారులు చెబుతున్నారు. ఓఎన్‌జిసి యొక్క ప్రాంతీయ సంక్షోభ నిర్వహణ బృందం పరిస్థితిని అంచనా వేస్తోంది. పేలుడును అరికట్టడానికి గల మార్గాలను అన్వేషిస్తోంది. సంఘటన స్థలానికి కలెక్టర్ మహేష్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనా, ఎంపీ హరీష్ మాథుర్, స్థానిక ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ చేరుకుని పరిస్థితిని సమీక్షి ంచారు. అగ్నిప్రమాద నివారణ చర్యలపై అధికారులతో చర్చించారు. ప్రమాద తీవ్రత దృష్ట్యా అక్కడి నుంచి లక్కవరం, ఇరుసుమండ, పోతుమట్ల గ్రామాల ప్రజలను ఖాళీ చేయిస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్పీ పర్యవేక్షణలో భారీ భద్రత ఏర్పాటు చేశారు.

## గ్యాస్ లీకేజీపై సిఎం ఆరా

**విజయవాడ,జనవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ డ్రిల్ సైట్ నుంచి గ్యాస్ లీకేజీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ విషయంపై మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. తాము ఇప్పటికే లీకేజీ ఘటనపై స్థానిక అధికారులతో మాట్లాడామని.. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని సూచించినట్లు సీఎంకు మంత్రులు వివరించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని... సురక్షి త ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంటలను వెంటనే అదుపులోకి తెచ్చేలా చూడాలన్నారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీ ప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకో వాలని మంత్రులకు, అధికారులకు సీఎం సూచించారు. పరిస్థితిపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

# విశాఖ రిఫైనరీలో ముందడుగు

>> ఇంధన భద్రతను బలోపేతం చేయడంలో ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు ఈ ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి స్పందిస్తూ.. ఇది దేశీయ ఇంజినీరింగ్ నైపుణ్యానికి నిదర్శనమని కొనియాడారు. దాదాపు 2,200 మెట్రిక్ టన్నుల బరువున్న మూడు భారీ రియాక్టర్లను పూర్తిగా దేశీయంగానే తయారు చేసి, అసెంబుల్ చేశారని ఆయన వెల్లడించారు. 3.55 లీలీగిశితి సామర్థ్యం గల ఈ యూనిట్, అత్యాధునిక టెక్నాలజీతో తక్కువ విలువైన ముడి చమురు అవశేషాలను 93 శాతం వరకు అధిక విలువైన ఉత్పత్తులుగా మారుస్తుందని తెలిపారు. తూర్పు తీరంలో అత్యంత పురాతనమైన విశాఖ రిఫైనరీని 1956లో కాల్టెక్స్ ఆయిల్ రిఫైనింగ్ ఇండియా 0.675 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ప్రారంభించింది. 1978 నుంచి ఇది హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ యాజమాన్యంలో నడుస్తోంది.

# జెడివాన్స్ ఇంటిపై దాడి

>> అయితే ఆతడిపై అభియోగాలు నమోదయిందీ లేనిదీ వెల్లడికాలేదు. పోలీసులు మాట్లాడుతూ డబ్ల్యుసిపిఓ స్థానిక విభాగం ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుందని మాత్రమే తెలిపింది. అయితే ఈ దాడిసమయంలో జెడివాన్స్ ఓహియో నివాసంలో లేరు. వారాంతంలో అక్కడ ఉన్న వాన్స్ దాడిసమయంలో మాత్రం లేరు. గత వారం వాన్స్ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌ను కూడా కలవలేదు. ఆయన వెనిజులా అధ్యక్షుడిపై చేసిన ఆపరేషన్ స్వయంగా వీక్షించిన సంగతి తెలిసిందే. మార్ ఎ లాగో విడిదినుంచి ట్రంప్‌తోపాటు వీక్షించేందుకు వాన్స్ వెళ్లలేదు. అయితే అందుకు బదులుగా ఉపాధ్యక్షుడు వాన్స్ ఈ ఆపరేషన్‌ను ఒక విడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించి ఆ తర్వాత సిన్సినాటికి వెళ్లిపోయారు. వాన్స్ కార్యాలయం కూడా ఆపరేషన్ వెనిజులాలో జెడివాన్స్ స్వయంగా పర్యవేక్షించినట్లు చెపుతున్నారు. అత్యధిక సెక్యూరిటీ సమస్యల కారణంగా ఈ వివరాలను వెల్లడించలేదు. అయితే అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు తరచూ వైట్‌హౌస్‌లో భేటీ కూడా ఇటీవల అంతగా లేదు. అధికారులు కూడా సెక్యూరిటీ సమస్యలుంటాయని చెపుతున్నారు. ఆప్రాంతంలో భారీ ఎత్తున గట్టి బందోబస్తుఉన్నప్పటికీ దాడి ఎలా జరిగిందన్నదే ఆరాతీస్తున్నారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా రోడ్లన్నీ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుచేసారు. కొన్నిరోజులపాటు రోడ్లపై రాకపోకలు కూడా నిలిపివేసారు.

# మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకోండి

>> అవసరమైతే సోమశిలకూ ఈ జలాలు మళ్లిస్తారని సంబంధిత అధికారులు గతంలోనే తెలిపారు. తొలుత ఈ ప్రాజెక్టును చేపట్టి తదుపరి దశలో బనకచర్లకు మళ్లించాలని రాష్ట్ర ప్రభుత్వం దాదాపు తుది అంచనాకు వచ్చింది. అందుకే గత ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి పిలిచిన టెండర్లను జలవనరుల శాఖ తాజాగా రద్దు చేసింది. కొత్తగా పోలవరంనల్లమలసాగర్ అనుసంధానం పేరుతోనే డీపీఆర్ తయారీకి టెండర్లు పిలవనున్నారు.



## న్యూయార్కు కోర్టురూమ్‌లో వెనిజులా అధ్యక్షుడు మదురో అరెస్టును సవాల్ చేసిన నికోలస్ న్యాయవాదుల బృందం

**న్యూయార్కు, జనవరి 5:** సైనిక చర్యతో అరెస్టుచేసిన వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురోను యుఎస్ అధికారులు న్యూయార్కు కోర్టురూంలో సోమవారం హాజరుపరిచారు. నార్కో ఉగ్రవాదం, డ్రగ్స్ అక్రమరవాణా వంటి వాటిపైనే ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి. అయితే ఆయన తరపు న్యాయవాదులబృందం కొన్ని కీలక పాయింట్లపై ఆయన అరెస్టును సవాల్‌చేయనున్నారు. ప్రస్తుత దేశ అధ్యక్షుడు అయిన మదురో ఒక విదేశీ కోర్టులోప్రాసిక్యూషన్ అభియోగాలనుంచి మినహాయింపు పొందే అవకాశం ఉంది. అంతర్జాతీయ చట్టాలప్రకారం ఇది ఎంతమాత్రం వీలుకాదు. అమెరికా ప్రభుత్వం వరకూ చూస్తే వెనిజులా మదురోను న్యాయబద్ధంగా ఎన్నికైన నాయకుడుగా గుర్తించడంలేదు. అమెరికా దేశీయ చట్టాలప్రకారం మదురో న్యాయవాదుల వాదనలు కొట్టివేసే వీలుంది. అలాగే న్యాయవాదులు మదురోను దాడిచేసి పట్టుకున్న తీరుపైనా సవాల్‌చేయనున్నారు. ఇది ఒక అక్రమ చట్టవిరుద్ధమైన కిడ్నాప్‌కిందకు వస్తుందని, చట్టవ్యతిరేక దాడి కిందకు వస్తుందని, వెనిజులా సార్వభౌమత్వాన్ని దెబ్బతీయడమేనని వాదించనున్నారు. అయితే అమెరికా న్యాయవాదులు ప్రాసిక్యూటర్లు దేశీయ చట్టాలపైనే ఆధారపడి ఆయనపై అభియోగాలు నమోదుచేసారు. దేశీయంగా ఈ బిల్లును 2020 మార్చిలో అమలుకు తెచ్చారు. ఆనాడు అమెరికా సుప్రీం కోర్టు సహజంగానే విదేశీ ఖైదీలను విచారించే వెసులుబాటు కలినపంచింది. వారిని ఏవిధంగా తీసుకువచ్చారన్నది పరిగణనలోకి తీసుకోనవడసరం లేదని అమెరికా గడ్డపైకి వచ్చినతర్వాత వారిని యుఎస్‌కోర్టుల్లో ప్రాసిక్యూట్ చేయవచ్చని వాదించారు. అంతర్జాతీయ చట్టాలు, అమెరికా అధ్యక్షుడి అధికారాలమధ్య ఇపుడు మదురో విచారణ జరగనున్నది. విదేశీ నాయకుడిని ఎలాంటి అంతర్జాతీయ అరెస్టు వారంట్ లేకుండా ఆదేశానికి వెళ్లి ఎలా కిడ్నాప్‌చేసి తీసుకువస్తారని, అందులోను మిలిటరీని ఎందుకు ఉపయోగించాల్సి వచ్చిందన్న ప్రశ్నలతో ప్రాసిక్యూటర్లను ఇరుకున పెట్టాలని మదురో న్యాయవాదులు చూస్తున్నారు.

## భగ్గుమన్న పాతకక్షలు

>> ప్రాణాలను కోల్పోతున్నారు . కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కందనాతి గ్రామంలో సోమవారం ఇద్దరు వ్యక్తులు దారుణ హత్యకు గురయ్యారు. ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు హత్యకు గల కారణాలను ఈ విధంగా వివరించారు. సోమవారం వెంకటేష్ గోవిందు పరమేశ్వర్‌ల పై ప్రత్యర్థి వర్గం ఏక కాలంలో దాడి చేయగా వెంకటేష్ , పరమేశు అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డారు. గోవిందు పై దాడి చేస్తుండగా భార్య వీరేశమ్మ చిన్న పిల్లవాడైన కొడుకు లోకేష్ అడ్డు రావడంతో వారిని సైతం గాయం పరిచారు. గతంలో ఊరి దేవర సందర్భాంగా సొంత సామజిక వర్గానికి చెందిన ఒకే వీధి లో నివాసముంటు కోలాయి నీటి కోసం రెండు వర్గాలు సైతం బిక్కి నరసింహులు బిక్కి రవిలను బిర్యానీ తయారు చేసే గరిటెతో బాదడంతో చనిపోయారు. ఈ విషయంపై ప్రతీకారంతో రగులుతున్న బిక్కి నరసింహ వారసులు రాజినెపంతో వేరే గ్రామంలో నివసిస్తున్న ప్రత్యర్థులు కందనాతి గ్రామంలోకి రప్పించారు. ప్రతీకార్య తీర్చుకోడానికి అవకాశం కోసం ఎదురుచూసిన ప్రత్యర్థివర్గం సోమవారం ఒకేసారి ఏకధాటిగా ఎక్కడ ఉన్న వాళ్ళని అక్కడ మట్టుపెట్టాలని దాడి చేసారు. ప్రత్యర్థుల దాడి లో ఒకరిని పొలంలో ఒకరిని ఇంట్లో, పొలం పనులు ముగుంచుకుని ట్రాక్టర్ పై ఇంటికి తిరుగు వస్తుండగా ఇంకో వ్యక్తిని గడ్డపారతో పొడవడంతో పేగులు బయటపడ్డాయి విషయం తెలుసుకున్న బంధువులు పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని గాయాలయిన గోవిందుని భార్య వీరేశమ్మను కొడుకు లోకేష్‌లను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తరువాత మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు . ఈ హత్య సంఘటన జిల్లాలో ఫ్యాక్షన్ భగ్గుమనడంతో డీఎస్పీ భార్గవి, సిఐ లు, ఎస్ఐలు గ్రామాన్ని చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘునటనులు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సంఘటన పై కేసు నందు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ భార్గవి తెలిపారు.

## మరో ఎఫ్ఐఆర్

>>హైకోర్టు గతంలోనే ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఈ పరిణామం జరిగింది. ఇక పరకామణి చోరీకి సంబంధించి మరో ఎఫ్ఐఆర్ నమోదు అంశంపై సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాలని సీఐడీ, ఏసీబీ అధికారులకు హైకోర్టు సూచించింది. ఈ క్రమంగా ఈ కేసులో మరిని సంచలనాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

### వారం - వర్జ్యం

06-01-2026, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం,పూర్వాషాఢ కార్తె
తదియ ఉ.8.03,
ఆశ్లేష మ.12.22
వర్జ్యం : రా.12.11-1.46
దు.ఉ.8.52-9.37, 2) రా.10.17-11.02
శుభసమయం:ఉ.9.45-10.15, సా.6.30-7.30
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం:**జీవితం ఒకే గాడిలో సాగుతున్నట్లుగా భావిస్తారు. కొత్తదనాన్ని కోరుకుంటారు. వాహన సౌఖ్యం.

**వృషభం:**ఊహాలోకాలలో విహరిస్తారు. శారీరక, మానసిక శ్రమ అధికంగా ఉంటుంది. ఇంటర్వ్యూలలో పాల్గొంటారు.

**మిథునం:** మంచితో మీరు చేసే ఒక పనిని మీ ప్రత్యర్థి వర్గం చెడుగా ప్రచారం చేస్తుంది. ప్రయాణాలు.

**కర్కాటకం :**సంతానాన్ని క్రమశిక్షణలో నడిపించుకోవడానికి గాను చేసే యత్నాలు కొంతవరకు ఫురోగిస్తాయి.

**సింహం:** మీ ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. వ్యాపారాలలో మెలుకువ అవసరం.

**కన్య:** రాజకీయ పరిచయాలవలన లాభనష్టాలు సరిసమానంగా ఉంటాయి. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**తుల :** ఏ సంగతీ తేల్చకుండా వాయిదా వేస్తూ వస్తున్న ఒక విషయంలో మీ నిర్ణయాలను స్పష్టంగా తెల్చిచెప్పలేని పరిస్థితి.

**వృశ్చికం:**ప్రయత్నాలు ఫలిస్తాయి. సన్నిహితుల నుండి సహాయసహకారాలు అందుకుంటారు. వస్తువులు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:**కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి వ్యాపారాలలో ఊహించని మార్పులు చోటు చేసుకుంటాయి.

**మకరం:** పారిశ్రామిక రంగాల వారికి అనుకూలంగా వుంటుంది. ప్రయాణాలు అలసటకు లోనుచేస్తాయి. ప్రయాణాలు.

**కుంభం:** చెవి, ముక్కు, గొంతు సంబంధిత ఇబ్బందులు చోటు చేసుకుంటాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**మీనం :** మీరు చేసే ప్రయత్నాలు నిదానంగా సాగుతాయి. బంధువుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోటి, హైదరాబాద్

06-01Pg3exHMNWJQETPCR.qxd:06-01Pg3exHMNWJQETPCR.qxd 1/1/02 7:21 AM Page 1






## తెలుగు భాష మంచి జీవన విధానాన్ని, సంస్కారాన్ని నేర్పుతుంది

**- ఆంధ్ర సారసత్వ పరిషత్ అధ్యక్షుడు డా. గజల్ శ్రీనివాస్**

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు భాష మంచి జీవన విధానాన్ని,సంస్కారాన్ని నేర్పుతుందని ఆంధ్ర సారసత్వ పరిషత్ అధ్యక్షుడు డా. గజల్ శ్రీనివాస్ అన్నారు.మానవీయ సంబంధాలు బలీయంగా నిలవాలంటే మాతృభాషను మరిచిపోకూడదన్నారు.తెలుగు ప్రతి ఒక్కరి శ్వాస కావాలన్నారు.మాతృభాష తరువాతనే ఇతర భాషలపై ఆసక్తి చూపాలన్నారు. ప్రపంచ తెలుగు మహాసభలకు సభాధ్యక్షత వహించిన డా. గజల్ శ్రీనివాస్ తన అధ్యక్షోపన్యాసంలో తెలుగు భాష తోరణంలా రాష్ట్రాన్ని మార్చాలని, వ్యాపార బోర్డులు అన్నీ తెలుగులో తప్పనిసరి ఉండేలా చూడాలని కోరారు. 52 దేశాల నుంచి తెలుగు ప్రతినిధులు, కవులు, భాషా ప్రేమికులు వేలాది మంది పాల్గొన్నారని, 25 వేల మంది విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారని వివరించారు. ఇది ఒక అనురాగ సంగమంగా ఆయన అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, తెలంగాణ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ ఛైర్మన్ బులుసు శివశంకరరావు, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యేలు మహమ్మద్ నజీర్, జి.మాధవి, బి.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగులో మాట్లాడితేనే భాషకు మనుగడ

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**- పరిపాలన భాష తెలుగులోనే ఉండాలి**
**- శుభలేఖలు తెలుగులోనే అచ్చు వేయించాలి**
**- తెలుగు వారు తెలుగులోనే మాట్లాడుకోవాలి**
**- పుష్ప గుచ్ఛాలు వద్దు పుస్తకం బహుమతిగా ఇవ్వండి**
**- కట్టు బొట్టు తెలుగు సంప్రదాయాలు కొనసాగించాలి**

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగులోనే మాట్లాడతామని సంక్రాతికి ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేసుకోవాలి మానవ సంబంధాల్లో వ్యక్తీకరణ భాష అని, వీనుల విందైన సౌందర్యమైన తెలుగు భాష రామాయణ కాలం నుంచే ఉందని, తెలుగు వెలుగుకు అందరూ కృషి చేయాలని భారత పూర్వ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు కోరారు. ఏటుకూరులో జరుగుతున్న ప్రపంచ తెలుగు మహాసభల సమాపనోత్సవ సభ సోమవారం సాయంత్రం ఐదు గంటలకు జరిగింది. తెలుగు మాట్లాడకపోతే సంపూర్ణ మనుగడ ఉండదని, ప్రాణం వున్నా జీవం లేనట్లేనని ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. తెలుగు వాడు తెలుగు మాట్లాడితే తెలుగు బతుకుతుందని ఆయన స్పష్టం చేశారు. పాలనా భాష తెలుగులోనే ఉండాలని, పథకాలకు తెలుగు పేర్లు పెట్టాలని ఆయన సూచించారు. అందమైన తెలుగు భాష ఆత్మ సింధువులాంటిదని అభివర్ణించారు. మాతృ దేశాన్ని, మాతృ భూమిని, మాతృ భాషను ప్రేమించకుంటే బతికివున్నా చనిపోయినట్లే అని ఆయన అన్నారు. తెలుగు పాఠశాల వీధి బడిలో చదువుకునే తాను ఉప రాష్ట్రపతి అయ్యానని, మాతృ భాషలో చదివిన వారే అత్యున్నత స్థానాల్లో ఉన్నారని, అందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ తాజా నిదర్శనమని వెంకయ్య నాయుడు వివరించారు. ఇంట్లో వీధిలో గుడిలో బడిలో అమ్మ భాష తెలుగు లోనే మాట్లాడుకోవాలని, భాష పోతే శ్వాస పోయినట్లేనని ఆయన చెప్పారు. భాష కోసం ఉద్యమించాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరు తెలుగు లోనే మాట్లాడితే భాషాభివృద్ధి జరుగుతుందన్నారు. తెలుగు భాష పరిరక్షణ కోసం కవులు కళాకారులు కృషి చేయాలని, మాతృ భాషను గౌరవించాలని కోరారు. పరాయి భాషను ద్వేషించక్కర లేదని, ప్రభుత్వం ఉత్తర్వులు మాతృ భాషలోనే ఉండాల్సిన అవసరం ఉందన్నారు. డా. గజల్ శ్రీనివాస్ అధ్యక్షత వహించిన ఈ సమాపనోత్సవ సభలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఎమ్మెల్యే రవి కుమార్, నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, బాలకోటయ్య, బిజెపి అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్, నటుడు సాయి కుమార్, మా శర్మ, దవేజీ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు. బోధన్ కు చెందిన ఫాతిమా భగవద్గితను ఐదు భాషల్లోకి అనువదించగా ఆ గ్రంథాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. తెలుగుదేలయన్న దేశం తెలుగు అంటూ గుమ్మడి గోపాలకృష్ణ పద్యగానంతో ఉర్రూతలూగించారు. నటుడు సాయి కుమార్ ను జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించారు. రెడ్ క్రాస్ చైర్మన్ వై. డి. రామారావు, సోమంచి విజయ్ కుమార్ లను సత్కరించారు.

## మానవీయ విలువలు, సంప్రదాయాలు కనుమరుగవుతున్నాయి

**- గోవా గవర్నర్ పూసపాటి అశోక గజపతి రాజు**





**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:**మానవీయ విలువలు, సంప్రదాయాలు కనుమరుగవుతున్నాయని గోవా గవర్నర్ పూసపాటి అశోక గజపతి రాజు ప్రపంచ తెలుగు మహాసభల్లో మాట్లాడుతూ , భావి తరాలకు సరైన దిశలో అందించలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు భాష పరి వ్యాప్తి, రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత గా భావించాలని, ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆధునిక యుగంలో కొత్తదనాన్ని స్వాగతిస్తూనే విలువలు సంప్రదాయాలు కాపాడుకోవాలని, ముందుకు తీసుకెళ్లాలని కోరారు. తెలుగు ఖ్యాతిని దేశవిదేశాలకు చాటిచెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని కొనియాడారు. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ ద్వారానే సామాన్యులైన ఎంతోమంది రాజకీయాల్లోకి రాగలిగారని, 25 ఏళ్ల వయసులో తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి నేడు సభాపతి స్థానంలో కూర్చునేలా చేసింది ఎన్టీఆరేనని భావోద్వేగంతో పేర్కొన్నారు. ప్రాథమిక విద్యాభ్యాసంలో మాతృభాష ఆవశ్యకతను ఉందన్నారు., మాతృభాషపై మమకారం అందరికి ఉండాలన్నారు,.ఇంగ్లీష్ కోసం తెలుగును వదులుకోవద్దన్నారు. మాతృభాషపై పట్టు ఉంటే ఏ భాషనైరా అర్థం చేసుకోవచ్చునన్నారు.ఆయనను సభావేదికపై సీఎం చంద్రబాబు,మహాసభల నిర్వాహకులు గజల్ శ్రీనివాస్,స్పీకరు అయ్యన్న పాత్రుడు ఘనంగా సత్కరించారు.

## తెలుగు భాషలో పరిపూర్ణ జ్ఞానం సాధిస్తే ఏ భాషనైనా సునాయాసంగా అభ్యసించవచ్చు

**- కేంద్రగ్రామీణాభివృద్ధి సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్**



**విజయవాడ, జనవరి5 ,ప్రభాతవార్తప్రతినిధి :** తెలుగు భాషలో పరి పూర్ణ జ్ఞానం సాధిస్తే ఏ భాషనైనా సునా యా సం అభ్యసించ వచ్చునని గ్రామీణాభి వృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మాతృభాష మాత్రమే అన్ని భాషలపై ఆసక్తిని పెంచుతుందన్నారు.మాట్లాడటం వచ్చినప్పుడే అధ్యయనం సాధ్యమన్నారు.ప్రపంచ తెలుగు మహాసభల ముగింపు కార్యక్రమంలో పెమ్మసాని మాట్లాడుతూ సాంప్రదాయ సంగీత రూపాలను గ్రంథాలను తెలుసుకునేందుకు తెలుగు భాష తలుపులు ఎప్పుడూ తెరుచుకునే వుంటాయని, తెలుగును ఇంటి నుంచే కాపాడుకోవాలని కోరారు. అమెరికాలో వున్న తాను మూలాలను మరచిపోలేదు, భాషను మరచిపోలేదని చెప్పారు. ఎవరైనా తెలుగు భాషను మరచిపోవడం ముమ్మాటికీ తప్పు అని ఆయన అన్నారు. తల్లిదండ్రులు తొలి గురువులుగా తెలుగు భాష పిల్లలకు నేర్పించాలని సూచించారు. కంప్యూటర్ యుగంలో తెలుగు మరచిపోకుండా ఒక ఉద్యమం లా కృషి చేసి తెలుగు భాష వ్యాప్తికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. తల్లి పాల భాషను ఎన్నటికి మరువకూడదన్నారు.,ప్రపంచం నలుగు చెరుగుల ఉన్న తెలుగువారిని గుంటూరుకు రప్పించిన గజల్ శ్రీనివాస్‌ను ఆయన అభినందించారు.

## తెలుగు భాష, సంస్కృతుల పరిరక్షణే మనందరి బాధ్యత

**- పాఠశాలల్లో తెలుగు తప్పనిసరి కావాలి - అమ్మనాన్న పిలుపులోని మాధుర్యం మమ్మీ, డాడీలో ఉండదు: స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



**విజయవాడ,జనవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు భాషను పరిరక్షి ంచుకోవడం, మన సంస్కృతి సంప్రదాయాలను భావి తరాలకు అందించడం ప్రతి తెలుగువాడి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. గుంటూరు వేదికగా మూడు రోజుల పాటు అట్టహాసంగా సాగిన 3వ ప్రపంచ తెలుగు మహాసభలు ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.ఈ మహాసభల వేదికకు స్వర్గీయ ఖినందమూరి తారక రామారావుఖి గారి పేరు పెట్టడంపై స్పీకర్ హర్షం వ్యక్తం చేశారు. విశ్వవ్యాప్తంగా తెలుగువాడి గొప్పతనాన్ని చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు గారి సమక్షంలోనూ తెలుగువారి ఆత్మగౌరవం విషయంలో ఎన్టీఆర్ రాజీపడలేదని, పార్టీ పేరులోనే ఖితెలుగుఖిను పెట్టుకున్న మహోన్నత వ్యక్తి అని స్పీకర్ గారు ప్రశంసించారు. ప్రస్తుత సమాజంలో పిల్లలు పరభాషా వ్యామోహంలో పడి మాతృభాషకు దూరమవుతున్నారని స్పీకర్ ఆవేదన వ్యక్తం చేశారు.అమ్మనాన్న అనే పిలుపులో ఉన్న మాధుర్యం, ఆప్యాయత.మమ్మీడాడీ అనే పిలుపుల్లో ఉండదని తల్లిదండ్రులు గ్రహించాలన్నారు. ఇంట్లో పిల్లలతో తెలుగులోనే మాట్లాడాలని, భోజన సమయంలో సెల్ ఫోన్లను పక్కనపెట్టి కుటుంబ సభ్యులతో గడపాలని హితవు పలికారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం సంక్రాంతి, ఉగాది, శ్రీరామనవమి వంటి పండుగల ప్రాభవం తగ్గుతుండడం, మన తెలుగు సంవత్సరాదిని మర్చిపోయి డిసెంబర్ 31 వేడుకలకు ప్రాధాన్యత ఇవ్వడం విచారకరమన్నారు. అలాగే కనుమరుగవుతున్న సత్యహారిశ్చంద్ర, రామాంజనేయ యుద్ధం వంటి పద్య నాటకాలను పునరుద్ధరించాల్సిన ఆవశ్యకత ఉందని నొక్కి చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్, కాన్వెంట్ అనే తేడా లేకుండా ప్రతి పాఠశాలలో తెలుగు భాషను తప్పనిసరి పాఠ్యాంశం చేయాలని స్పీకర్ అభిప్రాయపడ్డారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, యోగా, ఎన్.సి.సి, రెడ్ క్రాస్ వంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. సుమారు 35 - 40 దేశాల నుండి ప్రతినిధులను రప్పించి, ఈ మహాసభలను విజయవంతం చేసిన నిర్వాహకులు గజల్ శ్రీనివాస్, వారి బృందాన్ని స్పీకర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ముఖ్యంగా అమరావతి గీతాలాపన నృత్య ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది.



## ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

**- తిరుపతి ఎస్పీ లంకెల**

**తిరుపతి,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** పలు రకాల సమస్యలతో బాధితులు,ప్రజలు తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంకు వచ్చి ఇచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో మీకోసం ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ప్రజలు చేరుకున్నారు. వారందరి ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ సుబ్బరాయుడు ప్రతి ఒక్కరితో స్వయంగా మాట్లాడారు. ప్రజల ఫిర్యాదులు, సమస్యలపై పోలీసు అధికారులు ఆలస్యం చేయారాదని, దివ్యాంగులు, వృద్ధులు, మహిళలు ఫిర్యాదులకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. సోమవారం దాదాపు 101 ఫిర్యాదులు రావడంతో వాటిని సంబంధిత అధి కారులకు అప్పగించారు. ఈ సమస్యలపై విచా రణ చేసి న్యాయం చేయాలని ఎస్పీ సూచిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవిమనోహరచారి, రామకృష్ణ, డి ఎస్పీలు జె.వెంకటనారాయణ(ఎస్‌బి), భక్త వత్సలం, రామకృష్ణమాచారి, శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.

## వెనెజులాపై అమెరికా దాడి దుర్మార్గం: సిపిఐ రామకృష్ణ

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** వెనుజులాపై అమెరికా దాడిని సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. ఒక దేశంపై మరో దేశం దాడి చేయడం అత్యంత దుర్మార్గమని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. వెనుజులాపై అర్ధరాత్రి సమయంలో అమానుషంగా దాడి చేయించి, అమాయకులను చంపడం, ఆ దేశాధ్యక్షుడు మదురోతో సహా అతని కుటుంబాన్ని కిడ్నాప్ చేయటం అనాగరిక చర్యగా అభివర్ణించారు. ట్రంప్ రెండో పర్యాయం అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం అందరినీ బెదిరించే స్థాయికి దిగజారారని, టారిఫ్‌లు పెంచుతున్నారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా వెనుజులా దేశంలో ఉన్న ఆయిల్ నిక్షేపాలపై కన్నేసిన ట్రంప్ వాటిని కొల్లగొట్టే దురుద్దేశంతోనే ఇటువంటి దురాక్రమణకు పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. వెనుజులాపై అమెరికా దాడిని ప్రజలు, ప్రజాతంత్ర వాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు. వెనుజులా దేశానికి మద్దతుగా ప్రపంచ వ్యాప్తంగా ప్రజలంతా గళమెత్తాలని, ప్రధాని మోడీ ట్రంప్ దుశ్చర్యలను ఖండించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం గత 18 నెలల కాలంలో విద్యుత్ భారాల రూపంలో దాదాపు రూ.24 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య తెలిపారు. రూ.8,274 కోట్ల మేర తప్పుడు ప్రతిపాదనలపై సమగ్ర విచారణ జరపాలని ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును విరమించుకోవాలన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమంటూ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని చంద్రబాబు ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం అదానితో చేసుకున్న అన్ని అక్రమ ఒప్పందాలనూ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విద్యుదుత్పత్తిలో జెన్‌కో రికార్డు 6,009 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

**ఇంజినీర్లు, అధికారులకు సిఎం అభినందనలు**



**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థ ఏపీ జెన్‌కో ఉత్పత్తిలో చరిత్ర సృష్టించింది. రికార్డులను తిరగరాసిన నేపథ్యంలో ఇందుకు సంబంధించిన కీలక సమాచారాన్ని వెల్లడించింది థర్మల్ ప్లాంట్ల ద్వారా 5,828 మెగావాట్లు, జల విద్యుత్ ద్వారా 181 మెగావాట్లు మొత్తం 6,009 మెగావాట్లను ఉత్పత్తి చేసింది. ఉత్పత్తి సామర్థం పెరగడం వల్ల గతంతో పోలిస్తే రోజుకు సుమారు 1,500 మెగావాట్ల విద్యుత్ థర్మల్ ప్లాంట్ల ద్వారా గ్రిడ్‌కు అదనంగా అందుతోందని అధికారులు తెలిపారు. నాణ్యమైన బొగ్గు వినియోగం ఫలితాలను ఇస్తోందన్నారు. ఏపీ జెన్‌కో, ఏపీ విద్యుత్ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (ఏపీపీడీసీఎల్)లకు విజయవాడ, కడప, నెల్లూరు జిల్లాల్లో 6,610 మెగావాట్ల స్థాపిత సామర్థం ఉన్న థర్మల్ యూనిట్లు ఉన్నాయి. వాటిద్వారా గతంలో 4 వేల మెగావాట్ల ఉత్పత్తే కష్టమయ్యేది. ప్రస్తుతం 5,828 మెగావాట్ల ఉత్పత్తి గ్రిడ్‌కు అందుతోంది. ప్లాంట్ల స్థాపిత సామర్థంలో సగటున 88.79 శాతం ఉత్పత్తి వస్తోంది. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేని కారణంగా జల విద్యుత్ ఉత్పత్తికి అవకాశం తక్కువ. ఈ పరిస్థితుల్లోనూ మాచ్‌ఖండ్ జల విద్యుత్ ప్రాజెక్టు నుంచి 120 మెగావాట్లు, నాగార్జునసాగర్ కుడికాలువ పంప్ హౌస్ ద్వారా 40 మెగావాట్లు, హంపి పవర్ హౌస్ ద్వారా 14 మెగావాట్ల విద్యుత్ గ్రిడ్‌కు అందింది. జెన్‌కో థర్మల్ కేంద్రాల ఉత్పత్తి సామర్థం పెరగడం వల్ల సుమారు 50 మిలియన్ యూనిట్ల (ఎంయూ) విద్యుత్ అదనంగా డిస్కంలకు అందుబాటులోకి వస్తుందని అంచనా. ఆ మేరకు పీక్ డిమాండ్ వేళల్లో విద్యుత్ అందుబాటులోకి వస్తోంది. దీంతో బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోళ్లు తగ్గాయి. 2024 25లో బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.3 వేల కోట్ల విలువైన విద్యుత్‌ను డిస్కంలు అధిక ధరకు కొన్నాయి. విద్యుత్‌కు మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను బట్టి యూనిట్‌కు గరిష్ఠంగా రూ.10 చొప్పున ఖర్చు చేశాయి. ముందస్తు ఒప్పందాల ద్వారా యూనిట్‌ను సగటున రూ.15కు కొన్నాయి.

# తిరుమల సమాచారం

## 15నుండి తిరుమల ఆలయంలో సుప్రభాతసేవ



**తిరుమల,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజామున 2.30గంటలకు దేవదేవుడిని నిద్రనుండి మేల్కొలిపేందుకు వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే సుప్రభాతసేవ తిరిగి ఈనెల 15వతేదీ గురువారం నుండి పునఃప్రారంభంకానుంది. ధనుర్మాసం ఘడియలు 14వతేదీతో అర్ధరాత్రితో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో 15వతేదీ కనుమపర్వదినంనుండి ఏడుకొండలస్వామికి "కౌసల్యా సుప్రజారామా పూర్వాసంధ్యా ప్రవర్తితే"అనే నామం వినిపించనుంది. ప్రతి ఏడాది డిసెంబర్ 16వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభంతో వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ రద్దయి ఆ స్థానంలో గోదాదేవి తిరుప్పావై పాశురాలు పారాయణం జరుగుతుంది. జనవరి 14వ తేదీతో ధనుర్మాసం ముగిస్తే యధాప్రకారం ఏడాదంతా సుప్రభాతసేవతోనే స్వామివారిని మేల్కొలుపుతారు.

## 16న పార్వేట ఉత్సవం.. అడవిలో వేటకు వెంకన్న



**తిరుమల,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి పండుగ మరుసటిరోజు కనుమ పండుగనాడు సాంప్రదాయాలను పాటిస్తూ వడ్డీకాసుల శ్రీవేంకటేశ్వరస్వామి అడవిలో వేటాడటం ఆనవాయితీ. 16వతేదీ శుక్రవారం మధ్యాహ్నం నిత్యకైంకర్యాలు ముగించుకున్న తరువాత శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామివారు. శ్రీకృష్ణస్వామి వేర్వేరు పల్లకీలపై ఛత్రచామర మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా పార్వేటమండపం వెళతారు. అక్కడ ఆలయ అర్చకులు, అధికారులు స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆస్థానం నిర్వహిస్తారు. వైకుంఠం నుండి భూలోకానికి వచ్చిన శ్రీనివాసుడు కనుమపండుగ రోజు వేటాడటం పరిపాటి. ఈ సాంప్రదాయాన్ని టిటిడి అధికారులు పాటిస్తూ తిరుమలలో పార్వేటమండపం అటవీప్రాంతంలో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన అడవిజంతువుల ప్రతిమలను ఈటెలతో వేటాడటం ,అర్చకులు మూడుసార్లు ముందుకు వెళ్లి వెనక్కువచ్చి బాణాలు వేయడం కనువిందు చేస్తుంది.

## టిటిడి భూములు, స్థలాలు ఆస్తులపై ఖచ్చితమైన రికార్డులు

**- తిరువాభరణాల రిజిస్టర్లు డిజిటలైజ్ : టిటిడి ఇఒ ఎకె సింఘాల్**



**తిరుమల,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతిదేవస్థానంకు సంబంధించి దేశవ్యాప్తంగా ఉన్న భూములు, స్థలాలు, ఇతర ఆస్తులపై స్థిరమైన ,ఖచ్చితమైన రికార్డులు రూపొందించాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ అధికారులను ఆదేశించారు. ఇందుకు నిపుణుల సహకారం తీసుకోవాలని సూచించారు.తిరుమల ఆలయంతోబాటు టిటిడి ఆలయాల్లోని తిరువాభరణాల రిజిష్టర్లను డిజిటలైజ్ చేసి డాక్యుమెంట్లను రూపొందించాలన్నారు. దేశవ్యాప్తంగా టిటిడి కల్యాణమండపాలు ఆదరణలో ఉన్నవి ఎన్ని, ఆదరణలోలేనివి ఎన్ని అనే వివరాలతోబాటు ఆధునీకరించబడిన వాటి వివరాలను సిద్ధం చేయాలన్నారు. భక్తులు సౌకర్యవంతంగా వినియోగించుకోవడానికి సమగ్ర విధానాన్ని రూపొందించి టిటిడి బోర్డు సమావేశంలో నివేదించాలని తిరుపతి జెఇఒ వీరబ్రహ్మంను ఆదేశించారు. సోమవారం టిటిడి పరిపాలన భవనంలో జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ టివి సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి,డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, డిప్యూటీ ఇఒలు తదితరులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ సింఘాల్ మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల్లో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన టిటిడి కల్యాణమండపాల నిర్వహణపై సమగ్ర నివేదికను రూపొందించాలని ఆదేశించారు. టిటిడిలో అన్ని విభాగాల్లో మౌళిక వసతులకు సంబంధించి టూల్స్,ప్లానింగ్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. తిరుమల,తిరుపతిలోని వసతి గృహాలలో ఎఫ్ఎంఎస్ సేవలకు సంబంధించి ఇప్పటికే ఉన్న యాప్‌ను భక్తులకు మరింతగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. భక్తులు యాప్‌ను సులభంగా డౌన్‌లోడ్ చేసుకునేలా క్యూఆర్‌కోడ్‌ను ఏర్పాటుచేసి, తమ అభిప్రాయాలను స్వయంగా నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. టిటిడి వసతి గృహాలలో ఫెసిలిటి మేనేజ్‌మెంట్ సేవలను మరింత మెరుగుపరచి,భక్తులలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. టిటిడి అనుబంధ ఆలయాల్లో భక్తులకు దర్శన టిక్కెట్లు, ఆర్జితసేవలల్లో పాల్గొనే భక్తుల బహుమానాల జారీకి టిక్కెట్ స్కానింగ్ సదుపాయం కల్పించాలన్నారు.ఇంజనీరింగ్ విభాగంలో గుత్తేదారులకు సకాలంలో చెల్లింపులు చేపట్టాలని, టిటిడి వేదపాఠశాలల్లో బోధన సిబ్బందిని భర్తీచేయాలని ఇఒ సింఘాల్ ఆదేశించారు.

## తెలుగు కమ్మదనాన్ని పరిమళించిన అక్షరాల ఝరి

**- ప్రపంచ తెలుగు మహాసభలో ఆకట్టుకున్న కవి సమ్మేళనాలు, అష్టావధానాలు, కళా సాంస్కృతిక ప్రదర్శనలు**
**- ఆకట్టుకున్న కోకా విజయలక్ష్మి శిష్య బృందం ప్రదర్శించిన తెలుగు తల్లి నృత్య రూపకం**

**తెలుగుమహాసభల్లో కవితాగానం, సాహిత్య ప్రసంగాలు చేసిన కవయిత్రులు**



**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** మాతృభాషా ఔనతిని వివరిస్తూ, తెలుగు కమ్మదనాన్ని వివరిస్తూ గుంటూరు శ్రీసత్యసాయి నగరం మూడు రోజులుగా ఆంధ్రసారసత్వపరిష్ ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగుమహాసభలు జరుగుతున్నాయి.ఇక్కడ మూడు రోజులు కవితా అక్షర పరిమళాల కవి ఝరి ప్రవహిస్తుంది. సుప్రసిద్ధ సాహితీవేత్త కలిమిశ్రీ.రచయిత్రులు త్సవటల్లి నీరజాచంద్రాన్ సమన్వయంలో కవి సమ్మేళనాలు జరుగుతున్నాయి.ప్రకృతి, వ్యక్తిత్వ వికాసం, సమాజ అసమానతలు, విద్య, మహిళల జీవితం, సనాతన ధర్మం, కాలుష్య పోకడలు ఇలా అన్ని రంగాలనూ స్పృశిస్తూ మనసులోని భావాలకు అక్షర రూపమిస్తూ సాహిత్యంలో యువ రక్తం పరవళ్ల తొక్కుతోంది. గుంటూరులో జరుగుతున్న ప్రపంచ తెలుగు మహాసభలు వేదికగా యువ కవులు, కవయిత్రులు, కవిత్వాలు, రచయితలు తమ రచనలను చెప్పారు. ఈ సందర్భంగా కొందరు తమ భావాలను పంచుకున్నారు.విజయవాడ వాసి పుచ్చా చిన్మయి. ఇంటర్ రెండో ఏడాది చదువుతుంది. చిన్మయి తల్లిదండ్రులు చిన్నప్పటీ నుంచీ పుస్తకాల్ని చదివించేవారు. అలా తెలుగుపై ఇష్టం ఏర్పడేలా చేశారు. బాలభారతం, నీతికథలు ఎక్కువగా చదువుతుంది. కవిత్వం రాస్తుంది. 9వ తరగతిలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం బాలప్రతిభా పురస్కారం అందించింది. చేప జీవితాన్ని స్పృశిస్తూ రాసిన ˘గాజు గదిల్లో కవిత్వం చిన్మయికి మంచి గుర్తింపును తెచ్చింది. విద్యావ్యవస్థలోని లోపాలపై˘బాల ఖైదీ, కాలుష్యంపై˘ప్రకృతి బ్రహ్మ కవిత్వాలను రాసింది. ఆడపిల్ల జీవితంలోని ఒడుదొడుకులు, ఎంచుకున్న రంగంలో విజయం సాధించేందుకు పడే తపనపై నవల రాయాలనుకుంటుంది. ఇన్ఫోసిస్‌నారాయణమూర్తి సతీమణి సుధామూర్తి జీవితం తనకు స్ఫూర్తి అని చెబుతోంది. శ్రీకాకుళం జిల్లా వాసి ఎచ్చెర్ల పి.హిమలక్ష్మి ్మ. కవయిత్రిగా తొలిసారి తెలుగు మహాసభల్లో పాల్గొంది. మొదటిసారి కవిత్వాన్ని వినిపించడం ఆనందాన్ని ఇచ్చిందని హర్షం వక్తం చేస్తుంది. ˘ప్రకృతి నా నేస్తం అన్నే కవిత్వాన్ని వినిపించింది. చిన్నతనం నుంచి తెలుగన్నా, ప్రకృతి అన్నా ఎంతో ఇష్టమని చెబుతోంది. ఇదే నన్ను సాహిత్యం వైపు నడిపించిందని హిమలక్ష్మి ్మ తెలిపింది. పరిసరాల్ని చూస్తూ ఆరాధిస్తూ కవితలు రాస్తోంది. ఇప్పటిదాకా 150 వచన కవిత్వాలు రాసింది. తిరుపతి వాసి కె.నవీన్ కుమార్, తిరుపతిలో నిర్వహించిన తెలుగు మహాసభలకు తొలిసారి విద్యార్థిగా హాజం ˘య్యారు. అప్పుడే నవీన్ కుమార్‌కు కవి సమ్మేళనంలోని శ్రీశ్రీ కవిత్వం గురించి తెలిసింది. ఆయన రాసిన రచనలపై ఇష్టం ఏర్పడింది. మహా ప్రస్థానం చదివాను. అందులోని ప్రతి పదమూ నా మనసుకు హత్తుకుంది. అప్పటి నుంచి సాహిత్యం వైపు అడుగులు వేశాను అని నవీన్ కుమార్ తెలిపారు. ఆలయాల గొప్పతనాన్ని వివరిస్తూ రాసిన ˘పంచాక్షర్థి కవిత్వంతో ఎంతో గుర్తింపు వచ్చింది. తెలుగు గొప్పతనాన్ని వివరిస్తూ˘అమ్మ నేర్పిన మొదటి అమ్మ తెలుగు కవిత్వాన్ని చెప్పాను అని అన్నారు. చిర్యాలకు చెందిన కాపురపు రవికుమార్. ఎంబీఏ పూర్తి చేశారు.˘విరాగ్గి కలం పేరుతో రచనలు రాస్తున్నారు. పదో తరగతిలో తెలుగు మాస్టారు చెప్పిన గుర్రం జాషువా పద్యాలు సాహిత్యంపై ఇష్టాన్ని పెంచాయని చెబుతున్నారు.

## రాయలసీమ ద్రోహి జగన్ : మంత్రి నిమ్మల రామానాయుడు మండిపాటు



**విజయవాడ, జనవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర చరిత్రలో రాయలసీమ ప్రాంతానికి ఏ ముఖ్యమంత్రి చేయని రీతిలో జగన్ ద్రోహం చేశారని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుఆరోపించారు .తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాయలసీమ ఎత్తిపోతలపై చేసిన వ్యాఖ్యలు ఏపీలో వేడెక్కాయి.రేవంత్ వ్యాఖ్యల్లో నిజం లేదని ఏపీ ప్రభుత్వం ఇదివరకే పేర్కొందని మంత్రి రామానాయుడు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మాజీ సీఎం జగన్ వల్లే రాయలసీమ ఎత్తిపోతల పథకంపై స్టే ఆర్డర్ వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని వినియోగించుకుంటున్నప్పుడు, దిగువన ఉన్న పోలవరం ప్రాజెక్టు నుండి ఆంధ్రప్రదేశ్ సైతం నీటిని వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. గొడవలు వద్దు.. మాకు నీళ్లే కావాలి.. అమరావతిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ని జాయితీకి, నిలకడకు, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం ఏపీ సీఎం చంద్రబాబు అని ఆయన కొనియాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మీడియా సంస్థల్లో ఎన్ని అబద్ధాలు అచ్చేసినా, రాష్ట్ర ప్రజలు వాటిని నమ్మే స్థితిలో లేరని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ నేతల వివాదాలను ఆంధ్రప్రదేశ్‌లోకి చొప్పించి, తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూడటం అవివేకమని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. గోదావరి నది నుండి ఏటా 3,000 టీఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలుస్తుంటే, అందులో 200 టీఎంసీల నీటిని వినియోగించుకుంటే అభ్యంతరం ఎందుకని ప్రశ్నించారు.

6-1 pg4.qxd:6-1 pg4.qxd 1/1/02 6:09 AM Page 1



వార్త

మన సమస్యలకు పరిష్కారాలు మన దగ్గరే ఉంటాయి. కానీ మనం ఎవరో పరిష్కరించుకోవాలని అనుకుంటామంతే.

-షేక్స్పియర్

# పర్యావరణంతో పరాచకాలొద్దు!

కళ్ళెదుట మానవాళి తట్టుకోలేనంతగా పర్యావరణ విధ్వంసం జరుగుతుంటే అగ్రదేశాలు కళ్ళప్పగించి చూస్తున్నాయే తప్ప తమవంతు ప్రయత్నమేదీ చేయటానికి ముందుకు రావడం లేదు. అదే ప్రపంచ దేశాలకు శాపంగా మారింది. కర్బన ఉద్గారాల తగ్గింపు కోసం పదేళ్ల క్రితం ప్యారిస్ వేదికగా కుదిరిన చరిత్రాత్మక ఒప్పందాన్ని దాదాపు అన్ని దేశాలూ పోటీలు పడి మరీ ఉల్లంఘిస్తున్న విషయం విదితమే! ఈ తరుణంలో బ్రెజిల్ లోని బెలేమ్ నగరంలో కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (కాప్30) సదస్సు, అంతకు ముందు శ్రీలంకలోని బాకూలో కూడా పర్యావరణ సదస్సులు జరిగాయి. నానాటికీ తీసికట్టు నాగంభట్లు అన్న చందాన ప్రతి సదస్సులోనూ చర్విత చర్వణంగా పాత లక్ష్యాలకు కొత్త అర్థాలు,భాష్యాలు వెదుక్కోవడమే సరిపోతోంది. ఏటా ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఈ సదస్సులు జరగడం, చర్చోపచర్చలతో ముగియడం రివాజు. అందువల్లే నిరుడు అజర్ బైజాన్లోని బాకూలో కాప్29 కాస్తంత పర్వాలేదనిపించింది. ఆ తర్వాత ఎన్నో దేశాల ముఖ్యప్రతినిధులు హాజరౌతూనే ఉన్నా చెప్పుకోదగిన ఫలితాలు లేవనే చెప్పాలి.

దక్షిణ అమెరికా ప్రాంత దేశాన్ని ఎంపిక చేసుకోవటంలో ఓ ప్రత్యేకత కనపడుతోంది. అమెజాన్ అడవుల సమీపంలో ఉన్న బెలేమ్ పోర్ట్ ప్రదేశం వాతావరణ మార్పులపై ఇక్కడ చర్చించడమే మంచిదనే అభిప్రాయం ఏర్పడింది. సుస్థిరాభివృద్ధికి మద్దతుగా ఉండాల్సిన అవశ్యకత కొన్ని దేశాలకు తెలియవస్తుందన్నది ఈ నిర్ణయ నేపథ్యం. ప్రపంచం ఇప్పుడు ప్రమాదకర వాతావరణంలోకి ప్రవేశించింది. పారిశ్రామికీకరణకు ముందు, తర్వాత అని లెక్కిస్తే ఆనాటి ఉష్ణోగ్రతలు వేరు ఇప్పటి ఉష్ణోగ్రతలు వేరు. ఎ2 డిగ్రీల సెల్సియస్‌లోపే పెరుగుదల అనుకూల వాతావరణంగా ఉండాలి లేదా కనీసం అది 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితమయ్యేలా చూడాలని ప్యారిస్ ఒడంబడికలో ప్రధాన నిర్ణయం. కానీ 2024నాటికి 1.5డిగ్రీల పరిమితి దాటిపోయామన్నది అక్షరాల నిజం. ముంచుకోస్తున్న పర్యావరణ విపత్తులను ఏ విధంగానూ ఆపలేమని తేటతెల్లమైంది. గత బైడెన్ ప్యారిస్ ఒడంబడిక నుండి బయటికి రాగా ఇప్పుడు ట్రంప్ దానిని ధ్రువీకరించారు. అంతేతప్ప అమెరికా నుంచి అనుకున్నంత నిధులు కూడా రాలేదు. దాంతో నిర్భాగ్య దేశాలకి ఒరిగిందేమీ లేదు. గతానికి భిన్నంగా కాకుండా కొనసాగింపుగానేఅమెరికా వ్యవహారం నడుస్తోంది.అభివృద్ధి చెందిన దేశాలు గ్రీన్ క్లైమేట్ ఫండ్ కు ఇస్తామన్న ఆర్థిక సహాయం పెంచే విషయంలో ఆయా అగ్రదేశాలు కిమ్మన్నాస్తిగా ఉండిపోయాయి.అగ్రరాజ్యాలు ఇలా బాధ్యతల నుంచి తప్పుకోవడం, పర్యావరణ విధ్వంసంతో తమకేమిటన్నట్లు పలాయన వాదం చిత్తగించడం సబబుగా లేదు. రవాణా నౌకలకాలు ష్యాన్ని అరికట్టేందుకు 100 దేశాల మధ్య ఒడంబడికపై సంతకాలు చేయాల్సిన సందర్భంలో అమెరికా సైంధవపాత్ర పోషించిందని వేరేచెప్పనక్కర్లేదు. కాప్31 సదస్సులో వివిధ దేశాల అభిమతాలు ఎలా ఉంటాయో చెప్పలేం. గమ్యాన్ని చేరుకోవడం తప్పదు. కానీ బడుగు దేశాలు ఎన్నిఅగచాట్లుపడాలో ఊహించడం కష్టం.నిధులు, ప్రత్యామ్నాయ వనరులు లేకుండా గమ్యం ఎలాగో తదుపరి సదస్సునిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అమెరికాలో శిలాజ ఇంధన వాతావరణమార్పులపై ఆశించినంత మార్పులేమీ జరుగలేదు. వాతావరణ ఆధారిత ప్రాజెక్టులకు అనుమతులిస్తున్నారు. కర్బన ఉద్గారాల తగ్గింపూ లేదు. పైగా ఆఫ్రికా తీర సమీపంలోని వేడినీటి పగడపుదిబ్బలు కనుమరుగుకావటం ప్రమాద సంకేతమని బ్రిటన్ విశ్వవిద్యాలయం ఒకటి విశ్లేషించింది. హెచ్చరించింది కూడా. కనీసం కాప్31లోనైనా భూగోళం పదికాలాలు పచ్చగా ఉంచే నిర్ణయాలు తీసుకోగలరనిఆశిద్దాం. లేకుంటే పర్యావరణ సమస్యను ఎదుర్కోవడానికి సిద్ధం కావాల్సిందే! ఐక్యరాజ్యసమితి సదస్సులు సాధించాయని చెప్పుకోవడానికి ఏమీలేదు. అమెరికాతో సంబంధంఉన్న సదస్సుల పర్యావసానం అలాగే ఉంటుందని తెలియందికాదు. నిర్ణయాత్మకంగా వ్యవహరించలేని సదస్సులు చివరాఖరికి నిరర్థకంగా మిగులుతాయి. 2015నాటి ప్యారిస్ ఒడంబడికలో అంగీకరించిన లక్ష్యాలను ఏదేశం ఏమేరకు నెరవేర్చిందో చూసి, ఆ విషయంలో చేయాల్సిందేమిటో నిర్దేశించటమే ఉద్దేశం. బెల్లేమ్ ఈసారి అన్నిదేశాలనుంచీ ఆ లక్ష్యాల సాధనకు అవలంబించబోయే కార్యాచరణేమిటో తెలుసుకోవటమే ధ్యేయమన్నట్లు భావించినా తీరా సాధించింది స్వల్పమే. పాశ్చాత్య దేశాల పాత్ర అంతంత మాత్రమే. శిలాజ ఇంధనాల వినియోగాన్ని అంచెలంచెలుగా తగ్గించటానికి ఉద్దేశించిన కాప్‌సదస్సు ఏమీ చెప్పలేకపోయింది.కాప్ 29,30ల మధ్య చెప్పుకోదగిన ప్రగతి ఏమీకన్పించడం లేదు. భూగోళం వేడెక్కడానికి దారితీసే కారణాల్లో ప్రధానమైన శిలాజ ఇంధన వాడకంపైనే ఏమీ సాధించలేని స్థితిలో ఐక్యరాజ్యసమితి పరిధివెలుపలవాటి తగ్గింపు కృషికొనసాగుతుందనీ, ఇందుకు కొలంబియా, మరో 90దేశాలూ సమష్టిగా ప్రణాళిక రచనకు పూనుకోవచ్చు.బెలేమ్ సదస్సు గురించి చెప్పుకోదగ్గదల్లా వాతావరణ సంక్షోభాన్ని ఎదుర్కొనే దేశాలకు చేసే ఆర్థికసాయాన్ని మూడురెట్లు పెంచుతామనిసంపన్న దేశాలిచ్చిన హామీ అలా ఒంటిరిగా మిగిలిపోయింది.దాన్ని యధాతథంగా కొనసాగేలా చేయడమే. అదేవిధంగా జరిగితే ఏటా12వేల కోట్లడాలర్లు సమకూరుతాయి.కానివివిధ దేశాలు కనీసం ముప్ఫైవేలకోట్ల డాలర్లుంటేనే పర్యావరణ సమతుల్యత



నువ్వు భయపడితే అది భయపెట్టేవాని సమర్థత కాదు, భయపడే అసమర్థత నీది.


ఎల్లెన్ గ్లాస్గో



మనిషి అన్నవాడు ముందు ఆత్మాభిమానం కలిగి ఉండాలి. ఆత్మాభిమానం లేనివాడు అసలు మనిషిగా ఎదగలేడు.

పాస్కల్

# ప్రజావాక్కు



### జీవంత వారసత్వం

బుద్ధునిపవిత్ర అవశేషాలు కేవలం పురావస్తువులు కావని, అవి భారతదేశపు జీవంతమైన సాంస్కృతిక వారసత్వంలో భాగమని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు కాలానుగుణంగా ఎంతోప్రాధాన్యం సంతరించుకున్నాయి. చరిత్రను గాజు పెట్టెల్లో బంధించి చూడటం ఒక విధమైతే, ఆచరిత్రను జీవన విలువలుగా మార్చుకుని ఆచరించటం మరోవిధం. బౌద్ధ ధర్మం విషయంలో భారతదేశం రెండో మార్గాన్నే ఎంచుకుంది.బుద్ధుని బోధనలు శతాబ్దాలు గడిచినా మానవాళికి దారి చూపుతూనే ఉన్నాయి. శాంతి, కరుణ, అహింస వంటి విలువలు నేటి ఉద్రిక్త ప్రపంచంలో మరింత అవసరమయ్యాయి.అలాంటి ధర్మాన్ని ప్రపంచానికి అందించిన దేశంగా భారతదేశానికి ఉన్న బాధ్యత కేవలం అవశేషాల పరిరక్షణతో ముగియదు.

- టి. శ్రీనివాస్, చొప్పదండి

### జులాయితనం చెలాయిస్తున్న అమెరికా

వెనిజులా దేశంపై దాడిచేసి,అధ్యక్షుడిని బందీ చెయ్యడం ద్వారా అమెరికా అంతర్జాతీయ న్యాయసూత్రాల్ని, మర్యాదల్ని,హక్కుల్ని తుంగలో తొక్కింది.ఈ దురాక్రమణ కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అక్కడి కాంగ్రెస్ అనుమతి తీసుకోలేదు. ఐక్య రాజ్య సమితి సెక్యూరిటీ కౌన్సిల్ లో చర్చించలేదు.వెనిజులా అధ్యక్షుడిపై ఆరోపణలకు ఋజువులు లేవు.ఆ సార్వభౌమ దేశం వల్ల అమెరికా కు జరిగే తక్షణ అపకారం,బెదిరింపులు ఏమీ లేవు..కుంటిసాకులు తప్ప.అమెరికా దురాక్రమణ అంతర్జాతీయ చట్టం నిబంధనలకు విరుద్ధం.ఇది ప్రపంచ దేశాలు ముక్త కంఠంతో ఖండించాల్సిన,శిక్షించాల్సిన దుశ్చర్య.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### నాణ్యమైన విద్య అందించాలి

రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ఫీజు రియంబర్స్‌మెంట్, ఉపకార వేతన నిధులను విడుదల చేయకపోవడం వల్ల ప్రైవేట్‌కళాశాలల యాజమాన్యం ఆర్థికఇబ్బందులతో కళాశాలలను సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల విద్యార్థులకునాణ్యతతో కూడిన విద్యఅందడం లేదు.విద్యార్థులు తమభవిష్యత్తుగురించి ఆందోళనచెందుతున్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బకాయి నిధులను విడుదల చేయాలి.

- బి. కృష్ణ , హైదరాబాద్

### చైనా మాంజా ఉపయోగించరాదు

సంక్రాంతి పండుగ వస్తున్న సందర్భంగా యువత, పిల్లలకు సెలవులు వస్తున్నాయి సంక్రాంతికి గాలిపటాలు ఎగురవేస్తారు. ఆ పతంగులు ఎగుర వేసేదారం మాంజాతో ఎగుర వేయడానికి ప్రయత్నిస్తారు అలా కాకుండా సాధరణమైన దారంతో ఎగుర వేయాలి కాల క్రమేణా ఎన్నో పక్షులు అంతరించి పోతున్న తరుణంలో ఉన్న వాటిని కాపాడుకోవాల్సిన భాధ్యత మన అందరి పైన ఉంది కావునా బాధ్యతాయుతంగా నడుచుకోవాలి చైనా మాంజా ఉపయోగించడం ద్వారా పక్షులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. రోడ్లపై బండ్లపై వెళ్ళే వారికి కూడా ప్రమాదాలు జరిగిన సందర్భాలు చూశాము కావునా వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని మాంజాను నియంత్రించాలి. సంబంధించిన అధికారులు కూడా తనిఖీలు చేస్తూ ప్రజలందరూ ప్రశాంతంగా సంతోషకరమైన వాతావరణంలో పండుగ జరుపుకునే విధంగా చూడాలని కోరుకుంటున్నాము.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంస్థ గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి. విద్య వైద్యం రవాణా విద్యుత్ గృహవసతి వ్యవసాయ రంగం వంటి అంశాలపై గిరిజన సంక్షేమ శాఖలో, గిరిజన గురుకులాలలో పనిచేస్తున్న లెక్చరర్స్ టీచర్స్‌ను గిరిజన సంక్షేమంపై పరిశోధనలు నిర్వహించాలి. యూనివర్సిటీలలో పరిశోధనలు చేసిన గిరిజన సంక్షేమశాఖ ఉద్యోగులను. పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో ట్రైబల్ స్టడీస్ ఆప్షనల్ సబ్జెక్టుగా ఉన్న వారిని గుర్తించి నియమించాలి. పరిశోధనలకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నిధులు కేటాయించాలి. పరిశోధనలకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నిధులు కేటాయించాలి.

- రాపాక రవీందర్, జనగాం

### రైతు సమస్యలను పట్టించుకోండి

వ్యవసాయరంగం భారత ఆర్థికవ్యవస్థకు ఆధారస్తంభంగా నిలుస్తోంది.ప్రధానంగా,2013 భూసేకరణ చట్టంప్రకారం, భూమిని కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం ఇప్పటికీ పూర్తిస్థాయిలోఅందడం లేదు.అలాగే, నూతన జాతీయ మార్కెటింగ్ విధానాన్ని పునఃసమీక్షించి, రైతుఉత్పత్తులకు అనుకూల మైనవిధంగామార్చాలి.రైతుకువాస్తవలాభంచేకూరేలా చేయాలి.

- కె.రామారావు, నల్గొండ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నవ సంకల్ప స్ఫూర్తి..సోమనాథ్ దీప్తి

సోమనాథ్... ఈ పదం చెవినపడగానే మన హృదయాంతరాళం పులకాంకితమై, మదిలో సగర్వ భావన మెదలుతుంది. ఇది భారతీయాత్మ అనంత స్పందన. ఈ అద్భుత ఆలయం పశ్చిమ భారత తీరంలోని గుజరాత్ రాష్ట్రం 'ప్రభాస్ పటాన్' అనే ప్రదేశాన్ని పావనం చేస్తోంది. దేశంలోని 12 జ్యోతిర్లింగాల ప్రాశస్త్యాన్ని ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రం ప్రస్తుతిస్తుంది. 'సౌరాష్ట్రే సోమనాథం చ...' అంటూ ఆరంభమయ్యే ఈ స్తోత్రం, తొలి జ్యోతిర్లింగ నెలవుగా సోమనాథ్ నాగరికత, ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా ఈ శ్లోకం జ్యోతిర్లింగ మహత్తును ఇలా చాటిచెబుతుంది.

**సోమలింగం నరో దృష్ట్వా సర్వపాపైః ప్రముచ్యత్ లభతే ఫలం మనోవాంఛితం మృతః స్వర్గం సమాశ్రయేత్** అంటే సోమనాథ్ శివలింగ దర్శన మాత్రాన జీవుడు పాప విముక్తుడై సదాశయాలను నెరవేర్చి, మరణానంతరం స్వర్గ ప్రాప్తినొందుతాడు" అని అర్థం. కానీ, లక్షలాది భక్తజనం భక్తిప్రపత్తులతో నీరాజనాలు అర్పించిన ఈ సోమనాథ్‌పై దురదృష్టవశాత్తూ విధ్వంసమే ఏకైక ధ్యేయంగా విదేశీ దురాక్రమణదారులు దండయాత్రలు చేశారు. ఈ నేపథ్యంలో సోమనాథ ఆలయానికి 2026 సంవత్సరం ప్రత్యేకమైనది. ఈ ఇతిహాసిక పుణ్యక్షేత్రంపై తొలి దాడికి ఈ ఏడాదిలో వెయ్యేళ్లు పూర్తవుతున్నాయి. గజనీ మహమ్మద్ 1026 జనవరిలో క్రూర, హింసాత్మక దండయాత్రలో భాగంగా ఈ ఆలయంపై దాడి చేశాడు. ప్రజల భక్తివిశ్వాసాలకు, నాగరికతకు సుసంపన్న ప్రతీక అయిన ఈ ఆలయాన్ని ధ్వంసం చేయజూశాడు. అయితే, సోమనాథ్‌కు పూర్వ వైభవందిశగా ఏళ్లపాటు సాగిన అవిరళ కృషి ఫలితంగా వెయ్యేళ్ల తర్వాత కూడా ఈ ఆలయ దివ్యదీప్తి ప్రపంచవ్యాప్తంగా ప్రకాశిస్తోంది. ఇటువంటి ప్రయత్నాల్లో ఒక ఘట్టానికి 2026లో 75 సంవత్సరాలు పూర్తవుతాయి. ఈ మేరకు ఆలయ పునరుద్ధరణ అనంతరం 1951 మే 11వ తేదీన అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సమక్షాన నిర్వహించిన కార్యక్రమంలో భక్తులకు జ్యోతిర్లింగ భాగ్యం కల్పిస్తూ ఆలయం తలుపులు తెరుచుకున్నాయి. సోమనాథ్‌పై వెయ్యేళ్ల నాటి తొలి దండయాత్ర, అక్కడి దురాక్రమణదారుల క్రూరత్వం, పుణ్యక్షేత్ర విధ్వంసం వంటి అమానుష ఘట్టాలను వివిధ చారిత్రక గ్రంథాలు సవివరంగా నమోదు చేశాయి. వాటిని చదివే ప్రతి పాఠకుడి గుండె విలవిలలాడుతూ లిప్తపాటు విచలితమవుతుంది. ప్రతి పంక్తిలోనూ బట్టబయలయ్యే హింస, క్రూరత్వం వెయ్యేళ్లు గడిచినా మరపురాని విషాద భారాన్ని మన మనోఫలకంపై మోపుతాయి. భారత దేశంపైన, ప్రజల మనోధైర్యం మీద అది చూపిన పెను దుష్ప్రభావాన్ని ఒకసారి ఊహించండి. సముద్ర తీరంలోగల సోమనాథ్ ఆలయం అమేయ ఆర్థిక శక్తితో సమాజానికి సాధికారతనిచ్చింది. అన్నింటినీ మించి సోమనాథ్‌కు విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది. నాటి సమాజంలోని సముద్ర వ్యాపారులు, నావికులు సోమనాథ్ వైభవ గాథలను దేశదేశాలకు విస్తృతంగా మోసుకెళ్లారు. అయినప్పటికీ, తొలి దాడికి సహస్రాబ్ది పూర్తయ్యాక కూడా సోమనాథ్ గాథ విధ్వంస నిర్వచనంగా నిలవకపోవడంపై నిస్సందేహంగా నేనెంతో గర్విస్తున్నాను. ఈ ఆలయం ఈనాడు భరతమాత కోట్లాది బిడ్డల అఖండ ధైర్యానికి నిర్వచనంగా నిలుస్తోంది. ఎన్నడో వెయ్యేళ్ల కిందట 1026లో మొదలైన మధ్యయుగపు అనాగరిక దండయాత్ర, ఇతరులను కూడా సోమనాథ్‌పై పదేపదే దాడులకు ప్రేరేపించింది. దేశ ప్రజలను, సంస్కృతిని దాస్య శృంఖలాల్లో బంధించే ప్రయత్నాలకు నాంది పలికింది. కానీ, ఆలయంపై దాడి జరిగిన ప్రతి సందర్భంలోనూ రక్షణ కుడ్యంలా నిలిచి, ఆత్మార్పణకూ వెరవని వీర పుత్రులు, పుత్రికలు ఎందరో ఉన్నారు.దాడి జరిగిన ప్రతిసారి మనదైన గొప్పనాగరికతకు వారసులుగా వారు పుంజుకుంటూ తరతరాలుగా ఆలయ పునర్నిర్మాణం, పునరుజ్జీవనానికి పాటుపడుతూనే వచ్చారు. ఇటువంటి మహనీయులలో అహల్యాబాయి హోల్కర్ ప్రముఖులు. సోమ్‌నాథ్‌లో భక్తులు ప్రార్థనలు చేసుకునేలా ఆమె అందించిన అవిరళ కృషి వెలకట్టలేనిది. అటువంటి మహానుభావులు జీవించిన నేలపై నడయాడగలగటం నిజంగా మన అదృష్టం. స్వామి వివేకానంద 1890 దశకంలో సోమనాథ్‌ను సందర్శించినపుడు అనిర్వచనీయ అనుభూతికి లోనయ్యారు. నాటి తన అనుభవాన్ని 1897లో చెన్నై నగరంలో ఓ కార్యక్రమం సందర్భంగా దక్షిణ భారతంలోని ప్రాచీన ఆలయాలతో పాటు గుజరాత్‌లోని సోమనాథ్ వంటివి మనకు అపార జ్ఞానప్రదాతలు.ఎన్నో పుస్తకాలు వివరించలేని జాతి చరిత్రపై మనకు మరింత లోతైన అవగాహనను అందిస్తాయి. వంద దాడులను భరించిన గుర్తులతోనే కాకుండా వంద పునరుజ్జీవన చిహ్నాలతో ఈ ఆలయాలు ఎంత వైభవంగానిలిచాయో గమనించండి. నిరంతర విధ్వంసం, శిథిలాల నుంచి నిరంతర పునరుజ్జీవనంతో మునుపటి తీవితో ఎంతశక్తిమంతంగా విలసిల్లుతున్నాయో చూడండి! అదే జాతీయ మనోభావన.. జాతీయ జీవన స్రవంతి.అనుసరిస్తే అది అమేయ యశస్సు వైపు మనల్ని నడిపిస్తుంది. ఆ జీవన స్రవంతిని వీడితే ఫలితం మరణమే! ఆ మార్గం వదిలిపెడితే ప్రభావం ఆత్మనాశనం, వినాశమే!" స్వాతంత్ర్యానంతరం సమర్థుడైన ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణ పవిత్ర బాధ్యతను స్వీకరించారు. 1947లో దీపావళి వేళ ఆ ప్రాంతంలో ఆయన పర్యటించారు.అక్కడి పరిస్థితులను చూసి చలించిపోయిన సర్దార్ పటేల్.. అక్కడే ఆలయాన్ని పునర్నిర్మిస్తామని ప్రకటించారు. చివరికి 1951 మే 11న సోమనాథ్‌లో భవ్యమైన ఆలయ ద్వారాలు భక్తుల కోసం తెరచుకున్నాయి. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆవేడుకకు హాజరయ్యారు. ఈ చారిత్రక ఘట్టాన్ని వీక్షించాలని కలలు గన్న యోధుడు సర్దార్ సాహెబ్ ఆ సమయానికి భౌతికంగా ఈ లోకంలో లేరు. కానీ, ఆయన స్వప్నం సాకారమై దేశం ఎదుట సగర్వంగా నిలిచింది. నాటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈపరిణామం పట్ల అంతగా ఉత్సాహం చూపలేదు. ఎంతో విశిష్టమైన ఈ కార్యక్రమంలో గౌరవ రాష్ట్రపతి, మంత్రులు పాల్గొనడం ఆయనకు ఇష్టం లేదు. ఈ కార్యక్రమం భారత్‌పై ప్రతికూల ముద్ర వేసిందని నెహ్రూ వ్యాఖ్యానించారు. కానీ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ తన నిర్ణయానికి దృఢంగా కట్టుబడి ఉన్నారు. అనంతర పరిణామాలు చరిత్ర పుటల్లో నిలిచే ఉన్నాయి.సర్దార్ పటేల్‌కు ఎంతో అండగా నిలిచిన కె.ఎం. మున్షీని స్మరించుకోకపోతే సోమనాథ్ గాథ అసంపూర్ణమే అవుతుంది.సోమనాథ: నిత్య క్షేత్రం (సోమనాథ: ది ష్రైన్ ఎటర్నల్) గ్రంథంతో పాటు.. సోమనాథ్‌పై ఎన్నో సమాచారభరిత, విజ్ఞానదాయకమైన రచనలు చేశారు. నిజానికి, మున్షీ తన గ్రంథ శీర్షికలో చెప్పినట్టు.. ఆత్మ నిత్యత్వాన్నీ, ఉన్నత భావాల శాశ్వతత్వాన్నీ బలంగా విశ్వసించే గొప్ప నాగరికత మనది. 'నైనం ఛిందన్తి శస్త్రాని' అని గీతలో చెప్పినట్టు – అది ధ్వంసం చేయశక్యం గాని అజరామరత్వమని మనం బలంగా నమ్ముతాం. మన నాగరికత అజేయ స్ఫూర్తికి సోమనాథ్‌ను మించిన ఉదాహరణ మరొకటి లేదు. ఎన్నో అవరోధాలనూ, ఆటుపోట్లనూ ఎదుర్కొని వైభవోపేతంగా నిలిచిన సోమనాథ్ కన్నా మిన్నగా మరేది దీన్ని వివరించగలదు? వందల ఏళ్ల దాడులనూ, వలసవాద దోపిడీనీ తట్టుకొని నిలబడి.. నేడు ప్రపంచ వృద్ధిలో అత్యంత ఆశాజనకమైన దేశంగా ఎదిగిన భారత ప్రగతిలోనూ ఇదే స్ఫూర్తి తొణికిసలాడుతోంది. నేడు భారత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందంటే మన విలువలు, భారతీయుల దృఢ సంకల్పమే దానికి మూలం. ప్రపంచం ఆశతో, ఆశాభావంతో భారత్‌ను చూస్తోంది. సృజనాత్మకత నిండిన మన యువతపై విశ్వాసంతో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతోంది. మన కళ, సంస్కృతి, సంగీతం, పండుగలు ఇప్పుడు విశ్వవ్యాప్తమవుతున్నాయి. యోగా, ఆయుర్వేదం ప్రపంచవ్యాప్తంగా ప్రభావంచూపుతూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తున్నాయి. ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న కొన్ని అత్యంత తీవ్రమైన సవాళ్లకు భారత్ పరిష్కారాలను చూపుతోంది. అనాది కాలం నుంచి వివిధ వర్గాల ప్రజలను సోమనాథ్ ఏకంచేస్తోంది.శతాబ్దాల కిందటే పూజ్య జైన సన్యాసి కలికాల సర్వజ్ఞ హేమచంద్రాచార్యులు సోమనాథ్‌కు వచ్చారు. అక్కడ ప్రార్థన అనంతరం..

**భవబీజాంకురజననా రాగాద్యాః క్షయముపగతా యస్య** అనే శ్లోకాన్ని ఆయన చెప్పాడంటారు. అంటే –లౌకిక కర్మ బీజాలను నశింపజేసే వాడికీ..రాగద్వేషాలనూ, సమస్తక్లేశాలనూ తుడిచిపెట్టే వాడికీ వందనాల్లు అని అర్థం. నేడు మన మనస్సులోనూ, ఆత్మలోనూ ఒక బలమైన చైతన్యాన్ని రగిలించే అద్భుత శక్తి సోమనాథ్‌కు ఉంది. 1026లో మొదటిసారి దాడి జరిగి వెయ్యేళ్లు గడిచినా.. సోమనాథ్ వద్ద సాగరం నేటికీ అంతే గంభీరంగా గర్జిస్తోంది. సోమనాథ్ తీరాన్ని తాకే అలలు అద్భుతమైన కథను చెబుతున్నాయి. ఆటంకాలెన్నెదురైనా ఆ అలల మాదిరిగానే మళ్లీ సోమనాథ అభ్యుదయం తథ్యం. నాటి దురాక్రమణదారులు నేడు గాలిలో కలిసిన ధూళి కణాలయ్యారు. వారి పేర్లు విధ్వంసానికి పర్యాయపదాలుగా మిగిలాయి. వారంతా చరిత్ర గ్రంథాల్లో పాదసూచికలు మాత్రమే. సోమనాథ్ మాత్రం దిగంతాలకు అతీతంగా దేదీప్యమై వెలుగులు విరజిమ్ముతోంది. 1026 నాటి దాడితో ఏమాత్రమూ చెక్కుచెదరని ఆ అజేయమైన, చిరతరమైన స్ఫూర్తిని మనకు గుర్తు చేస్తూనే ఉంటుంది. సోమనాథ్ ఒక ఆశా గీతం.ద్వేషం, మతోన్మాదాలకు తాత్కాలికంగా ధ్వంసం చేసేశక్తి ఉండవచ్చు.కానీసత్యమూ, ధర్మంపై అచంచలమైన విశ్వాసమూ అమరత్వాన్ని సృజించగలవని సోమనాథ్ చాటుతోంది. వెయ్యేళ్ల కిందట దాడికి గురై, తర్వాత కూడా నిరంతర దాడులను ఎదుర్కొన్న సోమనాథ ఆలయం మళ్లీ మళ్లీ సగర్వంగా నిలిచినట్టే.. మనం కూడా పరాయి దండయాత్రలకు ముందున్న,వెయ్యేళ్ల కిందటి మన దేశ మహా వైభవాన్ని పునరుద్ధరించుకుని తీరుతాం. శ్రీ సోమనాథ్ మహాదేవుడి ఆశీస్సులతో, వికసిత భారత నవ సంకల్పంతో మనం ముందుకు సాగుతున్నాం. విశ్వకల్యాణమే పరమావధిగా.. మన నాగరికతా స్ఫూర్తి



సోమనాథ్ ఆలయం



ప్రధాని నరేంద్ర మోడీ

# భారత్‌ను వణికిస్తున్న వాయు కాలుష్యం

చిలగాని జనార్ధన్

వాయు కాలుష్యం భారత్‌ను వణికిస్తోంది. స్వచ్ఛమైన గాలి పీల్చలేని దుస్థితి ఏర్పడింది. ప్రధానంగా పట్టణాల్లోని పరిస్థితి దయనీయం. దేశ రాజధాని అయిన ఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళన కలిగిస్తోంది.ఈ మధ్యకాలంలో సాయంత్ర వేళల్లో ఏయిర్ క్వాలిటీ ఇండెక్స్‌లో 300 నుండి 450 వరకు సూచిస్తోంది. తీవ్రమైన హాని కలుగచేస్తుందనే దానికి సూచిక. దేశ రాజధానిలో వీఐపీలు, ఉన్నత వర్గాలు ఏయిర్ ఫిల్టర్లతో కొంత ఉపశమనం పొందుతున్నా మధ్య, సాధారణ పౌరులు వాయు కాలుష్యంతో మృతి చెందుతున్నారు. తీవ్రమైన ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిన దాఖలాలు లేదు. శ్వాస సంబంధిత వ్యాధులతో ఆసుపత్రిలో చిన్నారులు అల్లాడుతున్నా చలనం లేకుండా పోయింది. వాయు కాలుష్యం వల్ల గుండె, ఊపిరితిత్తులు, మెదడు సంబంధించిన వ్యాధుల భారిన పడుతున్నారు. దేశవ్యాప్తంగా ఏటా రెండు మిలియన్ల వరకు మృతి చెందుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలు చెబుతున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనంలేదు.గత పార్లమెంటు సమావేశాల్లో ప్రతిపక్షాలు వాయుకాలుష్యంపై చర్చకు పట్టుబట్టినా ఫలితం లేకుండా పోయింది. లేబర్ కోడ్‌ల అమలు, జీ రాం జీ లాంటి చట్ట సవరణలపై ఉన్న శ్రద్ధ వాయు కాలుష్య నియంత్రణపై కేంద్ర ప్రభుత్వం చూపకపోవడం విడ్డూరం. వాయు కాలుష్యం ఢిల్లీలో కోరలు చాస్తుండగా దేశంలోని వివిధరాష్ట్రాల్లోని ప్రధాన పట్టణాలు, రాజధానీల్లోనూ రోజురోజుకు పెరుగుతూపోతుంది.భారత్‌లో నేడు నీటి కాలుష్యంతోపాటు ఏయిర్ పొల్యూషన్ పెద్ద సవాల్‌గా మారింది. ప్రభుత్వాలు ఓటుబ్యాంకు రాజకీయాలకు ఇచ్చినంతగా ప్రజాసంక్షేమంపై చూపడం లేదు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న సెంట్రల్ పొల్యుషన్ కంట్రోల్ బోర్డు సుప్తావస్థలో ఉంది. అధికార యంత్రాంగం కాలుష్య నియంత్రణా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పైగా వాయుకాలుష్యం పెద్దసమస్యే కాదన్నట్లుగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వ్యవహరిస్తోంది. వాయు కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో నియంత్రణ చర్యలపై కనీసం సూచనలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. దేశవ్యాప్తంగా 254 ప్రాంతాల్లో ఏయిర్ క్వాలిటీ కొలిచే కేంద్రాలను ఏర్పాటు చేసి సగటున రోజు వారి బులిటెన్ విడుదల చేసే వరకు పని చేస్తున్నట్లు తెలుస్తుంది. ఏక్యూఐ ప్రపంచ సూచికతో పోలిస్తే మన సీపీసీబీ కేటగిరీలో వాయు తీవ్రతను కొంత తగ్గించి సూచిస్తున్నట్లు స్పష్టమౌతుంది. తెలంగాణలోనూ రోజురోజుకు వాయు కాలుష్యం పెరుగుతోంది. పెరుగుతోన్న వాహనాలకు తోడు అటవీ ప్రాంతం తగ్గడమూ కారణంగా తెలుస్తుంది. పల్లెలు, పట్టణాలు కాంక్రీట్ జంగల్‌గా మారాయి. రాష్ట్రంలో అడవీ ప్రాంతం 24శాతం వరకు ఉన్నట్లు ఆశాఖ అధికారుల లెక్కలు చెబుతున్నా వాస్తవ పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా ఉన్నట్లు విమర్శలున్నాయి. నగరాలు, పట్టణ ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ, ఇతర అభివృద్ధి నెపంతో భారీ వృక్షాలను కొట్టివేస్తున్నారు. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ లాంటి నగరాల్లో వందేళ్లకు పైగా ఉన్న వృక్షాలను తొలగించారు. రోడ్లకు ఇరు వైపులా మొక్కలు నాటినప్పటికీ..అవి విద్యుత్ స్తంబాల కింద ఉండడంతో ఎప్పటికప్పుడు అవి పెరగకుండా కొట్టి వేస్తున్నారు. రోడ్డు మధ్యలో కోనోకార్పస్ మొక్కలు నాటగా అవి అనారోగ్యాన్ని కలుగ జేస్తున్నట్లు వృక్షశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అటవీ సంపదను 33 శాతం పెంచే లక్ష్యంతో హరిత హారం కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా 10 శాతం గ్రీన్ బడ్జెట్‌గా ప్రకటించింది. 2022 23 నాటికి 14, 965 నర్సరీలను ఏర్పాటు చేసి..270 కోట్ల మొక్కలు నాటినట్లు చెప్పుకుంది. ఇందుకు సుమారు రూ. 10వేల కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వ పెద్దలు చెప్పుకొచ్చారు. క్షేత్ర స్థాయిలో ఇందుకు భిన్నంగా కనిపిస్తుంది. ఈ మొక్కలన్నీ నాటి ఉంటే..వాటిని సంరక్షించి ఉంటే..తెలంగాణ ఇలా ఉండేది

# వేగమా, జీవితమా! ఏది ముఖ్యం?

తిప్పర్తి శ్రీనివాస్

ప్రతి సంవత్సరం జనవరి నెలలో దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం మన సమాజానికి అత్యంత అవసరమైన సందేశాన్ని అందిస్తోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో రహదారి రవాణామన దైనందిన జీవితంలో విడదీయరాని భాగమైంది.అయితే అభివృద్ధితో పాటు ప్రమాదాల సంఖ్య కూడా భయంకరంగా పెరుగుతోంది. ఒక్క క్షణం నిర్లక్ష్యం, చిన్నపాటి తప్పిదం విలువైన ప్రాణాలను కోల్పోయే పరిస్థితిని తెచ్చిపెడుతోంది. ఈ నేపథ్యంలో రోడ్డు భద్రత మాసోత్సవం కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, ప్రజల మనసుల్లో మార్పును తీసుకొచ్చే ఉద్యమంగా మారాల్సిన అవసరం ఉంది. భారత దేశంలో ప్రతి సంవత్సరం లక్షలాది మంది రోడ్డు ప్రమాదా ల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. వీరిలో అధికశాతం యువతే కావడం మరింత ఆందోళన కలిగించే విషయం.కుటుంబానికి ఆశాకిరణంగా ఉన్న యువకుడు, తల్లిదండ్రుల కలలకు ప్రతిరూపమైన కుమార్తె, చిన్నారుల భవిష్యత్తుకు ఆధారమైన తండ్రి –ఇలా అనేక మంది రోడ్డు ప్రమాదాల బలవుతున్నారు. ఈప్రమాదాలకు ప్రధాన కారణాలు అధికవేగం,మద్యం సేవించి వాహనం నడపడం,మొబైల్ ఫోన్‌వాడకం, హెల్మెట్ లేదా సీట్‌బెల్ట్ ధరించకపోవడం, ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడం వంటి మానవ తప్పిదాలే. అంటే ప్రమాదాలు సహజంగా జరుగుతున్నవి కావు. మన నిర్లక్ష్యం వల్లే సంభవిస్తున్నాయి. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ద్వారా ప్రభుత్వం, రవాణా శాఖ,పోలీసు విభాగం,స్వచ్ఛంద సంస్థలు ప్రజలను చైతన్యపరిచే ప్రయత్నం చేస్తున్నాయి.

చడం ద్వారా విద్యార్థులలో చిన్నతనం నుంచే భద్రతా భావనను నాటుతున్నారు. ఎందుకంటే పిల్లలు నేర్చుకున్న విలువలు జీవితాంతం మార్గదర్శకంగా నిలుస్తాయి. రోడ్డు నా



సొంతం కాదు – అందరిదీ" అనే భావన ప్రతి ఒక్కరిలో నాటితేనే నిజమైన మార్పు సాధ్యమవుతుంది. రోడ్డు భద్రత అనేది కేవలం వాహనదారుల బాధ్యత మాత్రమే కాదు. పాదచారులు, సైక్లిస్టులు, ప్రయాణికులు – అందరూ కలిసి పాటించాల్సిన సామూహిక బాధ్యత. పాదచారులు జీబ్రా క్రాసింగ్‌లను ఉపయోగించడం, ట్రాఫిక్ సంకేతాలను గౌరవించడం, రోడ్డు మధ్యలో అకస్మాత్తుగా దాటకపోవడం వంటి చిన్నచిన్న జాగ్రత్తలు కూడా అనేక ప్రాణాలను కాపాడగలవు. అదే విధంగా, డ్రైవర్లు తమ నైపుణ్యంపై గర్వపడకుండా, ఇతరుల ప్రాణాల పట్ల బాధ్యతతో వ్యవహరించాలి. "నాకు ఏమీ కాదు" అనే నిర్లక్ష్య ధోరణి ఒక్క ప్రమాదంతోనే శాశ్వత విషాదంగా మారుతుందన్న వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. ప్రభుత్వం రోడ్ల విస్తరణ, సిగ్నల్స్ ఏర్పాటు,సీసీటీవీ కెమెరాలు, స్పీడ్ లిమిట్స్, కఠినచట్టాలు వంటి అనేక చర్యలు తీసుకుంటున్నా, ప్రజల సహకారం లేకుండా ఇవన్నీ పూర్తి ఫలితాలను ఇవ్వలేవు. చట్టం భయంతో కాకుండా, మనస్ఫూర్తిగా నిబంధనలు పాటించినప్పుడే రోడ్డు భద్రత సాధ్యమవుతుంది. హెల్మెట్ ధరించడం పోలీసుల భయం వల్ల కాదు –అది మన తలకాపాడే కవచం అని భావించినప్పుడే అవగాహన నిజంగా పెరిగినట్లవుతుంది. సీట్‌బెల్ట్ అనేది జరిమానా తప్పించుకునే సాధనం కాదు– అది మన ప్రాణాలను కాపాడే రక్షణ వలయం. మీడియా కూడా రోడ్డు భద్రత ఉద్యమంలో కీలకపాత్ర పోషించాలి.ప్రమాదాల వార్తలను కేవలం సంచలనంగా కాకుండా, వాటి వెనుక ఉన్న కారణాలను,తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు తెలియజేయాలి. ఒక ప్రమాద కథ మరొకరికి గుణపాఠంగామారితేనే వార్తల ఉద్దేశం నెరవేరుతుంది. అలాగే సామాజిక మాధ్యమాలు కూడా అవగాహన ప్రచారానికి శక్తివంతమైన వేదికలుగా మారవచ్చు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం మనకు ఒక ప్రశ్న వేస్తోంది – మీ వేగం కన్నా మీ జీవితం ముఖ్యమా కాదా? ఈ ప్రశ్నకు ప్రతి ఒక్కరూ తమ మనసులో సమాధానం చెప్పుకోవాలి. ఒక నిమిషం ఆలస్యమవడం పర్వాలేదు, కానీ ఒక ప్రాణం కోల్పోవడం అసహ్యమైన విషాదం. మనం పాటించే ఒక్క నియమం, చూపించే ఒక్క జాగ్రత్త ఒక కుటుంబాన్ని దుఃఖం నుంచి కాపాడగలదు. ఈ రోడ్డు భద్రత మాసోత్సవాన్ని ఒక నెలపాటు జరిగే కార్యక్రమంగా కాకుండా, జీవితాంతం కొనసాగే సంకల్పంగా

6-1Pg5.qxd:6-1Pg5.qxd 1/1/02 6:18 AM Page 1



# మాట వినకుంటే మదురో కంటే ఘోరమైన గతి

## వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలికి ట్రంప్ హెచ్చరిక

**వాషింగ్టన్, జనవరి 5:** వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టి హెచ్చరికలు చేశారు. అగ్రరాజ్యం మాట వినకుంటే ఆమె భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఓ మీడియా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించడంతో ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగ్జ్ తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆమె నియామకంపై శనివారం ట్రంప్ స్పందిస్తూ.. వెనిజులాలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అమెరికా చేయాలనుకుంటున్న పనులను చేసేందుకు డెల్సీ సుముఖంగా ఉందన్నారు. అయితే, తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆమె అమెరికా చర్యలను విమర్శించారు. మదురోను నిర్బంధించడం సరికాదని, ఆయనను వెంటనే వదిలేయాలని డిమాండ్ చేశారు. డెల్సీ స్పందనపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'దీన్ని మేం సహించబోం. ఆమె సరైన నిర్ణయాలు తీసుకోకపోతే మదురో కంటే ఘోరమైన గతి పడుతుంది. వెనిజులాపై మా నియంత్రణకు ఆమె అంగీకరించాల్సిందే. అప్పుడే ఆ దేశాన్ని మేం పునర్నిర్మించగలం. మేం కోరుకున్నది ఆమె చేస్తే.. వెనిజులాలో మా బలగాలను మోహరించబోం' అని ట్రంప్ హెచ్చరించారు.

**మాతో కలిసి పనిచేయండి : డెల్సీ**

మరోవైపు వెనిజులాతో కలిసి పని చేసేందుకు అమెరికా ప్రభుత్వానికి డెల్సీ ఆహ్వానం పంపించారు. 'శాంతిస్థాపనకు మేం కట్టుబడి ఉన్నాం. వెలుపలి నుంచి ఎలాంటి ముప్పు లేకుండా అంతర్జాతీయ సహకారంతో గౌరవప్రదంగా జీవించాలని మా దేశం కోరుకుంటోంది. ప్రతి దేశంలో శాంతియుత పరిస్థితులు ఉన్నప్పుడు ప్రపంచ శాంతి నెలకొంటుందని మేం విశ్వసిస్తున్నాం. అమెరికాతోపాటు అన్ని దేశాలతో మర్యాదపూర్వక, సమతుల్య సంబంధాలు నెలకొల్పడానికి మేం ప్రాధాన్యమిస్తాం. మా దేశ పురోగతి కోసం మాతో కలిసి పని చేసేందుకు అమెరికాను ఆహ్వానిస్తున్నాం' అని ఆమె తన సోషల్ మీడియాలో సుదీర్ఘ పోస్ట్ చేశారు.

**మచాడో అధ్యక్ష కలకు అడ్డుపడిన 'నోబెల్'**


**డొనాల్డ్ ట్రంప్ నిర్ణయానికి కారణమిదేనా?**

**కారకాస్, జనవరి 5:** వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించగానే ప్రతిపక్ష నేత మారియా కొరీనా మచాడో చేసిన




ప్రకటన ఆసక్తి కలిగింది. 'ఎన్నో యేళ్లుగా ఎదురుచూస్తోన్న స్వేచ్ఛ లభించింది. దేశాన్ని తిరిగి నిర్మిస్తాం' అంటూ అధికారం అందుకునేందుకు సిద్ధమనే సంకేతాలను ఆమె పంపించారు. కానీ, ఆమె కలలను డొనాల్డ్ ట్రంప్ కల్లలు చేశారు. అధ్యక్ష బాధ్యతలను మచాడోకు అప్పగించేందుకు విముఖత వ్యక్తం చేశారు. దేశంలో ఆమెకు సరైన మద్దతు లేదని ట్రంప్ చెప్పినప్పటికీ.. అసలు కారణం మచాడో అందుకున్న 'నోబెల్ బహుమతే' అనే ప్రచారం జరుగుతోంది. దీనిపై వాషింగ్టన్ పోస్టు ప్రచురించిన కథనం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గతేడాది నోబెల్ కమిటీ మచాడోకు శాంతి బహుమతి ప్రకటించిన సంగతి తెలిసిందే. దాన్ని అమె అంగీకరించడం ట్రంప్‌నకు ఆగ్రహం తెప్పించిందని వైట్‌హౌస్ వర్గాలు వెల్లడించినట్లు ఆ కథనం పేర్కొంది. 'ఆ బహుమతిని స్వీకరించడమే ఆమె చేసిన పాపం. నోబెల్ కమిటీ ప్రకటించగానే ఆమె దాన్ని తిరస్కరించాల్సింది.





ఆ పురస్కారానికి ట్రంప్ మాత్రమే అర్హుడని చెప్పాల్సింది. అలా చేసుంటే ఈ రోజు కచ్చితంగా వెనిజులా అధ్యక్షురాలు అయ్యేవారు' అని సదరు వర్గాలు చెప్పినట్లు తెలుస్తోంది. వెనిజులా అధ్యక్ష బాధ్యతలను తాత్కాలికంగా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌కు అప్పగించిన సంగతి తెలిసిందే. ఇందుకు అమెరికా కూడా సుముఖత వ్యక్తం చేసింది. 'ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వెనిజులా బాధ్య తలను వేరేవారికి అప్పగించే ఛాన్స్ తీసుకోం. అది ఆ దేశ ప్రజలకు మంచిది కాదు' అని ట్రంప్ వెల్లడించారు. చమురు పరిశ్రమలోని రిపబ్లికన్లతో, వాల్‌స్ట్రీట్‌తోనూ ఆమెకు మంచి సంబం ధాలే ఉన్నట్లు సమాచారం. దీనిని బట్టి వెని జుల్లా అధ్యక్షురాలిగా డెల్సీ కొనసాగే అవకాశం ఉన్నట్లు వార్తలు వచ్చాయి.

అయితే, మదురో నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ ఆమె చేసిన ప్రకటన అమెరికా అధ్యక్షుడిని అసహనానికి గురిచేసింది. ఈ పరిణా మాలతో వెనిజులా పాలనపై ట్రంప్ నిర్ణయం ఎలా ఉంటుందోనన్న ఆసక్తి నెలకొంది.

## రష్యా చమురు నిలిపివేయకపోతే భారత్‌పై ఆంక్షలు

### మరోసారి అక్కసు వెళ్లగక్కిన ట్రంప్

**వాషింగ్టన్, జనవరి 5:** భారత్‌తో వాణిజ్య సంబంధాల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరికలు చేశారు. రష్యా చమురు విషయంలో సహకరించకపోతే, భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై టారిఫ్‌లు పెంచే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఓ బహిరంగ సభలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు వార్తా సంస్థలు ప్రకటిం చాయి. రష్యా చమురు విషయంలో భారత్ మాకు సహాయం చేయకపోతే, మేము వారిపై టారిఫ్‌లు పెంచగలమని ట్రంప్ అన్నట్లు వార్తా ఏజెన్సీ తెలిపింది. ఇరు దేశాల మధ్య జరుగు తున్న వాణిజ్య చర్చలతో ఈ అంశాన్ని ఆయన ముడిపెట్టారు. ట్రంప్ తాజా వ్యాఖ్యలతో భారత్‌రష్యా ఇంధన సంబంధాల చుట్టూ నెలకొన్న ఉద్రిక్తతలు మళ్లీ తెరపైకి వచ్చాయి. గతంలో కూడా రష్యా నుంచి చమురు కొనుగోలును నిలిపివేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ ప్రకటించారు. అయితే, ట్రంప్ వాదనలను భారత ప్రభుత్వం అప్పట్లోనే తోసిపుచ్చింది. ప్రధాని మోదీ, ట్రంప్ మధ్య అలాంటి చర్చ ఏదీ జరగలేదని స్పష్టం చేసింది. ఇప్పుడు మరోసారి ట్రంప్ ఇదే అంశాన్ని ప్రస్తావించడం గమనార్హం.

# పిఓకెను భారత్‌లో కలిపేయాల్సిందే

## బ్రిటన్ ఎంపి బాబ్ బ్లాక్‌మాన్

**జైపూర్, జనవరి 5:** బ్రిటన్ కన్జర్వేటివ్ పార్టీ సీనియర్ ఎంపీ బాబ్ బ్లాక్‌మన్ జమ్మూకశ్మీర్ విషయంలో భారత్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. జైపూర్‌లోని కాన్‌స్టిట్యూషనల్ క్లబ్‌లో జరిగిన హైటీ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, పాకిస్థాన్ జమ్మూ కశ్మీర్ నుంచి ఆక్రమించిన ప్రాంతాల (పీవోకే)ను భారత్‌లో విలీనం చేయాలని స్పష్టం చేశారు. గతంలోనూ పాకిస్థాన్ ఆక్రమణను వ్యతిరేకించానని, ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటానని ఆయన అన్నారు. ఆర్టికల్ 370ని మోదీ ప్రభుత్వం రద్దు చేయడాన్ని కూడా ఆయన సమర్థించారు. దీన్ని



ఇప్పుడు కాకుండా 1992లోనే చేపట్టాల్సిందని అభిప్రాయపడ్డారు. కశ్మీరీ పండితుల వలసల సమయంలోనే ఈ నిర్ణయం తీసుకుని ఉంటే బాగుండేదని ఆయన పేర్కొన్నారు. పీవోకేలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని, ఇది సరైన చర్య కాదని హెచ్చరించారు. గతేడాది పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన బ్లాక్‌మన్, ఆ దాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను సమర్థించారు. కొన్నేళ్లుగా జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు మెరుగుపడుతున్నాయని, శాంతి నెలకొన్నట్లు భావించానని, కానీ పహల్గాం దాడితో ఉగ్ర సమస్య మళ్లీ వెలుగులోకి వచ్చిందని ఆయన అన్నారు. సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని విస్తరిస్తే ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనకు దారి తీస్తుందని పాకిస్థాన్‌ను హెచ్చరించారు. బాబ్ బ్లాక్‌మన్ గతంలోనూ కశ్మీర్ విషయంలో భారత్ అనుకూలంగా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.



## కేన్సర్ రోగులకు గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం

**బీజింగ్, జనవరి 5:** క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులు సాధారణ వ్యక్తులతో పోలిస్తే గుండె సంబంధిత వ్యాధులతో మరణించే ప్రమాదం ఎక్కువగా ఉందని ఒక తాజా అధ్యయనం హెచ్చరించింది. శరీరంలో వాపు, రక్తం గడ్డకట్టడానికి సంబంధించిన ప్రోటీన్ల పనితీరులో మార్పులు రావడమే ఇందుకు ప్రధాన కారణమని ఈ పరిశోధన తేల్చింది. ఈ అధ్యయన వివరాలు జర్నల్ ఆఫ్ ది అమెరికన్ హార్ట్ అసోసియేషన్‌లో ప్రచురితమయ్యాయి. చైనీస్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పరిశోధకులు ఈ అధ్యయనం నిర్వహించారు. క్యాన్సర్ రోగులు తమ గుండె ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారు స్పష్టం చేశారు. మా పరిశోధనలో క్యాన్సర్ రోగులలో హృద్రోగ మరణాలు పెరిగినట్లు స్పష్టమైంది. ముఖ్యంగా యువకులు, క్యాన్సర్‌ను తొలి దశలో గుర్తించిన వారు మరింత అప్రమత్తంగా ఉండాలి. హార్మోన్లు, కిడ్నీ, వాపు సంబంధిత ప్రమాద కారకాలను ఎప్పటికప్పుడు నియంత్రించుకోవడం చాలా అవసరమని పరిశోధక బృందం సూచించింది. గతంలో క్యాన్సర్‌కు, గుండె జబ్బులకు మధ్య సంబంధం ఉందని తెలిసినప్పటికీ, దాని వెనుక ఉన్న జన్యు, ప్రోటీన్ల పరమైన కారణాలు స్పష్టంగా తెలియరాలేదు. ఈ నేపథ్యంలో సుమారు 3.8 లక్షల మందిపై ఈ కొత్త అధ్యయనం చేశారు. వీరిలో 65,047మంది క్యాన్సర్ బాధితులు ఉన్నారు. వయసు, పొగత్రాగడం, అధిక బరువు, రక్తపోటు, షుగర్ స్థాయిలు, కిడ్నీ పనితీరు వంటి 9అంశాలు గుండె మరణాలకు ప్రధాన కారణాలని గుర్తించారు. ఆసక్తికరంగా క్యాన్సర్ నిర్ధారణ అయిన మొదటి 10 సంవత్సరాల వరకు క్యాన్సర్ ఉన్నవారిలో, లేనివారిలో గుండె జబ్బులతో మరణించే ప్రమాదం దాదాపు సమానంగా ఉంది. కానీ, ఆ తర్వాత క్యాన్సర్ రోగులలో ఈ ముప్పు గణనీయంగా పెరిగినట్లు తేలింది. క్యాన్సర్ చికిత్స ప్రభావంతో మొదట్లో వాపు, రక్తం గడ్డకట్టే సమస్యలు తాత్కాలికంగా తగ్గుతాయని, అయితే కాలక్రమేణా ఆ ప్రభావం తగ్గి ముప్పు మళ్లీ పెరుగుతుందని పరిశోధకుల అంచనా.

# అమెరికాలో శ్వేతజాతీయుల జనాభా మైనార్టీలోకి..

## ఎరోల్ మస్క్ వ్యాఖ్యల దుమారం

**వాషింగ్టన్, జనవరి 5:** టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ తండ్రి ఎరోల్ మస్క్ అమెరికా జనాభా మార్పులపై చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా దుమారం రేపుతున్నాయి. రాబోయే రెండు దశాబ్దాల్లో అమెరికాలో శ్వేతజాతీయుల జనాభా మైనారిటీ స్థాయికి పడిపోతే ఆ దేశం పతనమవుతుందని హెచ్చరించారు. ఇది దేశానికి చాలా చెడు పరిణామం అని ఆయన తెలిపారు. మీరు అమెరికా పతనం కావాలని కోరుకుంటున్నారా మీకు సాంకేతికత, ఎలక్ట్రిక్ కార్లు ఇష్టం లేదా మళ్లీ ఆటవిక కాలానికి వెళ్లాలనుకుంటున్నారా అంటూ ఎరోల్ మస్క్ ప్రశ్నించారు. దక్షిణాఫ్రికా గురించి మాట్లాడుతూ




అక్కడ కొద్దిమంది శ్వేతజాతీయులు ప్రవేశపెట్టిన యూరోపియన్ సంస్కృతే నల్లజాతీయుల అభివృద్ధికి తోడ్పడిందని పేర్కొన్నారు. అక్కడ వ్యవస్థీకృత అణచివేత ఉందన్న వాదనను ఆయన కొట్టిపారేశారు. గతంలో ఒక ఇంటర్వ్యూలో ఎలాన్ మస్క్ తన తండ్రిని అత్యంత చెడ్డ వ్యక్తిగా అభివర్ణించారు. నా తండ్రి చాలా జాగ్రత్తగా చెడు పనులు ప్లాన్ చేస్తాడు. మీరు ఊహించగలిగే ప్రతి నేరాన్ని ఆయన చేసి ఉంటారని సంచలన ఆరోపణలు చేశారు. తన తండ్రిని మార్చేందుకు తాను చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయని, ఆయన మాటలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మకూడదని ఎలాన్ స్పష్టం చేశారు. ఎరోల్ మస్క్ జీవితం వివాదాలకు నిలయంగా మారింది. 1998లో ఆత్మరక్షణ కోసం ముగ్గురు వ్యక్తులను చంపినట్లు ఆయనే స్వయంగా అంగీకరించారు. అప్పట్లో ఆయన అరెస్ట్ అయినప్పటికీ, ఆ తర్వాత ఆరోపణలు వీగిపోవడంతో విడుదలయ్యారు. పాశ్చాత్య దేశాల్లో పెరుగుతున్న జనాభా మార్పులపై ఆయన చేసిన తాజా వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి మస్క్ కుటుంబంలోని అంతర్గత విభేదాలను, ఎరోల్ వివాదాస్పద ఆలోచనా ధోరణిని స్పష్టంచేస్తున్నాయి.

# తమిళనాడులో 10 లక్షల ల్యాప్‌టాప్‌లు పంపిణీ నేడే

**చెన్నై, జనవరి 5:** తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉచిత ల్యాప్‌టాప్‌ల పంపిణీని ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ప్రారంభించనున్నారు. చెన్నై ట్రేడ్ సెంటర్‌లో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కూడా పాల్గొంటారు. ఉలగం ఉన్ కైగలిల్ (ప్రపంచం మీ చేతుల్లో) అనే పేరుతో చేపట్టిన ఈ పథకం తొలి దశను సాంకేతిక ప్రపంచంలో విద్యార్థులను డిజిటల్‌గా బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం మొత్తం 20 లక్షల ల్యాప్‌టాప్‌లను రెండు దశల్లో పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తొలి దశలో 10 లక్షల మంది విద్యార్థులకు వీటిని అందజేస్తారు. ప్రభుత్వ ఇంజనీరింగ్, మెడికల్, లా, అగ్రికల్చర్ కళాశాలలతో పాటు పాలిటెక్నిక్, ఐటీఐ, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ పథకానికి అర్హులు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ల్యాప్‌టాప్‌లు డెల్, ఏసర్, హెచ్‌పీ వంటి అగ్రశ్రేణి బ్రాండ్లకు చెందినవి. ఇవి ఇంటెల్_3 ప్రాసెసర్, 8 జీబీర్యామ్, 256 జీబి ఎస్ఎస్‌డీ స్టోరేజ్, విండోస్ 11, ఎంఎస్ ఆఫీస్ 365 వంటి ఆధునిక ఫీచర్లను కలిగి ఉన్నాయి. విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కోడింగ్, వెబ్ డిజైనింగ్ వంటి రంగాల్లో వారు రాణించేందుకు ఇవి దోహదపడతాయని ప్రభుత్వం పేర్కొంది. డీఎంకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యార్థుల సంక్షేమం కోసం ఇప్పటికే తమిళ పుదల్వన్, ఇన్నోవేటివ్ ఉమెన్, ఫస్ట్ జనరేషన్ గ్రాడ్యుయేట్ వంటి పలు పథకాలను అమలు చేస్తోంది. తాజాగా ల్యాప్‌టాప్‌ల పంపిణీ ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న డిజిటల్ వ్యత్యాసాన్ని తగ్గించి, సమ్మిళిత వృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# అసోం, త్రిపురల్లో భూకంపం



**గువాహతి, జనవరి 5:** ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, త్రిపురలలో ఈ రోజు తెల్లవారు జామున భూకంపం సంభవించింది. అస్సాంలోని మోరిగావ్ ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ (ఎన్సీఎస్) వెల్లడించింది. భూకంప కేంద్రం భూమికి సుమారు 50 కిలోమీటర్ల లోతులో ఉండగా, రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.1గా నమోదైనట్లు తెలిపింది. అదే సమయంలో త్రిపురలో కూడా స్వల్ప భూకంపం సంభవించినట్లు ఎన్సీఎస్ ప్రకటించింది. గోమతి ప్రాంతంలో సుమారు 54 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఏర్పడగా, రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 3.9గా నమోదైనట్లు పేర్కొంది. ఈ ప్రభావంతో మేఘాలయ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కూడా స్వల్పంగా భూమి కంపించినట్లు సమాచారం. అయితే ఈ భూకంప ఘటనలతో ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం సంభవించలేదని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం పరిస్థితులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

## నిరాశ్రయులైన వృద్ధజంటకు భారతీయుని సాయం




**న్యూయార్కు, జనవరి 5:** నిరాశ్రయులైన ఓ అమెరికన్ జంటకు భారతీయ యువకుడు ఆహారం, నీళ్లు అందించి వారి ఆకలి తీర్చిన ఘటన అందరి హృదయాలను కదిలించింది. నోవా అనే ఇన్‌స్టాగ్రామ్ క్రియేటర్ చేసిన ఈ సాయంపై నెటిజన్ల నుంచి ప్రశంసల వర్షం కురుస్తోంది. కొత్త సంవత్సరం రోజున నోవాకు రోడ్డు పక్కన నిస్సహాయ స్థితిలో ఓ జంట కనిపించింది. వారి వద్దకు వెళ్లి, ముందుగా కొన్ని వాటర్ బాటిళ్లు అందించాడు. ఇంకా ఏమైనా కావాలా అని అడగగా, ఆ జంటలోని వ్యక్తి ఎంతో వినయంగా మెక్‌డొనాల్డ్స్ లో ఏదైనా తింటాం అని చెప్పాడు. వెంటనే నోవా వారి ఆర్డర్ తీసుకుని, వారికి ఆహారం తెచ్చి ఇచ్చాడు. ఊహించని ఈ సాయానికి ఆ జంట తీవ్ర భావోద్వేగానికి గురైంది. వారు పదేపదే కృతజ్ఞతలు తెలుపుతూ, దేవుడు నిన్ను చల్లగా చూడాలి (గాడ్ బ్లెస్ యూ) అని దీవించారు. ఈ వీడియోను నోవా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ, వీరి వద్ద తాగడానికి నీళ్లు కూడా లేకపోవడం చూసి కన్నీళ్లొచ్చాయి. వారికి సాయం చేయగలగడం నా అదృష్టం అని క్యాప్షన్ పెట్టాడు. ఈ వీడియో చూసిన నెటిజన్లు నోవా మంచితనాన్ని కొనియాడుతున్నారు. డబ్బు ఇస్తే డ్రగ్స్‌కు వాడొచ్చు, కానీ ఆహారం ఇవ్వడం ఉత్తమమైన పని అని ఒకరు, ప్రతిచోటా మీలాంటి వారుంటే బాగుండు అని మరొకరు కామెంట్ చేశారు.



## 11న సోమనాథ్ ఆలయానికి ప్రధాని మోడీ

**గాంధీనగర్, జనవరి 5:** ప్రధామంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 11న సోమనాథ్ ఆలయాన్ని సందర్శించనున్నారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వంలో పాల్గొననున్నారు. ఈ పర్వం ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు జరగనుంది. అనేక ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు జరగనున్నాయి. చివరిరోజు ప్రధాని మోడీ పాల్గొననున్నారు. ఇదిలా ఉంటే సోమనాథ్ ఆలయం విధ్వంసానికి గురై ఈ యేడాది జనవరితో వెయ్యేళ్లు పూర్తవుతుంది. ఈ సందర్భంగా సోమనాథ్ విశిష్టతను తెలియజేస్తూ ప్రధాని మోడీ ప్రత్యేక వ్యాసం రాశారు. సోమనాథ్ ఆలయం.. గుజరాత్‌లోని వెరావల్ సమీపంలోని ప్రభాస్ పటాన్ దగ్గర నిర్మితమైన పవిత్రమైన హిందూ పుణ్యక్షేత్రం. 12 జ్యోతిర్లింగాల్లో మొదటిది. రాతితో అద్భుతమైన శిల్పాలతో నిర్మితమైంది. అనేకసార్లు ధ్వంసానికి గురైంది. 1026 జనవరిలో ఈ ఆలయంపై గజనీ మహమూద్ దాడి చేసి నాశనం చేశాడు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వల్లభ్‌భాయి పటేల్ ఆధ్వర్యంలో తిరిగి పునర్నిర్మించబడింది. ఈ ఘట్టానికి ఈ యేడాదితో 75 యేళ్లు పూర్తవుతుంది. 'సోమనాథ్ చరిత్రను విధ్వంసం నిర్వచించలేదు. వెయ్యేళ్ల తర్వాత కూడా ఈ ఆలయ గాథను నిర్వచించేది ధ్వంసంకాదు. భారత మాత కుమారులైన కోట్లాది మంది అపరాజిత ధైర్యసాహసాలే. ఎన్నో దాడులు, అవమానాలు ఎదురైనా సోమనాథ్ మళ్లీ మళ్లీ పునరుజ్జీవనం పొందింది. మన నాగరికత అజేయ ఆత్మశక్తికి సోమనాథ్ కన్నా గొప్ప ఉదాహరణ మరొకటి లేదు. ఎన్నో కష్టాలు, అడ్డంకులు దాటి ఈ ఆలయం నేడు వైభవనంగా నిలవడం భారత సంస్కృతిలోని స్థిరత్వం, విశ్వాసానికి నిదర్శనం. ద్వేషం, మూఢత్వం క్షణికంగా విధ్వంసం చేయగలిగినా.. విశ్వాసం, సద్గుణాలపై నమ్మకం శాశ్వతంగా సృష్టి చేయగలవని సోమనాథ్ చరిత్ర మనకు బోధిస్తుంది' అని ప్రధాని మోడీ తెలిపారు.



## పొల్యూషన్ కంట్రోల్ వెసల్‌గా 'సముద్ర ప్రతాప్'

**పనాజీ, జనవరి 5:** భారతీయ కోస్టు గార్డుకు చెందిన సముద్ర ప్రతాప్ నౌక ఇవాళ జలప్రవేశం చేసింది. గోవాలో జరిగిన కార్యక్రమంలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పాల్గొన్నారు. సముద్ర ప్రతాప్‌ను పొల్యూషన్ కంట్రోల్ వెసల్‌గా వర్ణిస్తున్నారు. ఈ నౌకను స్వదేశీయంగా తయారు చేశారు. నౌకా నిర్మాణం, మారిటైం సామర్థ్యం కలిగిన దేశాల్లో భారత్ ఓ కీలక అడుగు వేసింది. సముద్ర ప్రతాప్ నౌకను గోవా షిప్‌యార్డు సంస్థ నిర్మించింది. సుమారు 60 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో సముద్ర ప్రతాప్ అతిపెద్ద నౌకగా గుర్తింపు తెచ్చుకుంది. మారిటైం పొల్యూషన్, ఫైర్ ఫైటింగ్, సముద్ర, పర్యావరణ రక్షణతోపాటు కోస్తా తీర ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించనుంది. మారిటైం సవాళ్లను ఎదుర్కొనే రీతిలో సముద్ర ప్రతాప్ యుద్ధనౌకను తయారుచేసినట్లు మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసే నౌకల్లో 90 శాతం స్వంత వస్తువులను వాడే రీతిలో ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆయన చెప్పారు. ప్రాథమికంగా పొల్యూషన్ కంట్రోల్ కోసం దీన్ని డిజైన్ చేశామన్నారు. సముద్ర పర్యావరణ రక్షణ వ్యూహాత్మకత అవసరమని, నైతిక బాధ్యత అని ఆయన అన్నారు. అడ్వాన్స్‌డ్ ఎన్విరాన్‌మెంటల్ రెస్పాన్స్ సామర్థ్యం ఉన్న దేశాల్లో ఇప్పుడు ఇండియా కూడా అగ్రభాగాన నిలుస్తుందని మంత్రి అన్నారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో శాంతియుత, స్థిరమైన మారిటైం ఎన్విరాన్‌మెంట్ కోసంపాటుపడుతున్నట్లు చెప్పారు. సముద్ర ప్రతాప్‌నౌక సుమారు 114.5 మీటర్ల పొడుగు, 4200 టన్నులు బరువు ఉన్నది. సుమారు 22నాట్ల వేగంతో ఇది ప్రయాణిస్తుంది.

# సంక్షిప్తంగా..

## ప్రధాని మోడీ చాదర్ సమర్పణపై పిల్‌ను తిరస్కరించిన 'సుప్రీం'



**న్యూఢిల్లీ, జనవరి 5:** అజ్మీర్ షరీఫ్ దర్గాకు ప్రధాని మోడీ చాదర్‌ను సమర్పించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. ఆ అంశం న్యాయసమ్మతంగా లేదని అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను తిరస్కరించింది. ఇస్లామిక్ గురువు ఖవాజా మొయినుద్దీన్ చిస్తీ, అజ్మీర్ దర్గాను గుర్తిస్తూ గౌరవంగా చాదర్‌ను సమర్పించడాన్ని ఓ పిటిషనర్ వ్యతిరేకించారు. జితేందర్‌సింగ్ పిటిషన్ వేశారు. ఆయన తరఫున బారున్‌సిన్హా వాదించారు.

## సిగ్నల్ అందడంలేదని బాల్కనీలోకి వెళ్లి కిందపడి మృతి



**నోయిడా, జనవరి 5:** ఇంట్లో సరిగా సిగ్నల్ అందట్లేదని ఫోన్ మాట్లాడేందుకు బాల్కనీలోకి వెళ్లిన ఓవ్యక్తి ప్రమాదవశాత్తూ 17వ అంతస్తు నుంచి పడిపోవడంతో తీవ్రగాయాలపాలయ్యాడు. రక్తపుమడుగులో పడి ఉన్న అతడిని అపార్ట్‌మెంట్‌వాసులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకుండా పోయింది. అప్పటికే ఆ వ్యక్తి మరణించాడని వైద్యులు తెలిపారు. ఈ విషాదకర సంఘటన నోయిడాలోని సెక్టార్ 104లో ఓ అపార్ట్ మెంట్‌లో చోటుచేసుకుంది. కాన్పూర్‌కు చెందిన అజయ్‌గార్గ్ (55) ఢిల్లీలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.

## వంతెనకు పగుళ్లతో మహాశివలింగ్ తరలించేందుకు అడ్డంకి




**పాట్నా, జనవరి 5:** ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత బరువైన శివలింగాన్ని తరలించడం బీహార్‌లోని గోపాల్‌గంజ్ జిల్లా అధికారులకు పెద్ద సవాలుగా మారింది. స్థానికంగా నారాయణి నదిగా పిలుచుకునే గండక్ నదిపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరడంతో శివలింగం ప్రయాణం మధ్యలోనే నిలిచిపోయింది. తమిళనాడులోని మహాబలిపురంలో తయారు చేసిన ఈ శివలింగం ఆదివారం ఉదయం గోపాల్‌గంజ్‌కు చేరుకుంది. ఈ శివలింగం బరువు సుమారు 210 టన్నులు కాగా, దీనిని తరలిస్తున్న 106 చక్రాల ప్రత్యేక ట్రైలర్ బరువు మరో 160 టన్నులు. ఈ రెండింటి మొత్తం బరువును వంతెన మోయలేదని, ప్రాథమిక తనిఖీల్లో వంతెనపై చాలాచోట్ల పగుళ్లు ఉన్నట్లు గుర్తించడంతో భద్రతాపరమైన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పరిస్థితిని సమీక్షించేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, బీహార్ రాజ్య పుల్ నిర్మాణ్ నిగమ్ లిమిటెడ్ బృందాలను పిలిపించినట్లు జిల్లా కలెక్టర్ పవన్ కుమార్ సిన్హా తెలిపారు.

## క్రికెటర్ షమీకి ఇసి నోటీసులు

**కోల్‌కత్తా, జనవరి 5:** పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణల ప్రక్రియలో భాగంగా పలువురు ప్రముఖులకు ఎన్నికల కమిషన్ సమన్లు జారీ చేసింది. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, ప్రముఖ నటుడు దేవ్ (దీపక్ అధికారి), భారత క్రికెటర్ మహ్మద్ షమీకి కూడా విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు అందాయి. ఈ పరిణామంపై తృణమూల్ కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. ఇది కేవలం వేధింపు చర్యేనని ఆరోపించింది. ఎంపీ దేవ్‌తో పాటు ఆయన కుటుంబంలోని మరో ముగ్గురు సభ్యులకు కూడా ఈసీ నోటీసులు పంపింది. ఘటల్ నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎంపీగా గెలిచిన దేవ్, ప్రస్తుతం కోల్‌కతాలోని సౌత్ సిటీ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో నివసిస్తున్నారు. ఈసీ నోటీసులపై దేవ్ వైపు నుంచి ఇంకా ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. మరోవైపు, భారత పేసర్ మహ్మద్ షమీకి కూడా ఓటరు జాబితాలోని కొన్ని సమస్యల కారణంగా హియరింగ్ నోటీసు అందింది.

## ఉమర్‌ఖలీద్, షార్జిల్ ఇమామ్‌లకు బెయిల్ తిరస్కృతి



**న్యూఢిల్లీ, జనవరి 5:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అల్లర్ల వెనుక భారీ కుట్ర ఉందన్న అభియోగాలపై నమోదైన కేసులో విద్యార్థి నేతలు ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌లకు సుప్రీంకోర్టువీరిద్దరూ దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లను తిరస్కరించింది. ఇదే కేసులో ఐదేళ్లకు పైగా జైలులో ఉన్న గల్ఫిషా ఫాతిమా, మీరన్ హైదర్ సహా మరో ఆరుగురు నిందితులకు బెయిల్ మంజూరు చేసింది. జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ ప్రసన్న బి. వరాలేలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌లకు వ్యతిరేకంగా ప్రాథమిక ఆధారాలున్నాయని, అందువల్ల చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ చట్టం సెక్షన్ 43ఎ(5) కింద బెయిల్ మంజూరు చేయడానికి నిబంధనలు అంగీకరించవని ధర్మాసనం స్పష్టం చేసింది.

# భోగాపురం ఎయిర్‌పోర్టు కర్త, కర్మ క్రియ చంద్రబాబు

- సిఎం దూరదృష్టి, పట్టుదల, చిత్తశుద్ధికి ప్రతీక
- మంత్రులు బి.సి. జనార్ధన రెడ్డి, అచ్చెన్నాయుడు



మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రులు బి.సి.జనార్ధన రెడ్డి, అచ్చెన్నాయుడు

**సచివాలయం, జనవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, పట్టుదల, చిత్తశుద్ధికి ప్రతీకగా ఆవిర్భవించిన మహత్తర ప్రాజెక్టు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అని రాష్ట్ర మంత్రులు బి.సి.జనార్ధన రెడ్డి, కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం దిశగా తీసుకున్న అత్యంత కీలక నిర్ణయాలలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఒకటన్నారు. ఈ ప్రాజెక్టుకు కర్త, కర్మ, క్రియ సిఎం చంద్రబాబు నాయుడే అని వారు పునరుద్ఘాటించారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఇరువురు మంత్రులు పాత్రికేయులతో మాట్లాడుతూ "ఉత్తరాంధ్ర ప్రాంతానికి పారిశ్రామిక, ఆర్థిక, పర్యాటక రంగాలలో విస్తృత అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో 2014లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును ఆలోచించి ప్రారంభించారన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం మూడు జిల్లాలకు సమాన దూరంలో ఉండే భోగాపురం ప్రాంతాన్ని ఎంపిక చేసి అంతర్జాతీయ ప్రమాణాలతో విమానాశ్రయం నిర్మించాలనే దూరదృష్టితో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. విశాఖపట్నం విమానాశ్రయం నావీ పరిధిలో ఉండడం వల్ల విస్తరణకు అవకాశం లేకపోవడంతో పాటు నగర మధ్యలో ఉండటంతో భవిష్యత్తులో పెరుగుతున్న ప్రయాణ అవసరాలను తీర్చడం అసాధ్యమవుతుందని గ్రహించి ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టండం జరిగిందన్నారు. అయితే 2019లో ప్రభుత్వ మార్పు తర్వాత భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టు పనులు ఐదేళ్లు నిలిచిపోయాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఉత్తరాంధ్ర అభివృద్ధికి విలువైన సమయం వృథా అయిందన్నారు. అయితే 2024 లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతనిస్తూ కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో ముందుకు తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లడం, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వ్యక్తిగతంగా తీసుకున్న శ్రద్ధ ఫలితంగా ఈ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని సాంకేతిక, పరిపాలనా అనుమతులు వచ్చాయని వివరించారు. ఫలితంగా కేవలం 18 నెలల్లోనే 95శాతం పనులు పూర్తయ్యాయన్నారు. ఇమ్మిగ్రేషన్, సెక్యూరిటీ, రన్‌వే, టెర్మినల్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్, లాజిస్టిక్స్, ఎంఆర్ఓ వంటి అన్ని విభాగాల పనులు పూర్తి అయ్యాయన్నారు.

2026 జనవరి 4న తొలి ఫ్లైట్ ట్రయల్ రన్ విజయవంతమై రాష్ట్ర అభివృద్ధికి కొత్త మైలురాయిగా నిలిచిందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఉత్తరాంధ్ర ప్రాంతానికి గర్వకారణంగా నిలుస్తుందని, ఈ ప్రాజెక్టు ద్వారా పరిశ్రమలు, పర్యాటకం, ఉపాధి అవకాశాలు విస్తృతంగా మెరుగు పడతాయన్నారు.

# 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి ధాన్యం డబ్బులు : మంత్రి నాదెండ్ల మనోహర్



**శ్రీకాకుళం, జనవరి 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తున్నామని, రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. సోమవారం శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన ఆయన పలు ధాన్యం సేకరణ కేంద్రాలను, గోదాములు, రైస్ మిల్లులను తనిఖీ చేసి, రైతులతో ముఖాముఖి మాట్లాడారు. మంత్రి తన పర్యటనలో భాగంగా తొలుత అరసవెల్లిలోని మండల స్థాయి పౌరసరఫరాల గోదామును తనిఖీ చేశారు. అక్కడ అంగన్‌వాడీ కేంద్రాలకు, ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్న చక్కెర ప్యాకెట్లను స్వయంగా తూకం వేసి పరిశీలించారు. అనంతరం గార మండలం రామచంద్రాపురంలోని శ్రీనివాస రైస్ మిల్లును సందర్శించి మిల్లర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణపై రామచంద్రాపురం పరిసర గ్రామాల్లో రైతులతో ముచ్చటించగా, డబ్బులు కేవలం 4 గంటల్లోనే పడ్డాయని రైతులు చెప్పడంతో మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. మిల్లుల వద్ద తరుగు, తేమ పేరుతో వేధింపులు ఉన్నాయా అని ఆరా తీయగా, అలాంటి ఇబ్బందులేమీ లేవని రైతులు బదులిచ్చారు. గత ప్రభుత్వ బకాయిలను మేమే తీర్చాము: గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన సుమారు రూ.1674 కోట్ల ధాన్యం బకాయిలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే పూర్తిగా చెల్లించి రైతులను ఆదుకుందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే రూ.1000 కోట్లు, రెండో నెలలో మిగిలిన రూ.674 కోట్లు విడుదల చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలును లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 38 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ పూర్తయిందని తెలిపారు. దీని ద్వారా సుమారు 6 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.9,300 కోట్లను కేవలం 24 గంటల్లోనే జమ చేశామని వివరించారు. ఇక శ్రీకాకుళం జిల్లా విషయానికొస్తే 6.50 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యానికి గానూ ఇప్పటివరకు 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రూ.1200 కోట్లను రైతుల ఖాతాలకు చేరవేశామన్నారు. జిల్లాలో మిగిలిన 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు, మిల్లర్లకు, హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు.

# ఉద్యాన రంగంపై సమగ్ర సమీక్ష

- అధికారులకు కీలక సూచనలు చేసిన మంత్రి అచ్చెన్నాయుడు

**సచివాలయం,జనవరి 5,ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరపు అచ్చెన్నాయుడు సోమవారం విజయవాడ క్యాంప్ కార్యాలయంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు,సీనియర్ ఆఫీసర్లు ఎం.వెంకటేశ్వర్లు,ప్రాజెక్టు ఆఫీసర్ ఏపిఎంఐపి సిబి హరినాథ్‌రెడ్డి,అడిషనల్ డైరెక్టర్ (ఎంఐ) డిహెచ్ అశోక్‌కుమార్,జాయింట్ డైరెక్టర్ (ఆయిల్ ఫామ్) లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు.మామిడి పూత,పిందె దశలో తెగుళ్ళ నివారణకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని,కోకోతో పాటు అన్ని పంటల ధరలపై ముందస్తు అంచనాలు సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు.రాబోయే మిరప సదస్సులో రైతులు మరియు భాగస్వాములతో కలసి సాగు పద్ధతులు,రేట్లు,నాణ్యత ,ప్రమాణాలపై విస్తృత చర్చలు నిర్వహించాలని ఆదేశించారు.అలాగే డ్రిప్ ఇరిగేషన్,తుంపర సేద్య పరికరాలు కోరిన ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు మైక్రో ఇరిగేషన్‌లోని కొత్త విధానాలు,ముఖ్యంగా రైన్‌పోర్ట్స్,ఆటోమేషన్ విధానాలపై అవగాహన కల్పించాలని సూచించారు.రాష్ట్రంలోని ప్రధాన పంటలన్నింటికి పంటలవారీ ప్రణాళికలు,రేట్ల ముందస్తు అంచనాలను సిద్ధంగా ఉంచుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# కొనసాగుతున్న వైకుంఠ దర్శనం

- సర్వదర్శనంలో సామాన్యులకే ప్రాధాన్యతనిస్తున్న టిటిడి

**తిరుమల,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనంలో భాగంగా ఏడవరోజు సోమవారం భక్తుల రద్దీ కొనసాగుతోంది. వరుసగా గత వారంరోజులుగా తిరుమలలో భక్తులు ప్రశాంతంగా పద్ధతిగా ఆలయంలోనికి చేరుకునేలా టిటిడి,తిరుపతి జిల్లా పోలీస్‌యంత్రాంగం, టిటిడి విజిలెన్స్ ప్రణాళికా బద్ధంగా వ్యవహరిస్తోంది. తొలిమూడురోజులు ఆన్‌లైన్‌లో ఇడిప్ టోకెన్లు భక్తులకు మాత్రమే వైకుంఠద్వార దర్శనాలు చేయించారు. తొలిరోజు డిసెంబర్ 30న 67,053మంది భక్తులు, రెండవరోజు 31న 70,256మంది భక్తులు, మూడవరోజు జనవరి 1న 65,225మందిభక్తులకు మహాలఘులోనే వైకుంఠ దర్శనాలు సంతృప్తికరంగా చేయించగలిగారు. ఆ తరువాత జనవరి 2వతేదీ నుండి వారంరోజుల దర్శనాల్లో సర్వదర్శనం విధానం అమలుచేసి టోకెన్,టిక్కెట్ లేని భక్తులను నాల్గవరోజు అనుమతిస్తుండటంతో సాయంత్రం వరకు 43వేలమంది భక్తులకు మహాలఘులో వైకుంఠద్వార దర్శనంలో శ్రీవారిని దర్శించుకోగలిగారు. ఇక జనవరి 2వతేదీ 83,032మంది భక్తులకు, 3న 88,662మంది భక్తులకు,4న 85,179మందికి వైకుంఠ దర్శనాలు చేయించారు. హుండీ ఆదాయం కూడా భక్తుల రద్దీకి తగ్గట్లు చేకూరుతోంది. శనివారం హుండీ కానుకల లెక్కింపుల్లో 5.05కోట్లు రూపాయలు ఆదాయం రావడం ప్రత్యేకత.ఆదివారం హుండీ ఆదాయం 4.79కోట్లు చేకూరింది. కాగా మరో మూడురోజులు పాటు వైకుంఠద్వార దర్శనాలు కొనసాగనున్నాయి. జనవరి 8వతేదీ అర్ధరాత్రి 12గంటలకు ఆనందనిలయంలో వైకుంఠద్వారాలను ఆలయ అర్చకులు మూసివేయనున్నారు. అనంతరం సామాన్యదర్శనాలే భక్తులకు కల్పిస్తారు. వైకుంఠద్వార దర్శనాలకు వరుసగా భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఎంతో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠద్వార దర్శనం చేసుకుంటే తమ జన్మ సార్థకమవుతుందని భక్తుల విశ్వాసం. ఈ దర్శనాలకు సంబంధించి ముందుగానే తిరుమలకు చేరుకుంటున్నారు. ఇలా కొండపైకి వచ్చిన భక్తులకు టిటిడి అధికారులు అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ మురళీకృష్ణ తమ సిబ్బందితో సాఫీగా, ప్రశాంతంగా మహాలఘులో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టు దర్శనంతోబాటు వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా చక్కగా ఏర్పాట్లు చేశారు. భక్తుల సంఖ్యను గమనిస్తే పదిరోజులపాటు సరాసరి 9లక్షలమందికిపైగా వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా స్పష్టమవుతోంది.

# నువ్వురుపాడులో మీ భూమి-మీహక్కు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆనం

**ఆత్మకూరు (నెల్లూరు), జనవరి 5, ప్రభాతవార్త :** అధికారం చేపట్టిన వెంటనే రైతుల భూ హక్కులను హరించే లానయండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. " మీ భూమి-మీహక్కు" నినాదంతో సోమవారం ఆత్మకూరు మండలం నువ్వురుపాడు గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ఆనం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ రాజముద్ర , క్యూ ఆర్ కోడ్‌తో జారీ చేసిన పట్టాదారు పాస్‌పుస్తకాలను రైతులకు అందజేశారు. గత ప్రభుత్వం జారీ చేసిన పట్టాదారు పాస్‌పుస్తకాలు చెల్లని నోట్లతో సమానమని, విలువ లేనివని మంత్రి విమర్శించారు. తమ ప్రభుత్వం జారీ చేస్తున్న పట్టాదారు పాస్ పుస్తకాలు రిజర్వ్ బ్యాంక్ జారీ చేసే కరెన్సీ నోట్ల వలె చట్టబద్ధత విలువ, భద్రత కలిగినవన్నారు. ప్రభుత్వరాజముద్రతో జారీ చేసిన పాస్ పుస్తకాల్లోని క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే భూ యజమానికి సంబంధించిన పూర్తి వివరాలు వెంటనే కనిపిస్తాయన్నారు. రైతుల భూ హక్కులకు చట్ట బద్ధ భద్రత కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని , 2026 డిసెంబరు నాటికి రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థలోని లోపాలను పూర్తిగా ప్రక్షాళన చేసి రైతన్నలకు అండగా నిలుస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈసందర్భంగా నువ్వురుపాడులోని అంతర్గత సిమెంటు రోడ్డను ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు నిర్వహించారు.

## తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎపి సిఎం స్పందన ఏమిటో?

### చంద్రబాబును సీమ నేతలు నిలదీయాలి : మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్

**అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై చేసిన వ్యాఖ్యల మీద ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందన ఏంటో తెలుసుకోవాలని రాష్ట్ర ప్రజలంతా ఎదురు చూస్తున్నారని మాజీ మంత్రి, శింగనమల వైసీపీ సమన్వయకర్త శైలజనాథ్ అన్నారు. వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద రాయలసీమ ప్రాంతానికి చెందిన అధికార కూటమి పార్టీ పార్టీ ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు తల దించుకోవాల్సి వస్తోందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో చంద్రబాబును అపర భగీరథుడిగా చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేశారని కూటమి ప్రభుత్వ నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎవరి లబ్ధి కోసం ఎవరు చేశారు.. విదేశాలకు కనిపించకుండా పోయిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలన్నారు.

## పుంగనూరులో దారుణం బంగారం కోసం మామను హత్య చేసిన అల్లుడు

**పుంగనూరు రూరల్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

మానవ సంబంధాలను కుదిపేసే దారుణ ఘటన చోటుచేసుకున్న సంఘటన మదనపల్లె నియోజకవర్గం పుంగనూరు పట్టణంలో చోటుచేసుకుంది. బంగారు నగలు తిరిగి ఇవ్వమని అడిగిన మామ శంకరప్ప(60)ను అల్లుడు వీర మోహన్ రెడ్డి (42) బండరాయితో కొట్టి హత్య చేసినట్లు సీఐ సుబ్బారాయుడు సోమవారం తెలిపారు వివరాల ప్రకారం ఏడాది క్రితం శంకరప్ప భార్య మృతి చెందడంతో, ఆమెకు సంబంధించిన బంగారు నగలను తన కూతురికి ఇచ్చాడు. ఇటీవల భార్య సంవత్సర కర్మలు సంవత్సరీకం నిర్వహించేందుకు ఆ నగలను తిరిగి ఇవ్వమని అల్లుడిని శంకరప్ప కోరాడు. అయితే నగలు ఇవ్వడానికి అంగీకరించని అల్లుడు, మామ మధ్య మాటామాట పెరిగి ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో ఆగ్రహంతో వీర మోహన్ రెడ్డి శంకరప్పపై బండరాయితో దాడి చేయగా, తీవ్ర గాయాలతో శంకరప్ప మృతి చెందినట్లు సమాచారం. అనంతరం ఈ ఘటనను బయటకు రాకుండా గుట్టుచప్పుడు కాకుండా అంతిమ క్రియలు నిర్వహించేందుకు అల్లుడు ప్రయత్నించినట్లు తెలిసింది. ఈ ఘటనపై అనుమానం కలిగిన మృతుడి కోడలు రమ్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి.

# టార్గెట్ పెద్దిరెడ్డి? అన్నమయ్య జిల్లా మూడు ముక్కలు

- జిల్లా కేంద్రం మదనపల్లెకు మార్పు - రాయచోటిలో మిన్నంటిన ఆందోళనలు - ఇటు రాజంపేటలోనూ నిరసనల వెల్లువ - పార్లమెంట్ నియోజకవర్గం కనుమరుగు - రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ

**కడప, జనవరి 5, ప్రభాత వార్త బ్యూరో;** ఎట్టికేలకు అన్నమయ్య జిల్లా కేంద్రంగా కొనసాగుతున్న రాయచోటిని మూడుముక్కలు చేయడం వల్ల ఒరిగింది ఏమీ లేదు. అన్నమయ్య జిల్లాలో కొనసాగుతున్న ఆరు నియోజకవర్గాల్లో రాజంపేట కడపలో, రైల్వేకోడూరు, తిరుపతిలో మిగిలిన వాటిని అన్నమయ్య జిల్లాలో కలిపారు. చిత్తూరు జిల్లాలోని పుంగనూరు అన్నమయ్య జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలు కలిపి మదనపల్లె కేంద్రంగా అన్నమయ్య జిల్లా ఏర్పాటు చేశారు. జిల్లా పేరు మార్చకపోవడంతో మదనపల్లి వాసులు అసంతృప్తిగా ఉన్నారు. జిల్లా కేంద్రం మార్చడంతో రాయచోటి వాసులు రగిలిపోతుండగా తమకు జిల్లా ఇవ్వలేదని రాజంపేట ప్రజలు సైతం తీవ్ర ఆవేదంలో ఉన్నారు. రాజంపేట ప్రాంతానికి చెందిన అన్నమయ్య పేరు పెట్టి మదనపల్లె జిల్లా కేంద్రం ఏమిటని రాజంపేట వాసులు వాపోతున్నారు. జిల్లా కేంద్రాన్ని రాయచోటిలో కొనసాగిస్తే రైల్వే కోడూరు తిరుపతిలో కలపాల్సిందిగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, సిఎం చంద్రబాబును కోరినట్లు సమాచారం. అందువల్లనే రైల్వే కోడూరు.. తిరుపతి జిల్లాలో విలీనం చేయగా రాజంపేటను కడపలో రాయచోటి బదులుగా మదనపల్లి జిల్లా కేంద్రం ఏర్పాటు చేశారు. దీంతో పార్లమెంట్ పరిధిలోని మెజారిటీ ప్రజానీకం ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాయచోటికి చెందిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి చేసిన ప్రయత్నం కూడా ఫలించలేదు. ఆంధ్ర రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా విభజించి ప్రజాగ్రహానికి గురై భారీ మూల్యం చెల్లించారన్న సంగతి తెలిసిందే. ఫలితంగా నవ్యాంధ్రప్రదేశ్‌లో ఆ పార్టీ ఉనికి కోల్పోయింది. దీనిపై రాజకీయ పార్టీలు అప్పట్లో భగ్గుమన్నాయి. కాంగ్రెస్ పార్టీ కనుమరుగైంది రాష్ట్ర విభజనకు సంబంధించి నాడు కేంద్రంలో యుపిఏ ప్రభుత్వం శ్రీకృష్ణ కమిటీ వేసి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ఇక్కడ మాత్రం కనీసం జిల్లా కేంద్రం మార్పు చేస్తున్నట్లు కూడా చెప్పకుండా ఉన్న ఫలంగా జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లికి తరలించారు. ఈ నిర్ణయం పట్ల రాయచోటి వాసుల్లో ఆగ్రహజ్వాలలు మిన్నంటుతున్నాయి. ఎన్నికల హామీ పక్కనపెట్టి... జిల్లా కేంద్రం మార్పు గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన జిల్లాల పునర్విభజనలో భాగంగా రాయచోటి కేంద్రంగా అన్నమయ్య జిల్లాను ఏర్పాటు చేశారు. కడప నుంచి మూడు నియోజకవర్గాలు చిత్తూరు నుంచి మూడు నియోజక వర్గాలతో కలిపి అన్నమయ్య జిల్లా ఏర్పాటైంది. తెదేపా అధికారంలోకి వస్తే జిల్లా కేంద్రాన్ని రాజంపేటకు మారుస్తానని ఎన్నికల ముందు ప్రచారం జరిగింది. ఈ క్రమంలో గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయచోటికి వచ్చిన చంద్రబాబు వైసిపి చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు. రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగిస్తామని, దీనిపై ఎటువంటి అపోహలు వద్దని చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో హామీ ఇచ్చారు. ఎన్నికల అనంతరం చంద్రబాబు నాయుడు సిఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రెండుసార్లు నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సమయంలో కూడా రాయచోటి మార్పుపై మాట్లాడలేదు. అంతేకాక ఇటీవల రాజంపేటలో పర్యటించగా ఆ సందర్భంలో రాజంపేట వాసులు జిల్లా ఏర్పాటు చేయాలని సభలో నినాదాలు చేయగా స్పందించిన సిఎం చంద్రబాబు రాజంపేటలో టిడిపిని ఓడించారని, రాయచోటిలో తమ పార్టీ గెలిచిందని అలాంటప్పుడు వారికి ఎలా అన్యాయం చేస్తానని సిఎం తెలిపారు. ఈ పరిణామాలన్నీ గమనిస్తే రాయచోటి మార్పు ఉండదని అందరూ భావించారు. ఒక్కసారిగా అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని మదనపల్లెకు మారుస్తున్నట్లు ప్రకటన రావడంతో అందరూ ఆశ్చర్యపోయారు.

# మరో గిన్నిస్ బుక్‌ఆఫ్ వరల్డ్ రికార్డు కోసం శ్రీకారం చుట్టిన రాజ్‌పథ్ ఇన్ఫ్రాకాన్

- బాబా ఆశీస్సులతో సాధించి తీరుతాం - సంస్థ ఎండి జగదీష్



మీడియా సమావేశంలో మట్లాడుతున్న రాజ్‌పథ్ ఇన్ఫ్రాకాన్ అధినేతలు

**శ్రీసత్యసాయి జిల్లా, జనవరి 05, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత దేశంలోని రహదారుల నిర్మాణ రంగంలో గతంలో తాను నెలకొల్పిన గిన్నిస్ వరల్డ్ రికార్డును తిరిగి రాయడానికి రాజ్‌పథ్ ఇన్ఫ్రాకాన్ ప్రైవేటు లిమిటెడ్ సోమవారం శ్రీకారం చుట్టినట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన జగదీష్ కదం తెలిపారు. నల్లమాడ సమీపంలోని గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులను జరుగుతున్న ప్రాంతంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, ప్రస్తుతం విజయవాడ నుండి బెంగుళూరుకు వెళ్ళే గ్రీన్ ఫీల్డ్ హైవే ఎన్‌హెచ్ 544జి జాతీయ రహదారి నిర్మాణంలో ఈ నెల 05వ తేది నుండి 12వ తేది వరకు 7 రోజుల్లో 156 కిలోమీటర్ల సింగల్ లేన్ బిట్యూమనస్ రోడ్డును పూర్తి చేసేందుకు సంసిద్ధమై సోమవారం తమ టీం మొత్తం పనులలో నిమగ్నమైందన్నారు. తాము వేస్తున్న ఈ రోడ్డు 11.5 మీటర్ల వెడల్పుతో మూడు లేన్‌ల రోడ్డుగా ఉంటుందని, ఈ మొత్తం దూరాన్ని సింగల్ లేన్‌గా పరిగణిస్తూ మొత్తం 156 కిలోమీటర్ల సింగ్‌లేన్ రోడ్డు అవుతుందని వివరించారు. జాతీయ రహదారుల నిర్మాణాల యొక్కనిబంధనలను పాటిస్తూ అధికారుల సమక్షంలో రాత్రింబవుళ్ళు ఏ ఒక్క నిమిషం వృథా కాకుండా నాణ్యతతో కూడిన జాతీయరహదారి నిర్మాణంలో దాదాపు 600 మందికి పైగా పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. పనులు వేగవంతంగా కొనసాగించేందుకు అన్ని రకాల అధునాతన యంత్రాలతో పాటు నిష్ణాతులైనటువంటి ఇంజనీరింగ్ విభాగం పని చేస్తోందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి రూరల్ పరిధిలోని సాతర్ల పల్లి సమీపంలో ఈ పనులను శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్‌మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్‌డిఓ సువర్ణ, ఆ సంస్థ అధినేతలు అయిన జగదీష్ కదం, పురుషోత్తం గంగాధర్, ఆర్.కె.సింగ్‌లు ఉదయం 09:30 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సంస్థ వానవోలు నుండి వంకరకుంట ప్యాకేజీ-2 మరియు వంకర కుంట నుండి ఒడుల పల్లి ప్యాకేజీ-3లను దక్కించుకొని 1200 కోట్ల వ్యయంతో రహదారి పనులు చేపట్టినట్లు తెలిపారు.

# పొట్టేపాలెం బ్రిడ్జి శంకుస్థాపన



**నెల్లూరు రూరల్ జనవరి 5 ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పొట్టేపాలెం గ్రామంలో పొట్టేపాలెం కలుజుపై బ్రిడ్జి నిర్మాణానికి నేడు ఘనంగా శంకుస్థాపన జరిగింది. దశాబ్దాలుగా ప్రజల కలగా నిలిచిన ఈ బ్రిడ్జి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పట్టుదల, పోరాట ఫలితంగా సాధ్యమైందని పలువురు ప్రముఖ నాయకులు ఈ సందర్భంగా ప్రశంసలు కురిపించారు. కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఏ పనిని పట్టుకుంటే అది తప్పకుండా పూర్తి అవుతుందన్నారు. ప్రజల్లో ఉండే నాయకుడిగా ఆయన నిరంతరం సమస్యలపై పోరాడటం వల్లే ఈ బ్రిడ్జి సాధ్యమైందని కొనియాడారు.కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ, ఒకే వేదికపై అన్ని రాజకీయ పార్టీల నాయకులను ఏకతాటిపైకి తీసుకొచ్చి ఇంత పెద్ద అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించడమే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నాయకత్వ సామర్థ్యానికి నిదర్శనమన్నారు. విద్యార్థి దశ నుంచే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో తనకు సన్నిహిత సంబంధం ఉందని శాసనమండలి సభ్యులు మరియు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర పేర్కొన్నారు. ఈ జిల్లాలో యువజన నాయకుడిగా రాజకీయాల్లోకి వచ్చి, మూడు దశాబ్దాల అనంతరం ఎమ్మెల్యేగా ఎదిగిన అరుదైన నేత కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని ఆయన ప్రశంసించారు.ఈ సందర్భంగా మాట్లాడిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, యువనేత నారా లోకేష్ గారి సహకారంతో పొట్టేపాలెం కలుజుపై బ్రిడ్జి హామీని నెరవేర్చగలిగామని తెలిపారు. ఫిబ్రవరి నెలాఖరులో ములుమూడి కలుజుపై బ్రిడ్జికి కూడా శంకుస్థాపన చేసి, మూడు నెలల్లో పనులు పూర్తిచేసి ప్రజలకు అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికలు ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉండటమే తనకు ఇష్టమని, తనను నమ్ముకున్న కార్యకర్తలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోనని స్పష్టం చేశారు.

## పోలీస్‌స్టేషన్ ఎదుటే ఒకరి దారుణహత్య

**తనకల్లు, జనవరి 5 ప్రభాతవార్త** తనకల్లు మండల పోలీస్‌స్టేషన్ ఎదుట సోమవారం తెల్లవారుజామున ఈశ్వరప్ప అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తనకల్లు మండలం మార్పురివాండ్లపల్లికి చెందిన ఈశ్వరప్పను రాగినేపల్లికి చెందిన హరి, చెన్నప్పలు తెల్లవారుజామున 3 గంటల సమయంలో తనకల్లు పోలీస్‌స్టేషన్ ఆవరణంలో కాపు కాచి వేట కొడవలితో దారుణంగా నరికి హత్య చేసినట్లు సమాచారం. రాగినేపల్లికి చెందిన హరి భార్య గత నాలుగు రోజులుగా కనపడకపోవడంతో పోలీస్‌స్టేషన్లో అతని ఫిర్యాదు మేరకు పోలీసులు నాలుగు రోజుల క్రితమే మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే హరి భార్యను ఈశ్వరప్ప వెంట తీసుకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు.

## అనంత వెంకట్ రెడ్డికి నివాళి

**అనంతపురం, జనవరి 5, (ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురం మాజీ ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దివంగత అనంత వెంకటరెడ్డికి రాజకీయాలకు అతీతంగా ఘన నివాళి అర్పించారు. సోమవారం అనంత వెంకటరెడ్డి 26వ వర్ధంతి పురస్కరించుకుని ముందుగా అనంతపురంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదురుగా ఉన్న విగ్రహానికి నివాళి అర్పించారు. ఆస్పత్రి వద్దే అన్నదానం చేపట్టారు. ఆ తర్వాత బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం వద్ద ఉన్న అనంత వెంకటరెడ్డి ఘాట్ వద్ద పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి తో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీలు వై శివరామిరెడ్డి, మంగమ్మ, మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, డాక్టర్ శైలజనాథ్,కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, గుంతకల్ వై వెంకట్రామిరెడ్డి, అనంతపురం మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి, రజక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ చాకలి రంగన్న, వైసిపి రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి , ఉపేందర్ రెడ్డి, అనంత చంద్రారెడ్డి, కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు దాదాగాంధీ తదితర నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## బిసి కుల కార్పొరేషన్లు పూర్తిస్థాయిలో ప్రకటించాలి

బిసి సంఘ అధ్యక్షుడు డా ఎన్.మారేష్ డిమాండ్

**విజయవాడ, జనవరి 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ లో బీసీ కార్పొరేషన్లను పూర్తిస్థాయిలో ప్రకటించి జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్.మారేష్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విజయవాడ ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన బీసీ కుల సంఘాల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 140 బీసీ కుల సంఘాలకు న్యాయం జరగాలంటే ప్రతి బిసి కులానికి ఒక చైర్మన్ కావాలన్నారు. అలాగే బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా బీసీలకు రుణాలివ్వాలని, తగ్గిపోతున్న కులవృత్తులు తరుణంలో బీసీలకు ఆర్థికంగా ప్రభుత్వం అండ వుండాలన్నారు. కొన్ని బీసీ కుల కార్పొరేషన్లను ప్రకటించి. మిగతా కులాలు ప్రకటించకపోవడం వల్ల ప్రకటించని బీసీ కులాల్లో అసంతృప్తి తీవ్రస్థాయిలో వ్యక్తం అవుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే బీసీ కార్పొరేషన్ ప్రకటించకపోతే విజయవాడలో నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో 35కి పైగా కుల సంఘాల నాయకులు, ఏపి బీసీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జక్క శ్రీనివాస్ యాదవ్, యార్లగడ్డ సందీప్, ఎల్ల బాబు, ఆకునూరు సుబ్బారావు, చక్రవర్తి, నాగేంద్ర, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం స్మగ్లర్లకు జైలు శిక్ష

- రూ.3 లక్షలు జరిమాన - ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు

**యర్రావారిపాలెం (తిరుపతి జిల్లా), జనవరి 5, ప్రభాతవార్త:** ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో తిరుపతి జిల్లా ఆర్ఎస్ఎస్ ఏడిజె కోర్టు కీలక తీర్పును వెలువరించిందని జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు తెలిపారు. నలుగురు ఎర్రచందన స్మగ్లర్లకు రూ.3 లక్షల జరిమానాతో పాటు 5 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తున్నట్లు పేర్కొన్నారు. యర్రావారిపాలెం పోలీసులు 2018 సంవత్సరంలో తలకోన అడవుల నుండి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న స్మగ్లర్లను పట్టుకొని యర్రావారిపాలెం పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ చంద్రగిరి మండలం, పట్టాభి రామాపురానికి చెందిన బీముల శ్రీరాములు(46), రామిరెడ్డిగారిపల్లెకు చెందిన పెండి హరి(36), చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచెర్ల కు చెందిన చుక్కల పాటి ఎర్రయ్య(30), కానూరు శివ(35)లు పట్టుబడ్డారన్నారు. కోర్టు తీర్పు చట్టాన్ని ఉల్లంఘించే వారికి ఇది ఒక గుణపాఠం అన్నారు. జిల్లాలో అడవుల సంపదను కాపాడటానికి పోలీసులు దృఢసంకల్పంతో ఉన్నారని తెలిపారు. ఎర్రచందన అక్రమ రవాణాపై మా పట్టు కొనసాగుతుందన్నారు. గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ విజయవంతమైందని తెలిపారు. ఈ కీలక కేసు విచారణ, పర్యవేక్షణ, కోర్టు లైజనింగ్‌లో అద్భుతమైన కృషి చేసిన డీఎస్పీ బేతపూడి ప్రసాద్, చంద్రగిరి పర్యవేక్షణ అధికారి ఏ.అమరనారాయణ, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. గోపి, అప్పుడి యర్రావారి పాలెం సీఐ ఇమ్రాన్ బాషా, ప్రస్తుత ఎస్ఐ బి.వి.లోకేష్, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ హరినాథ్, కోర్టు కానిస్టేబుల్ డి.దుర్గాప్రసాద్ ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

6-1P0g7exHMNWJQE.qxd:6-1P0g7exHMNWJQE.qxd 1/1/02 7:19 AM Page 1





# ఖేల్‌రత్న ఎంపిక ప్రక్రియలో ఆర్చర్ జ్యోతి సురేఖకు అన్యాయం

### - కేంద్రానికి తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి లేఖ

**వెంకటగిరి, జనవరి 5, ప్రభాతవార్త** దేశ అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న ఎంపిక ప్రక్రియను తక్షణమే పునఃసమీక్షించాలని తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ (పాలసీ) డా. శోభిత్ జైన్‌కి ఆయన లేఖ రాశారు. ప్రపంచ స్థాయి కాంపౌండ్ ఆర్చరీలో భారత్‌కు విశేష ఖ్యాతిని ఆర్జించిపెట్టిన జ్యోతి సురేఖ వెన్నంను వరుసగా ఖేల్‌రత్న సిఫారసుల నుండి తప్పించడంపై ఎంపీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత పదేళ్లకు పైగా అంతర్జాతీయ వేదికల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న జ్యోతి సురేఖ, ఇప్పటివరకు 90కి పైగా అంతర్జాతీయ పతకాలను సాధించారు. వరల్డ్ కప్‌లు, వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లు, ఆసియా ఛాంపియన్‌షిప్‌లలో నిలకడైన ప్రదర్శనతో ప్రపంచ అగ్రశ్రేణి ఆర్చర్లలో ఒకరిగా నిలిచారని ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. 2011 నుండి 2025 వరకు వరుసగా 8 ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లలో పతకాలు సాధించడం ఆమె క్రీడా ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. ఇప్పటికే అర్జున అవార్డు గ్రహీత అయిన ఇంతటి ఘనత గల క్రీడాకారిణిని ఖేల్‌రత్న రేసులో పరిగణనలోకి తీసుకోకపోవడం ఎంపిక ప్రక్రియలోని పారదర్శకత, నిష్పక్షపాతతపై సందేహాలను లేవనెత్తుతోందని పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయాలు మహిళా క్రీడాకారులకు ఆర్చరీ వంటి ప్రధానేతర క్రీడలకు నిరుత్సాహాన్ని కలిగిస్తాయని, యువ క్రీడాకారుల్లో నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదముందని ఎంపీ తెలిపారు. జాతీయ స్థాయి అవార్డులు కేవలం గౌరవ సూచకాలు మాత్రమే కాకుండా, ప్రతిభకు పట్టం కట్టేలా ఉండాలని ఎంపీ అభిప్రాయపడ్డారు. ఖేల్‌రత్న ఎంపిక విధానాన్ని సమీక్షించి, దీర్ఘకాలిక ప్రతిభ మరియు అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనకు తగిన న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# మారిషస్ అధ్యక్షుడితో సిఎం చంద్రబాబు భేటీ



**విజయవాడ జనవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ తో సీఎం చంద్రబాబు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరైన ముఖ్యమంత్రి... ఆ కార్యక్రమం అనంతరం మారిషస్ అధ్యక్షుడితో భేటీ అయ్యారు. సీఎం చంద్రబాబు, మారిషస్ అధ్యక్షుడు వివిధ అంశాలపై చర్చించుకున్నారు. ఏపీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ కు వివరించారు. ఈ సందర్భంగా మారిషస్ లో నివసిస్తున్న తెలుగు వారి యోగక్షేమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. గతంలో మారిషస్ లో సీఎం చంద్రబాబు పర్యటించిన రోజులను ఆ దేశ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ గుర్తు చేసుకున్నారు. 3వ ప్రపంచ తెలుగు మహా సభలకు హాజరయ్యేందుకు మారిషస్ అధ్యక్షుడు ఏపీలో పర్యటిస్తున్నారు. ఆయన విజయవాడ దుర్గమ్మ గుడిని,నగరంలోని ఇతర పర్యాటక ప్రాంతాల్లోను పర్యటించారు.

# దుర్గమ్మ సేవలో మారిషస్ దేశాధ్యక్షుడు

**ఇంద్రకీలాద్రి, జనవరి 5, ప్రభాతవార్త :** దుర్గమ్మవారిని సోమవారం మారిషస్ దేశాధ్యక్షుడు ధరంబీర్ గోకుల్ దర్శించుకున్నారు. వారికి జిల్లా కలెక్టర్ లక్ష్మిషా, విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు, దేవదాయశాఖ కమీషనర్ కె రామచంద్రమోహన్, ఇఓ వికె శీనా నాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దుర్గమ్మవారి దర్శనానంతరం ధర్మేందర్ గోకుల్ దంపతులకు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారిని దర్శించుకోటానికి వచ్చే భక్తులకు మరిన్ని సేవలందించే దిశగా పాలకమండలి సమావేశం నిర్ణయించింది. సోమవారం జరిగిన పాలక మండలి సమావేశంలో ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సివి రెడ్డి చారిటీస్ నందు నీటి ప్లాంట్ ఏర్పాటు చేసి ఆ నీటిని దుర్గమ్మ జలప్రసాదం పేరిట భక్తులకందించడం, పూర్తి నిర్మాణ బాద్యత దాతలచే నిర్మాణం, నూతన ఘాట్‌రోడ్డు మరల నిర్మాణపనులు ప్రారంభించడం, ఓం టర్నింగ్ పాయింట్ వరకు టెన్సైల్‌షెడ్డు ఏర్పాటు, ఆన్‌లైన్ టికెట్‌కౌంటర్లు, ఇతర ముఖ్యప్రాంతాల్లో కుర్చీల ఏర్పాటు, ఆలయంలో భద్రత పెంపు, చెప్పులస్టాండ్, క్లోక్‌రూం, కొబ్బరికాయల పాయింట్ల వద్ద రేటు నియంత్రణ బోర్డుల ఏర్పాటు, మైక్‌సిస్టంల ఏర్పాటు తదితర నిర్ణయాలు ఆమోదించారు. రేటు బోర్డులు పెద్దవిగా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. షాపుల వారు బోర్డులు అనధికారికంగా మార్చినా, ఎక్కువ ధరలు వసూలు చేసిన కాంట్రాక్టు రద్దు చేయడానికి నిర్ణయించారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన కె బాబూరావు తమ కుటుంబసభ్యులతో కలిసి రు.1,00,116ల విరాళం సోమవారం అందించారు. వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు.

# ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు : మంత్రి గొట్టిపాటి

### - ప్రజలపై విద్యుత్ భారం ఉండదు న- ట్రాన్స్‌మిషన్ నష్టాలను 16 నుండి 11కి తగ్గించాం



విద్యుత్ ఉద్యోగుల డైరిని ఆవిష్కరిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

**గన్నవరం(కృష్ణా), జనవరి 5, ప్రభాతవార్త :** ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని, ఇందులో భాగంగా సబ్‌స్టేషన్‌ల నిర్మించటంతోపాటు, కొత్తగా విద్యుత్ లైన్‌లు నిర్మిస్తున్నట్లు రాష్ట్ర ఇంధనశాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గన్నవరం విమానాశ్రయంలో ఏపిట్రాన్స్‌కో నిర్మించిన 132/33కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని సోమవారం ఉదయం రాష్ట్రప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న గన్నవరం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అవాంతరాలను తొలగించటంతోపాటు లోవోల్టేజి సమస్యను పరిష్కరించేందుకు ఈసబ్‌స్టేషన్ ఉపయోగపడుతుందన్నారు. విద్యుత్‌రంగంలో పలు సంస్కరణలు చేపట్టడం ద్వారా వినియోగదారులకు లబ్దిని చేకూర్చటంలో మన రాష్ట్రం మార్గదర్శిగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. ట్రూడౌన్‌తో యూనిట్‌కు 13పైసలు తగ్గించి వినియోగదారులకు ఊరట కల్పించినట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం వినియోగదారులపై విధించిన రూ.4,498కోట్ల ట్రూఅప్ చార్జీల భారాన్ని ప్రజలపై పడకుండా కూటమి ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం అస్తవ్యస్త విధానాలతో విద్యుత్ చార్జీలను పలుమార్లు పెంచి ప్రజలపై భారాన్ని వేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈఐదేళ్ళలో విద్యుత్‌చార్జీలను పెంచేది లేదని తేల్చి చెప్పారు. గతంలో 16శాతం ఉన్న విద్యుత్‌లైన్ నష్టాలను ప్రస్తుతం 11శాతం కంటే తగ్గించామని పేర్కొన్నారు. రాష్ట్రచరిత్రలో తొలిసారి ట్రూడౌన్ అమలు చేసి ప్రజలపై విద్యుత్ భారం లేకుండా చేసామని వివరించారు. రైతులకు పగటిపూట 9గంటలు అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ విద్యుత్ సరఫరా సమస్యల పరిష్కారం కోసం తాను కోరిన వెంటనే మల్లవల్లిపారిశ్రామికవాడ, బాపులపాడు, రామవరప్పాడుల్లో కొత్తగా సబ్‌స్టేషన్‌లు మంజూరు చేసినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.
వీటి నిర్మాణ పనులను సత్వరమే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈకార్యక్రమంలో సిఎస్ కె.విజయానంద్, సిపిడిసిఎల్ సియండి పుల్లారెడ్డి, ఏపిట్రాన్స్‌కో జేయండి సూర్యసాయిప్రవీణ్,
జేసి నవీన్ తదితరులు స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సబ్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.

# ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాలు సమర్ధంగా పనిచేసి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుపర్చాలి


## గవర్నర్ జస్టిస్ సయ్యద్‌అబ్దుల్ నజీర్

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** మన విశ్వవిద్యాలయాలు విద్యా పరిపక్వతలో వివిధ దశల్లో ఉన్నాయి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ అన్నారు. ఈ పరిస్థితి మెరుగుపడాల్సి ఉందన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ 2025 ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లోని 25 పబ్లిక్ విశ్వవిద్యాలయాలలో, కేవలం ఆంధ్ర యూనివర్సిటీ మాత్రమే తొలి 50లో స్థానం సాధించింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం టాప్ 100లో ఉంది. ఈ ర్యాంకింగ్స్ రాష్ట్ర విశ్వవిద్యాలయాలు తమ పనితీరును మెరుగుపర్చడం, టాప్ 100లో చోటు సంపాదించడానికి ప్రయత్నించాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయని అన్నారు., విజయవాడ నోవాటెల్ లో పబ్లిక్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ల సమావేశంలో గవర్నర్ జస్టిస్ సయ్యద్‌అబ్దుల్ నజీర్ అధ్యక్షోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ నజీర్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య ప్రస్తుత స్థితి, భవిష్యత్తులో దాన్ని మరింత బలోపేతం చేయడానికి ఏం చేయాలన్న దానిపై దృష్టి సారించడానికి ఈ సమావేశం ఒక చక్కటి వేదిక. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విస్తృతమైన, సమగ్ర ఉన్నత విద్యా వ్యవస్థను నిర్మించింది. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలు, కాలేజీల సంఖ్య గణనీయంగా పెరిగి యువత ఉన్నత విద్య ప్రవేశానికి మార్గం సులువైంది. విశ్వవిద్యాలయాలు విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచన, నైతిక విలువలను ప్రోత్సహించే విద్యా వాతావరణాన్ని సృష్టించడానికి కృషి చేయాలి. నాణ్యతను బయటి అవసరంగా కాకుండా, అంతర్గత సంస్కృతిగా చూడాలి. అది రోజువారీ నిర్ణయాలు, దీర్ఘకాల ప్రణాళికలను మార్గనిర్దేశనం చేస్తుంది. స్వామి వివేకానంద చెప్పినట్లుగా "విద్య అంటే మెదడును నింపడం కాదు, మనసును శిక్షణ ఇవ్వడం." అంటే విద్య అనేది భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేలా మనసును తీర్చిదిద్దడం కేవలం పాఠాలు కంఠస్థం చేసుకోవడం కాదు, విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించి తెలుసుకునేలా బోధన చేపట్టాలి. తదుపరి సవాలు ఏమిటంటే మన విశ్వవిద్యాలయాల్లో చేరే ప్రతి విద్యార్థి తన విద్యను ధైర్యంగా, నైపుణ్యంతో పూర్తి చేసేలా సహాయం చేయడం. గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులు, తొలి తరం విద్యార్థుల అవసరాలపై విశ్వవిద్యాలయాలు ప్రత్యేక దృష్టి పెట్టాలి. సమానత్వం అనేది కేవలం ప్రవేశ గణాంకాల్లోనే కాకుండా... విద్యార్థుల విజయాల్లో, వారి జీవన ఫలితాల్లో కూడా ప్రతిఫలించాలి. ఇప్పుడు మనం అసాధారణ సాంకేతిక పురోగతి యుగంలో జీవిస్తున్నాం. ఈ నేపథ్యంలో, కేవలం డిగ్రీ మాత్రమే సరిపోదు. విద్యార్థులు అనుకూల నైపుణ్యాలు, డిజిటల్ అవగాహన, నిరంతరం నేర్చుకునే సామర్థ్యంతో తీర్చిదిద్దబడాలి. ప్రముఖ తత్వవేత్త నికోస్ కజాంత్జాకిస్ గారు చెప్పిన మాటలను ఈ సందర్భంగా ప్రస్తావించాలని అనుకుంటున్నాను. ప్రముఖ తత్వవేత్త నికోస్ కజాంట్జాకిస్ మాటలను ఈ సందర్భంగా నేను ఉటంకిస్తాను. "ఆదర్శ ఉపాధ్యాయులు విద్యార్థులకు వంతెనలుగా ఉపయోగపడి, తరువాత ఆనందంగా తమ ప్రయాణాన్ని ముగిస్తారు, భవిష్యత్తులో తమ శిష్యులు స్వంతగా వంతెనలను నిర్మించుకునేలా ప్రోత్సహిస్తారు". విద్యాప్రమాణాలు పెరగాలి.. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన యువతతో పాటు తొలితరం వారికి విశ్వవిద్యాలయాల ప్రవేశాల్లో సమాన అవకాశాలు లభించడం శుభశూచకం. ఉన్నత విద్యలో మహిళల ప్రాతినిధ్యం పెరగడం కూడా ఆశాజనకమైన, ప్రోత్సాహకరమైన పరిణామం. అయితే 2023-24 సంవత్సరానికి గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం జాతీయ సగటుకంటే రాష్ట్రంలో అక్షరాస్యత శాతం తక్కువగా ఉండటం ప్రతికూల పరిణామం. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అక్షరాస్యతను పెంచాల్సిన ఆవశ్యకత ఉంది.

# నేటినుంచి కంగుందిలో అంతర్జాతీయ బౌల్డరింగ్ ఫెస్టివల్

### - దేశ, విదేశాల నుంచి ట్రెక్కర్లు.. 9న రాష్ట్ర మంత్రుల రాక !!

### - పర్యాటకుల బసకై హోం స్టేలు ఏర్పాటు !


కంగుంది గ్రామం

**కుప్పం, జనవరి 5 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో సిఎం సొంత నియోజకవర్గం కుప్పంలో తొలిసారిగా అంతర్జాతీయ స్థాయిలో బౌల్డరింగ్ ఫెస్టివల్‌ను ఈనెల 6-10తేదీల్లో నిర్వహించనున్నారు. మహారాష్ట్రకు చెందిన తదేకం ఫౌండేషన్, కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ), ఎపి టూరిజ ం శాఖల అధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. అంతర్జాతీయ బౌల్డరింగ్ ఫెస్టివల్‌కు వెయ్యేళ్ల చరిత్రకు సాక్ష్యంగా నిలిచే కంగుంది గ్రామం వేదిక కానుంది. ఈ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు 6మందివిదేశీయులు, సుమారు 45మందిభారతీయ ట్రెక్కర్లు ఇదివరకే కంగుందికి చేరుకున్నారు. కంగుందికి విచ్చేసే పర్యాటకుల కోసం తొలిసారి కంగుంది గ్రామంలోనే హోం స్టే (ఇంటి ఆతిథ్యం)లు ఏర్పాటుచేశారు. ఇలా సుమారు ముప్పై గృహాలను సిద్ధం చేశారు. గత తొమి ్మది నెలల కాలంగా కంగుంది గ్రామంలో తదేకం ఫౌండేషన్ కడ సహకారంతో సుమారు 70లక్షల దాకా వ్యయం చేసి ఇండోర్ బౌల్డరింగ్ జిమ్, కెనాల్ వంతెన, గ్రామంలో అందమైన పెయింటింగ్‌లు ఏర్పాటుచేశాయి. ప్రభుత్వం కూడా కొత్తగా ఈ ప్రాంతానికి సిసి రోడ్డు వేయించింది. రాష్ట్ర మంత్రుల రాక : కంగుందిలో జరిగే బౌల్డరింగ్ ఫెస్టివల్‌కు ఈనెల 9వతేది రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్, రవాణాశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ప్రభుత్వవిప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, ఇండియన్ మౌ ంటైయినింగ్ ఫౌండేషన్ నిర్వాహకులు హాజరుకానున్నారు. బౌల్డరింగ్ ఫెస్ట్‌లో విజేతలకు లక్ష రూపాయల నగదుబహుమతులు అందించనున్నారు. కాగా కంగుంది గ్రామంలో భారీ కొండ పర్వత ం, పురాతన ఆలయాలతో పాటు ఆహ్లాదకర అటవీ ప్రాంతం ఉండడంతో పర్యాటకులను విశేషంగా అలరించనుందనడంలో సందేహం లేదు.

# ప్రజలపై విద్యుత్ భారం మోపనివ్వని సిఎం చంద్రబాబు

### - ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, జనవరి 5 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారం మోపనివ్వకుండా సుమారు 4500కోట్లు ప్రభుత్వమే భరించేలా సిఎం చంద్రబాబునాయుడు నిర్ణయించడం హర్షణీయమని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకా ంత్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఆయన ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్‌లతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. విద్యుత్ సంస్కరణలు అంటే గుర్తుకువచ్చేది సిఎం చంద్రబాబుపేరేనన్నారు. 2014-19మధ్య ఒక్కో ఏడాదిలో 3వేల కోట్లు, విద్యుత్ మిగులు చూపించారన్నారు. అదే వైఎస్ జగన్ పాలనలో మిగులు విద్యుత్ లేకపోగా కొనుగోలు దుస్థితి ఏర్పడిందన్నారు. 9వేల కోట్లు డిస ్కంలను చెల్లించారన్నారు. తాజాగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంపై సైతం వైఎస్సార్సీ నేతలు తామే చేశామని గొప్పలు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. వైఎస్సార్సీకి ప్రజలు 11 సీట్లు ఇచ్చినా వారిలో మార్పు రాలేదని పేర్కొన్నారు. వైద్య కళాశాలల పిపిపి విధానంపై దొంగసంతకాలు పెట్టి ఫేక్ డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. సిఎం చంద్రబాబు చొరవతో కర్నూలు, అనంతపురం జిల్లాలు సోలార్‌పార్క్‌లుగా మారుతున్నాయన్నారు. కుప్పంలో సైతం ప్రతిఇంటికీ సోలార్ విద్యుత్ ప్రాజెక్టు చేపట్టామన్నారు. కుప్పంలో ప్రజలకు రాయితీతో 5వేల ఇ - సైకిళ్లు అందించేలా సిఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. ఇదివరకే ప్రతి పంచాయతీకి ఇ -ఆటోలు చెత్తసేకరణకు అందించినట్లు చెప్పారు. ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ వైఎస్ జగన్ విద్యుత్ వ్యవస్థను నాశనం చేశారన్నారు. గతంలో యూనిట్ విద్యుత్‌ను 5.45రూ.లకు కొన్నారని ప్రస్తుతం 4.75రూ.లకే కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో కడ సభ్యులు రాజ్‌కుమార్,సుగుణమ్మ, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, మాజీ ఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, నేతలు సురేష్‌కుమార్, నాగేం ద్ర పాల్గొన్నారు.

# అన్ని అంశాల్లోనూ స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్

**విజయవాడ.జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అన్ని అంశాల్లోనూ అమలు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు ఆదేశించారు. మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు కూడా ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు అందుతున్న పౌర సేవలు, పథకాలపై ఎప్పటికప్పుడు సమీక్షి ంచుకోవాలని సీఎం స్పష్టం చేశారు. దాదాపు 800 సేవల్ని ప్రభుత్వ శాఖలు ప్రజలకు అందిస్తున్నాయని సీఎం అన్నారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. కొత్త ఏడాదిలో ప్రభుత్వ శాఖలన్నీ ప్రజలకు అత్యుత్తమంగా సేవలందించాలని సీఎం ఆకాంక్షి ంచారు. ప్రభుత్వం అందించే పౌర సేవలన్నీ క్షేత్రస్థాయిలో మరింత మెరుగ్గా అందించేలా కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వం అందించిన ఆర్ధిక సహకారం చేయూత కారణంగా రైతు ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని 50 శాతం మేర ఘన వ్యర్ధాలు రీసైకిల్ కావాలని సూచించారు. స్వచ్ఛ రథాల ద్వారా ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ఈ అంశంలో ప్రజల నుంచి కూడా సహకారం తీసుకోవాలని.. ఈ ప్రక్రియను వ్యవస్థీకృతంగా నిర్వహించాలని ఆదేశించారు. తడి చెత్తను కంపోస్టు తయారీకి.. ఘన వ్యర్ధాలను విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు తరలించాలని.. దీనికి సంబంధించి రవాణా ప్రణాళికను కూడా ఖరారు చేయాలని సీఎం పేర్కొన్నారు. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో కనెక్టివిటీ పెంచేందుకు బ్యాండ్ విడ్త్ ను విస్తరించాలని అన్నారు. వివిధ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అనుసరిస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్ ను అన్నిటికీ వర్తింప చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఎప్పటికప్పుడు మీడియా సమావేశాల ద్వారా వారిలో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి అభిప్రాయ సేకరణకు ఐవీఆర్ఎస్, క్యూఆర్ కోడ్ సహా వినూత్న విధానాలను అనుసరించాలన్నారు. అనంతరం స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు శాఖ 2026 క్యాలెండర్ ను మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామితో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సమీక్షకు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి, సీఎస్ విజయానంద్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు సహా రవాణా, గ్రామీణాభివృద్ధి పంచాయతీ రాజ్, ఐటీ, ఆర్టీజీఎస్, ఆర్ధిక, ప్రణాళిక విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పిపిపిపై బహిరంగ చర్చకు సిద్ధం

### - విప్ యార్లగడ్డ వెంకట్రావ్

**విజయవాడ (గన్నవరం), జనవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో నిర్మించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై అసత్యాలు ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు దమ్ముంటే బహిరంగచర్చకు రావాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సవాల్ విసిరారు. మంగళగిరిలోని టిడిపి కేంద్రకార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పిపిపి విధానంలో మెడికల్ కళాశాలలు నిర్మిస్తున్నారని, 1999 నుండి పంజాబ్ ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, పశ్చిమబెంగాల్‌లోని శాంతినికేతన్ మెడికల్ కళాశాల 2021 నుండి ఉత్తర ప్రదేశ్‌లోని కెయంసి మెడికల్ కళాశాలలు పిపిపి విధానంలో అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు.

పిపిపి విధానం ఆమోదయోగ్యమని కేంద్రప్రభుత్వం స్పష ్టంగా చెప్పినా వైసిపి విష ప్రచారం మానటంలేదని ఆందోళన వ్యక్తం చేసారు.

# జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌కు యమున

**అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లాకు మరోసారి జాతీయ స్థాయిలో గర్వకారణంగా మారింది. నార్పల మండలం నీలితోటి పల్లి గ్రామానికి చెందిన యువ క్రీడాకారిణి వెన్నపూస యమున 72వ జాతీయ వాలీబాల్ సీనియర్ నేషనల్స్ ఛాంపియన్‌షిప్ (పురుషులు, స్త్రీలు) పోటీలకు ఎంపిక కావడం జిల్లా క్రీడా వర్గాల్లో ఆనందోత్సాహాలు నింపింది. ఈ ప్రతిష్టాత్మక పోటీలు ప్రస్తుతం జనవరి 4 నుంచి 11 వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, వారణాసిలో జరగనున్నాయి. ఈ పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని సాధించడం ద్వారా వెన్నపూస యమున జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటుకోనుంది. నీలితోటి పల్లి గ్రామానికి చెందిన వెన్నపూస చంద్రశేఖర్ రెడ్డి కుమార్తె అయిన యమున చదువుతోపాటు క్రీడల్లో కూడా కష్టపడి సాధన చేస్తూ వాలీబాల్‌లో మంచి ప్రతిభ కనబరిచి ఈ స్థాయికి చేరుకుంది. యమున ఎంపికైన సందర్భంగా అనంతపురం జిల్లా వాలీబాల్ అసోసియేషన్ చైర్మన్ పి.సాయిప్రసాద్, ప్రెసిడెంట్ బషీర్ అహ్మద్, సెక్రటరీ వెంకటేష్, కోచ్ జబిఉల్లా (జుబేర్)లు యమున నుప్రత్యేకంగా అభినందించారు. జిల్లా సీనియర్ క్రీడాకారులు యమునకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జాతీయ స్థాయిలో జిల్లా పేరు మరింత వెలుగులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు.

## అమెరికా ఉగ్రదాడులను ఖండిస్తూ కాగడాల ప్రదర్శన

**అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో:** వెనిజులా దేశంపై అమెరికా సాగిస్తున్న ఉగ్రదాడులు, అక్రమ జోక్యం, అంతర్జాతీయ న్యాయస్థానాల నిబంధనలకు విరుద్ధంగా వెనిజులా దేశాధ్యక్షుడిని బంధించిన చర్యలను తీవ్రంగా ఖండిస్తూ సిఐటియు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా, కెవిపిఎస్, ఆవాజ్, యుటిఎఫ్, ఐలు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని టవర్ క్లాక్ వద్ద నుంచి ప్రధాన వీధిలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ..ఒక స్వతంత్ర సార్వభౌమ దేశమైన వెనిజులా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నది.

# రేపు పోలవరం ప్రాజెక్టు వద్దకు సిఎం

**ఏలూరు, జనవరి, 5 : ప్రభాత వార్త .** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 7వ తేదీన ఏలూరు జిల్లాలో పయటించనున్నారు. 7వ తేదీ ఉదయం 10 గంటలకు తాడేపల్లి నుండి హెలికాప్టర్ లో బయలుదేరి, 10. 40 ని.లకు పోలవరం ప్రాజెక్ట్ సైట్ కి చేరుకుంటారు. 10. 55 నుండి మధ్యాహ్నం 12. 55 వరకు పోలవరం ప్రాజెక్ట్ లోని కాఫర్ డ్యామ్, బట్రస్ , గ్యాప్ 1, గ్యాప్ 2, ఈసి ఆర్ ఎఫ్ డ్యామ్, కుడి కాలువ కనెక్టవిటీస్ పనుల ప్రగతిని పరిశీలిస్తారు. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రాజెక్ట్ సైట్ లోని గెస్ట్ హౌస్ కి చేరుకుంటారు. ప్రాజెక్ట్ మీటింగ్ హాలులో మధ్యాహ్నం 1. 40 ని.ల నుండి 2. 55 ని.ల వరకు అధికారులతో ప్రాజెక్ట్ నిర్మాణ పనుల ప్రగతిపై సమీకిస్తారు. అనంతరం 2. 55 ని.ల నుండి 3. 25 ని.ల వరకు పాత్రికేయుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం 3. 35 ని.లకు హెలిపాడ్ చేరుకొని హెలికాప్టర్ లో తాడేపల్లి వెళ్తారు. విజయవాడ,జనవరి 5,ప్రభాతవార్తప్రతినిధి: ప్రఖ్యాత క్రికెటర్ ఎంఎస్ ధోని ఈ నెల 9న అమరావతికి రానున్నారు.ఆయన ఆ రోజునే .సీఎం చంద్రబాబుతో సమావేశం కానున్నారు.సీఎం చంద్రబాబుతో ధోని ఏపీలో క్రికెట్ అకాడమీ ఏర్పాటుకు సంబంధించి చర్చించే అవకాశం అందని భావిస్తున్నారు.ఏపీలో క్రికెట్ అకాడమీని ఏర్పాటు దిశలో ఆలోచన చేస్తోంది,ఈ క్రమంలో ధోని సీఎంతో బేటీ కానున్నండటం విశేషం.

## దేశంలో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లోనే విద్యుత్ ఛార్జీల తగ్గింపు రికార్డు

**జగ్గయ్యపేట, జనవరి 5, ప్రభాతవార్త :** విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చారిత్రాత్మక చర్యలు చేపట్టారని, దేశంలో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లోనే విద్యుత్ ఛార్జీల తగ్గింపు రికార్డు సృష్టిస్తుందని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఆయన నివాసంలో సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. ఆర్ధిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికి ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నారన్నారు. గత జగన్మోహనరెడ్డి పరిపాలనలో ఐదేండ్లపాటు ప్రజలు అనేక కష్టాలను ఎదుర్కొన్నారన్నారు. ప్రధానంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ అనిశ్చితి, ఆర్ధిక ఒత్తిడి గందరగోళ పరిస్థితులను ఎదుర్కొందన్నారు. మిగులు విద్యుత్ రాష్ట్రంగావున్న పరిస్థితిలో జగన్‌మోహనరెడ్డి విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తానని చెప్పి ఐదేండ్లలో 9 సార్లు ఛార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని ఆరోపించారు. తప్పుడు నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన ఆదాయ ఒనరుగా మార్చుకుని రూ.1.29 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారని విమర్శించారు.

## విద్యా శాఖ ఉన్నతాధికారులపై హైకోర్టు అసహనం

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యాశాఖలోని ఉన్నతాధికారుల వ్యవహారశైలిపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కోర్టు ఉత్తర్వులంటే విద్యాశాఖ అధికారులకు కనీస మర్యాద లేకుండా పోయిందంటూ కాస్త ఘాటుగా వ్యాఖ్యానించింది. పవర్ ఫుల్ వ్యక్తుల కింద పనిచేస్తున్నందున ఎవరు ఏమి చేయలేరనే భావనతో ఉన్నట్లు ఉన్నారని ఉన్నతాధికారుల తీరుపై హైకోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుత ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు.. కోర్టుతో ఘర్షణ పడాలని ఆశిస్తున్నారా? అంటూ నిలదీసింది. ఆలోచన అదే అయితే.. ఎలా డీల్ చేయాలో తమకు తెలుసునంటూ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో తదుపరి విచారణ నాటికి కోర్టుకు హాజరు కావాలంటూ ఐఏఎస్ అధికారి బి. శ్రీనివాసరావును ఆదేశించింది. సదరు ఐఏఎస్ అధికారికి సోమవారం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్‌పై కోర్టు ధిక్కరణ కేసును సుమోటోగా తీసుకుంది.
కస్తూరి బా గాంధీ బాలిక విద్యాలయాల్లో పార్ట్ టైం పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లుగా పనిచేస్తున్న తమను అర్ధాంతరంగా తొలగించడాన్ని సవాల్ చేస్తూ బాధితులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వారిని కొనసాగించాలని సింగిల్ జడ్జ్ ఇచ్చిన ఆదేశాలను.. 2024 జనవరిలో ధర్మాసనం ముందు అధికారులు అప్పీల్ చేశారు. ఈ ఉత్తర్వులను అమలు చేస్తామని గత విచారణ సందర్భంగా ప్రభుత్వ న్యాయవాది హామీ ఇచ్చింది. ఈ విషయాన్ని కోర్టుకు పిటిషనర్ల తరఫు న్యాయవాది గుర్తు చేశారు. దాంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక విజయనగరం అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ చేసిన తప్పునకు స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్‌ను బాధ్యుడిగా చేయడం సరికాదని ప్రభుత్వం తరఫు న్యాయవాది రామచంద్రరావు కోర్టులో వాదనలు వినిపించారు. ఉన్నతాధికారి ఆదేశాలు ఇవ్వడమే కాదు... వాటిని అమలు చేయాల్సిన అవసరం కూడా ఉందని ఈ సందర్భంగా హైకోర్టు వ్యాఖ్యానించింది. అనంతరం ఈ కేసు విచారణను నెల రోజులకు ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.

06-01pg10.qxd:06-01pg10.qxd 1/1/02 6:22 AM Page 1



## ఈక్వెస్ట్రియన్ ఛాంపియన్‌షిప్‌లో
# స్టాస్యకు రజతం



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక జూనియర్ నేషనల్ ఈక్వెస్ట్రియన్ ఛాంపియన్‌షిప్ (జెఎన్ఇసి) 2025లో డ్రెస్సేజ్ టీమ్ ఈవెంట్‌లో యువ ముంబై ఈక్వెస్ట్రియన్ స్టాస్య పాండ్యా బలమైన ప్రదర్శన ఇచ్చి రజత పతకాన్ని గెలుచుకుంది. ఈ పోటీల్లో సర్జ్ స్టేబుల్స్‌కు చెందిన కిర్రి టావోంగాతో పోటీపడి 67.463 పాయింట్లు సాధించి తన జట్టు పోడియం ముగింపులో స్టాన్య కీలక పాత్ర పోషించింది. స్టాన్య జట్టు స్థిరమైన సమిష్టి కృషిని ప్రదర్శించింది.

ఫ్రిట్జ్ రైడింగ్ చేస్తున్న హరిప్రియ సింగ్ 71.243 స్కోరు చేయగా, కౌంట్ మీ ఇన్ డి గ్రేడింగ్‌లో ఆస్ట్రైడ్ అయిన అమరా సింగ్ 68.581 స్కోరు సాధించింది. ఇద్దరూ గుజరాత్‌లోని సీ హార్స్ ఈక్వెస్ట్రియన్‌కు ప్రాతినిధ్యం వహించారు. మీరట్‌లోని మోడీ ఈక్వెస్ట్రియన్‌కు చెందిన సెరానో రైడింగ్ చేస్తున్న దేవ్ హారీష్ కపూర్ 65.934 స్కోరు జోడించడంతో జట్టు మొత్తం 207.287 స్కోరుతో ముగిసింది. జూనియర్ నేషనల్ ఈక్వెస్ట్రియన్ ఛాంపియన్‌షిప్ 2025లో స్టాస్య పాండ్యా రజత పతకం ఆమె యువ కెరీర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.

## బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో
# అమిత్, సాగర్‌లు గెలుపు





**న్యూఢిల్లీ:** సీనియర్ జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో అమిత్ పంగల్, సాగర్ అద్భుత ప్రదర్శన చేశారు. ఎలైట్ నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ ప్రారంభ రోజున మాజీ ఆసియా క్రీడల బంగారు పతక విజేత అమిత్ పంగల్, హెవీవెయిట్ పోటీదారు సాగర్ విజయాలతో తమ ప్రచారాలను ప్రారంభించారు. బాంటమ్ వెయిట్ విభాగంలో పోటీ పడిన ఎస్ఎస్‌సిబికి చెందిన పంగల్ తన ప్రత్యర్థి ఉస్మాన్ మొహమ్మద్ సుల్తాన్‌ను ఓడించాడు.

2018 ఆసియా క్రీడల ఛాంపియన్, ప్రారంభం నుండే బౌట్‌ను తన ఆధీనంలోకి తీసుకున్నాడు. పదునైన ఫుట్‌వర్క్, క్లీన్ కాంబినేషన్‌లను ఉపయోగించి ఎక్స్ఛేంజ్‌లపై ఆధిపత్యం చెలాయించి తదుపరి రౌండ్‌కు చేరుకున్నాడు. మరోపక్క హర్యానాకు చెందిన సాగర్ హెవీవెయిట్ విభాగంలో చాలా కఠినమైన సవాలును ఎదుర్కొన్నాడు. తన ప్రత్యర్థి అయిన ఎడ్విన్‌తో జరిగిన మ్యాచ్‌లో సాగర్ తీవ్రంగా పోరాడాడు. ఈ పోటీలో ఇద్దరు బాక్సర్లు ఒకరిపై ఒకరు ఆధిపత్యం సంపాదించేందుకు తీవ్రంగా పోరాడారు. సాగర్ తన అద్భుత ప్రదర్శనతో రాణించి ప్రత్యర్థిని మట్టికరిపించి తదుపరి దశకు చేరుకున్నాడు. బాంటమ్ వెయిట్ విభాగంలో మరో ముఖ్యమైన ఫలితం ఏమిటంటే, మిజోరాంకు చెందిన లాల్రాంబుట్ ఒడిశాకు చెందిన సంతోష్ కుమార్‌పై నిర్ణయాత్మక విజయం సాధించాడు.




## యూత్ కంటెండర్ ఛాంపియన్స్‌గా
# సిండ్రెలా-సార్థక్, వివాన్-నైషా జంట
### సింగిల్స్‌లో సిండ్రెలాకు టైటిల్

**న్యూఢిల్లీ:** యూత్ కంటెండర్ 2026లో భారత్ మిక్స్‌డ్ ప్లేయర్లు డబుల్ టైటిల్స్‌ను సాధించారు. సిండ్రెలా దాస్- సార్థక్ ఆర్యతో కలసి అండర్19 మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను, వివాన్ దవే-నైషా రేవాస్కర్ ద్వయం అండర్15 మిక్స్‌డ్ డబుల్స్ టైటిళ్లను గెలుచుకున్నారు. ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటిటి) యూత్ కాంటెండర్ టోర్నమెంట్‌లో భారత క్రీడాకారిణి సిండ్రెలా దాస్-సార్థక్ ఆర్యతో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ కిరీటాన్ని కైవసం చేసుకోవడం ద్వారా రెండు రోజుల్లోనే తన రెండవ టైటిల్‌ను గెలుచుకుంది. అండర్19 మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్లో సిండ్రెలా-సార్థక్ 11-3, 11-9, 11-3 తేడాతో అభినంద్ ప్రధివాధి-అనన్య మురళీధరన్‌ల టాప్ సీడ్ కాంబినేషన్‌పై ఆధిపత్యం చెలాయించి టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. అలాగే బాలికల అండర్17 సింగిల్స్ టైటిల్‌ను సిండ్రెలా గెలుచుకుంది. అండర్15 మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను వివాన్ దవేనైషా రేవాస్కర్ 11-8, 11-8, 11-3తో రేయాన్ష్ జలాన్ తనిష్క కాలభైరవ్‌పై గెలిచారు. అంతకుముందు, అండర్ 11, అండర్ 15 మరియు అండర్ 19 బాలికలు, బాలురు గ్రూప్ దశలో పోటీ పడ్డారు. ప్రతి గ్రూప్ నుండి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన ఆటగాళ్ళు నాకౌట్ దశకు అర్హత సాధించారు. బాలుర అండర్11 విభాగంలో, గ్రూప్ 1లో రెహాన్ష్ సింఘ్వీ, గ్రూప్ 2లో రాజ్‌దీప్ బిశ్వాస్ తమ మూడు గ్రూప్ మ్యాచ్‌ల్లోనూ గెలిచి సెమీఫైనల్‌కు చేరుకున్నారు. బాలికల అండర్11 విభాగంలో ఆద్య బహేటి, అన్విక గుప్తా తమతమ గ్రూపులలో అగ్రస్థానంలో నిలిచి చివరి నాలుగు దశలకు చేరుకున్నారు.

## న్యూజిలాండ్ వన్డేకు టీమిండియాలో షాకింగ్
# అర్హత లేకున్నా రీ ఎంట్రీ!
### ప్లేయర్ల ఎంపిక వివాదాస్పదం




**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు సిద్ధమైంది. ఈ నెల 11 నుంచి న్యూజిలాండ్‌తో ప్రారంభం కానున్న మూడు వన్డేల సిరీస్ కోసం సెలెక్టర్లు 15మంది ప్లేయర్లతో భారత జట్టును ఎంపిక చేసింది. ఈ సిరీస్‌కు శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా నియమించారు. గిల్ ప్రస్తుతం గాయం నుంచి కోలుకుంటున్నాడు. అయితే అతని పేరు పక్కన స్టార్ గుర్తు ఉంది. అంటే బీసీసీఐ మెడికల్ టీమ్ నుంచి అతనికి ఇంకా గ్రీన్ సిగ్నల్ లభించలేదని అర్థం. వైద్య బృందం అనుమతి ఇస్తేనే అతడు మైదానంలోకి దిగుతాడు. అయితే ఈ టీమిండియా స్క్వాడ్‌లో ముగ్గురు ప్లేయర్ల ఎంపిక షాక్ ఇచ్చింది.

లెఫ్ట్ హ్యాండ్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్‌ను సెలెక్టర్లు వన్డే జట్టులోకి తీసుకున్నారు. అయితే, 2025 సంవత్సరంలో పంత్‌కు ఒక్క వన్డే మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదు. ఏడాది పొడవునా అతను బెంచ్‌కే పరిమితమయ్యాడు. ప్రస్తుత విజయ్ హజారే ట్రోఫీ (2025-26)లో కూడా పంత్ పెద్దగా ప్రభావం చూపలేదు. 5 మ్యాచ్‌ల్లో కేవలం రెండు హాఫ్ సెంచరీలతో 188 పరుగులు మాత్రమే చేశాడు. అదే సమయంలో ధ్రువ్ జురెల్ (379), ఇషాన్ కిషన్ (2 మ్యాచ్‌ల్లో 146) అద్భుతంగా రాణిస్తున్నా బీసీసీఐ వారిని విస్మరించింది. అలాగే యువ ఆల్ రౌండర్ నితీష్ కుమార్‌కు కూడా టీమ్‌లో చోటు దక్కింది. కానీ అతని గత గణాంకాలు ఏమాత్రం ఆకట్టుకునేలా లేవు. ఇప్పటివరకు ఆడిన రెండు వన్డేల్లో నితీష్ కేవలం 27 పరుగులు మాత్రమే చేశాడు. బౌలింగ్‌లో ఒక్క వికెట్ కూడా తీయలేదు. అతని ఎకానమీ రేటు కూడా 7.74 గా ఉంది. ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో కూడా 5 మ్యాచ్‌ల్లో ఒకే ఒక్క అర్థ సెంచరీ, 6 వికెట్లు మాత్రమే తీశాడు.

అయినప్పటికీ సెలెక్టర్లు అతనికి వన్డే క్యాప్ ఇచ్చేందుకు మొగ్గు చూపారు. ఇక ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణపై ప్రత్యేక శ్రద్ధ చూపినట్లు కనిపిస్తోంది. ప్రసిద్ధ్ ఇప్పటి వరకు 21 వన్డేల్లో 37 వికెట్లు తీశాడు. అతని ఎకానమీ రేటు 6.02 గా ఉంది. విజయ్ హజారే ట్రోఫీలో కర్ణాటక తరపున కేవలం రెండు మ్యాచ్‌లు ఆడి ఒక్క వికెట్ మాత్రమే తీశాడు. మరోవైపు, ఇదే టోర్నమెంట్‌లో 5 మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీసి ఫామ్‌లో ఉన్న మొహమ్మద్ షమీని సెలెక్టర్లు పక్కన పెట్టి ప్రసిద్ధ్‌ను ఎంచుకోవడం వివాదాస్పదమైంది.



# ఆస్ట్రేలియా ఆధిపత్యం
### ట్రావిస్ హెడ్ విధ్వంసం..
### 218 రన్స్ వెనుకబడిన ఇంగ్లండ్

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక యాషెస్ 2025-26 సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఆఖరి టెస్ట్‌లోనూ ఆస్ట్రేలియా ఆధిపత్యం చెలాయిస్తోంది. ట్రావిస్ హెడ్ (91) విధ్వంసకర బ్యాటింగ్‌తో రెండో రోజు సోమవారం ఆట ముగిసే సమయానికి ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 34.1 ఓవర్లలో 2 వికెట్లకు 166 పరుగులు చేసింది. మరో ఓపెనర్ జేక్ వెదరాల్డ్ (21) నిరాశపర్చగా, మార్నస్ లబుషేన్ (48) తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. మైఖేల్ నెజర్ (1 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో బెన్ స్టోక్స్ 2 వికెట్లు తీసాడు. ప్రస్తుతం ఆసీస్ 218 పరుగుల వెనుకంజలో ఉంది. అంతకుముందు 211/3 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 384 పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ బ్యాటర్ జోరూట్ (160) భారీ శతకంతో చెలరేగగా, హ్యారీ బ్రూక్ (84) తృటిలో సెంచరీ, జెమీ స్మిత్ (46) హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నారు. కెప్టెన్ బెన్ స్టోక్స్(0) డకౌటయ్యాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో మైఖేల్ నెజర్(4/60) 4 వికెట్లు తీయగా, మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్ రెండేసి వికెట్లు, కామెరూన్ గ్రీన్, మార్నస్ లబుషేన్ తలో వికెట్ తీసారు. కాగా ఈ సిరీస్‌ను ఆసీస్ 31తో ఇప్పటికే కైవసం చేసుకుంది.

ఈ ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో ఆసీస్ వరుసగా మూడు గెలవగా, ఇంగ్లండ్ నాలుగో టెస్ట్‌లో గెలిచి పరువు కాపాడుకుంది. ఆఖరి టెస్ట్‌లో ఇరు జట్లు సమంగా దూసుకెళ్తున్నాయి. ఇక మూడో రోజు ఆటలో మ్యాచ్ గమనం ఏంటో తేలిపోనుంది. ఆసీస్ త్వరగా ఆలౌటైతే ఇంగ్లండ్‌కు విజయవకాశాలు ఉంటాయి. క్రీజులో నిలదొక్కుకొని భారీ స్కోర్ చేస్తే ఆసీస్‌కు గెలుపు అవకాశాలు పెరుగుతాయి.

## వెండి, పసిడి
# మార్కెట్లు ర్యాలీ!
### ఎంసిఎక్స్ ఫ్యూచర్స్‌లోనూ దూకుడే



**ముంబయి, జనవరి 5:** అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలతో పెట్టుబడిదారులు సురక్షితమైన పెట్టుబడి మార్గాలవైపు పరుగులు పెడుతున్నారు. ముఖ్యంగా బంగారం వైపు పరుగులు తీస్తున్నారు. అమెరికా బలగాలు వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అదుపులోకి తీసుకోవడంతో పసిడి, వెండి ధరలు ఒక్కసారిగా భగ్గు మన్నాయి. ఈ పరిణామంతో పెరిగిన సేఫ్ హెవెన్ డిమాండ్ బులియన్ మార్కెట్‌కు రెక్కలు తొడిగింది. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసిఎక్స్)లో ఫిబ్రవరి నెల గోల్డ్ ఫ్యూచర్స్ 1.47 శాతం పెరిగి 10 గ్రాములకు రూ. 1,37,750 వద్ద ట్రేడ్ అయింది. ఇక మార్చి నెల వెండి ఫ్యూచర్స్ ఏకంగా 2.92 శాతం లాభపడి కిలోకు రూ. 2,43,223కి చేరింది. అయితే, 2025 డిసెంబర్ నాటి రికార్డు గరిష్ఠ స్థాయిల కంటే ఈ ధరలు ఇంకా తక్కువగానే ఉన్నాయి. వెనెజులా పరిణామాలకు తోడు, రష్యాఉక్రెయిన్ శాంతి చర్చల్లో నెలకొన్న అనిశ్చితి, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు పసిడి పెరుగుదలకు దోహదపడ్డాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడటం దేశీయంగా ధరల పెరుగుదలకు మద్దతుగా నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ఔన్సుకు 1.5 శాతం పెరిగి 4,395 డాలర్లకు చేరింది. ప్రస్తుత భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ధరలు తగ్గినా, సురక్షితమైన పెట్టుబడి రూపంలో కొనుగోళ్ల మద్దతు లభిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

బంగారానికి రూ. 1,35,550 వద్ద మద్దతు, రూ. 1,38,150 వద్ద నిరోధం ఉండగలదని అంచనా. అమెరికా నుంచి వెలువడనున్న ఉపాధి గణాంకాలు, తయారీ రంగ డేటా వంటి కీలక నివేదికల కోసం ఇన్వెస్టర్లు ఎదురుచూస్తున్నారు.

ఈ నివేదికలు ఫెడ్ వడ్డీ రేట్ల నిర్ణయంపై ప్రభావం చూపనున్నాయి. 2025 కేలండర్ సంవత్సరంలో బంగారం ధర ఏకంగా 66 శాతం పెరగ్గా, వెండి 171 శాతం వృద్ధితో దానిని మించిపోయింది. ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు భారీగా కొనుగోళ్లు జరపడం, పారిశ్రామిక కొరత వంటివి ఈ పెరుగుదలకు ప్రధాన కారణాలుగా నిలిచాయి.



## పిఎల్ఐ స్కీంతో
# రికార్డు స్థాయిలో ఐఫోన్ సేల్స్!

**న్యూఢిల్లీ, జనవరి 5:** అమెరికా టెక్ దిగ్గజం యాపిల్, భారత ప్రభుత్వ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకంతో రికార్డులు నమోదుచేసింది. 2025 డిసెంబర్ నాటికి భారత్‌లో తయారైన ఐఫోన్ల ఎగుమతులు 50 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 4.15 లక్షల కోట్లు మార్కును అధిగమించాయి. యాపిల్ ఐదేళ్ల పీఎల్ఐ గడువు ముగియడానికి ఇంకా మూడు నెలలు మిగిలి ఉండగానే ఈ ఘనత సాధించింది. పరిశ్రమ వర్గాల గణాంకాల ప్రకారం 2026 ఆర్థిక సంవత్సరం తొలి 9 నెలల్లోనే ఏప్రిల్‌డిసెంబర్ 2025 దాదాపు 16 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను యాపిల్ ఎగుమతి చేసింది. ఇదే పథకం కింద ఐదేళ్లలో శాంసంగ్ సంస్థ సుమారు 17 బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్‌ఫోన్లను మాత్రమే ఎగుమతి చేయడంతో పోలిస్తే, యాపిల్ వృద్ధి ఎంత వేగంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ప్రధానంగా ఐఫోన్ల వల్లే భారత్ నుంచి స్మార్ట్‌ఫోన్లు అతిపెద్ద ఎగుమతి విభాగంగా అవతరించాయి. మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో దాదాపు 75 శాతం వాటా ఐఫోన్లదే. ఈ వృద్ధితో మొబైల్ ఫోన్ల తయారీలో భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా నిలిచింది. ప్రస్తుతం దేశంలో అమ్ముడవుతున్న 99 శాతానికి పైగా ఫోన్లు మేడ్ ఇన్ ఇండియా కావడం గమనార్హం. ప్రస్తుతం దేశంలో టాటా గ్రూప్‌కు చెందిన మూడు, ఫాక్స్‌కాన్‌కు చెందిన రెండు ప్లాంట్లతో కలిపి మొత్తం ఐదు అసెంబ్లీ కేంద్రాల్లో ఐఫోన్లు తయారవుతున్నాయి.

వీటికి అనుబంధంగా సుమారు 45 కంపెనీలు విడిభాగాలను సరఫరా చేస్తున్నాయి. మరోవైపు దేశీయ మార్కెట్లోనూ యాపిల్ హవా కొనసాగుతోంది. కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ నివేదిక ప్రకారం 2025 తొలి 11 నెలల్లోనే దాదాపు 65 లక్షల ఐఫోన్ 16 యూనిట్లను విక్రయించి, దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న స్మార్ట్‌ఫోన్‌గా నిలిచింది. ఆండ్రాయిడ్ ఫోన్లను అధిగమించడమే కాకుండా ఐఫోన్ 15 కూడా టాప్5 జాబితాలో చోటు దక్కించుకుంది. ప్రస్తుత స్మార్ట్‌ఫోన్ పీఎల్ఐ పథకం మార్చి 2026తో ముగియనుండగా, ప్రభుత్వం మద్దతును పొడిగించే మార్గాలను అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది.

# 27న బ్యాంకుల సమ్మెతో నాలుగు రోజులు సెలవులు!

**న్యూఢిల్లీ, జనవరి 5:** బ్యాంకు ఉద్యోగులసంఘాలు ఈనెల 27వ తేదీ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. వారానికి ఐదు రోజుల పని విధానం వెంటనే అమలుచేయాలని కోరుతూ ఈనెల 4వ తేదీనే అఖిలభారత బ్యాంకు అధికారుల సమాఖ్య నోటీసులు ఇచ్చింది. దీనితో ఈనెలలోనే బ్యాంకులు ఐదురోజులు సెలవులు తప్పవని తెలుస్తోంది. ప్రభుత్వానికి ఎన్నిసార్లు నివేదించినా ఇప్పటికీ తమ డిమాండ్ పరిష్కరించలేదని వేతన రివిజన్ ఒప్పందం సమయంలోనే వారానికి ఐదురోజుల పనివిధానాన్ని అంగీకరించినా అమలుకాలేదని బ్యాంకు అధికారుల సంఘం చెపుతోంది. 2024 మార్చిలోనే వేతన సవరణ ఒప్పందం జరిగిందని ఐబిఎకు, బ్యాంకు యూనియన్లమధ్య జరిగిన ఈ ఒప్పందంలోనే వారానికి ఐదురోజులపనివిదానం కూడా కోరినట్లు ఎఐబిఒసి తన సర్క్యులర్‌లో వెల్లడించింది. ఇతర కేంద్రప్రభుత్వసంస్థలతో సమానంగానే వారానికి ఐదురోజుల పనివిధానం అమలుచేయాలని డిమాండ్‌చేస్తున్నారు. అలాగే ఇపుడున్న రెండు,నాలుగోశనివారాలు మాత్రమే అమలవుతున్నాయని, నిరాఘాటంగా ఐదురోజులపనివిధానం అమలుకు తీసుకురావాలనికోరుతున్నారు. ఇందుకోసం బ్యాంకు ఉద్యోగులు 40 నిమిషాలు అదనంగాపనిచేసేందుకు కూడా అంగీకరించారాన్నరు. ఆర్బీఐ, ఎల్ఐసి, జిఐసి, స్టాక్ ఎక్ఛేంజిలు, మనీ మార్కెట్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు ఇప్పటికే ఐదురోజుల పనివిధానం అమలుచేస్తున్నాయని బ్యాంకులకు కూడా వర్తింపచేయాలని వారు డిమాండ్‌చేసారు. ఇప్పటికే సోషల్‌మీడియా ప్రచారం ముమ్మరంచేసిన ఎఐబిఒసి 18.8 లక్షల మందిని ఆకట్టుకుంది. మూడులక్షల పోస్టులు కూడా వచ్చాయి. సమ్మెకారణంగా 27న మంగళవారం బ్యాంకు లావాదేవీలు నిలిచిపోతాయి. బ్యాంకు కార్యకలాపాలు, చెక్కు క్లియరెన్సులు, నగదు లావాదేవీలు, కస్టమర్‌షేవలు అన్నీ నిలిచిపోతాయి. దీనికితోడు ఆన్‌లైన్, ఎటిఎం సేవలకు కూడా అంతరాయం కలుగుతుంది. 24వ తేదీ శనివారం, 25వ తేదీ ఆదివారం, 26వ తేదీ సోమవారం గణతంత్ర దినోత్సవాలు వచ్చాయి. ఇపుడు సమ్మె తోడయితే 27న కూడా నిలిచిపోతాయి. మొత్తంగా ఈనెలలో నాలుగురోజులుపాటు బ్యాంకు సెలవులతో కస్టమర్లు ఇబ్బందులుపడే ప్రమాదం ఉంది.






## స్వల్ప నష్టాలతో ముగిసిన
# సెన్సెక్స్, నిఫ్టీ
### వెనిజులాపై అమెరికా సైనికచర్య ఎఫెక్ట్

**ముంబయి, జనవరి 5:** దేశీయ స్టాక్ సూచీలు వారం ప్రారంభంలోనే స్వల్ప నష్టాలతోముగిసాయి. ఆద్యంతం ఊగిసలాటతో నడిచిన సూచీలకు భౌగోళిక ఉద్రిక్తతలు ప్రభావంచూపించాయి. అమెరికా వెనిజులాపై సైనిక చర్య, అధ్యక్షుని అరెస్టు ప్రభావం ఎక్కువ ఉంది. సెన్సెక్స్, నిఫ్టీలు రెండూ కూడా చిన్నపాటి లాభనష్టాల్లోనే ముగిసాయి. ఇన్వెస్టర్లు ఆద్యంతం అప్రమత్తంగానే వ్యవహరించారు. నిఫ్టీ చివరకు 26,250వద్ద స్థిరపడింది. ఎంపికచేసిన భారీ స్టాక్స్‌లో మాత్రమే దూకుడు కనిపించింది. ఐటి, ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లు ఒత్తిడికి లోనయితే ఎఫ్ఎంసిజి, కన్స్యూమర్ డ్యూరబుల్స్ కొంతమెరుగయ్యాయి. మొత్తంగాచూస్తే సెంటిమెంట్ బలంగా కనిపించింది. బిఎస్ఇ సెన్సెక్స్ 322.39 పాయింట్లు నష్టపోయి 85,439.62 పాయింట్లవద్ద ముగిస్తే నిఫ్టీ 50 సూచీ 78.25 పాయింట్లు క్షీణించి 26,250.30వద్ద స్థిరపడింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 2.25, ఇన్ఫోసిస్ 2.09, రిలయన్స్ ఇండస్ట్రీస్ 0.94శాతంచొప్పున క్షీణించాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.05శాతం పెరిగితే స్మాల్‌క్యాప్‌సూచీ కూడా 0.07శాతం లాభపడింది. మార్కెట్ల తీరు మొత్తం ప్రతికూలంగా కనిపించింది. బిఎస్ఇలో 1723 కంపెనీలషేర్లు పెరిగితే 2544 షేర్లు క్షీణించాయి. 203 కంపెనీలషేర్లు యధావిధిగా కొనసాగాయి. ఇక భారత్ విదేశ ఈకరెన్సీ నిల్వలు 3.29 బిలియన్ డాలర్లు పెరిగి 696,61 బిలియన్ డాలర్లకు పెరిగాయి. విదేశీ ఆస్తులు 559.61 బిలియన్ డాలర్లుగా ఉంటే పసిడి నిల్వలు 2.96 బిలియన్ డాలర్లు పెరిగి 113.32 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

భారత్ ఐఎంఎఫ్‌వద్ద స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 60 మిలియన్ డాల్లుపెరిగి 18.80 బిలియన్ డాలర్లకు చేరితే ఐఎంఎఫ్ వద్ద భారత్ రిజర్వుస్థాయి 93 మిలియన్ డాలర్లుపెరిగి 4.88 బిలియన్ డాలర్లుగా నిలిచింది. బ్రెంట్‌ముడిచమురు మార్చి సెటిల్‌మెంట్లకుగాను 7 సెంట్లుపెరిగి బ్యారెల్‌కు 60.82 డాలర్లుగా నిలిచింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 90.2750గా నిలిచింది.

# ఎయిరిండియాకు కొత్త సిఇఒ కోసం అన్వేషణ




**ముంబయి, జనవరి 5:** టాటాగ్రూప్ ఎయిర్ ఇండియాకు కొత్త సిఇఒకోసం అన్వేషణ మొదలుపెట్టింది. ప్రస్తుత సిఇఒ కాంప్‌బెల్ విల్సన్ పదవీకాలం వచ్చే ఏడాదితోముగుస్తుండటంతో కొత్తసిఇఒకోసం కసరత్తులుప్రారంభించింది. అలాగే ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు కూడా సిఇఒను అన్వేషిస్తోంది. ప్రస్తుత సిఇఒ అలోక్‌సింగ్ పదవీకాలం కూడా 2027లో ముగుస్తుంది. ఇప్పటి నుంచే ఈ రెండుపదవులకు అర్హులైన వారికోసం కసరత్తులు ముమ్మరం చేసింది.

క్యాంప్‌బెల్ కానీ, టాటాగ్రూప్‌గాని పదవిలో కొనసాగేందుకు సుముఖంగా లేరు. ఈ రెండు కసరత్తులతో కనీసం మూడు నుంచి ఆరునెలలపాటు వ్యవధి తీసుకుంటుందని, అర్హులైన అనుభవజ్ఞులైన వారికోసం టాటాగ్రూప్ తీవ్రస్థాయిలో అన్వేషణ చేస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే జూన్‌లోనే ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 కులిపోయిన సంఘటనకు సంబంధించిన తుదినివేదిక జూన్‌లో వెలువడనున్నది. ఈ సమావేశంకోసమే సిఇఒ విల్సన్ టాటాహౌస్‌కు సోమవారం వచ్చారు. 2022 జులై మధ్యస్థంలో ఎయిర్ ఇండియాకకు సిఇఒగా కాంప్‌బెల్ నియమితులయ్యారు. టర్కిష్ ఎయిర్‌లైన్‌స మాజీ ఛైర్మన్ ఇల్కర్ ఐసీ ఎయిరిండియాకు వచ్చేందుకు ఇష్టపడకపోవడంతో క్యాంప్‌బెల్‌ను టాటాగ్రూప్ నియమించింది. 2022 జనవరిలోనే టాటాగ్రూప్ ఎయిర్‌ఇండియాను ప్రభుత్వంనుంచి కొనుగోలుచేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.





### విశాఖ పోర్ట్ అథారిటీను సందర్శించిన
# పార్లమెంటరీ రైల్వే స్టాండింగ్ కమిటీ బృందం

**విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త**

పార్లమెంటరీ రైల్వే స్టాండింగ్ కమిటీ సభ్యుల బృందం తమ అధికారిక పర్యటనలో భాగంగా సోమవారం విశాఖపట్నం పోర్ట్ అథారిటీను సందర్శించారు. ఈ సందర్భంగా సభ్యులకు విశాఖపట్నం పోర్ట్ అథారిటీ డిప్యూటీ చైర్‌పర్సన్ రోష్ని అపరంజి, వివిధ విభాగాల అధిపతులతో కలిసి సాదర స్వాగతం పలికారు. తదుపరి, కమిటీ సభ్యులు పోర్ట్‌లో పర్యటించారు. రోష్ని అపరంజి పోర్ట్‌కు 10వ పేజీలో

# ప్రాజెక్టుల క్రెడిట్ తీసుకోవాలని ప్రయత్నించడం దిగజారుడు తనమే

### జగన్‌పై గంటా శ్రీనివాసరావు ఫైర్



**విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త**

టీడీపీ తెచ్చిన భోగాపురం ఎయిర్ పోర్టు.. గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుల క్రెడిట్ తీసుకోవాలని ప్రయత్నించడం జగన్మోహన్ రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఎం.వి.పి. కాలనీ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2015 ఫిబ్రవరి 12న విజయనగరం పర్యటనలో సీఎం చంద్రబాబు భోగాపురం ఎయిర్ పోర్టును ప్రకటించగా.. ఏప్రిల్ 9 నుంచి భూసేకరణ ప్రారంభించామని వెల్లడించారు. ఎయిర్ పోర్టు అథారిటీ అనుమతి, ఆర్ఫీఓ, ఫీజిబిలిటీ రిపోర్టు అదే ఏడాది వచ్చాయన్నారు. ప్రారంభంలో 5 వేల ఎకరాల్లో ఎయిర్ పోర్టు కడదామని భావించినప్పటికీ.. 2,500 ఎకరాలకు పరిమితం చేశామని 10వ పేజీలో

### వివాదాలకు తావులేకుండా..
# రెవెన్యూలో నూతన సంస్కరణలు

### గత వైసీపీ ప్రభుత్వం ప్రజల నుంచి భూమిని లాక్కోవడం తప్ప మంచి చేసిందేమి లేదు.. - నూతనంగా నిర్మించిన ఆర్డీవో కార్యాలయ భవనం ప్రారంభోత్సవంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్



10లో

# పేటలో మంత్రులకు ఘన స్వాగతం..

### అడ్డరోడ్డు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ప్రజల కృతజ్ఞతలు





10లో

# భోగాపురం ఎయిర్ పోర్టు కర్త, కర్మ, క్రియ అంతా టీడీపీనే..




10లో

### విద్యుత్ చార్జీలు తగ్గింపు ఘనత చంద్రబాబుదే.. : విశాఖ టీడీపీ అధ్యక్షులు చోడే పట్టాభిరామ్

# సమగ్ర ప్రణాళికతో వీఈఆర్ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలి

### విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సమీక్షలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్




**విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త**

సమగ్ర ప్రణాళికతో వీఈఆర్ (విశాఖ ఎకనామిక్ రీజియన్) అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వీఈఆర్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, భూ సేకరణ ప్రక్రియ, మాస్టర్ ప్లాన్ అమలుపై విస్తృతంగా చర్చించారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించి తొలి ఎకనామిక్ రిజీయన్ సమావేశంలో చర్చించిన అంశాలకు అనుగుణంగా రూపొందించిన యాక్ ప్లాన్‌లపై సుదీర్ఘంగా చర్చించి తదుపరి కార్యాచరణపై సమాలోచనలు చేశారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్ ఆయా శాఖల పరిధిలో చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, అర్బన్ డెవలప్‌మెంట్, గ్రీన్ ఎనర్జీ, మౌలిక వసతులు వంటి రంగాల్లో విశాఖ రీజియన్ సమగ్ర అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. విశాఖను మురికివాడలు లేని నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్పష్టమైన ప్రణాళికలు రూపొందించాలని, వీఈఆర్ అభివృద్ధికి అవసరమైన భూ సేకరణను వివాదాలు లేకుండా చేపట్టాలని అధికారులకు సూచించారు. పాలసీ ప్రకారం ప్రాజెక్టును చేపట్టబోయే శాఖకు సంబంధిత భూమి వివరాలను మ్యాపింగ్ చేయాలన్నారు. వీఈఆర్ పరిధిలో రోడ్లు, రైల్వే మార్గాలు, పోర్టులు, లాజిస్టిక్స్ వంటి రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులపై సమీక్ష జరిపారు. ప్రభుత్వ పాలసీలకు అనుగుణంగా గ్రోత్ డ్రైవర్స్‌ను గుర్తించి అభివృద్ధి చేస్తే పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం రానున్న మూడు నెలల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై శాఖల వారీగా యాక్షన్ ప్లాన్‌లు సిద్ధం చేయాలని ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ రోడ్లను నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విశాఖలో అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని, వీఈఆర్ పరిధిలో ఉన్న సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటే విశేష ఫలితాలు 10వ పేజీలో

### పోర్ట్ టౌన్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన సీపీ డా.శంఖబ్రత బాగ్చి



15లో

# 9న డీఆర్సీ సమావేశం

### అధికారులు పక్కా నివేదికలతో హాజరు కావాలి: జిల్లా కలెక్టర్

**విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త**

ఈ నెల 9న జిల్లా సమీక్షా సమావేశం (డీఆర్సీ) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు పక్కా నివేదికలతో హాజరు కావాలని అధికారులను ఆదేశించారు. అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, గతంలో చర్చించిన సమస్యలకు తీసుకున్న పరిష్కార చర్యలను తెలుపుతూ నివేదికలు తీసుకురావాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు అడిగే ప్రశ్నకు సూటిగా సమాధానం ఇచ్చేలా సన్నద్ధమై ఉండాలన్నారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన పీజీఆర్ఎస్‌లో ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వైద్యారోగ్య శాఖ, ప్రాథమిక రంగాలు, రెవెన్యూ, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ పరిధిలో చేపట్టిన ప్రాజెక్టులు, చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను స్పష్టంగా పొందుపర్చాలని సూచించారు. ప్రజా సమస్యలకు, అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.

# భోగాపురం ఎయిర్ పోర్టు ఘనత ముమ్మాటికీ వైఎస్.జగన్‌దే

### దాన్ని కూడా వారి ఖాతాలో వేసుకుంటున్న కూటమి నేతలు : మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్



**విశాఖపట్నం, జనవరి 6 ప్రభాతవార్త**

భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణ ఘనత ముమ్మాటికీ వైఎస్.జగన్‌దేనని, అయితే దాన్ని కూడా టీడీపీ నేతలు తమ ఖాతాలో వేసుకుంటున్నారని వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. సోమవారం వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఫస్ట్ టెస్ట్ ఫ్లైట్ ల్యాండింగ్ నేపథ్యంలో ఈ ఘనత తమదేనని చెప్పుకుంటున్న టీడీపీ నేతలు ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో వారి కంట్రిబ్యూషన్ ఏముందని ప్రశ్నించారు. క్రెడిట్ చోరీకి పాల్పడ్డం వారికి వెన్నతో పెట్టిన విద్య అని ఆరోపించారు. కేవలం ఉత్తరాంధ్ర ప్రజలను మభ్యపెట్టడానికే 2019 ఎన్నికల నోటిఫికేషన్‌కు 10వ పేజీలో

# విశాఖలో ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్‌కు ఘన సన్మానం

### విజ్ఞానం వికాసంతోనే దేశ భవిష్యత్తుకు బంగారు బాటలు -సన్మార్గం వైపే యువతరం అడుగులు వేయాలి






**చింతూరు జనవరి 5 ప్రభాతవార్త**

చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మహ్మద్ జమాల్ ఖాన్‌ను విశాఖపట్నంలో సోమవారం ఘనంగా సన్మానించారు. భారత ప్రభుత్వం తరపున విశాఖపట్నంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్, స్పోర్ట్స్ ఆధ్వర్యంలో మై భారత్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద 10వ పేజీలో

## సమగ్ర ప్రణాళికతో వీఈఆర్ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలి

9వ పేజీ తరువాయి

సాధించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. స్టీల్ సిటీ, ఇండస్ట్రియల్ సిటీ, ఫార్మా సిటీ, టూరిజం వంటి రంగాల్లో వీఈఆర్‌కు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాలను మిగిలిన ప్రాంతాలతో అనుసంధానం చేయడం, రహదారుల విస్తరణకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న, రానున్న రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారులపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రిసార్టులు, హోటళ్ల ఆక్యుపెన్సీ పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఏఎస్ఆర్, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాలతో కూడిన ఎకనామిక్ రీజియన్‌పై ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్షి ఁచిన అంశాలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. కైలాసగిరి నుంచి భీమిలి వరకు సుమారు 40 చదరపు కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని రాష్ట్ర పర్యాటకానికి కోర్ సిటీగా అభివృద్ధి చేయాలని మాస్టర్ ప్లాన్‌లో ప్రతిపాదించారని, దానికి అనుగుణంగా సమష్టి చర్యలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. బీచ్ ఫ్రంట్‌లు, వరల్డ్ క్లాస్ థీమ్ పార్క్, వాటర్ స్పోర్ట్స్ హబ్‌లతో విశాఖను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నారు. కైలాసగిరి మాస్టర్ ప్లాన్ కింద మెగా రీడిజైన్ పనులకు త్వరలో శ్రీకారం చుట్టేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. సుస్థిర అభివృద్ధి, క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపై సమీక్షి స్తూ ప్రతిదానికి కాల వ్యవధి నిర్దేశించుకొని కృషి చేయాలని చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చేలోగా మాస్టర్ ప్లాన్ రోడ్లను పూర్తి చేయాలన్నారు. మౌలిక వసతుల కల్పనపై ప్రధాన దృష్టి సారించాలని సూచించారు. ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాధుర్, వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, మెట్రో, ఏపీఐఐసీ, పరిశ్రమలు, టూరిజం, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు, పలువురు తహశీల్దార్లు సమావేశంలో పాల్గొన్నారు.

## భోగాపురం ఎయిర్ పోర్టు ఘనత ముమ్మాటికీ వైఎస్.జగన్‌దే

9వ పేజీ తరువాయి

ముందు అప్పటి సీఎం చంద్రబాబు హడావుడిగా ఎయిర్ పోర్ట్ పనులకు శంకుస్థాపన చేశారన్న అమర్నాథ్ భూసేకరణ, అనుమతులు, ఆర్థిక వనరులు లేకుండా ఏ రకంగా నిర్మాణం చేస్తారని నిలదీశారు. 2019లో వైయస్.జగన్ ప్రభుత్వ హయాంలోనే ఎయిర్ పోర్టు కోసం భూసేకరణతో పాటు అన్ని రకాల అనుమతులు సాధించిన తర్వాతే 2023 మే 3న నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారని స్పష్టం చేశారు. అదే రోజు జూన్ 2026 నాటికి ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న ఉత్తరాంధ్రా వాసుల ఆకాంక్షను వైయస్.జగన్ వెలిబుచ్చారనీ అందులో భాగమే నిన్నటి టెస్ట్ ఫ్లైట్ ల్యాండింగ్ అని స్పష్టం చేశారు. ఇదే వైయస్.జగన్ విజన్‌కి తార్కాణమన్న అమర్నాథ్... విజన్ అంటే జగన్ భజన అంటే బాబు చెప్పారు. నిర్వాసితులకు సైతం వైయస్సార్సీపీ హయాంలో న్యాయం చేస్తూ... నాలుగు గ్రామాల ప్రజలకు పరిహారం, మౌలిక సదుపాయల కల్పన కోసం సుమారు రూ.500 కోట్లు ఖర్చు పెట్టి రెండు చోట్ల కాలనీలు నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. అయినా టీటీడీ నేతలు ఆ విజయాన్ని తమ ఖాతాలో వేసుకోవడంతోపాటు ఎయిర్ పోర్టు విషయంలో కట్ పేస్ట్ వీడియోలతో వైయస్.జగన్ పై చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. 2021 మే నుంచి నిర్మాణ పనులు మొదలుపెట్టాం. మరోవైపు కోర్టుల్లో ఉన్న కేసులన్నింటినీ వైయస్.జగన్ ప్రభుత్వం నంవబరు 2022 నాటికి పరిష్కరించింది. ఆ తర్వాత జనవరి 2023 నాటికి పూర్తిగా ఎయిర్ పోర్టుకు అవసరమైన భూమని సేకరించాం. అనంతరం మే 3 2023 నాడు నాటి ముఖ్యమంత్రి వైయస్.జగన్, నిర్మాణ సంస్థ అధిపతి జీఎమ్మార్ తో కలిసి ఎయిర్ పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశాం. ఆ రోడు ప్రారంభమైన పనులు నిర్విరామంగా చేస్తూ.. జూన్ 2026 నాటికి అన్ని పనులు పూర్తి చేసుకుని కమర్షియల్ ఆపరేషన్స్ మొదలుపెట్టాలని వైయస్.జగన్ ఆరోజు ప్రజల ఆకాంక్షలను వెలిబుచ్చారు. అందులో భాగంగానే డిసెంబరు 2025 మేం ఇచ్చిన లక్ష్యానికి అనుగుణంగానే మొదటి టెస్ట్ ఫ్లైట్ ల్యాండింగ్ అయింది. మరోవైపు నిర్వాసితులకు సైతం అన్ని రకాల పరిహారం చెల్లించి, వారికి ఇళ్లు నిర్మించి ఇచ్చింది. దానికోసం సుమారు రూ.400 రూ.500 కోట్లు మా ప్రభుత్వ హయాంలో ఖర్చు పెట్టాం. 4 గ్రామాల ప్రజలకు రెండు ప్రాంతాల్లో ఆర్ అండ్ ఆర్ కాలనీలు నిర్మించి వారికి పునరావాసం కల్పించాం. అలా పునరావాసంగా నిర్మించిన బొల్లింకల పాలెం, మరడపాలెం గ్రామాలను చూస్తే... ఎంత పక్కగా ఆర్ అండ్ ఆర్ అందించామో అర్థం అవుతుంది. ఇవన్నీ వైయస్.జగన్ ప్రభుత్వ హయాంలో చేస్తే.. మీరు క్లెయిమ్ చేసుకోవడానికి మీకు ఏం హక్కు ఉంది? ఎయిర్ పోర్టు నిర్మాణానికి అవసరమైన 2203 ఎకరాలను నిర్మాణ సంస్థకు అప్పగించిన తర్వాత ఆ సంస్థ పెట్టుబడి తప్ప రాష్ట్ర ప్రభుత్వం రూపాయి పెట్టుబడి పెట్టాల్సిన పనిలేదు. మొత్తం ప్రాజెక్టులో ప్రభుత్వం పాత్ర కేవలం 2203 ఎకరాల భూమే ప్రభుత్వ ఈక్విటీగా ఉంటుంది. మా హయాంలో అన్ని అనుమతులు వచ్చి, కాంట్రాక్ట్ కు పనులు అప్పగించిన నాటి నుంచి పనులు నిర్విరామంగా జరుగుతున్నాయి. అది నిరంతరాయంగా పని జరుగుతుంటే అదేదో మీ ఘనతలా చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. అమరావతిలో కొత్తగా ఎయిర్ పోర్టు, రైల్వే స్టేషన్ నిర్మిస్తామంటున్నారు. ఇంకా వింటే పోర్టు కూడా కడతామని చెబుతారు అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య పాల్గొన్నారు

## ఆరో వార్డ్ పరిధిలోని పలు ప్రాంతాల్లో.. తాగునీటి సరఫరాకు అంతరాయం


### జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు సుధాకర్

**విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త:**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మధురవాడ జోన్, ఆరో వార్డు పరిధిలోని పలు ప్రాంతాలలో నేడు తాగునీటి కు అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ మంచినీటి సరఫరా మెయింటెనెన్స్ విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. జీవీఎంసీ మధురవాడ జోన్ 6 వ వార్డు పరిధిలోని సాయిరాం కాలనీ కొండవాలు ప్రాంతంలో ఉన్న 600కెఎల్ జి ఎల్ ఎస్ఆర్ నుండి సరఫరా అవుతున్న తాగునీరు ట్యాంకు యొక్క పాత పైపులైన్ను తీసి కొత్తగా పైప్ లైన్ ఇంటర్ కనెక్షన్ చేయుట జరుగుచున్నందున కొమ్మాది పంపింగ్ హౌస్ నందు సరఫరా చేయు తాగునీటికు మంగళవారం అంతరాయం ఏర్పడుతుందన్నారు. పైపులైన్లు మార్పు చేయునున్నందున దిగువ తెలుపబడిన ప్రాంతాలలో తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. తాగునీటికి అంతరాయం ఏర్పడు ప్రాంతాలు: కొమ్మాది విలేజ్, బక్కన్న పాలెం, రేవళ్లపాలెం, రిక్షా కాలనీ, వైభవ్ నగర్, పీఎం పాలెం, 1, 2, 3, ఎం1 హౌసింగ్ కాలనీ, అమరావతి కాలనీ తదితర ప్రాంతాలలో తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని కార్య నిర్వాహక ఇంజినీరు తెలియజేశారు. ప్రజలకు తాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ జి.వి.ఎం.సికి నగర ప్రజలు సహకరించవలసినదిగా కమిషనరు తరఫున కోరడమైనదని తెలిపారు. అత్యవసరమైన ప్రదేశములలో, నీటి ట్యాంకర్లు ద్వారా నీటిసరఫరా చేయడం జరుగును , నీటి ట్యాంకరు ద్వారా నీరు కావలసిన వారు ప్రజలు సహాయక ఇంజనీర్లు 7729995960, 8297652049 ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్య నిర్వాహక ఇంజనీరు తెలియజేశారు.

## భూ సమస్యల పరిష్కారంలో దళారుల ప్రమేయం సరికాదు

### అధికారిక కార్యకలాపాల్లో ఇతరుల జోక్యాన్ని సహించేది లేదు -రెవెన్యూ క్లినిక్‌లో



**అధికారులనుద్దేశించి జిల్లా కలెక్టర్ వ్యాఖ్యలు**

**విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త:**

భూ సమస్యల పరిష్కారంలో దళారుల ప్రమేయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించ బోదని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ హెచ్చరించారు. దళారులు లేదా రాజకీయ నాయకులు వెంటబెట్టుకొని అర్జీలు రిజిస్టర్ చేస్తామని రెవెన్యూ అధికారులు లేదా సిబ్బంది చెబితే కఠిన చర్యలు తీసుకోక తప్పదని, పరిస్థితి చేయిదాటితే సస్పెండ్ కూడా చేస్తానని నొక్కి చెప్పారు. కలెక్టరేట్ వీసీ హాలులో సోమవారం నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌లో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్‌తో కలిసి పాల్గొన్న ఆయన తహశీల్దార్లు, డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారులకు కీలక ఆదేశాలు, సూచనలు చేశారు. భూములకు సంబంధించి రెవెన్యూ క్లినిక్‌కు వస్తున్న సమస్యలను వీలైనంతవరకు త్వరితగతిన పరిష్కరించాలని నిర్దేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిప్పుకూడదని, ఉద్దేశపూరకంగా ఎటు వంటి జాప్యం చేయరాదన్నారు. దళారులు, రాజకీయ నాయకులు చెప్పిన వారి నుంచే అర్జీలు తీసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయని, ఇది సరైన విధానం కాదని, ఏ స్థాయి వ్యక్తి కార్యాలయానికి వచ్చినా సహృదయంతో స్పందించాలని, వినతులు తీసుకోవాలన్నారు. పూర్తిస్థాయిలో పరిశీలన చేసి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. డిజిటల్ అసిస్టెంట్లు డాక్యుమెంట్లు లేవని చెప్పి అర్జీలను తిరస్కరించవద్దని, కనీస నెంబర్ ఉన్నా తప్పనిసరిగా అర్జీ స్వీకరించి రిజిస్టర్ చేయాలని ఆదేశించారు. సర్వే, 22ఎ జాబితా నుంచి తొలగింపు, భూముల క్రమబద్దీకరణ, మ్యుటేషన్ తదితర అంశాలకు సంబంధించి 137 వినతులను రెవెన్యూ క్లినిక్‌లో ప్రజలు సమర్పించారు. సాధారణ పీజీఆర్ఎస్‌కు 207 వినతులుసోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సాధారణ పీజీఆర్ఎస్‌లో వివిధ సమస్యలపై ప్రజలు 207 వినతులు సమర్పించారు. వాటిలో జీవీఎంసీకి సంబంధించి 90, పోలీస్ విభాగానికి చెందినవి 21, ఇతర శాఖలకు చెందినవి 96 ఉన్నాయి. జిల్లా కలెక్టర్‌తో పాటు, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి శేష శైలజ, జీవీఎంసీ ఏడీసీ సత్యవేణి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అన్ని విభాగాల జిల్లాస్థాయి అధికారులు పీజీఆర్ఎస్ లో పాల్గొని సంబంధిత వినతులను తీసుకొని పరిష్కార చర్యలు చేపట్టారు.

## గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజుతో సీఎం చంద్రబాబునాయుడు భేటీ



**విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త:**

గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్రానికి వచ్చిన అశోక్ గజపతి రాజును తన అధికారిక నివాసానికి ముఖ్యమంత్రి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. వీరిద్దరూ వివిధ అంశాలపై చర్చించుకున్నారు. భోగాపురంలో నిర్మించే జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యు సిటీకి భూమిని ఇచ్చినందుకు అశోక్ గజపతిరాజు కు ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తరాంధ్ర రీజియన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఇందుకు సంబంధించి ప్రణాళికలు రూపొందించినట్టు సీఎం వివరించారు.

## విశాఖలో ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్‌కు ఘన సన్మానం

9వ పేజీ తరువాయి

వైద్యులు జమాల్ హాజరయ్యారు. కార్యక్రమ వేదికపై అతిరథ మహారథులు జమాల్ ఖాన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జమాల్ ఖాన్ మాట్లాడుతూ, విజ్ఞానం వికాసం ద్వారానే భారతదేశ భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని, నేటి యువతరమే దేశానికి భవిష్యత్తు అని, యువత సన్మార్గం వైపు నడిచి మేధావులను ఆదర్శంగా తీసుకుని భారతదేశాన్ని ప్రపంచ స్థాయిలో కీర్తి పతాకం ఎగరవేయాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. విశాఖపట్నంలో మై భారత్ విశాఖపట్నం పేరుతో ఏర్పాటైన ఈ కార్యక్రమానికి చత్తీస్గఢ్, జార్ఖండ్, ఒరిస్సా రాష్ట్రాల నుండి క్రీడా అభిమానులు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు. వారిని ఉద్దేశించి జమాల్ ఖాన్ మాట్లాడుతూ యువకులు దేశానికి వెన్నెముకగా ఉంటారని, యువశక్తి దేశానికి దిశ నిర్దేశంగా ఉండాలని, దేశ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి, దేశ పురోభివృద్ధి, ప్రపంచ దేశాల్లో గుర్తింపు రావాలన్న అది యువశక్తి పైనే ఆధారపడి ఉంటుందని, దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలను అయన గుర్తు చేశారు. ప్రతి ఒక్క యువకుడు శారీరక దారుఢ్యం కలిగి ఉండాలని, క్రమశిక్షణ, దేశభక్తి మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలన్నారు. నేడు దేశవ్యాప్తంగా ప్రజలను కలవర పెడుతున్న భయంకర వ్యాధులు వాటి నుండి జాగ్రత్తలు పాటించాలని ఆహార అలవాట్లను ఆరోగ్యానికి మేలు చేకూరేలా చేసుకోవాలని అప్పుడే మంచి ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు కూడా సిద్ధిస్తుందని, ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నేటి ఆధునిక యుగం లో యువత అన్ని రకాల రంగాలలో రాణిస్తుందని, ప్రపంచ దేశాలకు తీసిపోని విధంగా భరత్ ఎదగాలని, భారతీయుడుగా పుట్టి దేశ విదేశాల్లో సాంకేతికా రంగంలో మనవాళ్ళు దూసుకుపోతున్నారని అన్నారు. విజ్ఞానం, వికాసమే, ఆరోగ్యం భారత దేశ భవితవ్యం అని, విజ్ఞానంతో పాటు వికాసమే భారత దేశ సౌభాగ్యత్వానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరు గెలుపుని స్ఫూర్తిగా తీసుకొని దేశ భవిష్యత్తును ప్రపంచ నలుమూలలకు చాటి చెప్పాలన్నారు. మేధావులు, విద్యావంతులు, గొప్ప సైంటిస్టులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని, యువత దృష్టి తన ఎదుగుదలతో పాటు దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకుని వచ్చేలా ఆలోచనలు ఉండాలని, ఒక్క ఆలోచన 100 మందిని కదిలించేలా ఉండాలన్నారు. భారతదేశంలో విద్యావంతులు, మేధావులకు కరువు లేదని వారే మనకి ఆదర్శమని వారు చూపిన మార్గంలో నడిచినట్లయితే విజయం సిద్ధిస్తుందన్నారు. అనంతరం పలువురిని శాలువాలు మెమొంటోళ్లు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అండర్ సెక్రెటరీ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జీ మహేశ్వర రావు డిప్యూటీ డైరెక్టర్ మై భారత విశాఖపట్నం మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ సెక్షన్ ఆఫీసర్ నాగేశ్వరరావు స్కూల్ ఆఫ్ జర్నలిజం న్యూఢిల్లీ నుండి ప్రశాంత్ పాల్గొన్నారు.


## వివాదాలకు తావులేకుండా..

**అనకాపల్లి (కొత్తూరు), జనవరి 5, ప్రభాతవార్త**

అనకాపల్లి మండలం కొత్తూరులో నూతనంగా నిర్మించిన అనకాపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయా భవనాన్ని సోమవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర ఎక్సయిజ్, భూగర్భ గనులు శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర హోం శాఖ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత,జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, అనకాపల్లి ఎమ్మెల్యే కొణాతల రామకృష్ణ లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఉదయం నుండి అనకాపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. 18 నెలల్లో రెవెన్యూలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామన్నారు, అవన్నీ క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత అధికారులదేనన్నారు. పేద ప్రజల కాంక్షను కాపాడాలని వంశపారపర్య ఆస్తుల రిజిస్ట్రేషన్ ను తక్కువ ధర కేటాయించామన్నారు. గత ప్రభుత్వం ప్రజల నుండి భూమిని లాక్కోవడం తప్ప మంచి చేసిందేలేదన్నారు, గత ప్రభుత్వం చేపట్టిన ల్యాండ్ టైటిల్ ఆక్ట్ ను రద్దు చేశామన్నారు. నూతన సంస్కరణలతో ఎటువంటి వివాదాలకు తావులేకుండా చాలా పగడ్బందీగా రీ సర్వే 2.0 ను తీసుకువచ్చామన్నారు. ఈ సర్వే చేపడుతున్న గ్రామాల్లో గ్రామ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించేలా చర్యలు చేపడుతున్నామన్నారు, రీసర్వే అనంతరం అతివేగంగా లబ్ధిదారుడు ఇంటికే పాస్ పుస్తకాలు అధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రాన్ని అగ్రస్థానానికి తీసుకువెళ్లడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అనేక కొత్త సంస్కరణలు చేపడుతున్నారన్నారు. ఉత్తరాంధ్ర ముఖద్వారం అనకాపల్లి జిల్లా కు అనేక పరిశ్రమలు రానున్న నేపథ్యంలో జిల్లా అద్భుతంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడే రాష్ట్రంలో ఒక అద్భుతమైన విమానాశ్రయం ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంకల్పించారన్నారు, అప్పుడే భోగాపురం నిర్మాణానికి శంకుస్థాపన చేసాం అన్నారు, అప్పటి ప్రభుత్వం ఎయిర్ పోర్టును ఆపడానికి కోర్టులో కేసులు వేయించాడు, భూములు ఇవ్వకుండా ఆపడానికి అక్కడ ప్రజలను రెచ్చగొట్టే చర్యలు చేపట్టారన్నారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 18 నెలల్లోనే 90 శాతం పనులు పూర్తి చేశామన్నారు. విశాఖ సమ్మిట్‌లో వచ్చిన పెట్టుబడులు 2028 కల్లా ఇంప్లిమెంటేషన్ జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కూటమి పార్టీ నేతలు అంతా సమిష్టిగా కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.అనంతరం ఆర్డీఓ కార్యాలయానికి ఆనుకొని ఉన్న కోత్తురు గ్రామ పంచాయితీ పరిధిలోని డంపింగ్ యార్డ్‌గా ఉన్న స్థలాన్ని లారస్ కంపెనీ వారి సహారకారంతో కార్పొరేట్ సామజిక బాధ్యత నిధుల (సిఎస్ఆర్)తో సుమారు 2.5 కోట్లతో నిర్మించిన వాకింగ్ ట్రక్ ప్రారంభించరు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం వద్ద పంచాయతీ రాజ్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అనకాపల్లి మండలానికి చెందిన స్వచ్ఛ రాధాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యన్నారాయణ రావు, అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, అనకాపల్లి డి.ఎస్పీ శ్రావణి, జిల్లా పంచాయతీ అధికారి సందీప్, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మెన్లు పీలా గోవిందా సత్యనారాయణ, బత్తుల తతీయ్య బాబు, కుమార్, డీసీ ఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, రెవిన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## గీతా కులాల ఐక్యతతోనే సమగ్రాభివృద్ధి

### త్వరలో విశాఖలోనే గర్జన సకార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త**

గీత కులాల ఐక్యతతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఘనంగా చాటిచెప్పిన విశాఖ సంఘ సభ్యులను కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ అభినందించారు. ముడసరిలోవ పార్కులో ఆదివారం సుమారు 40 వేల మందితో గీత కులాల వనభోజన సమారాధన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన గీత కులాల ఐక్యవేదిక సభ్యులను ఆయన సోమవారం ఎంవిపి కాలనీలోని ఒక కళ్యాణ మండపంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ గీత కులాలకు తగిన రాజకీయ, సామాజిక ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గీత కులాలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, అయితే గతంలో అనేక సందర్భాల్లో నిరక్ష్యాన్లికి గురయ్యాయని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం గీతా కులాల సంక్షేమాన్ని ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకుని పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కార్మిక శాఖ పరిధిలో గీతా కులాలకు సంబంధించిన ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రత మరింత విస్తరించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనలో గీతా కులాలకు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. విశాఖలో వనభోజన సమారాధన కార్యక్రమం గీత కులాల ఐక్యతను చాటేలా విజయవంతంగా సాగిందని, ఈ విజయాన్ని భవిష్యత్తులో మరింత బలంగా మలచుకోవాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. త్వరలో విశాఖలోనే గీత కులాల గర్జన సభ నిర్వహించాలని పిలుపునిచ్చారు. అందుకు తగ్గట్లుగా శెట్టిబలిజ, గౌడ, శ్రీసయన,యాత, ఈడిగగీత కులాలన్నీ సంఘటితంగా కార్యక్రమాన్ని నిర్వహించి సంఘీయుల బలాన్ని చాటాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో గీత కులాల ఐక్యవేదిక రథసారథులు అప్పారి గిరిబాబు సంపంగి శ్రీనివాస్,ఐక్య వేదిక కార్యవర్గ సభ్యులు పిల్లి జయరాం, పిల్లి నూకరాజు, రేఖల కృష్ణ గౌడ్,కొప్పిశెట్టి కనక శేఖర్, కేసుబోయిన త్రినాధ్, అప్పారి శ్రీవిద్య, కొల్లి సింహాచలం, కట్టా మల్లేశ్వరరావు,గొడ్డి కన్నారావు, రాయుడు శివరామకృష్ణ, కడలి సుబ్బారావు, దొమ్మేటి అప్పారావు, యల్లమిల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రప్పన్నను దర్శించుకున్న క్రికెట్ ప్రముఖులు, రిఫరీలు

**సింహాచలం, జనవరి 5, ప్రభాతవార్త**

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన సింహాచల క్షేత్రంలో వెలసిన శ్రీ వరాహ లక్ష్మీ ృ నరసింహ స్వామి వారిని సోమవారం క్రికెట్ రంగానికి చెందిన ప్రముఖులు, మహిళా క్రికెటర్లు దర్శించుకున్నారు. మహిళా క్రికెట్ రంగంలో రాణిస్తున్న వి. కృతిక, నియతి లోకూర్‌లతో పాటు, ప్రముఖ క్రికెట్ రిఫరీలు, అధికారులు అయిన శివ శుక్లా, చేతన్ శర్మ, సుబ్రత దాస్, అభిషేక్ తోమర్, రాకేష్ కుమార్ లు స్వామి వారి దర్శనం చేసుకున్నారు. దేవస్థానానికి చేరుకున్న ఆలయ మర్యాదల ప్రకారం సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరావు పర్యవేక్షణ అధికారి కె.వెంకటేశ్వరరావు,అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం పలికారు. దేవస్థానం అధికారులు స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా పుణ్యక్షేత్రమైన సింహాచలంలో అప్పన్న స్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని, ఇక్కడి ప్రశాంతమైన వాతావరణం, ఆధ్యాత్మికత ఎంతో మనశ్శాంతిని ఇచ్చాయనిఖిఖి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. క్రీడారంగంలో మరింత రాణించేలా స్వామి వారి దీవెనలు లభించాలని ప్రార్థించినట్లు వారు తెలిపారు.



## ప్రాజెక్టుల క్రెడిట్ తీసుకోవాలని ప్రయత్నించడం దిగజారుడు తనమే

9వ పేజీ తరువాయి

చెప్పారు. అప్పుడు విజయనగరం జిల్లా ఇంచార్జ్ మంత్రిగా భూసేకరణను తానే పర్యవేక్షించానన్నారు. విశాఖ ఎయిర్ పోర్టు మధ్యాహ్నం వేళల్లో ఈగలు తోలుతుంటే, భోగాపురం ఎయిర్ పోర్టు ఎందుకని ప్రశ్నించిన జగన్, అధికారంలోకి వస్తే భూములు వెనక్కి ఇస్తామని రైతులను తప్పుదోవ పట్టించారని తెలియజేశారు. భోగాపురం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, సర్పంచ్ ఉప్పాడ శివారెడ్డి, కాకర్లపూడి శ్రీనివాసరాజు, దాట్ల శ్రీదేవి తదితరులు వేసిన కేసుల కారణంగానే ఎయిర్ పోర్టు పనుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకుందన్నారు. చంద్రబాబు బినామీ జీఎంఆర్ అంటూ తీవ్ర ఆరోపణలు చేసి ఏ విధంగా భోగాపురం ఎయిర్ పోర్టు క్రెడిట్ తీసుకుంటారని గంటా నిలదీశారు. అదానీ డేటా సెంటర్ కు 2019 ఫిబ్రవరిలో సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారని అప్పటి ఫోటోలను చూపించారు. వైసీపీ హయంలో ఒక్క ప్రజోపయోగ ప్రాజెక్టు చేపట్టని జగన్మోహన్ రెడ్డి.. టీడీపీ తీసుకువచ్చిన ప్రాజెక్టులను తన ఖాతాలో వేసుకోవడానికి ప్రయత్నించి అభాసుపాలవుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రచారం పిచ్చి పీక్స్‌లోకి వెళ్లి పట్టాదార్ పాస్ పుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి తన ఫోటోలు వేసుకున్నారని విమర్శిస్తూ.. రాజముద్రతో కూటమి ప్రభుత్వం జారీ చేసిన పాస్ పుస్తకాలతో పోల్చి చూపించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, లొడగల అప్పారావు, మొల్లి లక్ష్మణరావు, శాఖారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విశాఖ పోర్ట్ అథారిటీను సందర్శించిన ..

9వ పేజీ తరువాయి

సంబంధించిన సమగ్ర కార్యకలాపాలు, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చేపడుతున్న వివిధ వ్యూహాత్మక కార్యక్ర మాలను సభ్యులకు వివరించారు. పర్యటనలో భాగంగా, పోర్ట్ మౌలిక సదుపాయాలు, సరుకు నిర్వహణ సామర్థం, ఆధునీకరణ, యాంత్రీకరణ కార్యక్రమాలు, కవర్డ్ నిల్వ సదుపాయాలు, సౌర విద్యుత్ ప్రాజెక్టులు, పరిశ్రమల అవసరాల కోసం మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ) ద్వారా నీటి పునర్వినియోగం వంటి అంశాలపై కమిటీకి అవగాహన కల్పించారు. అదేవిధంగా, విశాఖపట్నం పోర్ట్ ద్వారా దిగుమతి–ఎగుమతి కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ఉన్న పెట్టుబడి అవకాశాలు మరియు సాధ్యమైన మార్గాలపై పోర్ట్ బృందం సభ్యులకు వివరించింది. పోర్ట్‌లో జరుగుతున్న కార్యకలాపాల పట్ల గౌరవ పార్లమెంటరీ బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ పర్యటనకు సంబంధించిన వివరాలను డి.రమణమూర్తి, ఎఫ్ఏ అండ్ సీఏఓ, కార్యదర్శి (స్టాట్యుటరీ), విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, మీడియాకు తెలిపారు.

## పేటలో మంత్రులకు ఘన స్వాగతం..

**నక్కపల్లి/ ఎస్.రాయవరం,జనవరి 5, ప్రభాతవార్త**

పాయకరావుపేట నియోజకవర్గం మండలం అడ్డు రోడ్డు నక్కపల్లి మండలాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పాల్గొని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో నియోజకవర్గానికి వచ్చిన రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి ఎంపీ రైల్వే బోర్డు చైర్మన్ సీఎం రమేష్ కార్యకర్తలు అధికారులు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అడ్డరోడ్డు జంక్షన్ వద్ద మండల పార్టీ అధ్యక్షులు అబద్ధం పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ నాయకులు నాయకత్వంలో గజమాలతో స్వాగతం పలికారు. వేలాదిమంది కార్యకర్తలు ఎన్డీఏ కూటమి నాయకులు మంత్రులకు ఘన స్వాగతం పలికారు. గజమాలలు, పూలమాలలతో నేతలు ఆహ్వానించగా, వేలాది మంది మహిళలు అడుగడుగునా పూల వర్షం కురిపించారు. అడ్డరోడ్డులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంతో పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అడ్డరోడ్డు రూపురేఖలు మారనున్న నేపథ్యంలో జేజేలు పలికారు. అనంతరం మంత్రులు, అనకాపల్లి ఎంపీ అడ్డరోడ్డు రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించారు.

### కస్తూర్బా గాంధీ బాలిక టైప్ ఫోర్ విద్యాలయం హాస్టల్ ప్రారంభం..

రూ.3 కోట్ల 44 లక్షల వ్యయంతో ఆర్ఎంఎస్ఏ నిధులు ద్వారా నిర్మించిన నక్కపల్లి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం టైప్4 హాస్టల్‌ను మంత్రులు అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ప్రారంభించారు. విద్యార్థులు, జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు ఉప విద్యాశాఖ అధికారి జి.అప్పారావులతోపాటు ఉపాధ్యాయులు మంత్రులకు ఘన స్వాగతం పలికారు. హాస్టల్‌లోని వివిధ గదులను పరిశీలించిన మంత్రులు, ఎంపీ సీఎం రమేష్ విద్యార్థులతో కలిసి థింసా నృత్యంలో పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

### గ్రామ సచివాలయం ప్రారంభం - బైక్ ర్యాలీ..

అనంతరం ఎన్ఆర్జీఎస్ నిధులు రూ.35 లక్షలతో నిర్మించిన మండలంలోని ఉపమాక గ్రామ సచివాలయాన్ని మంత్రులు ప్రారంభించారు. సచివాలయం ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రులు ఎంపీలకు పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, సర్పంచ్ ప్రగడ వీరబాబు, ఎంపీడీవో బి.చైతన్య, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు, కార్యదర్శి జయప్రకాష్ లతోపాటు పలువురు ఘనంగా స్వాగతం పలికారు. ఉపమాక ఆర్చ్ నుంచి నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పుశెట్టి వెంకటేష్ నాయకత్వంలో పలువు పార్టీ నాయకులు నిర్వహించిన బైక్ ర్యాలీలో హోం మంత్రి అనిత, రెవిన్యూ మంత్రి అనగాన సత్యప్రసాద్, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ సీఎం రమేష్‌లు స్వయంగా బైకులు నడిపారు. ఈ ర్యాలీలో నాయకులు, యువకులు భారీగా పాల్గొన్నారు. హైస్కూల్ వద్దకు చేరుకున్న ర్యాలీ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వం లో పార్టీ శ్రేణులు గజమాలతో స్వాగతం పలికారు.

### పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ..

నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. అర్హులకి రాజ ముద్రలతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు ఆర్డీవో వివి రమణ సారధ్యంలో తాసిల్దార్ ఆర్.నరసింహమూర్తి ఆధ్వర్యంలో రెవిన్యూ మంత్రి అనగాన సత్య ప్రసాద్ హోంమంత్రి వంగలపూడి అనిత జిల్లా ఇంచార్జ్ మంత్రి ఒళ్ళు రవీంద్ర, ఎంపీ సీఎం రమేష్‌ల చేతుల మీదుగా అందచేశారు. హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ గతంలో రైతులు రెవెన్యూ సమస్యలతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూశాఖ ముందుకు వచ్చిందని చెప్పారు. వంద అర్జీల్లో 80 భూ సమస్యలేనని తెలిపారు.గత ప్రభుత్వంలో పాస్ పుస్తకాలపై మాజీ సీఎం ఫోటో వేసి, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను ఇప్పుడు అందిస్తున్నామని తెలిపారు. ఈ పాస్ పుస్తకాలపై క్యూఆర్ కోడ్ ఉండటంతో ఎలాంటి మోసా లకు అవకాశం ఉండదన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుం దని, స్టీల్‌ప్లాంట్, బల్క్ డ్రగ్, బొమ్మల పరిశ్రమలు రానున్నాయని చెప్పారు. ఈ సంవత్సరాన్ని రెవెన్యూ ప్రక్షాళన సంవత్సరంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అడ్డరోడ్డు జంక్షన్‌లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సిఎస్ఆర్ నిధులతో 2,600 సైకిళ్లు అందిస్తున్నామని చెప్పారు. ఎవరూ చదువులు మధ్యలో ఆపకూడదని, ఉన్నతంగా చదువుకొని మహోన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో 2600 మంది విద్యార్థులకు మంత్రులు చేతుల మీదుగా విద్యార్థులు ఆశీర్వదించి సైకిల్ పంపిణీ చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు నాయుడు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, రాష్ట్ర నాటక పరిషత్ డైరెక్టర్ విలియం కేరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్య నారాయణ, మాజీ జిల్లా గ్రంథాల సమస్య చైర్మన్ తోట నగేష్, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, చించెలపు పద్దు, నియోజవర్గ మహిళా నాయకురాలు రామాకుమారి, జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గడ్డం బుజ్జి, కూటమి నాయకులు వినోద్ రాజు, పోలినాటి నానాజీ, కోసూరు శ్రీనివాసరావు, మీగడ సత్యనారాయణమూర్తి, కర్రి వెంకట సత్యనారాయణ(కేవీ), అడ్డూరి లోవరాజు, దార్ల కృష్ణ, వెలగా శ్రీనివాసరావు,యాల వరహాలు ,డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, కురంం దాసు నూకరాజు, అయినంపూడి అప్పలరాజు, వైబోయిన వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## భోగాపురం ఎయిర్ పోర్టు కర్త, కర్మ, క్రియ అంతా టీడీపీనే..

**విశాఖపట్నం, జనవరి 5 ప్రభాతవార్త**

భోగాపురం విమానాశ్రయంకి బీజం వేసింది తెలుగుదేశం పార్టీయే అని, ఆనాడు చంద్రబాబు నాయుడు విశాఖపట్నంకి ఇంటర్నేషనల్ విమానాశ్రయం తీసుకు వస్తున్నారంటే వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి అనేక ఆరోపణలు చేశారని విశాఖ టిడిపి అధ్యక్షులు చోడే పట్టాభిరామ్ తెలిపారు. సోమవారం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జీలు తగ్గించి రాష్ట్ర ప్రజలకు తమ ముఖ్యమంత్రి శుభవార్త చెప్పారన్నారు. చంద్రబాబు నాయుడు ఎప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచే దిశగా ఆలోచనలు చేయరని నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నారని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం హయాంలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని 2019 ముందు తమ ప్రభుత్వం మిగులు విద్యుత్‌తో గత ప్రభుత్వానికి అప్పగించారని తెలిపారు. విద్యుత్ చార్జీలపై 13 పైసలు తగ్గించినట్లు చెప్పారు. సోలార్ విద్యుత్ కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని ఎస్సీ ఎస్టీ బీసీలకు సబ్సిడీ కూడా అందిస్తున్నట్లు అన్నారు. భోగాపురం లో ఏర్పాటు కట్టేందుకు గతంలో టిడిపి ప్రభుత్వం ఈ అధికారంలో ఉన్నప్పుడు ఎయిర్పోర్ట్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేశారని భూమిని కూడా అప్పుడే అక్వేర్ చేశారని ఆయన తెలిపారు. అయితే అప్పట్లోనే జగన్మోహన్ రెడ్డి ఎయిర్పోర్టు ఇక్కడ ఎందుకని విశాఖపట్నంకి ఇప్పటికే ఒక విమానాశ్రయం ఉండడం దాని పక్కనే ప్రభుత్వ భూమి ఇస్తే సరిపోతుందని ఆయన చెప్పినట్లు తెలిపారు. అక్కడ ప్రజలకు కూడా తమ ప్రభుత్వం వచ్చాక విమానాశ్రయాన్ని ఆపి భూమి తిరిగి ఇచ్చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చాలాకాలం వరకు ఈ విమానాశ్రయంపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా టిడిపి కాంట్రాక్ట్ ఇచ్చిన జిఎంఆర్‌ని తీసి మరొక వేరే కాంట్రాక్టు ఇవ్వడానికి ప్రయత్నం చేశారని కానీ కొన్ని కారణాలవల్ల జిఎంఆర్కే ఇచ్చి తిరిగి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారని ఆయన తెలిపారు. అప్పటికే చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారన్నారు. వైసిపి హయాంలో తూతు మంత్రంగా మాత్రమే పనులు నిర్వహించారని. తిరిగి తమ ప్రభుత్వం హయాంలో ఈ విమానాశ్రయం రూపుదిద్దుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతం రాజు సుధాకర్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ, మీడియా కోఆర్డినేటర్ పోతన రెడ్డి, కార్పొరేటర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## మంత్రులు ,ఎంపీని సత్కరించిన ఆర్డీవో "వివి రమణ"

**నక్కపల్లి /ఎస్. రాయవరం, ప్రభాతవార్త**

నూతన ఆర్డీవో కార్యాలయాల ఏర్పాటులో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గం ఎస్ రాయవరం మండలం అడ్డ రోడ్డు కేంద్రంగా ఏర్పడిన నూతన రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ప్రారంభించేందుకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు కేంద్ర రైల్వే బోర్డు చైర్మన్ సీఎం రమేష్ లను ఆర్డీవో వివి రమణ జ్ఞాపికను అందజేసి





సత్కరించారు. ఆయనతోపాటు తాసిల్దార్లు ఆర్. నరసింహమూర్తి, రామచంద్ర రావు, మహేష్, డిప్యూటీ తాసిల్దారులు నీరజ, జి వి ఎస్ నారాయణరావు తదితరులు ఉన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ చేసిన ఎంపీపీ రాజాన శేషు..

**ఎలమంచిలి జనవరి 5, ప్రభాతవార్త**



మండలంలోని లైన్ కొత్తూరు గ్రామంలో వికాసిత్ భారత్ జి రాంజీ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన శేషు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు యూరియా పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ రాజాన శేషు మాట్లాడుతూ గ్రామీణ వికాసిత్ భారత్ జి రాంజీ పథకాన్ని వంద రోజుల నుండి 125 రోజులు పెంచడానికి స్వాగతిస్తూ గ్రామీణ ప్రాంతంలో ఉపాధి కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. రైతులకు అన్ని విధాలుగా అండదండలుగా ఉండే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మండలంలోని యూరియా కొరత లేకుండా రైతులకు సకాలంలో యూరియా అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, గ్రామ సెక్రెటరీ, ఏపీవో, జనసేన నాయకులు లాలం సోమనాయుడు, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు, కూటమి నాయకులు ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## రబీ పంట కాలములలో అపరాలు నువ్వులు

**ఎలమంచిలి, జనవరి 5, ప్రభాతవార్త**



జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో మండలం లోని కొక్కిరాపల్లి గ్రామంలో రైతులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అభ్యుదయ రైతులకు జిల్లా వనరుల కేంద్రం నుండి పత్రాలను అందజేశారు. రబీ పంట కాలములో అపరాలు నువ్వులు పోడిపంటమీద అధిక దిగుబడులు సాధించుకోవడానికి మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో జిల్లా వనరుల కేంద్రం నుండి వ్యవసాయ అధికారి విజేత, వ్యవసాయ పరిశోధన స్థానం కొక్కిరాపల్లి ప్రధాన శాస్త్రవేత్త కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొజర్ రైతులలో అధిక దిగుబడులు సాధించుటకు విత్తనం ఎంపిక నుండి యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. వ్యవసాయ అధికారి మోహనరావు మాట్లాడుతూ రబీ పంట కాలములో రబీ పంటలకు అనుకరించి పంటలకు ఉద్యానవన పంటలకు అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉంది అని, రైతు సేవా కేంద్రం షేకిలపాలెం, కృష్ణాపురం, బయ్యవరం, లైన్ కొత్తూరు కేంద్రాలలో 42 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, రైతులు వ్యవసాయ ఉద్యాన సహాయకులు దీపిక పాల్గొన్నారు.

## చోరీ కేసును ఒక్క రోజులో చేదించిన పోలీసులు


**యస్ రాయవరం ప్రభాతవార్త**



మండలంలోని తిమ్మాపురం చర్చిలో జరిగిన చోరీ కేసును ఒక్క రోజులో ఛేదించినట్లు డి.ఎస్.పి. పి.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం అడ్డ రోడ్డు సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి చోరీ కేసు వివరాలను తెలిపారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన చర్చిలో జనవరి 1వ తేదీ మ్యూజిక్ వస్తువులను చోరీ చేసినట్లు ఆయన తెలిపారు. చర్చి పాస్టర్ బోదిపాటి కిరణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి. చోరీకి పాల్పడిన చలం శెట్టి దుర్గాప్రసాద్ అను వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పి తెలిపారు.ఆయన వద్ద నుండి పియానో మ్యూజిక్ మిక్సర్ స్వాధీనం చేసుకునే ఆయనపై ఇప్పటికే పలు కేసులు ఉండడంతో రౌడీషీట్ తెరవనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ ఎల్ రామకృష్ణ ఎస్ ఐ విఘ్నేశ్వరరావు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి ఉపాధి పథకం అనుబంధంపై గ్రామసభల్లో తీర్మానాలు

**గొలుగొండ జనవరి 5 ప్రభాతవార్త**



వికసిత్ భారత్ జి రామ్ జి ఉపాధి పథకం లో నూతన సవరణ ద్వారా అమలు చేస్తున్న ఉపాధి పనుల్లో వ్యవసాయనికి 60 శాతం అనుసంధానం చేస్తున్నట్లు కొత్త విధానంలో పొందుపరిచారని ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు అన్నారు. ఎం జి ఎస్ జి ఎస్ పథకానికి పేరు మార్పు చేస్తూ వికసిత్ భారత్ జి రామ్ జి పథకంగా పేరు మార్పు చెందిందని తెలిపారు. గొలుగొండ గ్రామసభలో ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో మండలంలో 27 గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు ఉపాధి పనులు గుర్తింపు నూతన పథకం అమలు పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఇకపై ప్రాధాన్యత కలిగిన పనులకే ఈ పథకం ప్రాముఖ్యత కల్పిస్తుంది అన్నారు. 27 గ్రామపంచాయతీలో ఆయా సర్పంచ్ల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఉపాధి పథకం పేరు మార్పు గురించి తెలియజేస్తూ.. నూతన యాడాదిలో చేపట్టే పనులు వాటి వివరాలను నమోదు చేయించారు. ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు 11 యొక్క ముఖ్య ఉద్దేశాన్ని చదివి వినిపించారు. అలాగే ఈ గ్రామ సభలోనే స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాన్ని కూడా తెలియజేశారు. పప్పు శెట్టిపాలెంలో గత ఏడాది నిర్వహించిన సామాజిక తనిఖీ లో నమోదైన వివరాలను తెలియజేశారు. వ్యవసాయానికి అనుసంధానం చేస్తూ గ్రామ పంచాయతీల నుండి పూర్తిస్థాయి తీర్మానాలు నమోదైతే చట్ట సవరణ చేసి అనుసంధానం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ సభల్లో టిడిపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు అడిగారు అప్పలనాయుడు, మండల పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు గండేపల్లి రాము, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్, మేజర్ పంచాయతీలో సర్పంచ్ లోచల సుజాత, గొలుగొండ లో కసిపల్లి అప్పారావు, పాత కృష్ణా దేవి పేటలో పందిరి సత్యం నాయుడు, చోద్యంలో ఆడపురెడ్డి గోపాలక తదితరులు పాల్గొన్నారు.

### 25 లక్షలు ఉద్యోగాలు కల్పన లక్ష్యంతో

# 26 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు







**నక్కపల్లి ప్రభాతవార్త**

రాష్ట్రంలో 25 లక్షలు ఉద్యోగాలు కల్పన లక్ష్యంతో 26 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులతో పరిశ్రమలు స్థాపించనున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో మంత్రులు కొల్లు రవీంద్ర, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్లతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. సోమవారం ఉదయం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పట్టాదారు పాస్ పుస్తకములు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని భూ యజమానులకు పాస్ పుస్తకాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రెవిన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర విభజనతో వెనుకబడిపోయిన ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని తెలిపారు. విభజన అనంతరం అభివృద్ధి చెందుతున్న దశలో ఐదు సంవత్సరాల గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధి 30 సంవత్సరాల వెనుకకు పోయిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 18 నెలల పాలనలో 18 కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు కంటే ఎక్కువ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పెన్షన్లు కొరకు 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, అన్నక్యాంటీన్లు, స్త్రీ శక్తి , తల్లికి వందనం, మెగా డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్ నియామకం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి 10 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వస్తున్నాయన్నారు. రెవెన్యూ శాఖలో సంస్కరణలు చేపట్టి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అందుకు గాను కిందిస్థాయి అధికారులకు కొన్ని అధికారాలు బదిలీ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి మరల రీ సర్వే చేపట్టి శుద్ధమైన ల్యాండ్ రికార్డులను రూపొందించి, రాజముద్రతో భూ యజమానులకు 22 లక్షలు పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. తక్కువ ఖర్చుతో వారసత్వ భూములకు రిజిస్ట్రేషన్ చేయించడం

**- రాష్ట్ర రెవిన్యూమంత్రి అనగాని సత్య ప్రసాద్**

జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. దేశంలోనే రాష్ట్రం అగ్రగామిగా నిలుపుటకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అడ్డురోడ్డు జంక్షన్ రెవిన్యూ డివిజన్ ఏర్పాటు మూలంగా ఈ ప్రాంత అభివృద్ధికి, వేగవంతమైన నిర్ణయాలకు, ప్రజల సమస్యల సత్వర పరిష్కారం సాధ్యపడుతుందని తెలిపారు. గత ప్రభుత్వ అనైతిక జిల్లాల విభజన కారణంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరించి 28 జిల్లాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్పీడ్ గవర్నెన్స్, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందిస్తున్నామన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు ఈ ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందని, జూన్ నెల నుండి పూర్తిస్థాయి కార్యకలాపాలు సాగిస్తుందని, గూగుల్ వంటి సంస్థలు ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతం ఆర్థిక, ఉపాధి అవకాశాలకు కేంద్రంగా నిలుస్తుంది అన్నారు. గ్రామాల అభివృద్ధికి, సీసీ రోడ్ల నిర్మాణానికి ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చొరవ ద్వారా గ్రామాభివృద్ధి పట్టణాలతో పాటు సమాంతరంగా సాగుతుందని తెలిపారు. హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ గతంలో రైతులు రెవెన్యూ సమస్యలతో ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగేవారని, ప్రజల సమస్యలు తీర్చడానికి రెవిన్యూ శాఖ ముందుకు వచ్చిందన్నారు. వందమంది ప్రజలు అర్జీలు ఇస్తే, అందులో 80 భూ సమస్యలేనని, గత ప్రభుత్వంలో పాస్ పుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి ఫోటో వేసుకున్నారని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు ప్రజలకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు ఇస్తున్నామన్నారు. ఈ పాస్ పుస్తకంపై క్యూఆర్ కోడ్ ఉంటుందని, ఈ క్యూఆర్ కోడ్ ద్వారా ఎలాంటి మోసాలు చేయడానికి అవకాశం ఉండదని తెలిపారు. పారిశ్రామికంగా పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్, బొమ్మల పరిశ్రమ లాంటి ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ఈ సంవత్సరాన్ని రెవెన్యూ ప్రక్షాళన సంవత్సరంగా చూడాల్సిన అవసరం ఉందని , అడ్డరోడ్డు జంక్షన్ రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సిఎస్ఆర్ నిధులతో 2,600 సైకిళ్ళు ఇస్తున్నామని, పిల్లలు ఎవరు టెన్త్ క్లాస్ తో చదువులు ఆపకూడదని, ఉన్నతంగా చదువుకొని మహోన్నత స్థాయికి వెళ్ళాలని తెలియజేసారు. విద్యార్థులు,గంజాయి డ్రగ్స్ జోలికి పోకుండా మంచిగా చదువుకొని మంచి పేరు, హోదా సాధించాలన్నారు. పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాట్లాడుతూ డబల్ ఇంజన్ సర్కార్ తో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధుల సహాయంతో బల్క్ డ్రగ్ పరిశ్రమ, ఆర్సి మిట్టల్ ఉక్కు పరిశ్రమకు త్వరలోనే మొదటి దశ పనులకు ప్రధానమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిలో భాగంగా అల్యూమినియం పరిశ్రమ, భోగాపురం విమానాశ్రయం నిర్మాణం, రాజమండ్రి నుండి అనకాపల్లి వరకు ఆరు లైన్ల రోడ్డు నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆర్డీవో వివి రమణ, పాయకరావుపేట టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, తాసిల్దార్లు ఆర్. నరసింహమూర్తి, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు నాయుడు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ లాలం కాసినాయుడు, డైరెక్టర్లు విలియం కేరి, పెద్దిరెడ్డి చిట్టిబాబు, కూటమి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, చింతలపు పద్దు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి...

### సౌకర్యాల కల్పన లోనే ప్రధాన దృష్టి... ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

**ఎలమంచిలి, జనవరి 5, ప్రభాతవార్త**




పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పయనిస్తుందని ఇందులో భాగంగానే ఎలమంచిలి సామాజిక ఆరోగ్య కేంద్రానికి అన్ని వసతులు కూడా ఏర్పాటు చేసినట్లు విజయకుమార్ తెలిపారు. గత పాలకులు ఆసుపత్రి నిర్మాణ చిన్నదిగా నిర్మించి చాలీచాలని ఏర్పాట్లు చేశారని దీనివల్ల ఆసుపత్రికి వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, ఎంత స్థలం ఉన్నా చిన్నదిగా నిర్మించడం ఏమిటి అని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుండి ఎలమంచిలి ఆసుపత్రిలో అనేక మౌలిక వసతులు కల్పన చేశానని అన్నారు. ప్రస్తుతం అంబులెన్స్ ని కూడా మరమ్మతులు చేసి ఆసుపత్రికి ఎమర్జెన్సీ గా వచ్చే వారికి అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. గత పాలకులు అంబులెన్స్ ను కూడా మరమ్మతులు చేయకుండా పక్కన పెట్టేసారని, ప్రస్తుతం ఆర్థిక వనరులు లేకపోయినా ప్రజలకు అందుబాటులోకి ఉండే విధంగా అంబులెన్స్ కు మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. గతంలో జాతీయ రహదారిపై ప్రమాదం జరిగినప్పుడు క్షణాలలో స్పందించి సహాయక చర్యలో పాల్గొన్న హోం మంత్రి అనిత, ఎమ్మెల్యేగా తాను ప్రమాదంలో గాయపడిన వారికి నిమిషాలు మీద అంబులెన్సును రప్పించి ఆసుపత్రులకు తరలించామని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం మని అన్నారు.దసలవారీగా ఆసుపత్రిని మరింత మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నిహారిక,ఎంపీపీ రాజాన శేషు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గుర్రాల శేఖర్, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ గోపీనాథ్, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు,జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గంధం శివ, లాలం సోమనాయుడు పాల్గొన్నారు.

## డ్రాపౌట్ విద్యార్థితో ముఖాముఖి నిర్వహించిన డి.ఈ.వో

**నక్కపల్లి, ప్రభాతవార్త**



గతకొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో పాటు అనారోగ్యం కారణంగా బడికి హాజరుకాని పెదబోదుగల్లం హైస్కూల్ విద్యార్థి వై.వెంకటేష్ (సీతం పాలెం గ్రామం)తో సోమవారం జిల్లా విద్యాశాఖాధికారి జి.అప్పారావు నాయుడు కౌన్సిలింగు నిర్వహించారు .సోమవారం స్థానిక బాలుర హైస్కూల్ లో పదవతరగతి విద్యార్థులకు హోంశాఖా మంత్రి వి.అనిత చేతులమీదుగా సైకిళ్ళు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరయిన పదవతరగతి విద్యార్థి వై.వెంకటేష్తో ఆయన మాట్లాడుతూ పదవతరగతి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను ఆయన తెలియజేశారు.తప్పనిసరిగా పాఠశాలకూ హాజరవుతానని విద్యార్థి తెలియజేశాడు.ఈ కార్యక్రమంలో హెచ్.ఎమ్.ఎస్.జయశ్రీ, ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు,ఎస్.ఫాల్గుణరావు లు ఉన్నారు.

## పదో తరగతి పరీక్షలుపై దృష్టి పెట్టండి: డి.ఈ.వో

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మార్చి నెలలో నిర్వహించబోయే పదవతరగతి పరీక్షలపై విద్యార్థుల సంసిద్ధత కార్యాచరణ ఏవిధంగా అమలుచేస్తున్నారో సోమవారం మండలంలో అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా విద్యాశాఖ అధికారి జి. అప్పారావు నాయుడు సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సమావేశమునందు ప్రస్తుతం అమలు అవుతున్న పదవ తరగతి యాక్షన్ ప్లాన్ విద్యార్థుల ప్రగతి గురించి ప్రధానోపాధ్యాయులతో చర్చించి .గతేడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, కృషిచేయాలన్నారు.చదివిన అంశాలను పదేపదే వ్రాయించాలన్నారు. ప్రతీపాఠశాలలో అదనపుతరగతులు నిర్వహణపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. రైజింగ్ స్టార్ లపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు.బడి మానివేసిన విద్యార్థులను హాజరయ్యేలా తల్లిదండ్రులతో మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది వెంకటేశ్వరరావు మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్, అదనపు ఎంఈవో రుత్తల నాగన్నదొర, హెచ్.ఎమ్. లు వేమగిరి నూకరాజు, కోడి శ్రీనివాసరావు,సత్యకుమార్,పి.విజయ,శ్రీలక్ష్మి, వరలక్ష్మి, ఎస్.జయశ్రీ,బషీర్ నిషా,వి బాలాజీ, సంధ్యారాణి, ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, సి.ఆర్.పి. డి.అప్పారావులు పాల్గొన్నారు.

## 38 లక్షలతో ఆయుష్ ఆసుపత్రి నూతన భవనానికి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, జనవరి 5, ప్రభాతవార్త**



పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి పక్కన 38 లక్షలతో ఆయుష్ ఆసుపత్రి భవన నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమంతో పాటు మౌలిక వసతులు కల్పనలో ముందుందని, ప్రజలకి ఎటువంటి లోటుపాట్లు లేకుండా కూటమి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని అన్నారు.. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి స్థలం ఉండి కూడా చాలా చిన్నదిగా నిర్మాణం చేసి ప్రజలకు అసౌకర్యం గురించి చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నిహారిక, ఆయుష్ వైద్యులు అభినయ్ కుమార్, హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గుర్రాల శేఖర్, ఎంపీపీ రాజాన శేషు, పిఎసిఎస్ చైర్మన్ మోటూరు గోపీనాథ్, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు, బొద్దపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు,కొట్టారు శ్రీను, లవుడు లోవరాజు, లాలం సోము నాయుడు, గంధం శివ, జయరాం హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో ధనుర్మాస మేలుకొలుపులు జరగాలి

**ఎలమంచిలి జనవరి 5 ప్రభాతవార్త**




ధనుర్మాసం నెల రోజులు ప్రతి గ్రామంలో తెల్లవారే శ్రీమన్నారాయణ మేలుకొలుపుతూ మేలుకొలుపుల కార్యక్రమం నిర్వహించాలని సమరసత సేవ ఫౌండేషన్ సబ్ డివిజన్ కన్వీనర్ బివి రమణ మాస్టర్ అన్నారు. అచ్చుతాపురం లో నిర్వహించిన మండల జట్టు సమావేశంలో పాల్గొన్న బివి రమణ మాస్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో దేవాలయ కేంద్రంగా వారం వారం భజన, పౌర్ణమికి సామూహిక హారతి, ఏకాదశికి నగర సంకీర్తన, రెండవ శనివారం సత్సంగం నిర్వహించాలని కమిటీ వారికి తెలియజేశారు. మండల కమిటీ వారు ప్రతి ఒక్కరు ఐదు గ్రామాలు దత్తతగా తీసుకొని పై నాలుగు కార్యక్రమాలు నిర్వహించేటట్లు బాధ్యత వహించాలని, సంక్రాంతి వరకు గ్రామాల్లో మేలుకొలుపులు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని కోరారు. 12వ తేదీన స్వామి వివేకానంద జయంతి జరుపుకోవాలని, సంక్రాంతి మొదలుకొని 26వ తేదీ వరకు భరతమాత పూజా కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుడివాడ రమణ,సహా కన్వీనర్ సత్యం, సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ చింతకాయల అమ్మోరియ, మండల సభ్యులు పాల్గొన్నారు.

## చుచుకొండ గణపర్తిలో హిందూ సమ్మేళనం


**ఎలమంచిలి, జనవరి 5, ప్రభాతవార్త**



మునగపాక మండలం , ఆర్ఎస్ఎస్ గణపర్తి సంఘ్ మండలి కేంద్రం గా, సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు హిందూ సమ్మేళనం కార్యక్రమం రామాలయ ధనుర్మాస మేలుకొలుపు భక్తులు ఆద్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంకి ముఖ్య వక్త గా శ్రావణ చైతన్యనంద చిన్న స్వామీ పాల్గొని, మాట్లాడుతూ హిందూ ధర్మ విశిష్టతను గురించి బోధించి, హిందువు గా పుట్టాలి హిందువుగా ఎదగాలి, హిందువుగా బతకాలి హిందువు గా చావాలి అని, గ్రామాల్లో మన హైందవ ధర్మం గురించి తప్పుడు మాటలు మాట్లాడుతూ బలవంతపు మత మార్పిడులు చేస్తున్న వారిని చూసి మోనం వహించి నట్లయితే, అధి మనకి మనం చేస్తున్న దేశ ద్రోహం అని, మనం ఖండించ వలసిన అవసరం ఎంతైనా ఉందని స్వామి జీ అన్నారు.ఈ కార్యక్రమంలో కిష్టప్ప. పంతులు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా సహ కార్య వాహ: మునసాల.సతీష్, ఉత్తరాంధ్ర సమరసతా సేవ ఫ్పొండేషన్ ధర్మ ప్రచరక్: ఆడారి.గంగాధర్, కశింకోట ఖండ ఆర్ఎస్ఎస్ శారీరక ప్రముఖ్: ద్వారపురెడ్డి.వాసు, గురుస్వామి.రామ కృష్ణ, యల్లపు. శ్రీను స్వామి, వీర మహేశ్వరరావు, చుచుకొండ గణపర్తి రాములు వారి భక్తులు, హైందవ సోదర, సోదరీ మణులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పంపిణీ చేసిన సైకిల్.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా సి ఎస్ ఆర్ నిధులు ద్వారా పాయకరావుపేట నియోజకవర్గంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తులో కళాశాలకు వెళ్లాలనే ఉద్దేశ్యము తో సుమారు 11000 రూపాయలు విలువ చేసిన సైకిల్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి సి ఎస్ ఆర్ నిధుల ద్వారా అందజేశారు ప్రతి సైకిల్ పైన అనితమ్మ మార్క్ స్పష్టంగా కనిపించింది.! విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనంద వ్యక్తం చేశారు.

ong-8_ong-8.qxd 1/5/2026 11:36 PM Page 1



## మహాత్మా గాంధీ ఉపాధి పథకం పేరు మార్పు

**కసింకోట, జనవరి 5, ప్రభాతవార్త**



మండలంలోని కసింకోట, జమాదుల పాలెం, ఎన్జీపాలెం గ్రామాలలో సోమవారం గ్రామసభలు నిర్వహించారు. ఇంతవరకు ఉన్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును వికసిత్త భారత్‌జి రాంజీ పథకంగా అధికారులు పేరు మార్పు జరిగిందని సభలో తెలపగా గ్రామసభలలో ఆమోదం జరిగింది. ఇంకా ఈ సభలో పలు సమస్యలపై గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేయగా, అధికారుల స్పందించి గ్రామ సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి రవీంద్ర, ఏపీ డి మణికుమార్, ఎంపీడీవో చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో తోటరావ్, ఏపీవో ఎం శ్రీనివాసరావు, టెక్నికల్ అసిస్టెంట్ రవి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ కామేష్, నాగమణి, సర్పంచులు మంత్రి రజిని,కరక శేషు, ఎన్జీ పాలెం సర్పంచ్ కలి గట్లనాయుడు, ఓటమి నాయకులు దాసరి బాబు, దాడి నాగరాజు, వేగి వెంకటరావు, కలిగట్ల సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## నా స్థలంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం ఏంటి..

**బాధితులు ఆందోళన.. ఎమ్మెల్యే న్యాయం జరిగేలా చూస్తానని బాధితులకు హామీ...**

**ఎలమంచిలి జనవరి 5 ప్రభాతవార్త**



పట్టణంలో ప్రభుత్వం ఆసుపత్రి పక్కన జరిగిన ఆయుష్ ఆసుపత్రి భూమి పూజను అడ్డుకొని, భూమి మాది అని దానిలో ఎటువంటి నిర్మాణాలు చెయ్యవద్దని ఎమ్మెల్యే విజయకుమార్ కోరిన రాపెటి సావిత్రి, ఆమే కుమారులు శివ, శ్రీనివాస్. దీనిపై ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ బాధితులతో మాట్లాడుతూ పరంగా ఎటువంటి నిర్ణయం వచ్చిన దానికి నేను సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాపెటి సావిత్రి మాట్లాడుతు, మా పూర్వీకులు నుండి తరతరాలుగా వచ్చిన భూమిని గతంలో దేవస్థాన భూమిగా తప్పుగా నమోదు చేయడం జరిగింది. దీని ఆధారంగా, ఎండోమెంట్ శాఖ వారు 2003 వ సంవత్సరములో సాంఘిక సంక్షేమ శాఖకు అప్పగించియున్నారు అని మాకు 2019 లో భూమి మీద ప్రభుత్వ ఆసుపత్రి, జగనన్న గృహ సముదాయంనిర్మాణం జరుగుతునప్పుడు మాకు తెలియవచ్చింది. మాకు యలమంచిలి మండలం, యలమంచిలి గ్రామం పరిధిలో సర్వే నెంబర్ 344/15 లో య 4.90 సెంట్లు భూమి కలదు, ఇది సెటిల్మెంట్ ఫెయిర్ అడంగల్లో స్పష్టంగా నమోదు చేయబడి ఉంది. ప్రస్తుతం మొత్తం మాకు చెందిన య 4.90 సెంట్లు భూమిలో ఇంకా య 1.07 సెంట్లు భూమి మా ఆధీనంలోనే ఉంది. మిగిలిన భూమిలో బలహీన వర్గాల గృహాలు మరియు ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించియున్నారు. మొత్తం స్థలం నిమిత్తం, మాకు అన్యాయం జరిగింది న్యాయం చేయమని యలమంచిలి రెవెన్యూ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం కు తిరగగా గత సంవత్సరం నవంబర్ లో ఆర్డీవో మొత్తం 4.90సెంట్లు స్థలంలో ఆసుపత్రి, జగనన్న కాలనీ నిర్మాణం జరిగిన స్థలాలు వదిలేసి, మిగిలిన 1.07సెంట్లు స్థలం మానవతా దృక్పథంతో రాపేటి సావిత్రి కుటుంబానికి కేటాయించమని అనకాపల్లి జిల్లా కలెక్టర్ కి నివేదిక సమర్పించారు. ఆ నివేదిక కలెక్టర్ కార్యాలయంలో పెండింగ్ లో ఉంది కనుక కొద్దీ రోజుల్లోనే ఈ స్థలం మా సొంతం అవుతుంది కావున, ఎటువంటి నిర్మాణాలు చేయవద్దని కోరారు.

## మీకోసం ఆలోచించే మీ అనిత అమ్మకు మీరు అండగా ఉండాలి

**- రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాన సత్యప్రసాద్**

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మీకోసం మీ అభివృద్ధి కోసం నిత్యము ఆలోచించే రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు మీరందరూ అండగా ఉండాలని లక్ష గడపలకు ఆమె ఆడపడుచుని ఆడపడుచులు నిత్యం ఆదరించాలని రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాన సత్యప్రసాద్ పిలుపునిచ్చారు .నక్కపల్లి బాలురు ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర హోం మంత్రి అనిత విషయంలో మాట్లాడుతూ అనితకు ఒక చరిత్ర ఉందని ఆ చరిత్ర తన నియోజకవర్గ అభివృద్ధి కోసం నిత్యము ఆలోచిస్తూనే ఉంటుందని అన్నారు. అటు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటు పార్టీ నాయకత్వం తలలో నాలుకలాగా వ్యవహరిస్తుందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆమె పాత్ర పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిందని ఇప్పుడు ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఇచ్చిన బాధ్యతలను ఆ విధంగానే నిర్వర్తిస్తూ ముందుకు నడిపిస్తుందని అన్నారు. చరిత్రలో ఏ హోంమంత్రి చేయని విధంగా అనిత నడిపిస్తూ వస్తున్నారని అన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు కేంద్ర రైల్వే బోర్డు చైర్మన్ సీఎం రమేష్ లతో సహ అనిత ఒక ఉత్తమమైన రాజకీయ నాయకురాలని, ఆమె పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం నిత్యం ఆలోచిస్తుందని అందులో భాగమే ఈనాటి అభివృద్ధిని ఎన్నడూ చూడని అభివృద్ధిని ఆమె ఈ పాట నియోజకవర్గం లో చేసి చరిత్ర సృష్టిస్తాదని అన్నారు. ప్రతి గడప మా అనితమ్మ తప్ప మరి ఎవరు మాకు అవసరం లేదనే విధంగా మీ నోట అనిపించేటట్లు తీర్చిదిద్దుతారని అన్నారు.

## శభాష్ రేణుక..రేణుకను అభినందించిన డి.ఈ.వో

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలో సోమవారం స్థానిక హైస్కూల్ ఆవరణలో పదవతరగతి విద్యార్థులకు నిర్వహించిన ఉచిత సైకిళ్ళ పంపిణీ కార్యక్రమంలో స్థానిక బాలికోన్నత పాఠశాల విద్యార్థిని రేణుక ఆంగ్లంలో తమ ప్రసంగంతో పలువురిని ఆకట్టుకుంది.ఇటీవల జిల్లా,రాష్ట్రస్థాయిలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవం పై ఈ విద్యార్థిని తన సత్తా చాటింది. ఈమె ప్రతిభకు మెచ్చిన మానవవనరుల శాఖామంత్రి నారా లోకేష్ జిల్లాకు ఒకరు చొప్పున ప్రతిభకలిగిన చిన్నారులకు విమాన ప్రయాణం చేసే అవకాశం కల్పించి మూడురోజులపాటు డిల్లీ వెళ్ళే అవకాశం కల్పించారు.అనంతరం మాక్ అసెంబ్లీలో జిల్లాకు ఒకరుచొప్పున ఎంపిక చేయగా రేణుక ఎంపికయి అక్కడ కూడా తమ గళాన్ని వినిపించింది.సభికులందరూ ఔరా.అనిపించేలా పలువురిని ఆకట్టుకుంది. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈమె ప్రతిభ గురించి డిఇఒ మాట్లాడుతూ మండలానికే ఒక మంచి గుర్తింపు తీసుకునిరావడం నిజంగా అభినందనీయమని పలువురు కొనియాడారు. అభినందించినవారిలో మండలవిద్యాశాఖాధికారులు కే.నరేష్,రుత్తల నాగన్నదొర,హెచ్.ఎమ్. వేమగిరి నూకరాజు,శ్రీలక్ష్మి,విజయ. ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు తదితరులు ఉన్నారు.

## కార్యకర్తకు ధైర్యం చెప్పిన హోంమంత్రి అనిత!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఐటీడీపీ కార్యకర్త దమ్ము రాజు అనారోగ్యంతో నక్కపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు అనే విషయం హఠాత్తుగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చెవిలో పడడంతో రాత్రి 11 గంటల సమయం లో తన ఆరోగ్య పరిస్థితి తెలుసుకునేందుకు ఆసుపత్రికి చేరుకున్నారు. ఆసుపత్రికి చేరుకున్నామే రాజు పరిస్థితి చూసి చలించిపోయింది నీకేమీ కాదని మేము ఉన్నామంటూ హోంమంత్రి అనిత ధైర్యం చెప్పారు కార్యకర్తల విషయంలో ఎంత శ్రద్ధతో ఉంటారో ఎటువంటి ఆలోచనతో అడుగులేస్తారో చిన్న కార్యకర్తలైన వారిని కుటుంబ సభ్యులు లాగా పలకరిస్తూ ముందుకు నడిచే హోంమంత్రి అని రాజు కనిపించకపోతే సరికి ఆరా తీసి ఆసుపత్రికి వెళ్లిన పరి స్థితి.! ఆదివారం ఆసుపత్రికి చేరుకొని తన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి వైద్యులతో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆ సమయంలో వార్డులో చికిత్స పొందుతున్న ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారి ఆరోగ్య పరిస్థితిలోనికి తెలుసుకొని వైద్యులతో మాట్లాడారు. ఎవరెవరు ఏ ప్రాంతాల నుంచి వచ్చారు అనేది క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. సక్రమమైన రీతిలో వైద్యం అందుతుందా అని అడిగి తెలుసుకున్న హోంమంత్రి అనిత రోగులనుంచి వచ్చిన స్పందన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమెతోపాటు పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఉన్నారు.

## వైభవోపేతంగా జరుగుతున్న స్వామివారి ఉత్సవాలు

**నక్కపల్లి,ప్రభాతవార్త**



మండలం లోని ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతముపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న తిరుమల తిరుపతి దేవస్థానం వారి అనుబంధ దేవాలయమైన శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస అధ్యయన ఉత్సవములు వైభవోపేతముగా జరుగుతున్నాయి. ధనుర్మాస ఉత్సవములలో భాగంగా సోమవారం ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో కొండపై గల మూల విరాట్ కు ఆలయములోనూ ఉపాలయములలోనూ నిత్య పూజా నిర్వహించిన తర్వాత పెద్ద పల్లకిలోనూ గోదాదేవి అమ్మవారిని చిన్న పల్లకిలోనూ అధిష్టింప చేసి గ్రామా తిరువీధి సేవ నిర్వహించారు.

## గ్రామసభలో సమస్యల సేకరణ

**గూడెం కొత్తవీధి, జనవరి 5, ప్రభాతవార్త**



మండలంలోని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంచాయతీలలో గ్రామాల అభివృద్ధికై గ్రామసభల నిర్వహణ ధ్యేయంగా సోమవారం గూడెం కొత్త వీధి మండలంలోని 16 పంచాయతీలలో గ్రామసభల కార్యక్రమం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రతి పంచాయతీలలో ఏర్పాటు చేసిన గ్రామ సభలకు ప్రజలు ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొని గ్రామాల అభివృద్ధి కొరకు అనేక సూచనలు సలహాలు తీసుకొని గ్రామసభల ద్వారా అభివృద్ధి కొరకు పాటుపడేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చిందని గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పట్టం కడుతుందని గ్రామాలలో అనేక సమస్యలు దృష్టి సారించేందుకు నాయకులు అధికారులు సూచనలు సేకరించారు. మండలంలోని గూడెం కొత్త వీధిలో స్థానిక సర్పంచ్ సుభద్ర,రింతాడ పంచాయతీలోని కార్యదర్శ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సంకాడలో కూటమి నాయకులు దేశగిరి గోవిందరావు,ఊలం ఈశ్వర్ మామిడి నాగేంద్ర ప్రజలు పాల్గొన్నారు.

## పోలవరం జిల్లా మత్స్యశాఖాధికారిగా దిల్షాద్

**రాజవొమ్మంగి, జనవరి 5, ప్రభాతవార్త**



పోలవరం నూతన జిల్లా మత్స్యశాఖాధికారిగా దిల్షాద్ విధుల్లోకి చేరారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు ఏ. డిగా ఆమె ప్రస్తుతం విధులను నిర్వహిస్తున్నారు. కమీషనర్ నుండి పోలవరం జిల్లా అధికారిగా ఉత్వర్వులు రావడంతో వెంటనే విధుల్లోకి చేరామన్నారు. సోమవారం రంపచోడవరం ఐ.టి.డి.ఏలో జరిగిన జిల్లా స్థాయి ప్రజాసమస్యల పరిస్కార వేదిక (గ్రీవెన్స్)కు హాజరయ్యారు. జిల్లాలో మత్స్యశాఖ అధికారులు భర్తీ కావాల్సి ఉందని ఆమె అన్నారు.

## పోలవరం జిల్లా మొదటి ప్రజావాణి..

**రాజవొమ్మంగి, జనవరి 5, ప్రభాతవార్త**



పోలవరం జిల్లా ఏర్పడిన తరువాత మొట్ట మొదటి గ్రీవెన్స్ సెల్ (ప్రజా సమస్యలపరిస్కార వేదిక) కార్యక్రమం సోమవారం రంపచోడవరం ఐ. టి. డి. ఏ. లో జరిగింది. ప్రతీ అర్జీదారుల సమస్యలను జిల్లా ఇన్ ఛార్జి కలెక్టర్ దినేష్ కుమార్ విని సంభంధిత శాఖ జిల్లా అధికారులను చర్యలకు ఆదేశించారు. ప్రజలు అర్జీలు స్వీకరణకు నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేశారు. కౌంటర్ 1లో కొత్త డి పట్టా మంజూరు కొరకు, పట్టాదారుని పేరు రెవెన్యూ రికార్డులో నమోదు చేయుటకు, ప్రభుత్వ మరియు ప్రైవేటు భూముల ఆక్రమలు, కొత్త అటవీ పట్టా ఆర్‌ఓఎఫ్ ఆర్ మంజూరు కొరకు, నిషేధిత భూములు 22(ఎ) నుండి తొలగించుట కొరకు, కొత్త ఇండ్ల స్థలము పట్టా కొరకు, సెటిల్మెంట్ రైతు వారి పట్టా కొరకు అర్జీలను స్వీకరించారు. కౌంటర్ 2 లో భూ సేకరణ సేకరణ పై సమస్యలు, సివిల్ తగాదాలు, ఇతర రెవెన్యూ సమస్యలు, కౌంటర్ 3 లో వెబ్లాండ్ నందు సున్నా విస్తీర్ణం సవరణ, ప్రైవేట్ భూముల వివరములు రెవెన్యూ రికార్డులో నమోదు చేయుటకు, కోరిలేషన్ సవరణ గురించి, ఆర్‌ఓఆర్ సమస్యలు వినతులు తీసుకొన్నారు. కౌంటర్ 4 లో రీసర్వే సమస్యలు, సర్వే సబ్ డివిజన్, ఎఫ్ లైన్ హద్దుల కొరకు, ఇతర సర్వే సమస్యలపై అర్జీ లను ఆన్ లైన్ చేసి కలెక్టర్ చాంబర్ కు పంపారు. జిల్లా మార్పు వల్ల ప్రజలు అనందం వ్యక్తం చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీపూజ, ఇంచార్జి సబ్ కలెక్టర్ , పి. ఓ స్మరణ్ రాజ్, ఎస్టీ కమిటీ మెంబెర్ దెబోరా సునీత, జిల్లా స్థాయి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల స్ట్రక్చర్ వేల్యూ సొమ్ము ఏపీజీవీబీ ఖాతాదారులకు జమ కావడంలో జాప్యం..!

**- రీజనల్ మేనేజర్ దృష్టికి తీసుకు వెళ్లిన తెలుగుదేశం నాయకులు**

**కూనవరం, జనవరి 5, ప్రభాతవార్త**



కూనవరం మండలంలో పోలవరం నిర్వాసితులకు ప్రభుత్వం నుండి జమ చేసిన స్ట్రక్చర్ వేల్యూ సొమ్ములు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీబీ) ఖాతాదారులకు జమ కావటంలో జాప్యం జరుగుతుందని ఆందోళన చెందుతున్నారు. ఇందుకు సంబంధించిన ఖాతాదారులతో సోమవారం మండల తెలుగుదేశం అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు, నాయకత్వంలో స్థానిక బ్యాంక్ మేనేజర్ ను కలిసి నిర్వాసితుల ఖాతాదారుల అకౌంట్ నెంబర్లు, ఆధార్ నెంబర్లతో కూడిన వినతి పత్రాన్ని మేనేజర్కు ఇచ్చి వివరణ కోరడం జరిగింది. సదరు మేనేజర్ మా వద్ద ఎటువంటి సమస్య లేదని తెలపడం జరిగింది. అనంతరం ఈ విషయమై ఆ బ్యాంక్ రీజనల్ మేనేజర్‌తో మాట్లాడటం జరిగిందని, సమస్య పరిష్కరించాలని కోరినట్లు తెలుగుదేశం నాయకులు తెలిపారు. అలాగే ఈ విషయమై చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని కలవడం జరుగుతుందని, నిర్వాసితుల ఖాతాలకు డబ్బు జమవుతుందని, నిర్వాసితులు ఎటువంటి ఆందోళన చెందవద్దని మండల తెలుగుదేశం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు పొడియం అప్పారావు, చెలకాని ఉమామహేశ్వరరావు,యడ్ల రాంబాబు, వెంకటేష్, గొట్టాల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న రాజాన వీర సూర్యచంద్ర

**నర్సీపట్నం,జనవరి 5,ప్రభాతవార్త**



నాతవరం మండలం మర్రిపాలెం గ్రామంలో నిర్వహించిన పల్లె పండుగ 2.0 గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ రాజాన వీర సూర్యచంద్ర తాండవ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కరక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, ఈ కార్యక్రమం ఉద్దేశ్యం కేంద్ర పథకం వీబీజీ రాంజీ పథకంపై అవగాహన కల్పించడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి వాళ్ళు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో జరుగుతున్న కార్యక్రమం ఈ గ్రామసభ. వీబీజీ రాంజీ పథకం ప్రకారం వంద రోజులు ఉన్న పనిదినాలని 125 రోజులకి పెంచాలన్నదే నరేంద్ర మోడీ సంకల్పం అని నాయకులు తెలియజేయడం జరిగింది. అలాగే ఇటీవల జారీ చేసిన రాజముద్రతో పాస్ పుస్తకాల భూ యజమానులకు అందజేశారు. మర్రిపాలెం, వెన్నలపాలెం గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులతో పాటు ఎంపీడీఓ శ్రీనివాస్, పంచాయతీ రాజ్ జె ఈ వెంకటేశ్వరమ్మ, ఈపీవో కొండాజి, ఈపీఎం, ఎలక్ట్రికల్ తిని, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కోరుబెల్లి మణి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు ఇనపసప్పల సత్యవతి, మర్రిపాలెం పార్టీ ప్రెసిడెంట్ బొత్స రామూర్తి నాయుడు, ఎంపీటీసీ పోతల అప్పలనాయుడు, రంభ సత్యనారాయణ, అల్లు స్వామి నాయుడు, జీడీ ఉత్పత్తి దారుల మండల అధ్యక్షుడు పప్పల అప్పలనాయుడు, పంచాయతీ సెక్రటరీ బి.చిన్నోడుతో పాటు వి.ఆర్.ఓ, వి.ఆర్.పి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## పరిహారం చెల్లించకుండా బలవంతంగా పనులు

**రాంబిల్లి జనవరి 5 ప్రభాతవార్త**

సెజ్ నోటిఫికేషన్ లో ఉన్న భూములకు నష్టపరిహారం చెల్లించకుండా అధికారులు బలవంతంగా యంత్రాలతో పనులు చేయిస్తున్నారని రాంబిల్లి మండలం గొరపూడి గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, మరోవైపు ఆ భూములపై కోర్టులో కేసు నడుస్తుందని చెప్పారు, రైతులకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా భయభ్రాంతులకు గురిచేసి పనులు చేస్తుండడంతో అడ్డుకున్నామన్నారు, కోర్టులో కేసు ఉండటంతో పాటు పరిహారం చెల్లించకుండా ఏపీఐఐసీ అధికారులు పనులు చేపట్టడంపై రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు, ఈ విషయమై డి జెడ్ ఎమ్ కే. సూర్యనారాయణ వద్ద ప్రస్తావించగా గొరపూడిలో ప్రభుత్వ భూములను టవర్ల కింద ఉన్న స్థలాన్ని అంచనా వేసేందుకు పనులు చేపట్టామన్నారు, రైతులు అడ్డు చెప్పడంతో నిలిపివేశామని ఆయన వివరణ ఇచ్చారు.

## పెంచిన ఉపాధి పనులు శ్రామికులు సద్వినియోగం చేసుకోవాలి

**రాంబిల్లి జనవరి 5 ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం పెంచిన ఉపాధి పనులను శ్రామికులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కోరారు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో తీసుకువచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజావీక మిషన్ (వి బి జి రామ్ జి) పై సోమవారం గ్రామసభలు నిర్వహించి అవగాహన కల్పించారు, మండలంలో హరిపురం లో జరిగిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ పథకంలో ఏడాదికి ఉండే వందరోజుల పని దినాలను 125 రోజులు కు పెంచడం జరిగిందన్నారు, వేతనాలు చెల్లింపులు ఆలస్యం అయితే మరుసటి నెల వడ్డీతో సహా చెల్లించే ఏర్పాటు చేశారని కొనియాడారు, ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సంక్షేమ అభివృద్ధి పనులు సాగుతున్నాయి అన్నారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు ధూళి నాగరాజు, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, ఎంపీడివో జయమాధవి కూటమి నాయకులు లాలం భరత్, పప్పల నూకన్నా దొర, వి. .దినుబాబు, సర్పంచి దేవుడమ్మ పాల్గొన్నారు.

## సిసి రోడ్లు,డ్రైనేజి నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని వినతి

**- బిజెపి మండల అధ్యక్షుడు కొర్రా సుబ్బారావు**

**ముంచంగిపుట్టు జనవరి 5, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో ఎచ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం బిజెపి నిర్వహించిన ప్రభుత్వానికి వారధి బిజెపి జనతా వారధి కార్యక్రమంలో ముంచంగిపుట్టు మండల సమస్యలపై వినతి పత్రం అందించినట్లు బిజెపి మండల అధ్యక్షుడు కొర్ర సుబ్బారావు తెలిపారు. ముఖ్యంగా మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల1 నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు డ్రైనేజి నిర్మించాలని, అలాగే దుర్గమ్మ తల్లి ఆలయం సమీప నుండి హోలీ క్రీడ మైదానం వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ఏనుగురాయి పంచాయితీ బోడిపుట్టులో సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు వంటి తదితర అంశాలపై ఎమ్మెల్యే ఈశ్వరరావు దృష్టికి తీసుకు వెళ్ళామని, అలాగే మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సమస్యలపై సైతం వివరించామని తెలిపారు. సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తామని త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే ఈశ్వరరావు హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయనతో పాటు మండల బిజెపి నేతలు వంతాల లక్ష్మణ్, ఆర్.నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**- ఎచ్చెర్ల ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన ఏబీవీపీ నాయకులు**

**పాడేరు,జనవరి5, ప్రభాతవార్త**



బిజెపి ఆంధ్ర ప్రదేశ్ వారధి కార్యక్రమంలో భాగంగా సోమవారం పాడేరు విచ్చేసిన ఎచ్చెర్ల శాసన సభ్యులు ఈశ్వర్ రావుని స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి విద్యారంగ సమస్యలపై వినతి పత్రం అందజేసారు. ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్స్ నియమించాలని అలాగే అదనపు తరగతి గదులు వసతి గదులు నిర్మించాలని జీవో నెంబర్ మూడు ని చట్టబద్ధత కల్పించి గిరిజన ప్రాంతంలో ఉన్న ఉపాధ్యాయ మరియు ఇతర నియామకాలు గిరిజన అభ్యర్థుల చేత భర్తీ చేయాలని ప్రాథమిక మరియు ఆశ్రమ పాఠశాలలో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు నియమించాలని గిరిజన గురుకుల పాఠశాలలో మరియు కళాశాలలో ప్రతి మండలానికి ఒకటి ఏర్పాటు చేయాలని అలాగే మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు వారానికి ఒకసారి ఆశ్రమ పాఠశాలలో మరియు వసతి గృహాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యార్థులు ఆరోగ్యానికి రక్షణకు కృషి చేయాలని కోరారు. గిరిజన ప్రాంతంలో ఉన్న ప్రతి మండలానికి అదనంగా ఒక అంబులెన్స్ ఏర్పాటు చేస్తే గిరిజనులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సమస్యలు విన్న శాసనసభ్యులు ఈశ్వరరావు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కాకుండా అసెంబ్లీలో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర గిరిజన విద్యార్థుల విభాగం కన్వీనర్ అల్లంగి మహేష్ బాబు, అల్లూరి జిల్లా కన్వీనర్ తిరుపల్లి యోగి, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు గేమిలి కళ్యాణ్, రాష్ట హాస్టల్స్ ఇంచార్జ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయం

**రాజవొమ్మంగి, జనవరి 5, ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో మరణించిన సచివాలయ ఉద్యోగి కుటుంబానికి యూనియన్ తరుపున ఆర్థిక సహాయం అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. అడ్డతీగల మండలం కొట్టంపాలెం సమీపంలో గత నెల 25 తేదీ అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అవంతి రొయ్యలు ప్యాక్టరీ బస్సు మోటార్ బైక్ ను డీ కొట్టడంతో రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ కె నవీన్ కుమార్, భార్య బేబీ కల్యాణి మరణించిన విషయం తెలిసిందే. సచివాలయ ఉద్యోగి కుటుంబానికి పోలవరం జిల్లా సచివాలయం ఉద్యోగులు తరుపున యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పొట్టబోయిన శ్రీనివాస్ దొర, మండల అధ్యక్షులు పల్లాల రాహుల్ రెడ్డి రూ. 20 వేలు సహాయాన్ని సోమవారం వారిల్లు వై. రామవరం మండలం ఎర్రంరెడ్డిపాలెం వెళ్ళి అందించారు. యూనియన్ సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో పొట్టబోయిన శ్రీనివాస్ దొర, వై రామవరం మండల అధ్యక్షులు పల్లాల రాహుల్ రెడ్డి, లచ్చన్నదొర, సిబ్బంది పాల్గొన్నారు.

## వంచంగిలో వికసిత్ భారత్ కార్యక్రమం

**రాజవొమ్మంగి, జనవరి 5, ప్రభాతవార్త**



వంచంగి పంచాయితీ కేంద్రంలో సర్పంచ్ కొర్రాబు పద్మావతి అధ్యక్షతన సోమవారం వికసిత్ భరత్ జిరామ్ జి గ్రామసభ జరిగింది. పంచాయతీ కార్యదర్శి శ్యామ్ కుమార్ నూతనంగా ప్రారంభించిన పోలవరం జిల్లా, వికసిప్ భారత్ జి రామ్ జి పనులపై వివరించారు. ఈ సందర్భంగా పనులను పూర్తి చేసినటువంటి (పల్లె పండుగ) నీటి తొట్టెలను వంచంగి పంచాయతీ సర్పంచ్ కొర్రాబు పద్మావతి ప్రారంభించారు జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కోసూరి చిన్నాలమ్మ, కొర్రాబు సత్యనారాయణ రెడ్డి, ఎక్స్ సర్పంచ్ తమదాల సత్యనారాయణ, వంచంగి పిసా ఉపాధ్యక్షుడు కోసూరి చిన్నబ్బాయి, ఫీల్డ్ అసిస్టెంట్ కుడే కృష్ణ, పిసా సెక్రటరీలు, కూటమి నాయకులు నందా రాంబాబు, జర్తా సత్తిబాబు, కోసూరి సోమరాజు, కాకూరి రాంబాబు,, వంచంగి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 7న మండల సర్వసభ్య సమావేశం

**ముంచంగిపుట్టు, జనవరి 5, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం నందు ఈ నెల 7న ఎంపీపీ అరిసెల సీతమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో కె.ధర్మారావు సోమవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం 10గంటలకు జరిగే ఈ సర్వసభ్య సమావేశానికి మండలంలో గల ఎంపీటీసీలు, సర్పంచులు హాజరు కావాలన్నారు. సమావేశంలో ఆయా శాఖలపై సమీక్ష జరుగుతుందని, కావునా అధికారులు అందరూ సమగ్ర నివేదికతో హాజరుకావాలని ఆయన సూచించారు.

## కార్యకర్తల మృతుల కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**హుకుంపేట, ప్రభాతవార్త**



హుకుంపేట మండలంలో గల పలువురు కార్యకర్తల కుటుంబాలను రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ సోమవారం పరామర్శించారు. సంతారి పంచాయతీ బూరుగు పుట్టు గ్రామంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ మృతి చెందిన కుడేలి వెంకటరమణ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వారి సతీమణి కుడేలి కాంతమ్మను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదేవిధంగా సంతారి గ్రామానికి చెందిన మాజీ కోఆపరేటివ్ డైరెక్టర్ నూకరాజు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించారు. వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కోట్నాపల్లి పంచాయితీ మత్యాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుర్ర రాంబాబు అనారోగ్యంతో ఇటీవల మరణించారు. వారి కుటుంబాన్ని కూడా పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. తెలుగుదేశం కార్యకర్తలుగాఎనలేని సేవలు అందించి ఇటీవల మరణించిన వారి కోసం పార్టీ అండగా ఉంటుందని వారికి ఎటువంటి సమస్యలు వచ్చినా మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే తప్పక సమస్య పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాకూర్ సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జెడ్పిటిసి సాగర సుబ్బారావు, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, గూడ సర్పంచ్ కంబిడి జ్ఞాన ప్రకాష్, మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు, అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ మండల పీసా కమిటీ అధ్యక్షులు చప్పలి శంకర్రావు, పీసా కమిటీ ఉపాధ్యక్షులు జన్ని వెంకటరమణ, క్లస్టర్ ఇన్చార్జి కూడా నూకరాజు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వంలో పేదల భూములు స్వాహా

**రాంబిల్లి జనవరి 5 ప్రభాతవార్త**

గత వైకాపా ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు లక్షల ఎకరాల పేదల భూములు స్వాహా చేశారని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆరోపించారు, మండలంలో కొత్తూరులో సోమవారం నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న ఆయన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు,

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ప్రోగ్రాం : టౌన్ సీఐ

సాలూరు జనవరి 5 ప్రభాతవార్త



సాలూరు పట్టణ బైపాస్ రోడ్‌లో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జెవిఎస్ఎస్ఎస్ ప్రసాద్ ఇంకా టౌన్ సీఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సోమవారం ఈ ప్రోగ్రాంలో వాహనదా రులకు రోడ్డు భద్రతకు సంబంధించి జాగ్రత్తలు అలాగే పలు సూచనలు చేశారు. అంతేకాకుండా వారితో చట్ట వ్యతిరేక పనులు ఏ సందర్భంలో చేయమని ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. అలాగే విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. టౌన్ పోలీస్ సిబ్బంది ఇంకా ఆర్టీవో సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత పశువైద్యాధికారులుగా ఎదిగి దేశ సేవలో తరించాలి

### అంతర్ కళాశాలల ఆటల పోటీల ప్రారంభోత్సవ సభలో పోలీసు కమాండెంట్ పద్మనాభ రాజు

గరివిడి జనవరి,5 ప్రభాతవార్త



విద్యార్థులు ఉన్నత పశువైద్యాధికారులుగా ఎదిగి దేశ సేవలో తరించాలని ఏపి స్పెషల్ పోలీసు కమాండెంట్ (ఎచ్చెర్ల) సీహెచ్ విఎస్ పద్మనాభ రాజు అన్నారు. ఆటల తోనే ఆరోగ్యమని ఆయన అన్నారు. తిరుపతి పశువైద్య విశ్వవిద్యాలయం సౌజన్యంతో గరివిడి పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో స్థానిక పశువైద్య కళాశాల క్రిడా ప్రాంగణంలో గన్నవరం,తిరుపతి,గరివిడి ప్రొద్దుటూరు పశువైద్య కళాశాల లు,తిరుపతి డైరీ టెక్నాలజీ కళాశాలలకు చెందిన విద్యార్థులు మధ్య ఆటలు,సాంస్కృతిక, సాహిత్య పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను స్పెషల్ పోలీసు కమాండెంట్ రాజు క్రిడా జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంబించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞాన వికాసానికి, శారీరక దారుఢ్యానికి ఆటలు అనివార్య మన్నారు. ఆటలు ఆడుతూ చదువు కోవాలని పేర్కొన్నారు. క్రిడా స్ఫూర్తితో ఆటలు ఆడి ఆహ్లాదకరమైన, స్నేహ పూర్వక వాతావరణంలో ఇతర కళాశాలల విద్యార్థులతో మైత్రీ బంధాన్ని ఏర్పరచు కోవాలని సూచించారు. పట్టుదలతో చదివి దేశానికి ఆదర్శ పశువైద్యులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను అధ్యక్షత వహించి తొలి పలుకులు మాట్లాడారు. కార్యక్రమంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ స్టూడెంట్స్ ఎఫైర్స్ డీన్ డాక్టర్ వి.వైకుంఠ రావు, తిరుపతి వెటర్నరీ సైన్స్ కళాశాల వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ డి.జయ చంద్ర, గరివిడి పశువైద్య కళాశాల స్టూడెంట్స్ ఎఫైర్స్ ఇంచార్జి డా.వైఆర్ అంబేద్కర్, మయూర హోటల్స్ అధినేత డాక్టర్ బాబూరావు, ప్రసంగించారు.విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ గీతాన్ని ఆలపించారు.శాంతి కపోతాలను ఎగుర వేశారు. వాలీబాల్ పోటీలను మొదటగా ప్రారంబిం చారు. ఈ నెల 10 వరకు జరిగే ఈ పోటీల్లో భాగంగాతొలుత విద్యార్థినులు ఆట స్థలంలో జానపద నృత్య రూపకాలు ప్రదర్శించి ఆహూతులను తన్మయత్వ పరిచారు.అట్టహాసంగా ఆటల పోటీలు ప్రారంభం గరివిడి పశువైద్య కళాశాల ప్రాంగణంలో అంతర్ కళాశాలల ఆటల పోటీలు అట్టహాసంగా ప్రారంభమ య్యాయి. రాష్ట్రంలో గల నాలుగు పశువైద్య కళాశాలలు,ఒక డైరీ టెక్నాలజీ కళాశాలకు చెందిన 530 మంది విద్యార్థులు పాల్గొన్న ఆటలు పోటీలు ఎంతో ఆనందకర వాతావరణంలో జరిగాయి. సాయంత్రం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. విద్యార్థుల ఆటల పోటీలను స్థానిక క్రీడాభిమానులు పెక్కు సంఖ్యలో పాల్గొని ఆసక్తిగా తిలకించారు.

## నాణ్యతగా పనులను పూర్తి చేసి.. ప్రజల ఇక్కట్లు తీర్చాలి..

### శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు

చీపురుపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

రహదారి నిర్మాణం కొరకు ప్రభుత్వం మం జూరు చేసిన రెండు కోట్ల రూపాయల నిధుల తో నిర్ణీత గడువులోగా నాణ్యతగా పనులను పూర్తి చేయాలని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు గుత్తేదారులకు సూచించారు. చీపురుపల్లి మండలంలోని రావివలస పంచాయతీ పరిధిలో రెండు కోట్ల రూపాయలతో నిర్మాణం తలపెట్టిన రహదారి పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల ఇబ్బందులను తొలగిస్తుందని అన్నారు. సంవత్సరాలుగా మరమ్మత్తులకు నోచుకోని రహదారి కారణంగా ఈ ప్రాంతవాసులు పడుతున్న ఇబ్బందులు దృశ్య నాబార్డ్ నిధుల నుండి రహదారి నిర్మాణమునకు నిధులు మంజూరు చేసామన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగం గా మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు పేర్కొన్నారు. రూ.2 కోట్లుతో చీపురుపల్లి లావేరు రోడ్డు నుండి రావివలస, అర్థివలస మీదుగా యలకలపేట వరకు తారు రోడ్డు పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నాణ్యతలో లోపం లేకుండా పనులను పూర్తి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, మాజీ రెస్కో చైర్మన్ రామచంద్రుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగాన రామారావు, రావివలస సర్పంచ్ మణికంఠ, ఎంపీటీసీ సనపతి శ్రీనివాసరావు, బీసీ సెల్ నాయకులు ముల్లు రమణ, జనసేన నాయకులు విసినిగిరి సనగిరి శ్రీనివాసరావు, పేరుపి నీటి సంఘం అధ్యక్షులు ఎలకల అప్పారావు, మహిళా ప్రతినిధులు సబ్బి సోనియా, ఆరతి సాహూ, అలజంగి ,రావివలస, గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ..

చీపురుపల్లి జనవరి 5 ప్రభాతవార్త



ప్రముఖ జాతీయ దినపత్రిక వార్త పేపర్‌కు సంబంధించి 2026 జనవరి క్యాలెండర్ ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బెల్లాన త్రినాథ్ చేతుల మీదుగా సోమవారం నాడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గవిడి సురేష్, మీడియా ప్రతినిధి ఎల్ ప్రభాత్ కుమార్, స్థానిక పాత్రికేయుడు టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## అందరు పని చేసి అధికంగా లబ్ది పొందాలి : ఎంపీడీఓ రత్నం

రామభద్రపురం,జనవరి 5 ప్రభాతవార్త




ఎంపీడీవో ముచ్చర్లవలస గ్రామపంచాయతీలో జరిగినటు వంటి ప్రత్యేక గ్రామ సభలో పాల్గొన్నారు. సభను ఉద్దేశించి మాట్లాడుతూ విబి జిరామ్‌జి (విక్షిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) అనేది భారత దేశపు కొత్త గ్రామీణ ఉపాధి చట్టం, ఇది 2025 చివరలో అమలులోకి వచ్చింది, ఇది ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎ. స్థానంలో 125 రోజుల హామీ పనిని అందిస్తుంది, 2047 నాటికి మరింత అభివృద్ధి చెందిన గ్రామీణ భారతదేశం (విక్షిత్ భారత్) కోసం సాంకేతికత, కలయిక ద్వారా మౌలిక సదుపాయాలు, స్థిరమైన జీవనోపాధిపై దృష్టి సారిస్తుంది, ఉపాధిని జాతీయ అభివృద్ధితో అనుసంధానిస్తుందని అన్నారు. అదే విధముగా స్వచ్ఛ సంక్రాంతిలో బాగముగా గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని స్పెషల్ స్యానిటేషన్ డ్రైన్ నిర్వహించడం జరిగింది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ డీటీ సన్యాసిరావు పాల్గొన్నారు.

## కోర్టు తీర్పుతో నిర్వాసితులకు ఉపశమనం: ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట,జనవరి5,ప్రభాతవార్త



కోర్టు తీర్పుతో జిందాల్ నిర్వాసితు లకు ఉపశమనం కలిగిం దని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. సోమవారం మండలంలోని బొడ్డవర తన నివాసంలో ఎమ్మెల్సీ విలేక రులతో మాట్లా డుతూ జిందాల్ నిర్వాసితుల్లో ఇప్పటికే 33మంది హైకోర్టును ఆశ్రయించారని వారికి కోర్టు అను కూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. అదేవిధంగా మిగిలిన వంద లాది మంది రైతులు కూడా త్వరలో కోర్టును ఆశ్రయిం చనున్నారని ఆయన తెలిపారు. జిందాల్ యాజమాన్యానికి అలాగే పర్యావరణ, అటవీ శాఖ, రెవెన్యూ, పోలీసు శాఖ ల 24 ప్రభుత్వ శాఖలకు కోర్టు ఇచ్చిన తీర్పు కాపీలను పంపిం చామన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటామని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు.

## బ్లాక్ రిసోర్స్ సెంటర్ కార్యాలయానికి శంకుస్థాపన ..

### 53 లక్షల వ్యయంతో విద్యాశాఖ కార్యాలయం శంకుస్థాపన..రైతులకు సులభంగా భూసేవలో భాగంగా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేసిన మంత్రి

మక్కువ, జనవరి 5 ప్రభాతవార్త



మక్కువలో 53 లక్షల వ్యయంతో నిర్మించనున్న మండల విద్యాశాఖ కార్యాలయం కు మంత్రి గుమ్మడి సంధ్యారాణి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్థాయిలోనే విద్యా పరిపాలనను బలపడేలా, పాఠశాలలకు అవసరమైన సేవలు వేగంగా అందించేందుకు ఈ కార్యాలయం ఎంతో ఉపయోగకరంగా ఉండబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్హులైన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అధికారుల సమక్షంలో అంద జేస్తారు. భూ రికార్డులు పారదర్శకంగా ఉండేలా, రైతుల భూ హక్కులు మరింత భద్రంగా ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి పేర్కొన్నారు.భూములపై రైతుల హక్కులను బలపరచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారానికి అధికారులకు సూచనలు ఇచ్చారు.గత ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలపై తమ నాయకుడి ఫోటోలు పెట్టి ప్రచారం చేసుకున్నారని మంత్రి విమర్శించారు.ప్రజల హక్కులకు సంబంధించిన పత్రాలపై రాజకీయ ముద్ర వేయడం తగదని స్పష్టం చేశారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అందజేస్తున్న పట్టాదారు పాస్ పుస్తకాలపై కేవలం ప్రభుత్వ రాజముద్ర మాత్రమే ఉంటుందని తెలిపారు. లబ్ధిదారుల భూమి వివరాలు సులభంగా తెలుసుకునేందుకు పాస్ పుస్తకాల్లో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇది పారదర్శకతకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జి వేణుగోపాల్ నాయుడు, తాసిల్దార్ భరత్ కుమార్, ఎంపీడీవో అర్జునరావు, ఎంఈఓ శ్యామసుందర్రావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకే ప్రధానం : ఎంపీడీవో సురేష్..

చీపురుపల్లి జనవరి 5 ప్రభాతవార్త



చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో పరిసరాల పరిశుభ్రతకు తొలి ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాలు చేపడు తున్నామని చీపురుపల్లి ఎంపీడీవో ఐ సురేష్ అన్నారు.. మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి ఉపసర్పంచ్ బెల్లాన శ్రీదేవి ఆదేశాలతో చీపురుపల్లి పట్టణం లోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు చేపట్టారు. చీపురుపల్లి గ్రామపంచాయతీ ఏరియా మెయిన్ రోడ్లు డివైడర్ మట్టిపూడుకలు మరియు రోడ్లకు ఇరువైపులు ఉన్న పెంట కుప్పలు జెసిబి యంత్రం మరియు ట్రాక్టర్ తో తరలించారు. అదేవిధంగా చిలుకూరు వీధి, జి అగ్రహారం, హాట్కో కాలనీ కాలువ పూడికలు తొలగింపు పనులు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపడుతున్నట్టు ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ ఎన్ రామ్మోహన్ రావు పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోడి కాళ్ళ వలస గరెల్ల వలస గ్రామాల్లో, ముమ్మరంగా పారిశుధ్య పనులు

పాచిపెంట, జనవరి 5 ప్రభాతవార్త



కోటికి పెంట పంచాయతీ, కోడి కాళ్ళ వలస గరెల్ల వలస, గ్రామాల్లో ముమ్మరంగా పారిశుధ్య పనులు సాగుతున్నాయి. వీధి కాలువల్లో, పూడికతీతల, ప్రధాన వీధిలో చెత్తను పారిశుధ్యకార్మికులు సోమవారం తొలగించారు. సంబంధిత సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు మాట్లాడుతూ, తమ తమ ఇంటి ముందు ప్రతి ఒక్కరూ చెత్తను పార వేయకుండా చెత్త బుట్టలో చెత్తను భద్రపరిచి దూరంగా పారవేయాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ ఎక్కడబడితే అక్కడ చెత్త వేయ రాదని ఆయన ప్రజలను కోరారు. అలాగే ప్రతి ఒక్కరూ కాచిన వేడి నీరుతీసుకోవాలని సూచించారు.

## విద్యార్థులు క్రమశిక్షణ గల జీవితాన్ని అలవర్చుకోవాలి : మెజిస్ట్రేట్ విజయ్ రాజ్‌కుమార్

గజపతినగరం, జనవరి 5,(ప్రభాతవార్త)

విద్యార్థి దశ నుంచే విద్యార్థులు క్రమశిక్షణ గల జీవితాన్ని అలవర్చుకోవాలని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక శ్రీకృష్ణ విద్యాపీఠ్ హైస్కూల్లో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు జాతీయ యువజన ఉత్సవాలను పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రమ శిక్షణ గల జీవితం విద్యార్థి ఉన్నతికి తోడ్పడుతుందన్నారు. మాదక ద్రవ్యాలను విస్మరించే సమాజం నిర్మించాలని అన్నారు. అనవసరమైన ప్రలోభాలకు లోను కాకుండా చదువుపై దృష్టి పెట్టాలన్నారు. బాల్యవివాహాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలన్నారు. అలాగే విద్యార్థులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. విద్యార్థి దశ నుంచే నేర్చుకోవాల్సిన విలువలపై ప్రసంగించారు. చట్టాలపై అవగాహన అవసరాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పి. ఆదినారాయణ, సీరవాసు, ప్రిన్సిపల్ లక్ష్మి ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్‌బీఐలో నగదు కొరత.. ఖాతాదారులకు అవస్థలు....

గజపతినగరం, జనవరి 5 (ప్రభాతవార్త)




స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ప్రధాన శాఖలో ఈ ఏడాది జనవరి 1 నుంచి 5 రోజులుగా నగదు కొరత నెల కొంది. దీంతో నగదు విత్డ్రా చేసుకునేందుకు వచ్చిన ఖాతా దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. రోజు బ్యాంకుకు నగదు కోసం రావడం, నిరాశగా వెనుతిరగడంతో ఖాతాదారులు విసిగిపోతున్నారు.అవసరాల కోసం తమ ఖాతాల్లో ఉన్న డబ్బును తీసుకునేందుకు బ్యాంకుకు వెళ్తే నగదు అందుబాటులో లేదని సిబ్బంది చేతులెత్తేస్తున్నారని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై బ్యాంకు అధికారులను ప్రశ్నించినా స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోతున్నారని ఆరో పిస్తున్నారు. పండగ సమయం కావడంతో చాలా మంది ఖాతాదారులకు నగదు అవసరం ఏర్పడింది. ఆకస్మికంగా ఏర్పడిన ఈ పరిస్థితిపై ఖాతాదారులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.బ్యాంక్ మేనేజర్ వివరణ.. ఈ విషయమై బ్యాంక్ మేనేజర్ సూర్య ప్రకాష్‌ను "ప్రభాతవార్త" ప్రశ్నించగా, డిసెంబర్ 31 నాటికే బ్యాంకులో ఉన్న నగదు అంతా ఉద్యోగుల జీతాలకు, పింఛన్దారులకు చెల్లించడం జరిగిందని, నగదు కొరత విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపి, ఇండెంట్ పెట్టడం జరిగిందని మంగళవారం కల్లా నగదు వచ్చే అవకాశం ఉందన్నారు. ఖాతాదారులు, వ్యాపారులు డిపాజిట్ చేస్తున్న నగదుతో కొంతమేరకు సర్దుబాటు చేస్తున్నామని తెలిపారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం

దత్తిరాజేరు డిసెంబర్ 5 ప్రభాతవార్త



సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోరలిగ్రామంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం సోమవారం నిర్వహించారు గవిడి కిషోర్ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు ఎన్ వి ఎన్ బ్లడ్ బ్యాంక్ విజయనగరం వారి సహకారంతో 18 మంది యువకులు స్వచ్ఛందంగా వచ్చిరక్తదానం చేశారు రక్తదానం మరొకరికి ప్రాణం దానానికి సహాయపడుతుందని ఫౌండేషన్ అధ్యక్షులు సాయికుమార్ అన్నారు అదేవిధంగా గ్రామంలో 10 కుటుంబాలకు నిత్యవసరాలు అయిన దుస్తులు పుస్తకాలు అందజేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రటరీ రేవంత్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

## కొండపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

గరివిడి జనవరి,5 ప్రభాతవార్త




కొండపాలెం ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రచురించిన స్టడీ మెటీరియల్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి రాము తన తల్లిదండ్రులు ఎల్లయ్య, నారాయణమ్మల జ్ఞాపకార్థం మండల విద్యాశాఖ అధికారి పి.రామారావు ద్వారా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్టడీ మెటీరియల్ పదో తరగతి విద్యార్థులకు ఎంత గానో ఉపయోగపడుతుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏ సత్య శ్రీనివాస్ తదితరులు విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో కొండపాలెం ఉన్నత పాఠశాల హెచ్ ఎమ్ డి.రాము, శివరాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌వి రమణ, ఉపాధ్యాయులు కంది నాగేశ్వరరావు, కె.కిషోర్ కుమార్, శర్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### పార్వతీపురం మన్యం జిల్లా డెప్యూటీ విద్యాశాఖ అధికారి బి రాజకుమార్

బలిజిపేట జనవరి 5 ప్రభాతవార్త



బలిజిపే మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. సోమవారం ఆయన బలిజిపేట ఎంఈఓ 1 సామల సింహాచలంతో కలిసి బలిజిపేట మండలంలో గల అన్ని హైస్కూల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్శనలో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి పబ్లిక్ పరీక్షలకు చక్కగా ప్రిపేర్ అవ్వాలని సూచించారు. వందరోజుల యాక్షన్ ప్లాన్ చక్కగా అమలు చేయాలని హెచ్‌ఎం కు, ఉపాధ్యాయులకు సూచించారు. గణితంలో పలు ప్రశ్నలను విద్యార్థులకు అడిగి సమాధానాలు రాబట్టారు. ముస్తాబు కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని చెప్పారు. అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు ఉపాధ్యాయులు ఉన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## నేడు గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామ సభలు : ఉపాధి హామీ జెఈ తేజేశ్వరరావు వెల్లడి

గరుగుబిల్లి, జనవరి 5, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో సోమవారం ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిం చడం జరుగుతుందని మండల ఉపాధి హామీ పథకం జేఈ దాసరి తేజేశ్వరరావు వెల్లడించారు. ప్రత్యేక గ్రామ సభలను పర్యవేక్షించేందుకు మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియ మించ దం జరిగిందన్నారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న వికసిత్ భారత్, ఉపాధి మరియు జీవన ఉపాధి హామీ మిషన్, విబిజి రాంజీ చట్టం, 2025పై అవగాహన కల్పించేందుకు గ్రామపంచాయతీల పరిధిలో ప్రత్యేక గ్రామసభలను నిర్వహించడం జరుగుతుందని జెఈ తేజేశ్వరరావు పేర్కొన్నారు. ఈగ్రామ సభల్లో కొత్త చట్టంలోని ముఖ్య అంశాలు ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి 125 రోజులు పెంపు, వేతన చెల్లింపులకు సంబం ధించి పారదర్శకత, గ్రామస్థాయి ప్రణాళికలు తదితర అంశాలపై ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని 25 గ్రామ పంచాయతీలో సోమవారం నిర్వహించన ప్రత్యేక గ్రామసభల్లో గ్రామ పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతి నిధులు, వేతన దారులు, గ్రామ ప్రజలు విధిగా హాజరు కావాలని జె ఈ దాసరి తేజేశ్వరరావు కోరారు.

## విజయవంతంగా గ్రామ సభలు

గరివిడి జనవరి,5 ప్రభాతవార్త

మండలంలోని 30 గ్రామ పంచాయతీల్లో గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాలు మేరకు గ్రామ సభలు మండల అధికారులు నిర్వహించారు. నూతన చట్టం ప్రకారం వంద రోజులు పనిదినాలు 125 రోజులకు పెంచిన అంశాలతోపాటు పలు అంశాలను ప్రజానీకానికి అధికారులు వివరించారు. ఉపాధి ఏపీఎం కనకరాజు, అధికారులతోపాటు ఉపాధి సిబ్బంది, కార్యదర్శులు, సర్పంచ్, ప్రాదేశిక సభ్యులు, వేతన దారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధి పథకం పేరు మారింది

నెల్లిమర్ల, జనవరి 5, ప్రభాతవార్త



ఉపాధి హామీ పథకం మండల ఏపీఓ సిహెచ్ రామారావు ఆధ్వర్యంలో మండలంలోని 28 గ్రామపంచాయతీలోనూ సోమవారం గ్రామసభలు జరిగాయి. ఈ సభలో ఆయా పంచాయతీల సర్పంచుల అధ్యక్షతన జరిగాయి. పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సభలో ఏపీఓ రామారావు మాట్లాడుతూ 2005 నుంచి అమలవుతున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ గ్యారెంటీ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ గా మార్పు చేసిందని వివరించారు. ఈ పథకాన్ని వేతన దారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.అలాగే వేతన దారులకు హామీ పని దినాలను 100 రోజులు నుండి 125 రోజులకు పెంపుదల చేశారని, ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయని ఏపీవో రామారావు వివరించారు. పారస్సాంలో జరిగిన సభలో సర్పంచ్ గొలజాన నారాయణరావు, ఎంపీటీసీ సంఘం రెడ్డి జగన్నాథం, ఏపీఓ రామారావు ఫీల్డ్ అసిస్టెంట్ సత్తిబాబు, వేతన దారులు గ్రామస్తులు పాల్గొన్నారు.


## ఉపాధి పథకం పేరు మారింది

నెల్లిమర్ల, జనవరి 5, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకం మండల ఏపీఓ సిహెచ్ రామారావు ఆధ్వర్యంలో మండలంలోని 28 గ్రామపంచాయతీలోనూ సోమవారం గ్రామసభలు జరిగాయి. ఈ సభలో ఆయా పంచాయతీల సర్పంచుల అధ్యక్షతన జరిగాయి. పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఏపీఓ రామారావు మాట్లాడుతూ 2005 నుంచి అమలవుతున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ గ్యారెంటీ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ గా మార్పు చేసిందని వివరించారు. ఈ పథకాన్ని వేతన దారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.అలాగే వేతన దారులకు హామీ పని దినాలను 100 రోజులు నుండి 125 రోజులకు పెంపుదల చేశారని, ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయని ఏపీవో రామారావు వివరించారు. పారస్సాంలో జరిగిన సభలో సర్పంచ్ గొలజాన నారాయణరావు, ఎంపీటీసీ సంఘం రెడ్డి జగన్నాథం, ఏపీఓ రామారావు ఫీల్డ్ అసిస్టెంట్ సత్తిబాబు, వేతన దారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కందివలస సమీపంలో ఏనుగుల గుంపు

కొమరాడ జనవరి 5 ప్రభాతవార్త



కొమరాడ మండలం కందివలస గ్రామ సమీపంలో ఏనుగుల గుంపు సంచరిస్తున్నట్లు అటవీ శాఖ సిబ్బంది తెలిపారు. సమీప ప్రాంతంలో ఉన్న ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. అయితే గత కొద్ది రోజులుగా ఏనుగుల గుంపు ఈ ప్రాంతంలోనే సంచరిస్తుండడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ముఖ్యంగా కూరగాయ పంటలపై ఏనుగులు తమ ప్రభావాన్ని చూపిస్తున్నాయి. పంటలను గత కొద్ది రోజులుగా పాడు చేయడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఏనుగులను ఈ ప్రాంతం నుంచి తరలించాలని కోరుతున్నారు.

## భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం : డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ

వేపాడ, జనవరి 5, ప్రభాత వార్త



రైతుల భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు పనిచేస్తున్నారని డిప్యూటీ తహసిల్దార్ ఎం రామకృష్ణ తెలిపారు. సోమవారం నీలకంటరాజపురం సచివాలయం ఆవరణలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన పట్టాదారు పాస్ పుస్తకాలను స్థానిక నేతలతో కలిపి రైతులకు పంపిణీ చేశారు. అలాగే ఈ నెల తొమ్మిదవ తేదీన వేపాడ తహసిల్దార్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో రైతు సమస్యలపై గ్రామసభ నిర్వహిస్తున్నారని రైతులందరూ అధిక సంఖ్యలో హాజరు కావాలని డిప్యూటీ తాసిల్దార్ కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొటివాడ దేవి, దేశం నేతలు పి వెంకటరమణ, వి జగ్గిబాబు, వీఆర్వో ఈశ్వరరావు సర్వేయర్ ఎర్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దొరికిన "సెల్ ఫోను" అప్పగింత..

గజపతినగరం, జనవరి 5 (ప్రభాతవార్త)



స్థానిక మెంటాడ రోడ్డులోని ఆటో స్టాండ్ ప్రాంతంలో సోమవారం గురాన రామకృష్ణ అనే వ్యక్తి తనకు దొరికిన సెల్ ఫోను స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కే. కిరణ్ కుమార్ నాయుడుకు అప్పగించారు. కొత్త బగ్గాం గ్రామానికి చెందిన గురాన రామకృష్ణ నిజాయితీని ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు అభినందించారు. దొరికిన ఈ మోటో ఆండ్రాయిడ్ మొబైల్లో ఎటువంటి సిమ్ము లేదని, ఈ ఫోను పోగొట్టుకున్న వ్యక్తులు ఎవరి దగ్గరైనా ఫోనుకు సంబంధించి ఏమైనా డాక్యుమెంట్స్ ఉన్నట్లయితే, వాటిని పోలీస్ స్టేషన్ కి తీసుకుని వస్తే ఫోన్ అందజేయడం జరుగుతుందని ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు తెలిపారు.

## వీఆర్వో పనితీరుపై మండిపడిన రైతులు

వేపాడ, జనవరి5 ,ప్రభాతవార్త



రీ సర్వేలో గత వీఆర్వో ప్రస్తుత నల్లబిల్లి వీఆర్వో తాతారావు భూ సమస్యలను పరిష్కరించకుండా, సమస్యలను ఎక్కువ చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారంటూ పలువురు రైతులు మండిపడ్డారు. సోమవారం నీలకంటరాజపురం సచివాలయం ఆవరణలో గ్రామ సభ నిర్వహిస్తుండగా పాస్ పుస్తకాల పంపిణీకి హాజరైన వీఆర్వో తాతారావు పనితీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సోమవారం ఉదయం 10 గంటలకు గ్రామ సభలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని ముందుగా ప్రకటించడంతో రైతులందరూ హాజరయ్యారు. అయితే రీ సర్వేలో సమస్యలు సృష్టించారని అవి పరిష్కరించడానికి మండల స్థాయి అధికారులు వచ్చేవరకు పంపిణీ చేయొద్దంటూ అడ్డుకున్నారు. దీనిపై దేశం నేత పోతల వెంకటరమణ స్పందిస్తూ రైతుల సమస్యలను ఫోన్ ద్వారా డిప్యూటీ తహసిల్దార్ రామకృష్ణకు తెలియజేయడంతో, తాను కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉన్నామని పూర్తయిన తర్వాత వచ్చి రైతులతో మాట్లాడదామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు.

## రీ సర్వే గ్రామాల రైతులకు పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోళ్ల

లక్క వరపుకోట జనవరి 5 ప్రభాతవార్త



మండలం లోని కళ్లెం పూడి గ్రామంలో రీ సర్వే అనంతరం ప్రభుత్వం కొత్తగా ముద్రించిన పట్టా దారు పాసు పుస్తకాలు రెవిన్యూ అధికారుల సమక్షంలో సోమవారం అందజేశారు ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ రీ సర్వే జరగడం వలన పూర్తి భూమి హక్కు ఆయా రైతులకు వచ్చింది అని ఇక నుంచి ఎవరికీ మధ్య భూమి తగాదాలు రాకుండా ఈ విధానం వలన ఉపయోగం ఉంటుంది అన్నారు త. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహశీల్దార్, రమేష్ రీ సర్వే ఉప తహశీల్దార్ ఇతర సిబ్బంది మరియు మాజీ జెడ్పీ టీసీ మాజీ సభ్యులు కరెడ్ల ఈశ్వరరావు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు బీజేపీ నాయకులు దొడ్డి సూర్యారావు,, గ్రామ సర్పంచ్, ఇతర గ్రామ పెద్దలు పాల్గొనటం జరిగినది.

## గురుకులాల్లో పనిచేస్తోన్న ఉద్యోగులకు రెగ్యులర్‌గా జీతాలు ఇప్పించండి



సీతంపేట, జనవరి 5 ప్రభాతవార్త : గురుకులాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రతి నెల రెగ్యులర్‌గా జీతాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గురుకులాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు సోమవారం ఐటిడిఏ ప్రజా గ్రీవెన్స్ లో విన్నవించుకున్నారు. మూడు నెలలకు ఒకసారి జీతాలు రావడంతో ఈఎంఐ కట్టలేని పరిస్థితి ఉందన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని జీతాలు సక్రమంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామనాథం మధుసూదన్ రావు, రాజారావు పాల్గొన్నారు.

## పెండింగ్ చలానాలపై దృష్టి సారించిన పోలీస్



వీరఘట్టం, జనవరి 5 ప్రభాతవార్త : ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా నడిపిన వాహనాలకు గతంలో విధించిన పెనాల్టీలపై వీరఘట్టం పోలీస్ శాఖ దృష్టి సారించింది. ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు స్థానిక ఎస్సై షణ్ముఖరావు సిబ్బంది సోమవారం మండల కేంద్రంలోని పలుకూడళ్ల వద్ద వాహనాలను తనిఖీలు చేపట్టారు. ముందుగా ఆ వాహనాలకు గతంలో ప్రభుత్వానికి చలానా రూపంలో చెల్లించవలసిన బకాయిలు ఏమైనా ఉన్నాయా అంటూ ఆరా తీశారు. ఒకవేళ ఉంటే వాటిని తక్షణమే చలానా రూపంలో చెల్లించే విధంగా చర్యలు చేపట్టారు. అదేవిధంగా వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు ఉన్నవి, లేనివి కూడా పరిశీలన చేసి వాటిపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలను నడపాలని, అలాగే కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, అతి వేగంగా వాహనాన్ని నడపరాదని, పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించకూడదని ఎస్ఐ షణ్ముఖరావు వాహనదారులకు సూచించారు.

## నేడు నవగాం ఉపకేంద్రం పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

వీరఘట్టం, జనవరి 5 ప్రభాతవార్త : నవగాం విద్యుత్ కేంద్రం పరిధిలో ఈ నెల 6 వ తేదీన విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.విష్ణుమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ బోడ్లపాడు ఫీడర్ నందు ఆర్ డి ఎస్ ఎస్ పనుల నిమిత్తం లైన్ నిర్వహణ మరియు చెట్లు తొలగించుట, ఇతర పనుల నిమిత్తం విద్యుత్‌ను నిలుపుదల చేస్తున్నామన్నారు. దీని కారణంగా బోడ్లపాడు ఫీడర్ పరిధిలో బిటివాడ, వండువ, బోడ్లపాడు, మొట్టవెంకటాపురం, పాపంపేట, చేబియ్యంవలస, ఆడారు గ్రామాలకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు తమకు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## రట్టినిలో వికసిత భారత్ జి రామ్ జి కార్యక్రమం



మెళియాపుట్టి, జనవరి 5 ప్రభాతవార్త: వికసిత భారత్ జి రామ్ జి కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు రట్టిని గ్రామంలో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ చింతల ప్రశాంత్ మాట్లాడుతూ పనిదినాలు 125 రోజులు పెంచడం జరిగింది. గ్రామ సభ ద్వారా విద్యుత్ గ్రామపంచాయతీ ప్రణాళిక కోసం గ్రామస్తులు తోడ్పడాలని, సకాలంలో చెల్లింపులలో ఏమైనా ఇబ్బంది వల్ల పడని ఎడల మీ యొక్క ఫీల్డ్ అసిస్టెంట్‌కు చెప్పి సరి చేసుకోవలసిందిగా, సాంకేతిక పరిజ్ఞానంతో, మెరుగైన హామీ దృఢమైన నిబద్ధత సమర్ధ పాలన అదే విక్షిత భారత్ అనే కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి హరి సామల్, సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ జి రామ్‌జీతో జీవన ప్రమాణం మెరుగు



కోటబొమ్మాళి, జనవరి 5 (ప్రభాతవార్త) : వికసిత్ భారత్ జి రామ్‌జీతో వేతనదారుల జీవనప్రమాణం మెరుగుపడుతుందని ఏపీవో జి.హరిప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని అక్కయ్యవలస, కోటబొమ్మాళి పంచాయతీలలో జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో ఒక కుటుంబానికి 100 రోజులు పని కల్పించబడేదని, ఈ పథకం ద్వారా 125 రోజులు పని దినాలు కల్పించటం జరుగుతుందని వేతన దారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. అలాగే నీటి భద్రత, మౌళిక సదుపాయాలు కల్పన విపత్తుల నియంతన గ్రామీణ ఉపాధికి మెరుగైనదని ఆయన తెలిపారు. ఈ గ్రామ సభల్లో ఈసీ తర్ర రాంబాబు, సాంకేతిక సహాయకులు టి.నారాయణరావు, కె.కుమారస్వామి, దామోదరరావు, ఎన్.గోపాలక్రిష్ణ, కె.వైకుంఠరావు, వేతన దారులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ జి రామ్ జి పై అవగాహన



సీతంపేట, జనవరి 5 ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదేశాల మేరకు వికసిత్ భారత్ జి రామ్ జి పై అవగాహన గ్రామసభ నిర్వహించడం జరిగిందని డిఎల్‌డిఓ యు.గోపాలకృష్ణ తెలిపారు. సోమవారం సీతంపేట సచివాలయ ఆవరణలో నిర్వహించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉపాధి హామీ పని దినాలు 100 రోజులు కల్పించేవారని ప్రస్తుతం 125 రోజులు పని దినాలు పెంపు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ సర్పంచ్ కళావతి, హిమరక పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పేరు మార్పు



బూర్జ జనవరి 5 ప్రభాతవార్త: వేతన దారులకు పని కల్పించే ఎన్ఆర్ఈజీఎస్ పేరును వికసిత్ భారత్ జి రాంజీగా మార్పుతూ ఈ పథకంలో కొన్ని సవరణలు చేసినట్టు ఎంపీడీవో తిరుపతిరావు అన్నారు. సోమవారం ఏపీ పేట సచివాలయంలో సర్పంచ్ కోరికాన వెంకటసామి సీతారామరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఈ పథకంలో వేతనదారులకు వంద రోజులు మాత్రమే పని కల్పించే వారని ప్రస్తుతం ప్రభుత్వాలు కుటుంబానికి 125 రోజులు పని కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. 60 శాతం కేంద్ర ప్రభుత్వం 40 రాష్ట్రప్రభుత్వం నిధులు కేటాయించడం జరుగుతుందని వీటిలో ఎటువంటి అక్రమాలు జరగకుండా తప్పుడు మస్టర్లు వేయకుండా అవినీతికి పాల్పడకుండా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ అవకాశాన్ని పారిశుధ్యాన్ని మరింత మెరుగు పరుచుకొను ప్రతి ఒక్కరూ సహకరం చాలని ఆయన కోరారు. మీ ఇంటిని తీర్చిదిద్దే విధంగా వీధులను గ్రామాలను అందంగా తీర్చిదిద్దాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, గ్రామ పెద్ద శ్రీనివాసరావు, టి ఏ సునీత ఫీల్డ్ అసిస్టెంట్ సింహాచలం, మేట్లు, వేతనదారులు, రైతులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం సుబ్రహ్మణ్య హోమం



ఆముదాలవలస, జనవరి 5 (ప్రభాతవార్త): పట్టణ పరిధి అయ్యప్ప స్వామి కోవెల వద్ద లోకకళ్యాణార్థం ఆలయ నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్ దంపతుల ఆధ్వర్యంలో హోమ కార్యక్రమాలను గడచిన మూడు రోజులుగా నిర్వహిస్తున్నారు. వేద పండితులు ఆరవెల్లి భాస్కర్ శర్మ నేతృత్వంలో రుత్వికులు వల్లి సహిత సుబ్రమణ్య స్వామి హోమాన్ని చేపడుతున్నారు. విఘ్నేశ్వర పూజతో ప్రారంభమై నవగ్రహ శాంతి హోమం, మండపారాధన కార్యక్రమాలను చేపట్టారు. ఆలయంలో లక్ష్మీదేవి పూజ ప్రత్యేకంగా చేపట్టి కలశాలని ఏర్పాటు చేశారు. రుత్వికులు చేపడుతున్న వేదఘోషతో ఆలయ ప్రాంతం మారుమోగుతుంది. ఈ పూజా కార్యక్రమాల్లో 50 మంది దంపతులు పాల్గొని పూజల్లో పాల్గొన్నారు. ఆలయం వద్ద ప్రతిరోజు పూజా నిర్వాహకులకు భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నారు.

## మానవత్వం చాటుకున్న ఎంఎస్ఎస్ యూత్



ఆమదాలవలస, జనవరి 5 (ప్రభాతవార్త): ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థికంగా రూ.43,100లను ఎం ఎస్ ఎస్ యూత్ సాయం చేశారు. ఆమదాలవలస మండలం సైలాడ గ్రామానికి చెందిన పసుపురెడ్డి గోపి ఇటీవల జరిగిన బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, అనారోగ్యంతో బాధపడటంతో ఎంఎస్ఎస్ యూత్ హృదయాలను కలిచివేసింది. అలాంటి బాధాకర సమయంలో ఎంఎస్ఎస్ యూత్ ముందుకు వచ్చి మానవత్వం చాటుకున్నారు. సోమవారం సైలాడ గ్రామంలో పసుపురెడ్డి గోపి కుటుంబానికి రూ. 43,100ను సాయం చేసిన ఎంఎస్ఎస్ యూత్‌కు జనసేన జిల్లా కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టంలో ఉన్న వారికి తోడుగా నిలబడమే నిజమైన మానవత్వం అని అన్నారు. ఎంఎస్ఎస్ యూత్ సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైలాడ, కుమ్మరిపేట, దివ్య పేట యువతతో పాటు సైలాడ అప్పలనాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 125 రోజుల ఉపాధి హామీ గ్రామీణాభివృద్ధికి నూతన సంకల్పం



సంతకవిటి, జనవరి 5 ప్రభాతవార్త: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఈసీ రామినాయుడు, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి అశోక్‌ల ఆధ్వర్యంలో సోమవారం సంతకవిటి మండలం కాకరపల్లి గ్రామంలో గ్రామసభ మరియు వికసిత భారత్ రోజ్ గార్ ఆజీవికా మిషన్ (గ్రామీణ)విబిజి రామ్ జి నూతన చట్టం కార్యక్రమం నిర్వహించారు. అలాగే మోదుగులపేట పంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఏపీఓ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస్, కాకరపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ బండారు రామకృష్ణ, పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## గెస్ట్ టీచర్స్ నియామకానికి చివరి తేదీ 8



జలుమూరు, జనవరి 5 ప్రభాతవార్త: మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ కరవంజిలో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఈ నెల 8వ తేదీ వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ రఘుపాత్రని శివకుమార్ పేర్కొన్నారు. పాఠశాల కమిషనర్ ఆదేశాల ప్రకారం పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా పిజిటి సివిక్స్, ఎకనామిక్స్, కామర్స్ పోస్టులను ఈ విద్యా సంవత్సరమునకు గెస్ట్ ఫ్యాకల్టీ ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సంబంధిత పీజీలో 50 మార్కులతో పాటు బీఈడీ చేసి ఉండాలన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు పూర్తి వివరాలతో జనవరి 8వ తేదీ సాయంత్రం నాలుగు గంటల్లోగా దరఖాస్తులు సమర్పించాలన్నారు. అనంతరం అభ్యర్థుల అర్హతలను పరిశీలించిన తర్వాత సెలక్షన్ కమిటీ వారికి డెమో నిర్వహించి తుది జాబితాను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. ఎంపికైన అభ్యర్థికి 12,000 గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందని ప్రిన్సిపాల్ శివకుమార్ వెల్లడించారు.

## కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన ఎంపీడీవో



జలుమూరు, జనవరి 5 ప్రభాతవార్త: మండలంలోని కేజీబీవీ పాఠశాల 10వ తరగతి 100 రోజులు యాక్షన్ ప్లాన్ ఏ విధంగా అమలు చేస్తున్నారనే వాటిపై పరిశీలించిన ఎంపీడీవో బంత్రోతు చిన్నమ్మడు. ఈ పదవ తరగతి యాక్షన్ ప్లాన్ విద్యార్థులను వంద రోజుల కార్యక్రమంలో భాగంగా ఆమెకు కూడా అబ్జర్వర్‌గా నియమించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా నోటుబుక్స్, పెన్ను ఎంపీడీవో చిన్నమ్మడు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ.యశోద, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీలో 125 పనిదినాలు



ఇచ్ఛాపురం, జనవరి 5 (ప్రభాతవార్త): మండలం కేశుపురం పంచాయతీ కార్యదర్శి బి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వికసిత్ భారత్ జి రామ్ జి ప్రధాన అంశాలు వివరించారు. మాజీ ఎంపీపీ దక్కతఢిల్లీరావు, డి.కామేశ్వరరావు, ఎపి ప్రభుత్వ నాటక అకాడమీ డైరెక్టర్, పంచాయితీ సర్పంచ్ ఢిల్లీరావు, కార్యదర్శి కోటేశ్వరరావు, గౌతమి, చిన్నారావు, గుజ్జు భీమరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ డి.జయరాం, బి.తిరుపతి, మహిళలు, రైతులు, ఉపాధి వేతనదారులు పాల్గొన్నారు. పనిదినాలు 125 చేస్తున్నారని, రైతులకు సంబంధించిన పనులు చేయడం ప్రభుత్వం ప్రతి పని చేయాలని నిర్ణయం జరిగిందని ప్రజలు అందరు ప్రభుత్వం మంజూరు చేసిన పనులు సద్వినియోగం చేసు కోవాలని అన్నారు. ఈ సందర్భంగా రైతులు, వేతన సంఘాలు ప్రభుత్వం మంజూరు చేసిన పనులు చేసుకోవాలి. ప్రభుత్వం యొక్క లబ్ది పొందాలని కోరారు. ఈదుపురం గ్రామం వికసత్ భారత్ జి రామ్ జి, 125 రోజుల ఉపాధి హామీ ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కర్ అంటించారు. నిరుద్యోగ భృతి కోసం మెరుగైన ఏర్పాటు. సమయానికి కూలీ చెల్లింపు, ఆలస్య చెల్లింపులకు పరిహారం. గ్రామ సభ ద్వారా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక అని ఫీల్డ్ అసిస్టెంట్‌లతో అన్నారు. ఈ కార్యక్రమంలో హంగర్ బెహరా, నర్తు ప్రసాద్, ముర, మాజీ ప్రెసిడెంట్ గయ రామచంద్ర బెహరా, గణేష్, యంగిచ్, యువకులు పాల్గొన్నారు. ముచ్చింద్ర పంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో గ్రామ స్వరాజ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అజయ్ మరియు జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తిప్పన దుర్యోధన రెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అతిథి ఉపాధ్యాయుల నియామకంనకు ధరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, జనవరి 5 ప్రభాతవార్త: పురుషోత్తపురంలో గల ఆదర్శ పాఠశాలలో పీజీటి ఇంగ్లీష్, పీజీటీ ఎకనామిక్స్ తాత్కాలిక బోధన సిబ్బంది ఉద్యోగాల నియామకంలో భాగంగా సంబంధిత పీజీ మరియు బీఈడీ అర్హత కలిగిన కలిగిన అభ్యర్థులు జనవరి 8వ తేదీ గురువారం సాయంత్రం 5 గంటలోపు పాఠశాల నందు ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డి.వైకుంఠరావు తెలిపారు. పీజీటీ ఎకనామిక్స్‌కి సంబంధిత ఎకనామిక్స్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ లేదా అప్లైడ్ ఎకనామిక్స్‌లో ఓసీ వారు 50శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, డిజేబులిటీ వారు 45 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని, బీఈడీ పూరినత చేయాలని, పీజీటీ ఇంగ్లీష్‌కి సంబంధిత ఇంగ్లీష్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ డిగ్రీలో 50శాతం మార్కులతో ఉత్తీర్ణులై బీఈడీ పూర్తి చేసి ఉండాలని అన్నారు. ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను ఇంటర్వ్యూలో భాగంగా డెమోనిస్ట్రేషన్ ఆధారంగా మెరిట్ లిస్ట్ తయారు చేసి అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని, పూర్తి వివరాలకు 9177458429, 9032220333 నెంబర్లుకు సంప్రదించాలని సూచించారు.

## ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్టకు రూ.30వేలు విరాళం



కవిటి, జనవరి 5 ప్రభాతవార్త: శ్రీశ్రీశ్రీ చింతామణి అమ్మ వారి గుడి పునర్నిర్మాణ ప్రతిష్ట కార్యక్రమం అండమాన్‌లో జరుగుతున్న శుభ సందర్భంగా కళింగ కార్పొరేట్ డైరెక్టర్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి లోళ్ల రాజేష్‌ను ఆహ్వానించడం జరిగింది. ఆయన ఆ కార్యక్రమానికి తన విరాళంగా 30 వేల రూపాయలు ఇచ్చారు. ఈ సందర్భంగా కవిటి అగ్నికుల క్షత్రియ సంఘ సభ్యులు, కవిటి గ్రామ పెద్దలు ఆరంగ మధుబాబు, అండమాన్ అగ్నికుల క్షత్రియ సంఘ సభ్యులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : సంతబొమ్మాళి ఎస్ఐ సింహాచలం




సంతబొమ్మాళి, జనవరి 5 ప్రభాతవార్త : యువత మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు బానిస కావద్దని దూరంగా ఉండాలని సంతబొమ్మాళి ఎస్ఐ సింహాచలం అన్నారు. మండల కేంద్రం సంతబొమ్మాళి బస్టాండ్‌లో సోమవారం యువతతో నిర్వహించి మత్తు పదార్థాలు పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన యువత నిద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం యువత చాలా మంది మత్తు పదార్థాలకు బానిస అవ్వుతున్నారని దీనితో వారి భవిష్యత్ నాశనమవుతుందన్నారు. అలా కాకుండా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి భాద్యతతో మెలగాలని ఎస్ఐ సూచించారు. అలాగే గ్రామంలో కొత్త వారు కనిపించినా, అనుమానస్పదంగా తిరిగినా వారి పరిశీలించి సత్వరమే 1972 నెంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, యువకులు, పోలీసులు పాల్గొన్నారు.


## సాగరాల అభివృద్ధికి రూ.36 కోట్లతో అంచనాలు



కంచిలి, జనవరి 5 ప్రభాతవార్త: కంచిలి మండల పరిధిలో గల సుంకిలి సాగరం, గోవింద సాగరం అభివృద్ధి పనులు గూర్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎమ్మెల్యే అశోక్ ప్రత్యేకమైన దృష్టి పెట్టి రూ.36 కోట్లతో అంచనాలు వేయించినందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా సుంకిలి సాగరంపై సుదీర్ఘ ఆలోచనతో ఒక విజన్ 2027 టార్గెట్‌గా సుదీర్ఘ ప్రసంగం.

## బోధనేతర పనులు, యాప్‌ల భారం తగ్గించాలి

### పీఆర్‌టీయు అధ్యక్షులు బంకురు అప్పలనాయుడు



వీరఘట్టం, జనవరి 5 ప్రభాతవార్త : బోధనేతర పనులు, యాప్‌ల భారం తగ్గించాలని పీఆర్‌టీయు మండల శాఖ అధ్యక్షులు బంకురు అప్పలనాయుడు సోమవారం ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు సౌకర్యాన్ని సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయడం ద్వారా ఉపశమనం కలిగించే మార్గం సుగమం చేయాలని ఆయన అన్నారు. అలాగే 12వ పిఆర్సిని ప్రకటించి, ఉద్యోగుల మనోభీస్తానికి, అనుగుణంగా మధ్యంతర భృతిని సంక్రాంతి కానుకగా ప్రకటించాలని, ఆదివారం సెకండ్ సాటర్డే సంక్రాంతి సెలవుల్లో 100 డేస్ పదో తరగతి విద్యార్థులకు అమలవుతున్న యాక్షన్ ప్లాన్‌లో ఉపాధ్యాయులకు పూర్తి వెసులుబాటు కల్పించాలని ఆయన కోరారు. ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్లకు రావలసిన బకాయిలను విడుదల చేయాలని, దశాబ్దాల ఏకీకృత సర్వీస్, రూల్స్ ఒక కలగానే మిగిలిందని ఆయన వాపోయారు. దీని కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. 11వ పిఆర్సి బకాయిలు డిఏ బకాయిలు విడుదల చేయాలని, జడ్పిపిఎఫ్ పార్ట్ ఫైనల్ లోన్లను నిధులను విడుదల చేసి అకౌంట్లో జమ అయ్యేటట్టు చేయాలని అప్పలనాయుడు కోరారు.

# శ్రీకాకుళం వార్త



## 60 మంది మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం



కోటబొమ్మాళి, జనవరి 5 (ప్రభాతవార్త): యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సావిత్రిబాయి పూలే జయంతి వారోత్సవాలలో భాగంగా సోమవారం ఎంపీడిఓ కార్యలయంలో సావిత్రిబాయి పూలే సేవలకు గుర్తింపుగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోటబొమ్మాళి మండలం యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సుమారు కోటబొమ్మాళి మండలంలో పని చేస్తున్న 60 మంది మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఫణీంద్ర కుమార్ పాల్గొని నాటి సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తూ నేటి మహిళలు సమాజ అభ్యున్నతికి పాటు పడాలని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 డబ్బీరు గోవిందరావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గౌరవార్థం కోటబొమ్మాళి ఉన్నత పాఠశాలలో ఆమె విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని సభా ముఖంగా తెలియజేశారు. కొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంత కుమారి మాట్లాడుతూ ఇంత మంది మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం ఒక్క కోటబొమ్మాళి మండల యుటిఎఫ్ శాఖకే సాధ్యమని అభినందించారు. యుటిఎఫ్ జిల్లా మండల నాయకులు వాసుదేవరావు, సంజీవరావు, నారాయణ రావు, తవిటమ్మ, నీలకంఠేశ్వరరావు, కమలాబాయి, శారద, రమణమ్మ, ఆనందరావు, సింహాచలం, మన్మధరావు, గోవిందరావు, చంద్రమోహన్, కృష్ణారావు, హేమ సుందర్, సోహిణి, సుహాసిని మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బుచ్చంపేటలో స్మశాన వాటికను కూడా వదలని భూబకాసురులు



రాజాం, జనవరి 5 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వ అధికార బలంతో భూకబ్జాదారులు రెచ్చిపోతున్నారు. పాలకుల కన్ను పడితే అధికారులు సైతం వంత పాడి స్మశానవాటికలను కూడా వదిలిపెట్టడం లేదు. తాజాగా విజయనగరం జిల్లా రాజాం మున్సిపాలిటీ పరిధిలోని బుచ్చంపేటకి చెందిన సర్వేనెంబర్ 70/2లో గల రెండు ఎకరాల 70 సెంట్లు రుద్రభూమిని కబ్జా చేసేందుకు అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. దీంతో గ్రామస్తులు సచివాలయం ఎదుట ధర్నా చేపట్టారు. రిజిస్ట్రేషన్ చేసేందుకు సిద్ధమవుతున్నారన్న సమాచారంతో నిరసన తెలిపారు. తమ పూర్వీకుల నుండి గ్రామానికి రుద్ర భూమిగా ఉన్న స్థలాన్ని గతంలో రియల్ ఎస్టేట్‌కు అమ్మేందుకు కొంతమంది ప్రయత్నించగా అడ్డుకున్నామని, మళ్లీ కూటమి ప్రభుత్వ పాలకుల కనుసన్నలలో రుద్ర భూమిని దోచుకోవడంపై గ్రామస్తులు ఆందోళన చెందారు. అక్రమార్కులతో రెవెన్యూ అధికారులు చేతులు కలిపి తమ స్మశాన వాటికను అమ్మేస్తున్నారంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తమ గ్రామానికి చెందిన రుద్రభూమిని రక్షించకుంటే తమ పోరాటం ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

## క్రెడిట్ చౌర్యం చంద్రబాబుకే సొంతం

### రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారు... 2017లో ఇంటర్నేషనల్ పోర్టుగా గన్నవరం -భోగాపురానికి అతులు లేకుండా శంకుస్థాపన చేసిన బాబు -వైసిపి సమన్వయకర్త చింతాడ



ఆముదాలవలస జనవరి 6 (ప్రభాతవార్త): ముఖ్యమంత్రిగా తనకు అపారమైన అనుభవం ఉందని, దేశంలో ఏ వింత జరిగిన దానికి ఆజ్ఞలను నేనే అని చెప్పుకొని తిరిగే చంద్రబాబు ఇతరులు చేసిన మంచి పనులను తన ఖాతాలో వేసుకొని క్రెడిట్ చోరీ చేసే ఘనుడు అని వైసీపీ సమన్వయకర్త డాక్టర్ చింతాడ రవికుమార్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ ఘనత విజనరీ నాయకుడు చంద్రబాబుదని కేంద్రమంత్రి చెప్పటం ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. 2019లో ఎటువంటి అనుమతులు లేకుండానే శంకుస్థాపన చేసిన ఘనుడు చంద్రబాబు అని విమర్శించారు. అన్ని అనుమతులు వైసిపి హయాంలో జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సమకూర్చి 2023 త్రిబుల్ పి మోడ్‌లో అన్ని మౌళిక వసతులు కల్పించి జిఎంఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కు అందిస్తే రీల్స్ చేసే రామ్మోహన్ నాయుడు తన ఘనతగా చెప్పుకోవటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌గా మారితే 2017లో గన్నవరాన్ని ఎందుకు ఇంటర్నేషనల్ పోర్ట్ చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో రెండు ఇంటర్నేషనల్ పోర్టులు ఉండే ప్రదేశం ఎక్కడైనా ఉందా అని నిలదీశారు. ఎటువంటి క్రెడిట్ అయినా తన సొంతం చేసుకోవడంలో చంద్రబాబు సిద్ధహస్తుడని అన్నారు. జెండా పార్టీ పసుపు రంగు గుర్తులను లాక్కుని తన సొంతం చేసుకోవడం చంద్రబాబు నైజం అన్నారు. ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టే ఘనత కూడా చంద్రబాబు ఎందుకు ప్రచురించుకోవడం లేదో తెలపాలన్నారు. 2023లో జగన్మోహన్ రెడ్డి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ భోగాపురానికి శంకుస్థాపన చేశారని 36 నెలల్లో దాన్ని పూర్తి చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని ఒప్పందంలో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ దుంపల శ్యామలరావు, జిల్లా కార్యదర్శి ఎన్.చిన్నారావు, వార్డు ఇన్‌చార్జ్ మామిడి రమేష్, నారాయణరావు తదితరులున్నారు.

## వ్యాసరచన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థిని శాంతి



సంతబొమ్మాళి, జనవరి 5 ప్రభాతవార్త: మండల కేంద్రం సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని శాంతి చక్కని ప్రతిభ కనబరచి ప్రథమ స్థానంలో నిలిచింది. మెలియాపుట్టిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి పాఠశాల కీర్తి ప్రతిష్టలు పెంచిదని హెచ్ఎం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని శాంతిని పాఠశాలలో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన అభ్యాస్ పాఠశాల




రాజాం, జనవరి 5 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు పాఠశాలల అసోషియేషన్ ఆధ్వర్యంలో రాజాం పట్టణంలోని జిఎంఆర్ కేర్ ఆసుపత్రి గ్రౌండ్‌లో నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలతో సుమారు 16 ప్రైవేట్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు టీంలు పాల్గొని క్రీడా ప్రతిభను కనబరిచారు. అందులో మొదటి బహుమతిని రాజాం అభ్యాస్ ఇంటర్నేషనల్ స్కూల్ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ రాజేష్ హర్షాన్ని వ్యక్తం చేశారు. తమ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందికి అభినందనలు తెలిపారు. అప్సా నిర్వహణ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

## ఎర్ర చెరువు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం, జనవరి 5 ప్రభాతవార్త: నియోజకవర్గ కేంద్రంలోని అంతరాబ జంక్షన్ సమీపంలోని ఉన్న ఎర్ర చెరువు వద్ద చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్ర చెరువు అభివృద్ధి ద్వారా సాగునీటి సౌకర్యాలు మెరుగుపడి రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. అలాగే మేజర్ పంచాయతీ పరిధిలో ఎర్ర చెరువు అభివృద్ధితో పాటు వాకర్స్ కోసం ట్రాక్ రోడ్డు ఏర్పాటు చేయడం ద్వారా ఉదయం, సాయంత్రం రెండుపూటలా వాకింగ్ చేసే వారికి మరియు చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించనున్నట్లు వెల్లడించారు. ప్రజల ఆరోగ్యం, వినోదం, జీవన ప్రమాణాలు మెరుగుపడేలా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పాతపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ హెచ్‌వి రమణ మూర్తి, ఈఓ రామచంద్రరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విధానాలను ప్రజలకు చైతన్య పరచడంలో జర్నలిస్టులది కీలక పాత్ర

**జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఏసీపీ పృథ్వి తేజ్, సీఐలు రవి కుమార్, శంకర్ నారాయణ**



మాధవధార, ప్రభాతవార్త
జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర 2026వ క్యాలెండర్‌ను సోమవారం వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ పృథ్వి తేజ్, కంచరపాలెం సీఐ కవిటి రవి కుమార్, ఎయిర్ పోర్ట్ సీఐ శంకర్ నారాయణ వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. క్యాలెండరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా విధి నిర్వహణ చేస్తున్న జర్నలిస్టుల సేవలు ఎనలేనివన్నారు. ప్రజాభిప్రాయాన్ని మరియు సమాజాన్ని రూపొందించడంలో పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రజలకు చైతన్య పరచడంలో జర్నలిస్టులది కీలక పాత్ర అని కొనియాడారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులను అభినందించారు.

## చెత్త రహిత ప్రాంతాలుగా పంచాయితీలను తీర్చి దిద్దాలి



ఆనందపురం, జనవరి 5, ప్రభాతవార్త
సంక్రాతి నాటికి చెత్త రహిత ప్రాంతాలగా పంచాయితీ లను తీర్చి దిద్దాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు చెప్పారు. మండలంలోని తర్లువాడ గ్రామ పంచాయతీలో సర్పంచ్ బి ఆర్ బి నాయుడు అధ్యక్షతన సోమవారం వికసిత్ భారత్, ఉపాధి హామీ పథకం, చెత్త లేని గ్రామ పంచాయతీగా తీర్మానించుటకు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస రావు మాట్లాడుతూ స్వచ్ఛ సంక్రాంతిలో భాగంగా గ్రామాలు చెత్త కుప్పలు లేని గ్రామ పంచాయతీగా మారడానికి గ్రామ పంచాయతీ పాలకవర్గం, సిబ్బంది, హరిత రాయబారులతో పాటు గ్రామంలోని ప్రజలు కూడా బాధ్యతగా ఉండాల్సిన అవసరం ఉంది అని తెలియజేశారు. గ్రామంలోని ప్రజలు తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా పాటించి తడి చెత్త మరియు పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాలని, పొడి చెత్తను గ్రామంలోకి వచ్చే స్వచ్ఛ రథాలకు ఇచ్చి బదులుగా తమకు కావలసిన సరుకులను పొందవచ్చని గ్రామ సభలో పాల్గొన్న వారికి తెలియజేశారు. స్వచ్ఛంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ మహిళలు తలచుకుంటే సాదించలేనిది లేదని, మహిళలందరు తమ ఇంటి వద్దనే చెత్తను విడదీసి ఇవ్వడం ద్వారా ఎన్నో అనారోగ్యాలకు మూల కారణమైన చెత్తను నిర్మూలించగలమని చెత్త రహిత గ్రామ పంచాయతీ సాధనలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ సత్యనారాయణ గారు వికసిత్ భారత్ ఉపాధి హామీ ఆజీవికాలో 125 రోజుల వేతన ఉపాధి, నిరుద్యోగ భృతి చెల్లింపు, నిర్ణీత సమయంలో చెల్లింపులు, వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక మరియు అన్నీ పథకాల అనుసంధానం గురించి వివరిస్తూ చెత్త లేని గ్రామ పంచాయతీ సాధనపై వివరించారు. సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు మాట్లాడుతూ వికాసిత్ భారత్ సాధనలో నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు నాయకత్వంలో ముందడుగు వేయాలని, చెత్త రహిత గ్రామ సాధనలో అందరూ సహకరించాలని కోరారు. గ్రామసభలో మాజీ సర్పంచ్ మజ్జి వెంకట రావు, తాత్రాజు అప్పారావు, బంకు రాజు, రమేష్ నాయుడు, పిల్లా సూరిబాబు, పిల్లా విజయ, పంచాయతీ కార్యదర్శి అన్నెపు ధనుంజయరావు, వి.ఆర్. పి, సచివాలయ సిబ్బంది, వేతన కూలీలు, ప్రజలు పాల్గొన్నారు.

## నార్త్ జోన్ పిజిఆర్‌ఎస్‌కు 6 ఫిర్యాదులు



మాధవధార, ప్రభాతవార్త
విశాఖ నార్త్ జోన్‌లో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌కు 6 పిర్యాదులు వచ్చాయి. పిర్యాదులను జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము, సూపరింటెంట్ శ్రీనివాస్ స్వీకరించారు. ఈ పిర్యాదులలో హౌస్ టాక్స్, లింక్ రోడ్డు నిర్మాణం, మంచి నీటి కొళాయి సమయం మార్పు చేయాలనీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య, అర్ధ సంవత్సరం ఇంటి పన్ను మార్పులు చేయాలని పిర్యాదులు అందాయి. ప్రజలు పెట్టుకున్న ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని సంబంధిత అధికారులను జోనల్ కమీషనర్ ఆదేశించారు.

## ఫోర్జరీ చేసి గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



పద్మనాభం, జనవరి 5, ప్రభాతవార్త
మండలంలో కృష్ణాపురం గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల పేర్లను ఫోర్జరీ చేసి పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం పిజిఆర్ఎస్‌లో గ్రామ వార్డు హద్దులు టి.రమేష్, బి.పైడిరాజు, ఎం.వరలక్ష్మి, పి గౌరి, పి.సూరిబాబు ఫిర్యాదు చేశారు. గ్రామ సర్పంచ్ మొకర లక్ష్మీ భవానీ గత రెండు సంవత్సరాల క్రితం వివాహం జరగడంతో అప్పటి నుండి గ్రామంలో లేరని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే పంచాయతీ కార్యకలాపాలకి సర్పంచ్ హాజరు కాకపోవడం పంచాయతీ రాజ్ చట్ట విరుద్ధమని వారు ఆరోపించారు. అలాగే సర్పంచ్ లేకపోవడంతో తండ్రి అప్పల నాయుడు (అన్నమయ్య) సచివాలయ అధికారులపై పెత్తనం చెలాయించి, గ్రామ రికార్డులను ఇంటికి తీసు కెళ్ళి, సభ్యుల పేర్లను ఫోర్జరీ చేసి పదిహేనువ ఆర్థిక సంఘం నిధులను దుర్వినియోగం చేసారని ఫిర్యాదు చేసారు. సభ్యులు అనుమతి లేకుండా గ్రామంలో పనులు చేపట్టారన్నారు. తమ పేర్లను ఫోర్జరీ చేసి నిధులను దుర్వినియోగం చేసిన సర్పంచ్ తండ్రి అన్నమయ్యపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## టీడీపీ కార్యకర్తలకు జ్ఞాపికలు అందజేత



ఆరిలోవ, జనవరి 5, ప్రభాతవార్త
కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆధ్వర్యంలో 13వ వార్డులో ఖిసుపరిపాలనలో తొలి అడుగుఖి కార్యక్రమం ద్వారా బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇంచార్జ్‌లు, క్లస్టర్ ఇంచార్జిలు సమక్షంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం పరిపాలన గురించి ప్రజల అభిప్రాయాలను మై టీడీపీ యాప్ నందు నమోదు చేసి ప్రతిభ కనబరిచిన వారికి శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, పార్టీ యువ నాయకులు వెలగపూడి ప్రతాపరుద్ర, వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, చేతుల మీదుగా వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, పార్లమెంట్ కమిటీ అధికార పాత్రికొండ ధర్మారావు, ఓశెట్టి పైడిరాజు, మచ్చ జ్యోతమ్మ, కర్రి మణి, కల్లూరి వెంకటేష్ లకు ఉత్తమ కార్యకర్త జ్ఞాపికలను అందజేశారు. వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, మజ్జి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## టిడిఆర్ బాధితులకు న్యాయం చేయండి.. జీవో 1466 అమలు చేయాలి



గోపాలపట్నం, జనవరి 5, ప్రభాతవార్త
అడివివరం టీడీర్ బాధితులు నాయ్యం చేయాలి అని 98 వార్డ్ కార్పొరేటర్ పిసిని వరహానరసింహం జీవీ ఎంసీ కమిషనర్ కలిసి సేల్ ఆప్షన్ ఇవ్వాలి అని, ప్రభుత్వ ఉత్తర్వులను వెంటనే అమలు జీవో 1466 అమలు చేయాలని, బాధితులందరికీ న్యాయం చేయాలని, ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, కానీ ఎవరు ఇచ్చిన కంప్లైంట్ సాకుగా చూపి టీడీర్‌లు సేల్ ఆప్షన్ నిలుపుదల చేయడం సరికాదని తెలియజేసారు. 18 కిలోమీటర్‌ల బిఆర్‌టిఎస్ రోడ్‌లో 2 కిలోమీటర్లకి మాత్రమే ఎందుకు అడ్డంకులు సృష్టిస్తున్నారు అనే విషయాన్ని గమనించి, వ్యక్తిగత ఆరోపణలకు తావు లేకుండా తక్షణమే ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని కోరారు. బాధితులకు న్యాయం చేయాలని అందరితో కలిసి వచ్చాం, ఆందోళన చేయాలని కాదని స్పష్టం చేశారు. కమిషనర్ బదులిస్తూ అందరి దగ్గర హక్కు పత్రాలు ఉంచుకోవాలని, కొన్ని పత్రాలలో హెచ్చు తగ్గులు ఉన్నాయని అవి సరిచేయాలని చెప్పగాఈ విషయమై కార్పొరేటర్ వివరణ ఇస్తూ ఇక్కడ రోడ్ అలైన్మెంట్‌లో ఎక్కువ తక్కువలు ఉన్నాయని, అసెస్మెంట్‌లు హక్కు పత్రాలగా ఉన్నాయని, అసెస్మెంట్ కలుపుకొని ఉన్న ముందు వెనుక స్థలాలు కోల్పోయారని, అన్ని కలిపి ఎక్కువ తక్కువగా కనిపిస్తున్నాయి తప్ప, ఎవరికీ ఎక్కువగా టీడీర్‌లు లేవని చాలా చోట్ల రోడ్ అలైన్మెంట్ ఎక్కువగా ఉన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. 30 రోజులలో ఈ విషయమై మంచి జరుగుతుందని కమిషనర్ సమాధానం ఇచ్చారు.

## నగర పోలీస్ కమిషనర్‌కు ఘనసత్కారం

ఆరిలోవ, జనవరి 5, ప్రభాతవార్త



నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి డీజీగా పదోన్నతి పొందిన నేపథ్యంలో బాలభాను అర్చక, పురోహిత సంఘం ఘనంగా సత్కరించింది. సోమవారం సాయంత్రం సంఘం అధ్యక్ష కార్యదర్శులు జోస్యుల కామేశ్వర శర్మ, మావుడూరు కిశోర్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు సిపి ని దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు సిపి నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చిసంఘం ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ను ఆవిష్కరించారు. కార్యవర్గ సభ్యులు నగర పోలీసు కమీషనర్‌కు జ్ఞాపకను, వేద ఆశీర్వచనాలు అందజేశారు.

## గుండె జబ్బులు, జనరల్ వ్యాధులపై ఆర్‌ఎంపిలకి వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు



పద్మనాభం, జనవరి 5, ప్రభాతవార్త
మండలంలో పలు గ్రామాలలో ఉన్న ఆర్ఎంపిలకి సోమవారం పద్మనాభం గ్రామంలో గుండె జబ్బులు, జనరల్ వ్యాధులపై వైద్య విజ్ఞాన సదస్సు మండల ఆర్ఎంపి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విజయనగరం పిజిఆర్ ఆసుపత్రి కార్డియాలజిస్ట్, జనరల్ వ్యాధుల వైద్యులు ఎస్వి రమణ, ఆర్.రమేష పలు రకాల వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపిల సంఘ అధ్యక్షుడు ఆర్ అప్పారావు, సభ్యులు ఎంవి రమణ, ఎస్ ప్రసాదు, ఆర్ఎంపిలు పాల్గొన్నారు.

## ఆలయ ఆవరణలో నూతన బోరు ప్రారంభం



ఆరిలోవ, జనవరి 5, ప్రభాతవార్త
తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు ఫైనాపిల్ కాలనీలో ఉన్న శ్రీ సూర్యనారాయణ మూర్తి ఆలయం ఆవరణలో తూర్పు నియోజక వర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సహకారంతో నూతన బోరునువార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, జనసేన వార్డు అధ్యక్షులు నీలి పైడి రాజుతో కలిసి పూజా కార్యక్రమాలతో నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సహకారంతో వార్డులో దారపాలెం ఫైనాపిల్ కాలనీ శ్రీకృష్ణాపురం రామకృష్ణాపురం, ప్రాంతాలలో సిసి రోడ్లు కాలువలు పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ కమిటీ అధికార ప్రతినిధి పాత్రికొండ ధర్మారావు, వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, సీనియర్ నాయకులు యల్లమిల్లి సురేష్, జక్కన్న, ప్రసాద్, రమణమూర్తి, లక్ష్ మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## పాండ్రంగి గ్రామ పంచాయతీలో విబిజీ రామ్‌జీ పథకంపై అవగాహన



పద్మనాభం, జనవరి 5, ప్రభాతవార్త
మండలంలో పాండ్రంగి, పద్మనాభం గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు సోమవారం విబిజీ రామ్‌జీ పథకంపై నాయకులు ప్రజలకి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టీడీపీ, బిజెపి నాయకులు రామరాజు, హంస మహేష్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 125 రోజుల పనిదినాలను పెంచి ఆహార భద్రతను బలోపేతం చేయడమే ఈ పథకం లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే వికలాంగుల, వృద్ధులకు, ఒంటరి మహిళలకి పనిబారం తగ్గిస్తూ అందరితో పాటు వేతనాలు సమానంగా ఇస్తారన్నారు. వ్యవసాయ దారులకి ఇబ్బంది కలగకుండా రెండు నెలల పాటు ఉపాధి పనులను నిలిపివేస్తారన్నారు. అడిగిన వెంటనే గ్రామ పంచాయతీలలో జాబ్ కార్డు ఇవ్వనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ బార్నాల శ్రీను, సర్పంచులు తాలాడ పాప, పి ఝాన్సీ, నాయకులు మహంతి శ్రీను, పాల్గొన్నారు.

## గాజువాకలో కోడిపందాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

### 26 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



గాజువాక, జనవరి 5, ప్రభాతవార్త
గాజువాక ప్రాంతంలో కోడిపందాలు జోరుగా సాగుతున్నాయన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలోని తుంగ్లాం గ్రామం వద్ద, అలాగే న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో వేర్వేరు ప్రాంతాల్లో అక్రమంగా కోడిపందాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి పోలీసులు దాడి చేశారు. ఈ దాడుల్లో తుంగ్లాం ప్రాంతంలో 12 మందిని, న్యూపోర్ట్ పరిధిలో 14 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి మొత్తం రూ. 25 వేల నగదు, ఐదు కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నారు. కోడిపందాలు చట్ట విరుద్ధమని, ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఘనంగా ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది హిందూ సమ్మేళనం



గాజువాక, జనవరి 5, ప్రభాతవార్త
రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలలో భాగంగా గాజువాక మండలంలోని 70, 71వ వార్డులకు చెందిన హిందూ సమ్మేళనం ఆదివారం (జనవరి 4) ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎల్వీ నగర్‌లోని దుర్గాలమ్మ గుడి వెనుక ఉన్న లేఅవుట్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సమ్మేళనానికి కుల, మత భేదాలు లేకుండా సుమారు 2,500 మంది హిందువులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. హిందూ సమాజ ఐక్యత, సాంస్కృతిక విలువల పరిరక్షణపై వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కమలాత్మానంద స్వామీజీ, సాగి కాశి విశ్వనాథ రాజు, యుగేంద్ర, బొడ్డేటి రమణ, జగదీష్, టింకిల్ శ్యామ్, బాట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులుగా ధీనంకొండ కృష్ణం రాజు, తుంపాల చిరంజీవి, సంతోష్, జగన్నాథం, కర్రి శ్రీకాంత్ వ్యవహరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన హిందూ సమాజ సభ్యులకు నిర్వహణ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

## అగనంపూడి జోనల్ కార్యాలయంలో తొలి గ్రీవెన్స్

### 85వ వార్డు సమస్యలపై జోనల్ కమిషనర్‌కు వినతి



గాజువాక, జనవరి, ప్రభాతవార్త
జీవీఎంసీ అగనంపూడి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన తొలి గ్రీవెన్స్ కార్యక్రమంలో 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర పాల్గొని వార్డులో నెలకొన్న పలు సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. 85వ వార్డులోని రోడ్లు, డ్రైనేజీ నీటి సమస్యలు, విద్యుత్ సమస్యలు, క్రీడాస్థలాల అభివృద్ధి, ఖాళీ స్థలాల పరిరక్షణ, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై అగనంపూడి జోనల్ కమిషనర్ మనీషా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు. అగనంపూడి ప్రాంతాన్ని వేగంగా అభివృద్ధి చేయాలని, గ్రీవెన్స్‌లో లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. దీనిపై జోనల్ కమిషనర్ మనీషా త్రిపాఠి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంతకోరు అప్పారావు, ప్రధాన కార్యదర్శి విందుల రాజు, గజ్జల నూకరాజు, జాజుల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 108 వినతులు



విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జీవీఎంసీలో అన్ని విభాగాలకు కలిపి 108 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం పాత సమావేశ మందిరంలో జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 108 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా భీమిలి జోన్ కు 01, మధురవాడ జోన్ కు 12, ఈస్ట్ జోన్ కు 20, వెస్ట్ జోన్ కు 01, నార్ట్ జోనుకు 12, సౌత్ జోన్ కు 18, పెందుర్తి జోన్ కు 08, అగనంపూడి జోన్ కు 02, గాజువాక జోన్ కు 12, అనకాపల్లి జోన్ కు 01, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 21 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ !! అకౌంట్సు విభాగమునకు 17, రెవెన్యూ విభాగమునకు 12, ప్రజారోగ్య విభాగమునకు 07, పట్టణ ప్రణాళిక విభాగమునకు 42, ఇంజినీరింగు విభాగమునకు 28, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 01 కలిపి మొత్తంగా 108 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం కమిషనరు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని, పి జి ఆర్ ఎస్ కార్యక్రమం పూర్తయిన అనంతరం వచ్చిన ఫిర్యాదులపై అన్ని విభాగాల అధికారులు ఆయా వినతులపై ఫిర్యాదుదారులను సంప్రదించి వెంటనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ సత్యనారాయణ రాజు, అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్ ఎస్ వర్మ, ఇన్చార్జ్ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ అప్పలనాయుడు ,సిసిపి ఏ.ప్రభాకర రావు,, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, ఇంచార్జి డిడిహెచ్ వాసుకి ,ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, కార్యదర్శి బివి రమణ ,స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, సిపి, డిసీపీ లు, ఏసీపీ లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు,బయాలజిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సరిగా చేరాలంటే మీడియా సహకారం అవసరం

**జిల్లా అభివృద్ధి దిశగా పరిపాలన-మీడియా సమన్వయం మరింత బలోపేతం కావాలి**

**విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

**కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్**

**ప్రతినిధులు అసోసియేషన్ రూపొందించిన డైరీ అందజేత**



(విశాఖపట్నం - ప్రభాతవార్త)
మీడియా ప్రతినిధులు ప్రజలకు వాస్తవ సమాచారాన్ని చేరవేయడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అన్నారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం రాత్రి ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర డైరీని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సరిగా చేరాలంటే మీడియా సహకారం అవసరమని పేర్కొన్నారు. అలాగే, ప్రజా సమస్యలను నిర్మాణాత్మకంగా వెలుగులోకి తీసుకువచ్చే విధంగా జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా అభివృద్ధి దిశగా పరిపాలన–మీడియా సమన్వయం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు కలెక్టర్ ను దుస్సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి కర్రి సత్యనారాయణ (సత్య), ఎగ్జిక్యూటివ్ మెంబర్ బొబ్బిలి జయరాం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టీడీపీ కార్యదర్శి లోడగల కృష్ణకు ఘన సత్కారం



గాజువాక, జనవరి 5, ప్రభాతవార్త
విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా లోడగల కృష్ణను నియమిస్తూ రాష్ట్ర టీడీపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకు ఇది సముచిత గుర్తింపని నేతలు తెలిపారు. ఈ సందర్భంగా గాజువాక యారాడ లో జరిగిన సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర వెలమ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.కోట, ఎన్నికల పరిశీలకులు సీహెచ్. రామ్మోహన్ నాయుడు లోడగల కృష్ణను శాలువాతో సత్కరించారు. లోడగల కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నేతలు వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ పోతాబత్తుల శ్రీను, నూనెల హరి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 71వ వార్డులో ఎఫ్‌సీఐ గోదాముల వల్ల ఇబ్బందులు..

### జీవీఎంసీ కమిషనర్‌కు వినతి



గాజువాక, జనవరి 5, ప్రభాతవార్త
గాజువాక నియోజకవర్గం 71వ వార్డు శ్రీరామ్‌నగర్ పరిధిలోని ఎఫ్‌సీఐ గోదాముల కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు పప్పు రాజారావు తెలిపారు. గోదాముల నుంచి పెంకి పురుగులు, విష పూరిత పురుగులు నివాస ప్రాంతాల్లోకి వచ్చి ప్రజల భోజనాల్లో, చెవుల్లోకి వెళ్లడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రాంగణం పరిశుభ్రంగా లేకపో వడంతో పందులు, కుక్కలు తిరుగుతూ ప్రజలపై దాడులు చేస్తున్నాయని, రాత్రి వేళ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశామన్నారు. ఎఫ్‌సీఐ గోదాములను ఏపీఐఐసీ ప్రాంగణానికి తరలించాలని ప్రజలు కోరుతున్నట్లు తెలిపారు. అలాగే గత మూడేళ్లుగా మరణించిన వృద్ధుల కుటుంబాలకు పెన్షన్లు మంజూరు కాకపోవడంతో జీవనోపాధి ఇబ్బందికరంగా మారిందని, దీనిపై సచివాలయ సిబ్బంది స్పందించక పోవడం బాధాకరమన్నారు. వెంటనే సహాయం అందించాలని కోరారు.

## ఫోర్త్ టౌన్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన సీపీ డా.శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)
ఫోర్త్ టౌన్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను సీపీ డా.శంఖబ్రత బాగ్చి సోమవారం ప్రారంభించారు. ఈ పోలీస్ స్టేషన్ గత మంతా తుఫాను సమయములో చెట్లు కూలి శిథిలమైనది తరువాత దీనిని శాశ్వత ప్రాతిపదికన నిర్మించుటకు సిపి నిధులు మంజూరు చేశారు. దీంతో ఈ భవనాన్ని అధునాతనంగా నిర్మించారు. ఈ కార్యక్రమంలో సిపి మాట్లాడుతూ మిగిలిన పోలీస్ స్టేషన్లో వాటి యొక్క జీవితకాలము పెంచుటకు మరియు సిబ్బంది సౌకర్యవంతముగా విధులు నిర్వర్తించుటకు కావలసిన మరమ్మతులు, అదనపు సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి1 మణికంఠ చెందోలు, డిసిపి (క్రైమ్స్) లతా మాధురి, ఏసీబీ (క్రైమ్స్) ఏ.నరసింహ మూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విశాఖలో తొలిసారిగా సైమా

విశాఖపట్నం, జనవరి 6, ప్రభాతవార్త



అందం, ఆరోగ్యంతో అంతర్జాతీయ ప్రమాణాలను విశాఖ వాసులకు పరిచయం చేస్తూ "సైమా ప్రొఫెషనల్ బ్యూటీ ఎక్స్‌పో" ఈ నెల 25, 26 తేదీలలో నగరంలోని పోర్ట్ కళవాణి లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన అధికారిక పోస్టర్ ను సోమవారం సాయంత్రం బీచ్ రోడ్డులోని సుప్రీం హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు దేశంలోని మెట్రో నగరాలకే పరిమితమైన ఇటువంటి ప్రతిష్టాత్మకమైన ప్రీమియం ఎక్స్‌పోను ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా విశాఖపట్నంలో నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ బ్యూటీ నిపుణులను, ప్రముఖ బ్రాండ్లను, పంపిణీదారులను ఒకే వేదికపైకి తీసుకురావడం ఈ ఎక్స్‌పో ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

## విశాఖ నగర అభివృద్ధికి జర్నలిస్టులు సానుకూల పాత్ర పోషించాలి

**వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా**

**కలుసుకున్న స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ -అసోసియేషన్ ప్రతినిధులు**

**-అసోసియేషన్ రూపొందించిన డైరీ అందజేత**



(విశాఖపట్నం - ప్రభాతవార్త)
విశాఖ నగర అభివృద్ధికి జర్నలిస్టులు సానుకూల పాత్ర పోషించాలని వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ అన్నారు. సోమవారం స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ నగరాభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో మీడియా కీలకమని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులకు వెల్ఫేర్ అందించడంలో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ఎస్సీఆర్డబ్ల్యుఏ ప్రతినిధులు చైర్మన్ ను ఘనంగా సత్కరించి అసోసియేషన్ రూపొందించిన డైరీ ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ ఎన్ నాయుడు, సీనియర్ జర్నలిస్ట్ పి.యు.ఎస్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురం విమానాశ్రయానికి తొలి విమానం

### విశాఖ ప్రజల్లో ఉత్సాహం రెట్టింపు : వెన్నా శ్రీరామమూర్తి



గాజువాక, జనవరి 5, ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణంగా రూపుదిద్దుకుంటున్న బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి తొలి విమానం విజయవంతంగా రాకతో విశాఖ ప్రజల్లో ఆనందం, ఉత్సాహం వెల్లివిరిసిందని బీజేపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి తెలిపారు. కేంద్రం, రాష్ట్రం కలిసి అమలు చేస్తున్న డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాల ఫలితంగానే ఈ కీలక మౌలిక వసతి ప్రాజెక్టు వేగంగా ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నిరంతర చొరవతో విమానాశ్రయ నిర్మాణ పనులు సకాలంలో పూర్తయ్యే దిశగా సాగుతున్నాయని ప్రశంసించారు. ఈ ఏడాది జూన్ లేదా జూలై నెలల నుంచి బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రెగ్యులర్ విమాన సర్వీసులు ప్రారంభమయ్యే అవకాశముందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు మార్గదర్శకత్వం వహించిన ప్రధాని నరేంద్ర మోదీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీయన్ మాధవ్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ong-6_ong-6.qxd 1/5/2026 11:33 PM Page 1






# మీది విధ్వంసం - మాది వికాసం

**- భోగాపురం ఎయిర్ పోర్టు వాస్తవాలు వెల్లడించిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు, జనవరి 5, ప్రభాతవార్త:**
అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో ఉన్న తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ, భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి సంబంధించిన వాస్తవాలను స్పష్టంగా వెల్లడించారు. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి ఆలోచన మొదలు, అనుమతులు, శంకుస్థాపన వరకు పూర్తిగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే కృషి చేసిందని, ఆ తర్వాత ఐదేళ్ల విరామం అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నిర్మాణ పనులను వేగవంతం చేసి దాదాపు 95 శాతం మేర పూర్తి చేసిందని ఆయన తెలిపారు. 2014-19 మధ్యకాలంలోనే అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భోగాపురం ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేసి, 2502 ఎకరాల భూమి సేకరణతో పాటు అవసరమైన అనుమతులను అప్పుడే సాధించారన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై అనేక అడ్డంకులు సృష్టించిందని విమర్శించారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భోగాపురం ఎయిర్ పోర్టు పనులకు తిరిగి



ఊపొచ్చిందని, భూ వివాదాల పరిష్కారం, కేంద్ర ప్రభుత్వ అనుమతులు, సిఐ ఎస్ ఎఫ్ భద్రత, కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్ చెక్‌పోస్ట్ (ఇ సి పి) హోదా వంటి కీలక అంశాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. 2026 జనవరి 4న భోగాపురం ఎయిర్ పోర్టులో తొలి విమానం ల్యాండ్ కావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణమని, మరో ఐదారు నెలల్లో అధికారిక ప్రారంభోత్సవం జరగనుందని వెల్లడించారు. భోగాపురాన్ని అంతర్జాతీయ ఏవియేషన్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న స్పష్టమైన విజన్‌తోనే ఈ ప్రాజెక్టు రూపకల్పన జరిగిందని, ఎంఆర్ఓ, లాజిస్టిక్స్, తయారీ, స్కిల్లింగ్ పరిశ్రమలతో కూడిన అభివృద్ధి కేంద్రంగా ఇది మారబోతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కీలక ప్రాజెక్టు ముందుకు సాగడంలో సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లకు కిడారి శ్రావణ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. భోగాపురం ఎయిర్ పోర్టు ఉత్తరాంధ్ర వికాసానికి మైలురాయిగా నిలవబోతోందని, ఇది కూటమి ప్రభుత్వ వికాస దృక్పథానికి స్పష్టమైన నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో దారెలా పాండు రంగ స్వామి, ఎఎంసి వైస్ చైర్మన్ జ్ఞానా ప్రకాష్, ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, టీడీపీ నాయకులు త్రినాధ్, మల్లేష్, మురళి, అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**రంపచోడవరం, జనవరి 5 : ప్రభాతవార్త**





ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను వ్యక్తిగతముగను సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాలు అన్వేషించి సమస్యల పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, పోలవరం జిల్లా రంపచోడవరం ఇన్చార్జి కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్) కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ శ్రీపూజ తిరుమణి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, ఎస్టి కమిషన్ మెంబర్ గొర్లె సునీత నిర్వహించారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా రంపచోడవరం కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ వారం సుమారు 70 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిశీలించి దరఖాస్తుదారుల అర్హతలను బట్టి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ. పి. అంబేద్కర్, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ మురళి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నందు, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రుక్సిణి, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ అడిషనల్ సూపరింటెండెంట్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రావెల్ రోడ్డు నిర్మాణ ప్రారంభం, పట్టాల పంపిణీ

**కొయ్యూరు జనవరి 5 ప్రభాతవార్త**



మండలంలోని డౌనూరు పంచాయతీ మల్లుమెట్ట గ్రామంలో మండల మహిళా అధ్యక్షురాలు బోనంగి సత్యవతి, సర్పంచ్ పొట్టిక భవాని ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గ్రావెల్ రోడ్డుకు సోమవారం శంకుస్థాపన చేసారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రాజముద్రతో పట్టాలను తాసిల్దార్ ప్రసాద్ ఆధ్వర్యంలో మండల మహిళా అధ్యక్షురాలు బోనంగి సత్యవతి చేతులమీదుగా పంపిణీ చేసారు. అలాగే గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోకలదేవి, ఉప సర్పంచ్, యువనేత సురేష్, పట్వారుక్, గ్రామస్తులు, పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కలియుగ దైవం శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పాడేరు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, జిల్లా చైర్పర్సన్ సుభద్ర

**పాడేరు,జనవరి5, ప్రభాతవార్త**



తిరుమల తిరుపతి దేవస్థానం కలియుగ దైవం శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు,పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,డా.తమర్బ నరసింగరావు దంపతులు, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర,మూర్తి దంపతులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సోమవారం తెల్లవారు జామున విఐపి బ్రేక్ దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు,గిరిజన ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లేలా దీవించాలని అలాగే 2029 ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్రెడ్డి నీ గెలిపించాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కోరినట్లు భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.

## కెరీర్ గైడెన్స్, ప్రొఫెషనల్ డెవలప్మెంట్ వర్క్షాప్

**కొయ్యూరు జనవరి 5 ప్రభాతవార్త**



పీఎం ఉషా పథకం ఆధ్వర్యంలో క్రిస్టల్ మేనేజ్మెంట్ సర్వీసెస్ నిర్వహించిన కెరీర్ గైడెన్స్ మరియు ప్రొఫెషనల్ డెవలప్మెంట్ అంశంపై ఒక రోజు వర్క్షాప్ను సోమవారం జి.డి.సి. మర్రిపాలెంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ వర్క్షాప్కు పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. చిట్టిఅబ్బాయి చైర్పర్సన్గా వ్యవహరించగా, మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. సుధ కన్వీనర్గా బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో విశాఖపట్నం సీటీసీ డైరెక్టర్ ఎ.శివప్రసాద్ వనరుల వ్యక్తిగా పాల్గొని, విద్యార్థులకు కెరీర్ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ సాధనలో అవసరమైన అంశాలపై ప్రేరణాత్మకంగా ఉపన్యాసం ఇచ్చారు. వనరుల వ్యక్తి విద్యార్థులను ఉత్సాహపరిచేలా ప్రసంగిస్తూ, విభిన్న కార్యకలాపాలు మరియు సమూహ చర్చలు నిర్వహించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, వనరుల వ్యక్తితో పరస్పర చర్చలు సాగించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు మెరుగుపడ్డాయని అధ్యాపకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి డా. జి. పుష్ప ధనుంజయ్ సమన్వయకర్తగా వ్యవహరించగా, కళాశాల అధ్యాపక బృందం మొత్తం పాల్గొని కార్యక్రమాన్ని ఘన విజయంగా నిలిపారు. ఈ వర్క్షాప్ విద్యార్థులకు తమ భవిష్యత్ కెరీర్పై స్పష్టమైన దిశను చూపించిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## గబ్బంగిలో ఘనంగా 42 పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

**- ఆర్డిఓ ఎంబీఎస్ లోకేశ్వరరావు**

**పాడేరు,జనవరి5 ప్రభాతవార్త:**



అల్లూరి జిల్లా, పాడేరు మండలం, గబ్బంగి పంచాయతీ పరిధిలోని గబ్బంగి, దాలిపుట్టు రెవెన్యూ గ్రామాల రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను ఇన్చార్జ్ ఆర్డిఓ ఎంబీఎస్ లోకేశ్వరరావుపంపిణీ చేశారు. సోమవారం ఉదయం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి పాల్గొని గ్రామలోని 42 మంది రైతులకు రీ సర్వే పట్టాదార్ పాస్ బుక్స్ రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ పంపిణీలో భాగంగా మొత్తం 42 మంది లబ్ధిదారులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశామని, దాలిపుట్టు రెవెన్యూ గ్రామానికి చెందిన రైతులకు వారి భూమి హక్కులను ధృవీకరిస్తూ ఈ పత్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రైతులు తమ భూమి హక్కుల విషయంలో ఎటువంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం పారదర్శకంగా ఈ పుస్తకాలను అందజేస్తుందని తెలిపారు. పట్టలు పొందిన రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఇది ప్రభుత్వ పథకాలు మరియు బ్యాంకు రుణాల పొందేందుకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పట్టాలు పొందిన రైతులకు ప్రభుత్వం నుండి ఫోన్ కాల్ వచ్చినప్పుడు వారి అడిగిన సమాధానానికి సంతోషంగా ఉన్నట్లయితే ఒకటి నొక్కండి అభ్యంతరం ఏమైనా ఉన్నట్లయితే రెండు నొక్కండి చెప్పినప్పుడు మీరు 1గాని 2గాని నొక్కండి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,రాష్ట్ర తెలుగు యువజన కార్యదర్శి సురేష్, మండల తహసిల్దార్, అరుణ్ చంద్ర,డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

## పగడ్బందీగా పరీక్షలు నిర్వహించండి: ఎంఈఓ సుందర్‌రావు

**డుంబ్రిగుడ: జనవరి: 5, ప్రభాతవార్త**



ఎఫ్3 పరీక్షలు సజావుగా యాజమాన్యం నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు సూచించారు. మండలంలోని కిలోగుడ ఆదర్శ మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఆయన సందర్శించి జరుగుతున్న ఎఫ్ఏ3 పరీక్షలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన తీరు సామార్థ్యాలను తెలుసుకోవడానికి దోహదపడతాయన్నారు. ఈ పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థుల సామార్థ్యాల మెరుగుకు మరింతగా కృషి చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సీఆర్పీ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## గోసాలను ప్రారంభించిన స్వప్న కుమారి

**అడ్డతీగల,జనవరి 5, ప్రభాతవార్త**



సోమవారం అడ్డతీగల పంచాయతీ అనిగేరు గ్రామంలో గోసాల ను ప్రారంభించారు, ముఖ్య అతిథులుగా సర్పంచ్ పప్పుల. చిట్టెమ్మ మరియు బిజెపి రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి పాల్గొని కొబ్బరికాయ కొట్టి గోసాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి 125 రోజులు ఉపాధి పనులు కల్పించాలి: కలెక్టర్ దినేష్ కుమార్

**రంపచోడవరం,జనవరి 5 : ప్రభాతవార్త**




జిల్లాలో వికసిత్ భారత్ రోజ్ గార్, ఆజీవికా మిషన్ (గ్రామీణ) (వి బి జి రామ్)ద్వారా జాబ్ కార్డులున్న ప్రతి కుటుంబానికి 125 రోజులు ఉపాధి పనులు కల్పించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, పోలవరం జిల్లా, రంపచోడవరం ఇంచార్జ్ కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో వికసిత్ భారత్ (గ్రామీణ) రోజ్ గార్, ఆజీవికా మిషన్ (గ్రామీణ) (విబి జి రాం జి ) నూతన చట్టం 2025 కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ చట్టం ద్వారా ప్రతి కుటుంబంలో 125 రోజులు ఉపాధి పనులు కల్పించే విధంగా అవగాహన పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ శ్రీపూజతిరుమణి,రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, సబ్ కలెక్టర్ సాహిత్, ఎస్టి కమిషన్ మెంబర్ గొర్లె సునీత, జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిబంధన ప్రకారం జాబ్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి 125 రోజులు ఉపాధి పనులు కల్పించాలని అదేవిధంగా ప్రతి గ్రామంలో 100 రోజుల నుండి 125 రోజులకు పెంచిన ఉపాధి పనులకు సంబంధించిన వివరాలు ప్రతి కుటుంబానికి ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈ జిల్లాలో గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆయా గ్రామాలలో తీర్మానాలు చేసుకొని నివేదికలు సంబంధిత అధికారులకు సమర్పించిన ఎడల పూర్తిస్థాయిలో పరిశీలించి ఆయా గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శ్రీనివాస్ విశ్వనాథ్, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజముద్రతో భూములపై భరోసా

**డుంబ్రిగుడ: జనవరి 5, ప్రభాతవార్త**



గత ప్రభుత్వ నిరంకుశ పాలనకు తెరదించుతూ కూటమి ప్రభుత్వం గిరిజన రైతులకు శాశ్వత పట్టాదారు పాసు పుస్తకాలతో భరోసానిచ్చిందని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు అన్నారు. కంద్రుం పంచాయతీ ఒంబి గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యాన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గత ప్రభుత్వం రీసర్వే పేరుతో కోట్లాది రూపాయల నిధులను వృథా చేసిందన్నారు. స్వార్థ పూరితంగా వ్యక్తిగత ముద్రలతో పంపిణీ చేసిందన్నారు. భూములు కలిగిన పట్టాదారుల సర్వేలో తప్పులు తడకలతో చేసి చేతులు దులుపుకుందని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం చొరవతో రాజముద్రతో పంపిణీ చేయడంపై గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సుబ్బారావు, టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి, మాజీ ఎంపీపీ దన్నెరావు, మండల నాయకులు బీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## 350 గిరిజన కుటుంబాలకు రగ్గుల పంపిణీ

**డుంబ్రిగుడ, జనవరి 5, ప్రభాతవార్త**



మండలంలోని కంద్రుం పంచాయతీ జాంకరగుడ గ్రామంలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన గిరిజన కుటుంబాలకు సోమవారం రగ్గులను పంపిణీ చేశారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ రగ్గులను పంపిణీ చేసి మాట్లాడారు. మన్యంలో చలి తీవ్రత ఎక్కువ ఉండడంతో పేద గిరిజనులు ఇబ్బందులు పడుతుండంపై సంఘం ఆధ్వర్యాన రగ్గుల పంపిణీకి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అడపవలస, తూటంగి, లాసేరు, బల్లకట్టు, బూసిపుట్టు గ్రామాల్లోని 350మంది గిరిజన కుటుంబాలకు రగ్గులను పంపిణీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

## చిట్టింపాడులో వీబిజీ రాంజీ గ్రామసభ

**కొయ్యూరు జనవరి 5 ప్రభాతవార్త**




మండలంలోని చిట్టింపాడుతో పాటు అన్ని పంచాయతీ కేంద్రాలలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ పథకంలో భాగంగా వీబిజి రామ్ జి ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఇందులో భాగంగా చిట్టింపాడు గ్రామ సభలో పాల్గొన్న ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావు మాట్లాడుతూశుభ్రమైన గ్రామమే ఆరోగ్యకరమైన కుటుంబానికి పునాదిఅని, ప్రతి వీధి ప్రతి కాలనీ పరిశుభ్రంగా ఉండేలా గ్రామస్తులు అందరూ బాధ్యత తీసుకోవాలని, గ్రామ పరిశుభ్రతతోనే ప్రశాంతమైన వాతావరణం నెలకుంటుందని, ఆరోగ్య సమస్యల నుండి ప్రజలను కాపాడుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పంచాయతీలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పోస్టర్‌ను ఆవిష్కరించిన భారత మాజీ క్రికెటర్, ఎంపీ యూసఫ్ పఠాన్

**అరకులోయ, జనవరి 5, ప్రభాతవార్త :**






గంజాయి జోలికి పోవద్దు ఖైదీలుగా మారవద్దని భారత మాజీ క్రికెటర్ పశ్చిమ బెంగాల్ , బెహరమ్ పూర్, తృణమూల్ కాంగ్రెస్ కు చెందిన లోక్ సభ ఎంపీ యూసఫ్ పఠాన్ పేర్కొంటూ, పార్లమెంటరీ స్టాండింగ్ కామర్స్ కమిటీ సభ్యులైన ఇతర ఎంపీలతో కలిసి సే నో టు గాంజా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఆదివారం పార్లమెంటరీ స్టాండింగ్ కామర్స్ కమిటీ సభ్యులతో కూడిన బృందం అరకులోయ సందర్శన కు వచ్చింది. దీనిలో సభ్యుడైన భారత మాజీ క్రికెటర్ , ప్రస్తుత ఎంపీ యూసఫ్ పఠాన్ తోటి ఎంపీలు, పాడేరు డి.ఎస్.పి అభిషేక్ తో కలిసి గంజాయి గంజాయి జోలికి పోవద్దని, బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అవగాహన కల్పిస్తూ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ స్టాండింగ్ కామర్స్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, గంజాయి రవాణా సాగు వంటి కార్యక్రమాలు చేపట్టరాదన్నారు. గంజాయి జోలికి పోకుండా ఆదాయాన్నిచ్చే కాఫీ, మిరియాలు వంటి పంటల సాగుపై దృష్టి పెట్టాలని చెప్పారు. అనంతరం అరకులోయలోని సందర్శిత ప్రాంతాలను తిలకించేందుకు బయలుదేరి వెళ్లారు. స్థానిక గిరిజన మ్యూజియమును సందర్శించి , అక్కడ పొందుపరిచిన కళాకృతులను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. కాగా అరకు పర్యటనకు విచ్చేసిన పార్లమెంటరీ కామర్స్ స్టాండింగ్ కమిటీ బృందానికి పాడేరు డిఎస్పి అభిషేక్ నేతృత్వంలో, సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## విబిజి రామ్‌జిపై అవగాహనతోనే గ్రామీణ స్థాయిలో అభివృద్ధి సాధ్యం: ఎంపీడీ వో ప్రేమ్ సాగర్

**డుంబ్రిగూడ: జనవరి: 5:(ప్రభాతవార్త):**




వికాసిక్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్అజివి కా మిషన్ ( గ్రామీణ్) పట్ల అవగాహనతోనే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి సాధ్యమని స్థానిక ఎంపీడీవో ప్రేమ్ సాగర్ చెప్పారు. అరకు సచివాలయంలో గురువారం స్థానిక ఆ శాఖ ఏపిఓ సంఘం నాయుడు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూ గతంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో వి బి జి రామ్ జి గా కేంద్ర ప్రభుత్వం నామకరణం చేయడం జరిగిందన్నారు. ఈ యొక్క పథకానికి సంబంధించి ఫలాలు ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలన్నది గ్రామ సభ ద్వారా అవగాహన పరచడం జరుగుతుందన్నారు. గతంలో 100 రోజులు పది దినాలకు ప్రస్తుతం 125 రోజులుగా పెంచడం, గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘకాలిక ఆస్తులు కల్పించుట, చలన సంరక్షణ పనులు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక మౌలిక వసతుల అభివృద్ధి, జీవనోపాధి కల్పించే వసతులు, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే పనులను చేపట్టడం ఈ పథకానికి ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో తెలిపారు. ఈ పథకంపై ప్రతి ఒక్క లబ్ధిదారులు అవగాహన పరుచుకుని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇక్కడి మండలంలోని 18 పంచాయతీల్లోని గ్రామ సభలు నిర్వహించడం జరిగినది ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు టి ఏ లు ప్రజాప్రతినిధులు ఉపాధి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## టైపు3,4 కేజీబీవిల్లో నాన్ టీచింగ్ ఉద్యోగాలు భర్తీ: సమగ్ర శిక్ష,

**- అదనపు పథక సమన్వయకర్త,డా.వి.ఏ.స్వామినాయుడు**

**పాడేరు,జనవరి5, ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష సొసైటీ (పాఠశాల విద్యాశాఖ) ద్వారా నిర్వహించబడుతున్న జిల్లాలోని టైపు మరియు టైపునాలుగు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో ఖాళీగా ఉన్న బోధనేతర (నాన్ టీచింగ్) సిబ్బంది పోస్టులను పొరుగు సేవల (ఔట్ సోర్సింగ్) ప్రాతిపదికన భర్తీచేయడానికి అర్హులైన మరియు ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించిన విషయం తెలిసిందే రాష్ట్ర పథక సంచాలకులు, సమగ్ర శిక్ష, ఆంధ్రప్రదేశ్ అమరావతివారు ఆదేశాలననుసరించి పత్రిక ప్రకటనలో సవరణలు చేయడం జరిగింది.1. జిల్లాలో ఖాళీగా వున్న పార్ట్‌టైమ్ టీచర్, వార్డెన్, అకౌంటెంటు, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లు, వొకేషనల్ ఇన్స్ట్రక్టర్లు మరియు ఏఎన్ఎంల పోస్టులను ఒక జిల్లా యూనిట్‌ఖిగా పరిగణించి, జిల్లాలోని అర్హతగలిగిన మహిళా అభ్యర్థులందరు తమ దరఖాస్తులను ఆ మండల కెజిబివిలో సమర్పించవలసి ఉంటుంది. 2. కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లాకు సంబంధించిన కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లు, వొకేషనల్ ఇన్స్ట్రక్టర్లు మరియు ఏఎన్ఎంలో ఏఎన్ఎంల పోస్టులను ఆ జిల్లాకు చెందిన మహిళా అభ్యర్థులతోనే భర్తీచేయబడును. అదేవిధంగా అల్లూరి సీతారామరాజు మరాజు జిల్లాకు సంబ సంబంధించిన పోస్టులను అల్లూరి జిల్లా అభ్యర్థులతోనే భర్తీచేయబడును.3. మిగిలిన పేర్కొన్న పోస్టులను ఒక మండల యూనిట్‌ఖిగా పరిగణించి, ఏ మండలానికి చెందిన మహిళా అభ్యర్థులు ఆ మండల కేజిబివిలోనే తమ దరఖాస్తులను సమర్పించాలి.4. జిల్లాలోని ఖాళీగా వున్న నాన్‌టీచింగ్ పోస్టులకు సంబంధించిన దరఖాస్తులు ఆ మండల కేజిబివిలలో స్వీకరించని యెడల, తమ దరఖాస్తులను అభ్యర్థులు నేరుగా జిల్లా సమగ్ర శిక్షా కార్యాలయానికి సమర్పించగలరు.5. పై నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీ విషయంలో అభ్యర్థుల స్థానికత, కేజీబీవీలు ఉన్న మండలంలో నివసిస్తున్న మహిళా అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. దరఖాస్తులను ఆయా మండల కేజిబివిల నుండి పొందగలరు ... దరఖాస్తులను ఆయా మండల కేజీబీవీలోనే సమర్పించాలి. అభ్యర్థుల సందేహాలు నివృత్తి కొరకు జిల్లా ప్రాజెక్టు కార్యాలయం ఫోన్ నెంబర్లు 8179531960, 8309110559, 9441141710 లను సంప్రదించాలన్నారు.

## వికసిభారత్ జిరామ్‌జి పథకంపై గ్రామసభ.. స్వచ్ఛత సంక్రాంతిపై అవగాహన

**అడ్డతీగల, జనవరి 5, ప్రభాతవార్త**




అడ్డతీగల మండలం అడ్డతీగల గ్రామ పంచాయతీ లో వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకంపై గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన పథకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ పప్పుల. చిట్టమ్మ, సెక్రటరీ కె.రాంబాబు హాజరయ్యి గ్రామస్తులతో నూతన పథకంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ ఎం. పెంటన్నదొర మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి పని కల్పించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం భారత్ జి రాంజీ అనే నూతన పథకాన్ని రూపొందించారన్నారు.నాలుగు ప్రధాన అంశాలతో రూపొందించిన పథకంలో, టెక్నికల్ అడ్వైజరీ పనుల్లో నాణ్యత పెంచడం జరుగుతుందన్నారు.వంద రోజులుగా ఉన్న పని దినాలను 125 రోజులుగా మార్చి, పని దినాల్లో పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి చెల్లించే విధంగా అలాగే నిర్ణీత సమయాల్లో లబ్ధిదారునికి అందవలసిన సొమ్ము అందించేలా, అన్ని శాఖల సమన్వయంతో నూతన పథకాన్ని రూపొందించారని వివరించారు. అనంతరం పోస్టల్ ప్రదర్శించి కరపత్రాలు పంపిణీ చేశారు, స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పుడిగి ఆదిలక్ష్మి, కూటమి నాయకులు, ఉపాధి కూలీలు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్. నాగమణి, కాంగ్రెస్ నాయకులు దంగేటి. సత్తిబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.